సంపుటము–XIX
సమావేశము–X - 14వ శాసన సభ
సంబరు. 6

వెల : రూ. 20–00
02 డిసెంబరు, 2017
శనివారము (12వ రోజు)
(శక సంవత్సరము–1939
మార్గశిర – 14.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT
విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పుట సంఖ్య
1.	సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు)	.....	01–01
2.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశం, చర్చ మరియు ఆమోదం 1. The Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the services under the State) Bill, 2017. 2. (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017.	.....	01–58
3.	ప్రభుత్వ తీర్మానం : (వాల్మీకి, బోయలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలని కోరుతూ) చర్చ మరియు సభ ఆమోదం	....	59–64
4.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	.....	64–77
5.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	.....	78–79
6.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	.....	80–80
7.	ప్రకటన	....	80–80
8.	శూన్య గంట (జీరో అవర్)	....	80–96
9.	నిబంధన – 74 క్రింద (శ్రీశైలం నియోజక వర్గం, చెలిమగూడెంలో అటవీ అధికారులు ఎస్‌సి., ఎస్‌టి లను వేధించడం మరియు గృహాలను కూల్చివేయడం గురించి అటవీ శాఖా మంత్రిగారిచే వివరణ)	.....	97–106
10.	స్వల్పకాలిక చర్చ **(Investment, Industries, Employment and Youth Policy)**	.....	106–156
11.	వదవ సమావేశపు (14వ శాసన సభ గణాంకాల వివరణ)	.....	156–156
12.	సభ నిరవధిక వాయిదా (సాయంత్రం గం. 4.24 ని.లకు)	.....	156–156

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ శాసనసభ 10వ సమావేశం

శనివారం, 2వ తేది, డిశంబర్ 2017

(సభ ఉదయం గం.9.00 లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR.SPEAKER: To-day, an important Government Bill is there for introduction.

I request the Minister for BC Welfare to introduce a Bill to provide for reservation of seats in Educational Institutions in the state of Andhra Pradesh and of appointments or posts in the Services under the state for the Telaga, Kapu, Ontari and Balija Communities and for matters connected therewith or incidental thereto.

1. THE ANDHRA PRADESH KAPU (RESERVATION OF SEATS IN EDUCATIONAL INSTITUTIONS AND OF APPOINTMENTS OR POSTS IN THE SERVICES UNDER THE STATE) BILL, 2017.

MINISTER FOR TRANSPORT, BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS AND TEXTILES (SRI. KINJARAPU ATCHANNAIDU): Sir, I beg to move:

"That leave be granted to Introduce the Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the services under the State) Bill, 2017".

MR.SPEAKER : Motion moved.

Now the question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the services under the State) Act, 2017".

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER : I shall now request the Minister for Transport, BC Welfare and Empowerment to move the motion for taking into consideration the Andhra

Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the services under the State) Bill, 2017."

MINISTER FOR TRANSPORT, BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS AND TEXTILES (SRI. KINJARAPU ATCHANNAIDU) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of appointments or posts in the services under the State) Bill, 2017 be taken into consideration".

MR. SPEAKER: Motion moved.

Now the Minister shall explain the salient features of the Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి) ः అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా సంవత్సరాల నుంచి ఉన్న సమస్యని పరిష్కరించే అవకాశం ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో నాకు దొరకడం నేను అదృష్టంగా భావిస్తున్నాను.

9.10 AM

కాపు రిజర్వేషన్స్ అధ్యక్షా, మద్రాసు ప్రెసిడెన్సీలో మనం ఉండేటప్పుడు 1915వ సంవత్సరంలోనే కాపులు బీసీ లిస్ట్‌లో ఉన్న సంగతిని మనం ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలి అయితే తదనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవంబర్ 1, 1956 లో ఏర్పడినపుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యొక్క సంయుక్త బీసీల లిస్ట్‌లోనుంచి ఆరోజు కాపులను బీసీల నుంచి తొలగించబడిందని ఒకసారి ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు గుర్తుచేస్తున్నాను. తరువాత అనేక సందర్భాలలో ఈ విషయం రాష్ట్రంలో వచ్చినపుడు చాలా ప్రభుత్వాలు బీసీలుగా చేరుస్తామని చెప్పడం, అందులో భాగంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని బీసీలలో చేరుస్తూ జీవోలు కూడా ఇచ్చిన సందర్భం నేను ఒకసారి గుర్తుచేస్తున్నాను. అయితే ఒక పద్ధతి లేకుండా జీవోలు ఇవ్వడం వల్ల ఆరోజు ఉన్న గౌరవ హైకోర్టు కూడా ఆ జీవోలో సాంకేతిక కారణాలు చూపించి రద్దు చేసిన సంగతిని కూడా మనం ఒకసారి గుర్తుచేసుకోవాలి.

తరువాత 1994వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో బీసీ కమీషన్ కూడా ఒకటి ఏర్పాటు చేసేటప్పుడు, మళ్ళీ కాపులను బీసీలలో చేర్చమనే కార్యక్రమం రాష్ట్రంలో ముందుకు వచ్చిన సంగతి కూడా గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తెలుగుదేశం పార్టీ అంటే సామాజిక న్యాయం, సామాజిక న్యాయం అంటే

తెలుగుదేశం పార్టీ. ఈ రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తయారుచేయాలి. ఈ రాష్ట్రంలో అసమానతలు పోవాలి, అన్ని ప్రాంతాలు అభివృద్ధి జరగాలి, అన్ని వర్గాలు, అన్ని జాతులలో ఉన్న పేదవారిని అప్‌లిఫ్ట్ చేయాలని ఏకైక ధ్యేయంతో పనిచేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని,

(సభ్యులు బల్లలు చరిచారు)

అందులో ఒక సభ్యుడిగా నేను గర్వపడుతూ ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక రావణ కాష్టంలా కాలుతుంది. ఎప్పుడూ కూడా ఎన్నికలు వచ్చేటప్పుడు, రాజకీయంగా పదవులు లేనప్పుడు ఈ విషయాన్ని మళ్లీ లైవ్‌లోకి తీసుకొచ్చి పబ్బం గడిపి రాష్ట్రంలో అంశాంతిని కలిగించిన సందర్భాలు కూడా ఈ రాష్ట్రంలో మనం చూశాము. అయితే ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకుని ఈ కాష్టానికి ఎక్కడైనా సరే ఒక సమాధి కట్టాలి. దానితో ఫుల్‌స్టాప్ పెట్టాలని ఆలోచన చేసిన తీరుని నేను ఈరోజు హర్షం వ్యక్తం చేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాపుల రిజర్వేషన్‌ను చాలామంది మానిఫెస్టోలో పెట్టారు. ఎన్నికలకు ముందు ఆ వర్గాలను రెచ్చగొట్టి అధికారంలోకి వస్తే మిమ్మల్ని బీసీలుగా చేరుస్తామని, ఓట్లు తీసుకుని చాలా సంవత్సరాలు అధికారం వెలగబెట్టిన నాయకులు కూడా ఈ రాష్ట్రంలో ఉన్నారు. ఈరోజు నేను ఎక్కడ బాధపడుతున్నానంటే ఎవరైనా ఒక వ్యకి కొత్తగా ఆకాశం నుంచి దిగి వచ్చి, ఈరోజే రాజకీయాలు ప్రారంభించి నేను కాపులను బీసీల్లో చేరుస్తామంటే దానికి నేను తప్పు బట్టను. కొత్తగా వచ్చారు కాబట్టి మీరు ఏదో బీసీల్లో చేరుస్తామంటే అందరూ ఆలోచన చేస్తారు. కానీ ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఏంటంటే ముఖ్యమంత్రులుగా చేసిన వ్యక్తులు, గ్రామస్థాయి సర్పంచ్ నుంచి దిల్లీ స్థాయి ప్రధానమంత్రి వరకు ఒకే పార్టీ అధికారంలో ఉండేటప్పుడు చేయనటువంటి వ్యక్తులు అధికారాన్ని, ఈ కులాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయంలో ఉన్నటువంటి వ్యక్తులు ఈరోజు కాపులను బీసీల్లో చేర్చకుండా చంద్రబాబునాయుడు గారు మోసగాడని, చంద్రబాబునాయుడు గారు కాపులను బీసీల్లో చేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దగా చేశారని ఈరోజు అడ్డుగోలుగా మాట్లాడుతుంటే ఒక పౌరుడిగా, ఒక సభ్యుడిగా చాలా బాధ, ఆవేదన కలిగినటువంటి సందర్భాలు చాలాసార్లు చూశారు. అయితే దీనికి శాశ్వత పరిష్కారం ఉండాలి. అధికారం మీ చేతిలో ఉంది కదా, వెంటనే బీసీల్లో చేరుస్తూ ఒక జి.ఓ. ఇవ్వవచ్చు కదా అని ఒకరు మాట్లాడతారు. దీనికి ఎందుకు ఇంత సమయం తీసుకుంటున్నారు. దీనికి ఎందుకు ఇంతకాలం తీసుకుంటున్నారని తెలియనటువంటి వ్యక్తులు. గతంలో జరిగినటువంటి లోపాలు కనీసం తెలుసుకోలేనటువంటి వ్యక్తులు మాట్లాడుతూ ఉంటే, చాలా ఆశ్చర్యం కలిగింది. ఈరోజు మేము కూడా మొన్న ఎలక్షన్లో ఏ ఒక్కరూ అడగలేదు. ఈరోజు నేను చెప్పిన ప్రతీ పాయింట్‌ని రాష్ట్ర ప్రజానీకం

గమనించాలి. ఈరోజు కాపులను బీసీల్లో చేర్చమని ఏ ఒక్కరూ ఆరోజు ఉన్న పార్టీ అధ్యక్షుడిని ఏ ఒక్కరూ అడగలేదు. కానీ, పాదయాత్ర చేసిన సందర్భాల్లో కాపుల్లో కూడా... చాలామంది... నేను ఈ విషయాలన్నీ చెబుతాను. చాలామంది బాధలు చూసి వారి యొక్క కష్టాలు చూసి ఈ వర్గాల్లో కూడా చాలామంది పేదవాళ్లు ఉన్నారని ముఖ్యమంత్రిగారు గమనించి కాపులను బీసీల్లో చేరుస్తామని ఆరోజు తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో హామీ ఇచ్చిన సందర్భాన్ని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గుర్తు చేస్తున్నాను. హామీ ఇచ్చాము, మా రామకృష్ణుడిగారి నాయకత్వంలో మానిఫెస్టో తయారుచేసి రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కాపులను బీసీలుగా చేరుస్తామని మానిఫెస్టోలో పెట్టిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను. ఈరోజు మానిఫెస్టో అంటే ఒక పార్టీకి ఒక భగవద్గీత. ఈరోజు నేను ఆ విషయాన్ని కూడా చెప్పాలి. ఈరోజు కొంతమంది కొన్ని మీడియాల్లో కొంతమంది అలిగారని, కొంతమందికి ఇష్టం లేదని, ఏ ఒక్కరికి ఇష్టం లేకపోవడం లేదు. మానిఫెస్టో అంటే ఒక రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి బాధ్యత కాదు. మానిఫెస్టో అంటే ఎన్నికలకు ముందు తయారుచేసినటువంటి మానిఫెస్టో. ఆ మానిఫెస్టోలో గ్రామస్థాయిలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త నుంచి జాతీయ స్థాయి అధ్యక్షుడి వరకు మానిఫెస్టోలో ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉంటుందని మళ్లీ ఒకసారి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆరోజు మానిఫెస్టోలో పెట్టాము కాబట్టి, అధికారంలోకి వచ్చాము కాబట్టి, ఈరోజు మనమందరం ఇక్కడ కూర్చోగలిగాము అని చెప్పి ఒకసారి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈరోజు ధైర్యంగా ఈ విషయాన్ని కూడా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలి. చాలా ఎలక్షన్లు మనం చూశాము. చాలా మానిఫెస్టోలు మనం తయారుచేశాము. మానిఫెస్టోలో పెట్టిన అంశాలు సంవత్సరం సంవత్సరానికీ డిలీట్ చేసి మానిఫెస్టోను అమలు చేసిన సందర్భాల్ని కూడా మనం గతంలో చూశాము. కానీ ఈరోజు చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ 2014లో ఇచ్చిన మానిఫెస్టోని మొన్ననే నేను కూలంకషంగా చదివాను. మానిఫెస్టోలో పెట్టిన అంశాలతోపాటుగా, పెట్టనటువంటి అంశాల్లో రెండే రెండు అంశాలు మిగిలాయి. ఈరోజు శాసనసభలో ఒక చరిత్రగా నిలిచిపోతుంది. ఈరోజు మనం చివరి రోజున రెండు విషయాలను మనం ఈ శాసనసభలో చర్చిస్తున్నాము. ఒకటి, కాపులను బీసీలో చేర్చే విషయంపై చర్చిస్తున్నాము. రెండవది, ఎవరైతే నిరుద్యోగ యువకులు ఉన్నారో వారికి ఆర్థిక సహాయం చేయాలని ఆరోజు మానిఫెస్టోలో పెట్టాము. ఆ ఇష్యూని కూడా ఈరోజే శాసనసభలో మనం చర్చించి ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నాము.

(ఈ సమయంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఈరోజు ఏదైతే శాసనసభలో కాపుల రిజర్వేషన్ బిల్లు గాని, నిరుద్యోగ సమస్య గాని చర్చిస్తే నూటికి నూరు శాతం మానిఫెస్టోను అమలుచేసిన ఏకైక పార్టీ, ఏకైక నాయకుడు చంద్రబాబునాయుడుగారేనని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ఈ సమయంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

అయితే కాపులను బీసీల్లో చేరుస్తామని చెప్పాము. చేర్చినట్టుగానే మొత్తం కూడా ఈ మధ్య జరిగిన పరిణామాలన్నీ కూడా తెలుసు. ఏదో కాపులను బీసీల్లో చేరుస్తామని ఏదో జీ.ఓ. ఇవ్వకుండా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని, ఒక పద్ధతి ప్రకారం చేయాలని ముఖ్యమంత్రిగారు నలుగురి సభ్యులతో బి.సి. కమిషన్‌ని ఒకటి ఈ రాష్ట్రంలో తేదిః18.01.2016న ఏర్పాటుచేశారు. దానికి పూర్తిగా తేదిః29.1.2016న ఆ కమిటి బాధ్యతలు స్వీకరించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉన్నారు.

9.20 AM

అధ్యక్షా, మొదటి సభ్యులు శ్రీ వెంకటేశ్వర సుబ్రహ్మణ్యం గారు, యాదవకులం, వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి, రెండవ సభ్యులు శ్రీ మల్లెల పూర్ణచంద్రరావు గారు, శెట్టిబలిజ కులం, వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తి, మూడవ వ్యక్తి శ్రీ ఎస్.సత్యనారాయణగారు, కాపు కులానికి చెందిన వ్యక్తి ఈ ముగ్గురు సభ్యులతో జస్టిస్ కె.ఎల్. మంజునాథ్‌గారు ఛైర్మన్‌గా బి.సి. కమీషన్‌ను ఏర్పాటుచేశామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ కమీషన్ పని ప్రారంభించి సుమారు 20 నెలలపాటు రాష్ట్రంలో అన్ని జిల్లాలు మరియు ప్రాంతాలు తిరిగి సమాచారాన్ని సేకరించిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, అంకితభావం ఉందని మరొక్కసారి రాష్ట్రప్రజలకు తెలియజేయాలి. ఇచ్చిన మాట ప్రకారం కాపులను బీసీల్లో చేర్చడానికి కమీషన్‌ను నియమించి ఆ కమీషన్ నివేదిక వచ్చేవరకూ ఈ వర్గాల్లో ఉన్న పేదవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికోసం ఒక కార్పోరేషన్‌ను కూడా ఏర్పాటుచేసి రూ.2100 కోట్లు కేటాయించి కాపులకు ఆర్థికంగా, సామాజికంగా వారియొక్క చదువుల గురించి గానీ, వారికి స్వయం ఉపాధి కల్పించడం కోసం గానీ రూ.2100 కోట్లు ఈమధ్య కాలంలో ఖర్చుచేసిన సంగతిని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. కమీషన్ ను నియమించి 20 నెలల సమయం గడిచింది. రెండు, మూడు సందర్భాలలో రాష్ట్ర క్యాబినెట్ కూడా దీనిపై తీవ్రంగా పరిగణించి కమీషన్‌కు లెటర్ వ్రాయడం జరిగింది. ఈ కమీషన్‌ను నియమంచిన సమయంలోనే మన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ద్వారా 8 నెలల సమయం పెట్టి ఈ 8 నెలల్లో నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని, త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని వారికి చెప్పడం జరిగింది. ఆ కమీషన్ 8 నెలల్లో నివేదిక సమర్పించలేదు. మళ్లీ రెండు లేదా మూడు సార్లు క్యాబినెట్‌లో చర్చించి కమీషన్‌కు లేఖలు వ్రాసినా సరే నివేదిక రాకపోవడం వల్ల కొంత ఆలస్యమైంది. నిన్ననే బీసీ కమీషన్ ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదికను నిన్ననే క్యాబినెట్‌లో కూలంకషంగా చర్చించామని కూడా ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో మనం ఇచ్చిన మాట ప్రకారం, నేడు కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాలను బీసీల్లో చేర్చాలని నిర్ణయించాము. ఈరోజు ఒక విధానం లేకుండా నాతో సహా ప్రతి ఒక్కరూ మా కులానికి చెందినవారు ఇంతమంది ఉన్నారు, మాకు న్యాయం చేయండి, మాకు రిజర్వేషన్లను కల్పించండని ఎవరికి నచ్చినట్లు వారు సంఖ్య చెప్పుకుని ఈ రాష్ట్రంలో మనం కాలాన్ని గడుపుతున్నాము. ఒక సరైన విధానం ప్రకారం ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని మన ముఖ్యమంత్రిగారు భావించారు. ఈమధ్య కాలంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సాధికారత సర్వే చేశాము. ఇంటింటికీ వెళ్లి ఈ రాష్ట్రంలో ఏ గ్రామంలో ఏ కులంవారు ఎంతమంది ఉన్నారో పూర్తిగా వివరాలన్నీ కూడా సేకరించాము. దీనిని కొంతమంది తప్పు పడుతున్నారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఏ కులాల వారైతే ఇంకా నమోదు కాలేదో మీరు వెంటనే నమోదు చేసుకుంటే వారిని కూడా ఈ లిస్టులో చేర్చే అవకాశం కూడా కల్పించే సంగతిని నేను మళ్లీ ఈ శాసనసభ ద్వారా రాష్ట్రప్రభుత్వం తరపున రాష్ట్రప్రజలకు తెలియజేస్తున్నాను. మొన్న జరిగిన సాధికారత సర్వేద్వారా కాపు కులానికి చెందిన వారు 38,09,362 మందిగా లెక్కలోకి వచ్చారు. ఇంకా ఎవరైనా ఇంకా మిగిలిపోతే వారు వచ్చి నమోదుచేసుకుంటే ఆ సంఖ్య కూడా పెరిగే అవకాశముంది. మొత్తం రాష్ట్ర జనాభాలో 8.78 శాతం కాపువర్గానికి చెందిన వారున్నారు. తెలగ కులానికి చెందిన వారు 4,81,362 మంది ఉన్నారు. మన రాష్ట్ర జనాభాలో 1.11 శాతం మంది తెలగ కులానికి చెందిన వారున్నారు. ఒంటరి కులానికి చెందినవారు 13,058 మంది ఉన్నారు. మన రాష్ట్ర జనాభాలో 0.03 శాతం మంది ఒంటరి కులానికి చెందిన వారున్నారు. బలిజ కులానికి చెందినవారు 7,51,031 మంది ఈ రాష్ట్రజనాభాలో ఉన్నారు. వారి శాతం 1.73 శాతంగా ఉంది. జస్టిస్ మంజునాథ్ గారి అధ్యక్షతన బీసీ కమీషన్‌ను నియమించిన తర్వాత వారు రాష్ట్రమంతా పర్యటించారు. 4 కులాలకు సంబంధించి 5.8 శాతం మంది ప్రజలు ఈరోజు పూరిగుడిసెల్లో నివసిస్తున్నారు. కాపులను ఎందుకు బీసీల్లో చేర్చాలని, వారిని బీసీల్లో చేర్చవలసిన అవసరం ఏముందని చాలామంది అడుగుతున్నారు. అందుకే ఈరోజు సామాజికన్యాయంగా మనం తీసుకున్నాము. ప్రతి కులంలో పేదవారున్నారు.

ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఈ రాష్ట్రప్రభుత్వం ధనవంతుడు, పేదవాడు అనే రెండు కులాలతోనే పనిచేయడం జరుగుతోంది. ఈ 4 కులాలకు సంబంధించి 5.8 శాతం మంది ప్రజలు పూరిగుడిసెల్లో, 1.58 శాతం మంది అపరిశుభ్రత వాతావరణంలో నేడు జీవనం సాగిస్తున్నారు. 16.30 శాతం మంది 15 నుంచి 24 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులు మధ్యలోనే చదువును ఆపివేస్తున్న సందర్భాన్ని కూడా ఒక్కసారి రాష్ట్రప్రజలకు నేను గుర్తుచేస్తున్నాను. 47.7 శాతం మంది అసంఘటిత రంగంలో కార్మికులుగా కూడా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేడు మన రాష్ట్ర జనాభాలో ఈమధ్యనే ఈ 4 కులాల కోసం జరిపిన సర్వే ప్రకారం 69.3 శాతం మంది నిరక్షరాస్యులు ఉన్నారని, 52.29 శాతం మంది తెల్ల రేషన్ కార్డులను కలిగి ఉన్నారని, 31.88 శాతం మంది బడిపిల్లలు చదువు మధ్యలోనే ఆపివేస్తున్నారని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. 64.41 శాతం మంది బి.పి.ఎల్. కుటుంబాలు ఈ కులాల్లో ఉండి జీవనం సాగిస్తున్న సంగతిని కూడా ఒకసారి రాష్ట్రప్రజలకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా 5.6 శాతం మంది మాత్రమే ఈ కులాలకు చెందిన వారు పట్టభద్రులుగా ఉన్నారు. కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాల్లో గానీ, ఉపాధిలో గానీ కేవలం 1.13 శాతం మంది మాత్రమే ఈ కులాలకు చెందిన ప్రజలున్నారు. ఈ గణాంకాలన్నీ చూసిన తర్వాత ఈ కులాల్లో కూడా చాలామంది పేదవారు ఉన్నారని, వీరందరికీ కూడా న్యాయంచేయాలని, ఇచ్చిన మాట ప్రకారం వీరిని కూడా బీసీల్లో చేర్చాలనే ఒక మంచి నిర్ణయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఈ విధంగా ఒక మంచి నిర్ణయం తీసుకుంటే, కాపులను బీసీల్లో చేర్చితే బీసీలకు అన్యాయం జరుగుతుందని, చాలా నష్టం జరుగుతుందని ఈమధ్య అనేకమంది రకరకాలుగా మాట్లాడడం జరిగింది. నేను బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అయిన తర్వాత గానీ, అవకముందు గానీ, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపై ఒక నమ్మకం, విశ్వాసం ఉన్నటువంటి వ్యక్తిగా నేను చెప్పాను. ఎందుకంటే, తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పునాదులపై పుట్టిన పార్టీ. నేడు బీసీలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అవకాశాలు వచ్చాయంటే ఆరోజు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు, ఈరోజు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని ఒక బీసీ నాయకుడిగా ఘంటాపథంగా నేను తెలియజేస్తున్నాను. ఆ ధైర్యంతోనే కాపులను బీసీల్లో చేర్చినా సరే బీసీలకు ఎటువంటి అన్యాయం కూడా జరగదని ఎన్నో సందర్భాల్లో మేము శాసనసభలో, శాసనపరిషత్తులో మరియు బయట బహిరంగ సభల్లో కూడా చెప్పడం జరిగింది. అయినప్పటికీ, చాలామంది దీనిని నమ్మలేదు. బీసీలకు అన్యాయం కాకుండా, బీసీలకు నష్టం లేకుండా ఏవిధంగా కాపులను బీసీల్లో

చేరుస్తారని వితండవాదం చేశారు. ఈమధ్య కాలంలో ఎంత దౌర్భాగ్య పరిస్థితులు వచ్చాయంటే, మన రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షపార్టీకి కూడా సామాజిక బాధ్యత ఉండాలి. ప్రతిపక్షపార్టీ అంటే ఏదో ఆషామాషీ కాదు. ప్రభుత్వంలో ఉన్నటువంటి అధికారపార్టీకి ఎంత బాధ్యత ఉంటుందో ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి కూడా అంతే బాధ్యత ఉంటుంది. దురదృష్టవశాత్తు, ఆ పార్టీ గురించి మనం మాట్లాడే అవసరం లేకపోయినా ఈ సందర్భంగా మన రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయాలి. మన రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షపార్టీ ప్రతి విషయాన్ని రాజకీయం చేసి రాజకీయ లబ్ధిని పొందాలని ఈరోజు ప్రయత్నిస్తోంది. అయినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు విజ్ఞులైనటువంటి వారు, తెలివైనటువంటి వారు. ఏ పార్టీ వారి సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు పనిచేస్తోందో వారికి తెలుసు. ఈరోజు రాష్ట్ర ప్రజలకు రాజకీయాలు, మోసాలు అవసరం లేదు. ఏ రాజకీయపార్టీ అయితే వారి శ్రేయస్సు గురించి, అభివృద్ధి కోసం పనిచేస్తోందో ఆ రాజకీయపార్టీని నేడు అభినందించడానికి, ఆరాధించడానికి ప్రజలు ఈ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నారు. ఈరోజు ఒక రాజకీయ పార్టీగా ప్రతిపక్షపార్టీ సభ్యులు రెండు నాలుకలతో మాట్లాడుతున్నారు. మరొకపక్క కాపులను చంద్రబాబునాయుడు గారు బీసీల్లో చేరుస్తామని హామీనిచ్చారు. ఆ హామీని నెరవేర్చడం లేదు, మోసం చేశారని కాపుల వద్దకు వెళ్లి వారు మాట్లాడారు.

9.30 AM

అధ్యక్షా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కాపులకు రిజర్వేషన్స్ కల్పించండం కోసం కమిషన్ వేశారు, కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. ఈరోజు కాపులకు మేలు చేసి, బీసీలకు అన్యాయం చేస్తున్నారని వారు ఒక పక్క బీసీలను రెచ్చగొట్టారు. ప్రతిపక్ష పార్టీ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తుంటే ఏమనాలో ఒక్కసారి ఆలోచించమని రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. ఈరోజు ఏది ఏమైనా సరే చెప్పిన విధంగా బీసీలకు నష్టం లేకుండా కాపులను బీసీలలోకి చేరుస్తామని చెప్పాం. నేను టీవీలో చూశాను. బీసీ జాతీయ సంఘం నాయకుడు శ్రీ ఆర్. కృష్ణయ్యగారు బీసీలందరూ ఏకమవ్వాలని, పోరాటం చేయాలని, రోడ్లు ఎక్కాలని చెబుతున్నారు. ఎందుకు రోడ్లు ఎక్కాలని ఈ సభ ద్వారా నేను వారిని అడుగుతున్నాను. ఈరోజు మేము తీసుకొచ్చినటువంటి బిల్లులో ఎక్కడైనా పాయింట్ శాతం బీసీలకు అన్యాయం జరిగితే, ఎవరైనా వచ్చి సాక్షాలతో చూపిస్తే ఇప్పడే, ఇక్కడే పదవిని వదలి బయటకు వెళ్లిపోతానని బీసీ మంత్రిగా ఛాలెంజ్ చేస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఎక్కడ నష్టం జరిగింది? 50శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. 50శాతం రిజర్వేషన్లలో ఇప్పటికే బీసీలకు 29శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాం. అందులో బీసీ 'ఏ' కు 7శాతం, బీసీ 'బీ' కు 10శాతం బీసీ ' సీ' కు 1శాతం బీసీ 'డీ' కు 7 శాతం ఉంది. ఈ మధ్య 'ఈ' గ్రూప్ పెడితే వారికి 4శాతం ఉంది. మొత్తం 29శాతం రిజర్వేషన్లు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు కల్పిస్తున్నాం. పెడ్యూల్డ్ కులాలకు 21శాతం దానిలో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు 6శాతం రిజర్వేషన్ ఉంది. మొత్తం చూస్తే 50శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈరోజు మరలా శాసనసభ ద్వారా 29శాతం బీసీలకు రిజర్వేషన్ ఉందని తెలియజేస్తున్నాను. కాపులకు రిజర్వేషన్ కల్పించడం వలన ఎక్కడా పాయింట్ శాతం కూడా బీసీలకు అన్యాయం జరగదని శాసనసభ ద్వారా ఘంటాపథంగా తెలియజేస్తునాను. 29శాతంలో 1శాతం అయినా తేడా జరగకపోతే బీసీలకు ఏరకంగా అన్యాయం జరుగుతుందని ఈసభ ద్వారా అడుగుతున్నాను. ఈరోజు కాపులకు రాజకీయంగా రిజర్వేషన్ కల్పిస్తే గ్రామాలలో వార్డు మెంబర్లు, సర్పంచుల నుండి బీసీలకు అన్యాయం జరుగుతుందని కొంత మంది వితండవాదం చేస్తున్నారు. అందుకే ఈ చట్టంలో రాజకీయంగా ఏమాత్రం కూడా అవకాశాలు లేవని స్పష్టంగా పొందుపరిచాము. అయినా ఎందుకు మనలో ఈ ఆందోళన అని అడగుతున్నాను? రాజకీయంగా రిజర్వేషన్లు ఇవ్వడం లేదు మనకు ఉన్నటువంటి రిజర్వేషన్లలో పాయింట్ శాతం కూడా తక్కువ చేయడంలేదు. మనకున్న పదవులలో ఇంకా ఎక్కువ వస్తున్న సందర్భంలో ఆ వర్గాలకు కూడా న్యాయం చేయాలి. ప్రజాస్వామ్యం అంటే ఏమిటి? ఈదేశంలో రాష్ట్రంలో ప్రతి పౌరుడు సంతోషంగా ఉండాలి. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి. పేదరికం లేని సమాజం చూడాలి. ప్రతి ఒక్కరూ మైకులు దొరికితే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాం. అమలు చేసేటప్పుడు దాని గురించి మనం బాధపడుతున్నాం. అయినా సరే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో బలహీనవర్గాలకు చెందిన ఒక మంత్రిగా ఈ ప్రజాస్వామ్య దేశంలో పేదరికంతో అణగారిన వర్గాలలో ఉన్న కొన్ని జాతులకు రిజర్వేషన్లు ఇచ్చే అవకాశం కలగడం బీసీ మంత్రిగా నేను సంతోషిస్తున్నాను. నిన్నటి వరకూ చినరాజప్పగారు మాట్లాడారు. రేపటి నుండి అచ్చెన్నాయుడు మాట్లాడాలని చాలా మంది అంటున్నారు. మాట్లాడవలసిన అవసరం లేదు. మొన్న జరిగిన ప్రజా సాధికార సర్వే ప్రకారం ఈ రాష్ట్రంలో 49.7శాతం మంది బలహీనవర్గాల 143కులాలు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నాయి. కాపులకు రిజర్వేషన్లు అమలవుతున్న సందర్భంలో ఏ ఒక్క కులానికైనా ఎక్కడైనా అన్యాయం జరిగితే నాదగ్గరకు రండి. నేను ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్లి దేనికైనా సరే తెగించి బీసీల పక్షాన మేమంతా నిలబడతామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంత స్పష్టంగా ఈ బిల్లు తీసుకొస్తుంటే దీనిని రాజకీయంగా వాడుకోవాలని చాలా మంది చూస్తున్నారు. చిన్న చితకా వర్గాలు ఉన్నాయి. ఈరోజు బీసీ సంఘం జాతీయ నాయకులు కృష్ణయ్యగారికి గానీ, రాష్ట్రంలో ఉన్న బీసీ సంఘాలకుగానీ నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఒక బీసీ మంత్రిగా, ఒక బలహీనవర్గాలకు చెందిన వ్యక్తిగా మనకు ఉన్న రిజర్వేషన్లలో గానీ, ఆర్థిక సామాజిక న్యాయంలో గానీ, ఎక్కడా వీసమంత తేడా లేకుండా ఇతర వర్గాలలో ఉన్నటువంటి పేదవారిని ఇందులో చేరిస్తే మనం స్వాగతించాలి. ముఖ్యమంత్రిగారు ఇలాంటి

కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందించాలి. ఎన్నో రోజుల నుంచి మన గ్రామాలలో పక్కన ఉన్న వర్గాలను, ఓట్లు కోసం వాడుకుని మోసం చేసి, దగా చేసి అధికారంలోకి వచ్చిన ఒక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నారని మనమంతా అభినందించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకే ఈ తీర్మానాన్ని తీసుకొస్తున్నాము. అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలి. చాలా మంది బలహీనవర్గ శాసనసభ్యులు ఉన్నారు. మీరు కూడా రేపటి నుండి గ్రామలలోకి వెళ్లినప్పుడు ధైర్యంగా మాట్లాడాలి. మీరు బీసీ ఎమ్ఎల్ఏలుగా ఉన్నారు కదా ! కాపులను బీసీలలో చేరిస్తే ఎందుకు మీరు మాట్లాడడం లేదని, ఎదురు తిరగలేదని చాలా మంది అంటారు. అలా మాట్లాడితే మా వర్గాలకు న్యాయం జరిగింది, మా వర్గాలకు అన్యాయం జరగలేదని మీరంతా గ్రామాలలో కూడా ధైర్యంగా చెప్పాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అయితే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారం అయ్యేది. కానీ, ఏదో నామమాత్రంగా జీవో ఇస్తే పరిష్కారం కాదని ఒక పద్ధతి ఉండాలని, బీసీ కమీషన్ వేసి 13 జిల్లాలకు పంపించి వారి స్థితిగతులను తెలుసుకున్నాము. వారిలో చాలా మంది పేదరికంలో పూరిగుడిసెలలో దారిద్ర్యం అనుభవిస్తున్నారు. చాలా మందికి చదువు, ఉద్యోగం, ఉపాధి లేవు. అన్నీ డీటైల్‌గా రిపోర్టు తీసుకుని ఈరోజు ఇక్కడకు బిల్లు తీసుకొచ్చి ఇక్కడ పాస్ అయిన వెంటనే శాసనమండలిలో కూడా బిల్లు పాస్ చేసి గవర్నర్‌గారికి పంపించి తర్వాత కేంద్రప్రభుత్వానికి పంపించమని చెబుతున్నాము. ఉన్న రిజర్వేషన్లలో నుండి ఇమ్మని చెప్పడంలేదు. అదనంగా 5శాతం కల్పించాం. కమిషన్ 4శాతంగానీ, 5శాతం గాని రిజర్వేషన్ కల్పించవచ్చని రిపోర్టు ఇచ్చింది. మేమంతా చర్చించుకుని 5శాతానికి చట్టాన్ని పొందుపరిచాము. ఇది రాష్ట్రప్రభుత్వానికి, తదుపరి గవర్నర్‌గారి ద్వారా కేంద్రప్రభుత్వం పరిధిలోకి వెళ్లనుంది. ఇంకొక అనుమానం ఉండవచ్చు. రిజర్వేషన్లలో 50శాతానికి భంగం కలిగించడంలేదు. కాపుల కొరకు అదనంగా 5శాతం రిజర్వేషన్ ఇచ్చి 'ఎఫ్' అనే కేటగిరి పెట్టి వారిని అందులో చేర్చమని కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఆర్టికల్ 9 లో దీనిని చేర్చమని స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. బీసీ వర్గాలు కొంతమంది స్వార్థపరుల మాటలు విని, చెప్పుడు మాటలు విని ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని మళ్లీ మళ్లీ కోరుకుంటున్నాను. నేను కూడా బీసీ వర్గానికి చెందినవాడను. బీసీలకు అన్యాయం జరిగితే ఈ బిల్లును మేము ఎందుకు శాసనసభకు తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి నానుతున్నటువంటి ఒక ప్రధాన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలచిపోతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏ నాయకుడికి అయినా సరే దమ్ము, ధైర్యం ఉండాలి. ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి వెనుక ఏదో వస్తుందని భయపడితే వారు నాయకులు కారు. సమస్యలు వస్తాయి. ప్రతీ సమస్యను అనుకూలంగా మార్చుకుని ఎవరైతే పరిపాలన చేస్తారో అటువంటి వారే నిజమైన నాయకులు. మా నాయకుడు చంద్రబాబునాయుడు గారు ఏదైనా సమస్య వస్తే భయపడరు. ఏదైనా ఇబ్బంది వచ్చినా భయపడరు. ఆ సమస్యను, ఆ ఇబ్బందిని అనుకూలంగా మార్చుకుని ప్రజలకు తెలియజేసి అందరి ఆమోదంతో కార్యక్రమాలను చేసే నాయకత్వ ప్రతిభ

చంద్రబాబునాయుడుగారిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు స్పష్టంగా చెబుతున్నాను. ఉన్న రిజర్వేషన్లలలో బీసీలకు నష్టం లేకుండా, కాపులకు రాజకీయ రిజర్వేషన్లు లేకుండా అదనంగా 5శాతం కలిపి కేంద్రప్రభుత్వానికి పంపించి వారి ఆమోదంతోనే ఒక పద్ధతి ప్రకారం చేయాలని ఈ బిల్లును రాష్ట్రంలో ప్రవేశపెట్టాము. బీసీ శాసనసభ్యులకు గానీ, కాపులకు గానీ, ఎందులోనైనా సరే ఏమైనా అనుమానాలు వస్తే మీరంతా చర్చించి మా దృష్టికి తెస్తే నేనుగానీ, ముఖ్యమంత్రిగారు గానీ ఆ అనుమానాలను నివృత్తి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మరొకసారి అందరూ ఆలోచించాలి. ఇది ఒక కులానికి, ప్రాంతానికి, మతానికి సంబంధించినది కాదు. సామాజిక బాధ్యతగా తీసుకున్నాము. కాబట్టి బీసీలు కూడా ముఖ్యమంత్రిగారి నిర్ణయానికి హర్షించాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఎక్కడైనా సరే వీసమంత అన్యాయం బీసీలకు జరిగితే మేమంతా బీసీలతో పోరాడతామని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఒక శాశ్వత పరిష్కారాన్ని పరిష్కరించే మంచి బిల్లు పెట్టే అవకాశం కల్పించినటువంటి మా నాయకుడు గౌరవ ముఖ్యమంత్రిగారికి హృదయపూర్వకమైన అభినందలు తెలియజేస్తూ, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని శాసనసభ్యులందరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

ఉ.9.40

శ్రీ బోండా ఉమమహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్)ః అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చరిత్రాత్మకమైన రోజు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలైనది. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్‌వారు మన దేశీయులు కాకపోయినా కాపు సామాజికవర్గంలోని పేదవర్గాలను గుర్తించి ఆరోజు వీరిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని రిజర్వేషన్లు కల్పించారు. అలా కొన్ని సంవత్సరాలు కొనసాగింది. తరవాత దామోదరం సంజీవయ్యలాంటి వారు తరవాత కొనసాగించాలని చూసినా కొన్ని రాజకీయశక్తులు ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని అత్యధిక కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల విషయంలో కాపులను పూర్తిగా మోసం చేసింది. అల్లాగే కాపులను ఓటుబ్యాంకుగా వాడుకొని మాత్రమే వదలివేసింది. వారు ఈ సమయంలో సభలో లేకపోరినా వారు కాపు సామాజికవర్గానికి చేసిన మోసాన్ని, అన్యాయాన్ని కాపుల దృష్టికి, రాష్ట్రంలోని ప్రజల దృష్టికి ఈ సభద్వారా తెలియజేయాల్సిన అవసరం మా అందరిపైన ఉంది. ముఖ్యంగా కాపు సామాజికవర్గం మీద కూడా ఉంది. 2004కు ముందు జాతీయపార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు అపుడు కాపులకు బీసీ హోదా కల్పిస్తామని, కాపు కార్పోరేషన్ ఏర్పాటుచేసి కాపులలోని పేదలకు ఆరోజు కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా మేనిఫెస్టోలో పెట్టింది. ఈరోడు మాట్లాడుతున్న వారి కుమారుడు గాని, వారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కానీ ఆ మేనిఫెస్టోలో భాగస్తులు.

కానీ అధికారంలోకి వచ్చిన 10సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉన్నా కూడా కనీసం పది రూపాయలు కూడా కాపుల అభ్యున్నతికి వెచ్చించలేదు. కాపు సామాజిక వర్గానికి చాలా మోసం చేశారు, అలా చేయడం చాలా దుర్మార్గం, దురదృష్టం. కానీ చంద్ర బాబు నాయుడుగారు 'వస్తున్నా మీకోసం' పాదయాత్రలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ఆర్థిక పరిస్థితులను, స్థితిగతులను చూస్తూ తూర్పుగోదావరి జిల్లాలోని కాపు సామాజికవర్గంలోని అత్యంత కటిక పేదరికాన్ని చూసి వారు చలించిపోయారు. సమాజంలోని అన్ని వర్గాలూ బాగుండాలని, పేదరికంలోని వర్గాలకు చేయూతనివ్వాలని, వారిని మిగతా సామాజికవర్గాలతో పైకి తీసుకునస్తేనే అందరూ బాగుంటారని నిర్ణయించుకున్నారు. అలాంటి సందర్భంలో ఇపుడు మాట్లాడుతున్న రాజకీయ పక్షాలు ఆనీ, కాంగ్రెస్ పార్టీ గానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గానీ, కాపు నాయకులమని చెప్పుకుంటున్న నాయకులు గానీ ఆరోజు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడైన చంద్రబాబు నాయుడుగారిని కలిసి మీరు కాపులను బీసీలలో చేర్చమని, మేనిఫెస్టోలో పెట్టమని కనీసం గుర్తు చేయని, అడగని సందర్భం, ఒక వినతిపత్రం కూడా ఇవ్వలేదు. తూర్పు గోదావరిలో పర్యటిస్తున్నప్పుడు వారికి వారే స్వయంగా చంద్రబాబు నాయుడుగారు కాపు సామాజికవర్గంలోని పేదవర్గాలకు చేయూతనివ్వాలని, మిగిలిన సామాజికవర్గాలతో సమానంగా పైకి తీసుకురావల్సిన అవసరముందని భావించి ఆరోజు మేనిఫెస్టోలో పెట్టడంతోబాటు ఒక నిర్ణయం తీసుకొని తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో ఒక ప్రకటన చేశారు. చంద్రబాబు నాయుడుగారు ప్రకటనచేసే నాటికి సుప్రీంకోర్టు తీర్పు కూడా రాలేదు.

2013 మార్చిలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరవాత భారతదేశంలోని 29 రాష్ట్రాలలో ఏ సామాజికవర్గానికైనా బీసీ హోదా కల్పించాలంటే కొన్ని విధివిధానాలను రూపొందించి వాటికి లోబడి మాత్రమే బీసీ స్టేటస్ కల్పించమని సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ తీర్పునిచ్చింది. ఆ తీర్పును అనుసరించి ఏదో ఒక ప్రకటన చేశాం, జీవో ఇచ్చామని కాకుండా భవిష్యత్తులో ఎవరైనా కోర్టుకు వెళితే, లేదంటే తరవాత వచ్చిన ప్రభుత్వవెమైనా ఆ జీవోను రద్దుచేసి మరలా కాపులను గందరగోళంలో పడేయకుండా ఉండడానికే ముఖ్యమంత్రిగారు ఆలోచించారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ భవిష్యతులో న్యాయపరమైన చిక్కులు రాకుండా, టెక్నికల్‌గా ఎటవంటి డిస్‌క్వాలిఫికేషన్ కాకుండా ఉండేందుకు బీసీ కమీషన్‌ను ఏర్పాటుచేశారు. ఆ తరవాత బీసీ కమీషన్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో పర్యటించింది. ముఖ్యమంత్రిగారు కాపులకు కార్పోరేషన్ కూడా ఏర్పాటుచేశారు. 70 సంవత్సరాల కాలంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా కాపు సామాజికివర్గానికి ఆర్థిక సహాయాన్ని చేసినది ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారే. కాబట్టి ఈ సభద్వారా నేను వారికి పాధాభివందనాలు చేస్తున్నాను. కాపులకు చంద్రబాబు నాయుడు గారు చేసిన ఈ సహాయాన్ని కాపులు ఎపుడూ మరచిపోలేరు.

ఇందాక మంత్రి అచ్చెన్నాయుడుగారు కూడ చెప్పారు. ప్రజాసాధికార సర్వేలో అన్ని విషయాలు పరిగణనలోకి తీసుకున్నారు. కాపుల ఆర్థిక పరిస్థితి, విద్యా పరిస్థితి, వారి వృత్తి, ఉద్యోగాల పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకొన్నప్పుడు దారుణమమైన విషయాలు వెల్లడి అయ్యాయి. కాపులలో రోజూ

రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు, రోజూ పనికి వెళితేనే గానీ పూట గడవని కుటుంబాలు చాలా ఉన్నాయి. అలాంటి కుటుంబాలను ఆదుకొనేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఏ కులమైనా ఆ కులంలో చదువుకున్న వారు ఉంటేనే అభివృద్ధి చెందుతుంది. విద్యతోటే ఏ కులమైనా అభివృద్ధి చెందుతుంది. అలాంటి విద్యకు ముఖ్యమంత్రిగారు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఉపకారవేతనాలు మంజూరు చేయడంతోబాటు విదేశాలలో విద్యను అభ్యసించడానికి రూ.10లక్షలు ఆర్థిక సహాయం చేయడంతో కాపు సామాజికవర్గం ఎపుడూ మరచిపోదు. విదేశాలలో ఉన్నతవిద్యనభ్యసించే కాపు విద్యార్థులకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో మేం కూడా పాల్గొన్నాం. మా తల్లి దండ్రులకు రూ.10లక్షల ఆస్తి లేదు, ముఖ్యమంత్రిగారు మేమెపుడూ ఊహించని విధంగా అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, మలేషియా, సింగపూర్, లండన్ వెళ్లి చదువుకుంటున్నామంటే ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల కాపులకు మేలు జరిగిందని ఆ పిల్లలు చెప్పారు. వారి తల్లిదండ్రులకు పది లక్షల రూపాయల ఆస్తి లేదు కానీ ప్రభుత్వం ఆ పిల్లలు చదువుకోడానికి పది లక్షల రూపాయలు ఇచ్చింది.

ఇపుడు బీసీలకు చెందిన నాయకులు, రాజకీయ పార్టీల ముసుగులో కొంత మంది మాట్లాడుతున్నారు. వారి రహస్య ఎజెండా వేరుగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీ హోదా అనుభవిస్తున్న 29శాతం రిజర్వేషన్లలో మేం ఏరోజు కూడా వాటా అడగలేదు. కాపులకు కల్పించే రిజర్వేషన్‌లో ఏ సామాజికవర్గానికి కూడా ఇబ్బంది లేకుండా కల్పిస్తామని చెప్పి ఆ మాటను నిలబెట్టుకున్నారు. బయట మాట్లాడుతున్న నాయకులు కొదరు కాపులకు రిజర్వేషన్ కల్పిస్తే తమకు నష్టం కలుగుతుంది అంటున్నారు. వారి నోటికాడ కూడు తీసుకొనే అవసరం మాకు లేదు. ఈ ప్రభుత్వానికి కూడా అలాంటి ఉద్దేశం లేదు. అదనంగా 'ఎఫ్' కేటగిరీ కల్పించి 5శాతం రిజర్వేషన్ కల్పించి విద్య, ఉద్యోగాలలో కాపులకు సహకారం అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం కానీ మిగిలిన 143 బీసీ కులాలకు కల్పించిన రిజర్వేషన్లు తగ్గించాలనే ఉద్దేశం కూడా ఈ ప్రభుత్వానికి లేదు. అలాగే కాపులకు కూడా అలాంటి ఉద్దేశం లేదు. కాపులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు అందరం కలిసి ఉంటున్నాం. మాలాంటి ఉన్నత స్థితిలో ఉన్న కాపులకు ఈ రిజర్వేషన్ ఉండదు.

9.50 AM

అధ్యక్షా, మేము పేద వర్గాలను ఆదుకోమన్నాం. పేద వర్గాలను ఆదుకోడానికి ముఖ్యమంత్రి గారే స్వయంగా ముందుకు వచ్చి ఈ ప్రభుత్వం రాగానే ఒక పద్ధతి ప్రకారం ఏర్పాటు చేయడం చాలా సంతోషం. కాపుల చరిత్రలో ఈ కాపు జాతి ఉన్నంత వరకూ ఈరోజు ఈ సభలో చర్చించే బిల్లు సువర్ణాక్షరాలతో లిఖించదగిన అంశం. ఇక్కడే భారతీయ జనతాపార్టీకి చెందిన మంత్రులు, నాయకులు కూడా ఉన్నారు. ఈ సభ తీర్మానం చేసి పంపించిన తరువాత దిల్లీలో కూడా పార్లమెంటులో, గౌరవ ప్రధానమంత్రి గారిని, సంబంధిత మంత్రులను కలిసి వేగవంతం చేసి ఈ రాష్ట్రంలో తీసుకున్నటు వంటి నిర్ణయాన్ని పార్లమెంటులో త్వరితగతిన చేసే విధంగా, బిల్లులు పాసై ఈ రిజర్వేషన్ల అమలును తీసుకు

వచ్చే బాధ్యత కూడా అందరి మీదా ఉంది. అది చేయాలని మీద్వారా వారిని కూడా కోరుకుంటున్నాం. ఏదేమైనా కాపు జాతి ఉన్నంత వరకూ చరిత్రలో మరువలేని ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం. కాపులకు న్యాయం చేసిన ఒకే ఒక్క నాయకుడు, నారా చంద్రబాబు నాయుడు గారని, చరిత్రలో సువర్ణాక్షరాలతో ఆ పేరు ఎప్పటికీ ఉండిపోతుందని తెలియచేసుకుంటున్నాను. ఎందుకంటే ఇవేళ ఈ సభలో కాపు, ఒంటరి, తెలగ, బలిజ అనే నాలుగు తెగలుగా పిలువబడే శాసనసభ్యులం దాదాపుగా 18 మంది ఉన్నాం. తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఇది సాధ్యమైంది.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు గారి టైములో హోంమంత్రి దగ్గరి నుంచి అనేక కీలకమైన పదవులు కూడా తెలుగుదేశం ప్రభుత్వంలోనే కాపులకు ఇచ్చిన సందర్భం కూడా కాపులు ఎప్పుడూ మరచిపోరు. ఎప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా మిగతా కులాలతోబాటు కాపులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన సందర్భం ఎప్పుడూ మరువలేం. ఇవేళ శాసనమండలిలో గానీ, శాసనసభలో గానీ, పార్లమెంటులో గానీ 24, 25 మంది ఛైర్మన్లుగా గానీ, నామినేటెడ్ పోస్టుల్లో గానీ సమ ప్రాధాన్యత మాకు వచ్చింది. కానీ ఇందాక మంత్రి గారు ప్రకటించిన సెన్సెక్స్ విషయంలో, పల్స్ సర్వేలో అంకెల విషయంలో ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పమని మంత్రివర్యులు చెప్పారు. ఒకసారి దానిని పునఃపరిశీలన చేయవలసిన అవసరముంది. ఎందుకంటే సంఖ్యాపరంగా కొన్ని అనుమానాలు వస్తున్నాయి. కాబట్టి మరలా పూర్తిగా ఆ సంఖ్య నిజమా, కాదా, లేదా మరలా ఏదైనా నియోజక వర్గాలుగా, మండలవారీగా, గ్రామాల వారీగా చెక్ చేయాల్సిన అవసరముంది. ఆ సంఖ్యాపరంగా కూడా చెక్ చేసి మాకు న్యాయం చేయమని కోరుతూ, కాపులకు న్యాయం చేసిన ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.కె.అప్పల నాయుడు (గజపతినగరం)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఏదైతే ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయం పై మాట్లాడానికి అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ, ఈ రోజు తీసుకున్న నిర్ణయం ఒక చారిత్రాత్మకంగా నిలిచి ఉంటుంది. ఎందుకంటే ఈ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఒక మార్కబుల్ సంఖ్యలో కాపులు ఉండటం, కాపుల్లో కూడా ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉండటం, ఎన్నో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు కూడా ఉన్నాయి. దారిద్ర్య రేఖకు దిగువున కూడా చాలా మంది కుటుంబీకులున్నారు. చదువుకోవాలంటే ఆర్థికపరమైన ఎన్నో సమస్యలు. ప్రతీరోజూ ఏదో ఒక పని చేయకపోతే ఆ పూట గడవని పరిస్థితుల్లో లక్షలాది కుటుంబాలు ఉన్న సంగతి అందరికీ తెలిసిన సంగతే. అయితే తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆరోజు మాట ఇచ్చిన ప్రకారం ఈ కాపులను బి.సి.ల్లో చేర్చడమనేది నిజంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కాపులందరికీ తెలుగుదేశం పార్టీకి, మన ప్రియతమ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి జీవితాంతం రుణపడి ఉంటామని మీద్వారా తెలియచేసుకుంటున్నాం.

అధ్యక్ష, నేను బి.సి.కులానికి చెందిన శాసనసభ్యుడిగా నాకు ప్రియతమ ముఖ్యమంత్రి గారు అవకాశం ఇచ్చారు. ఈరోజు కాపు రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యక్షంగా ఎన్నో పరిస్థితులను చూసిన వాళ్లలో అందరితోబాటు నేను కూడా ఉన్నాను. మా సోదరులు విజయవాడలోనే ఇప్పటికీ కూడా ఉన్నారు. ఆ కుటుంబాలు మొత్తం ఒ.సి. కేటగిరిలో ఉంటే చదువుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డ సంగతి నా కళ్లతో నేను చూసిన సంఘటనలున్నాయి. నేను కూడా చిన్నప్పుడు ఇక్కడ చదువుకునేటప్పుడు నాకు కూడా ఇబ్బంది వస్తుందని స్వర్గీయ మా తండ్రి గారు నన్ను విజయనగరం తీసుకుని వెళితే అక్కడ చదువుకోవడం వలన, బి.సి. సర్టిఫికేట్లు రావడం, దాని వలన చదువుకోవడానికి కూడా ఎన్నో అవకాశాలు కలిగాయి. ఎందుకంటే అప్పటి నుంచీ కూడా నేను చూసిన అనేక సందర్భాల్లో స్వయంగా మా కుటుంబాలే ఎన్నో ఇబ్బందులు పడిన సంఘటనలున్నాయి. చదువుకోవాలంటే రిజర్వేషన్లు లేక, ఆర్థికపరమైన సహాయం కావాలంటే అవకాశం రాక ఎన్నో కష్టాలు పడిన సంఘటనలు, నా కళ్ల ముందు, నాకు జరిగినవి స్వయంగా నాకు అనుభవాలున్నాయి. ఈరోజున ఆ కుటుంబాలను ఆదుకోవడానికి మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని మీకు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రతిపక్షాలు అనేక మాటలు మాట్లాడుతున్నారు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి వెళ్లినప్పుడు కాపులకు రిజర్వేషన్ లేదని మాట్లాడారు. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్టణం వస్తే అక్కడుండే బి.సి.లకు అన్యాయం జరుగుతున్నదని మాట్లాడిన సంగతులు కూడా మేము విన్నాం. అయితే నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి మా జిల్లాలకు సంబంధించిన వెనుకబడిన తరగతుల వాళ్లు కూడా హర్షం ప్రకటిస్తున్నారు. ఎందుకంటే చరిత్రలో నిలిచి పోయే నిర్ణయం మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు తీసుకున్నారని ప్రతీ ఒక్కరు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తూ మాకందరికీ ఫోన్లు కూడా వచ్చాయి. అంటే ప్రతిపక్షాలు చెప్పిన కల్లబొల్లి మాటలు గానీ, అబద్ధపు ప్రచారాలు గానీ ప్రజలు ఎక్కడా గుర్తించలేదు. ప్రజలందరూ కూడా ఈరోజు తీసుకున్న నిర్ణయం పట్ల చిత్త శుద్ధితో ఉండటమే కాకుండా వాళ్లు హర్షం ప్రకటించారు. వాళ్లందరూ ఒకటే చెబుతున్నారు. ఈరోజు కాపుల్లో ఆర్థిక అసమానతలు చాలా ఎక్కువగా ఉన్నాయి. చాలా ఇబ్బందులు పడే వాళ్లున్నారు. వాళ్లందర్నీ ఈ ప్రభుత్వం ఆదుకున్నందుకు కాపు జాతి మొత్తం నారా చంద్రబాబు నాయుడు గారికి రుణపడి ఉంటుందని ఒకటే మాట చెప్పడం మీదృష్టికి తీసుకు వస్తున్నాను. రిజర్వేషన్ల గురించి మాట్లాడుతున్నారు. ఒకసారి చూస్తే, పక్క రాష్ట్రమైన మన తమిళనాడులో 69 శాతం వినియోగించు కుంటుంటే, కర్ణాటక రాష్ట్రంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు వినియోగించుకుంటుంటే మనం ఎందుకు వినియోగించుకోకూడదని ఒక ఆలోచనకు వచ్చారు. ఇందాక పెద్దలు, మంత్రివర్యులు అచ్చెన్నాయుడు గారు మాట్లాడినప్పుడు చాలా చక్కగా వివరణ ఇచ్చారు. ఏ ఒక్క బి.సి.కి కూడా అన్యాయం జరుగకుండా

సమయం ఎక్కువ తీసుకున్నా, క్షుణ్ణంగా బి.సి.కమీషన్ వేసి ఎక్కడా ఏ బి.సి. కులానికి కూడా ఇబ్బంది కలుగకుండా అధ్యయనం చేశారు. 13 జిల్లాలు తిరిగి అక్కడుండే బి.సి. కులాలకు, కాపులకు గానీ ఏ ఇబ్బంది లేకుండా జరగాలని బి.సి.కమీషన్ నివేదిక తీసుకునే ఈరోజు మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో మాటలు చెప్పారు. కాపులను బి.సి.ల్లో చేరుస్తామని చెప్పి కాపుల ఓట్లు వేయించుకుని వాళ్లు వాడుకున్నారు తప్ప ఎక్కడా కాపు కులస్తులకు ఒక్క శాతం కూడా సాయం చేసిన సంఘటనలు గత పది సంవత్సరాల్లో ఎక్కడా లేవు. అయితే తెలుగుదేశం పార్టీ మొట్ట మొదటి నుంచీ కూడా కాపు సామాజిక వర్గాన్ని ఎప్పుడూ కూడా ప్రోత్సహిస్తూనే ఉంది.

10.00 AM

ఎంతో మంది నాయకులను కేంద్రానికి పంపించారు. అలాగే ఈరోజు చినరాజప్ప గారు గానీ, పెద్దలు నారాయణ గారు గానీ, పెద్దలు గంటా శ్రీనివాసరావు గానీ, మా సోదరుడు బోండా ఉమామహేశ్వరరావు గారు గానీ, మేమందరం కూడా రాజకీయాల్లో ఉన్నామంటే తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రోత్సాహం వల్లనే ఈరోజు ఇక్కడ ఉన్నామని మీకు తెలియజేసుకుంటున్నాను. ఖచ్చితంగా,మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఈరోజు తీసుకున్న నిర్ణయం ఏ ఒక్క బీసీ కులానికి గానీ, ఎవ్వరికీ కూడా ఇబ్బంది జరగకుండా చాలా జాగ్రతలను తీసుకొని చేశారు. అలాగే మా జిల్లాలో ఉండే వెనుకబడిన తరగతుల వారు ఎవ్వరు కూడా ఇబ్బంది పడటం లేదు. వాళ్లు మరలా ఈ తీసుకున్న నిర్ణయానికి మద్దతిస్తున్నారని తమరి ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల యావత్ కాపు జాతి మొత్తం కూడా ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఋణపడి ఉంటామని, తమరి ద్వారా తెలియజేసుకుంటూ ఒక చక్కటి అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలను తెలియజేసుకుంటు సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. అచ్చెన్నాయుడు ः చిన్న రికార్డు కరెక్షన్ సార్. ఇది మనం పంపించిన తర్వాత ఆర్టికల్-9 కాదు, షెడూల్-9 లో పెట్టి చేయమని కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తున్నాము.

డా. కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ः అధ్యక్షా, ఈరోజు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం పైన ఒక బీసీ మహిళగా, బీసీ శాసనసభ్యురాలిగా మాట్లాడే అవకాశం కలిగినందుకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే ఇదొక చరిత్ర. కాపులను బీసీల్లో చేర్చాలనేది వారి చిరకాల వాంఛ. ఎన్నో సంవత్సరాలుగా వారు పోరాడుతున్నారు. మాలో కూడా ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా వెనుకబడి ఉన్నాము, మమ్మల్ని కూడా బీసీల్లో చేర్చండి, మేము కూడా ఎదిగే అవకాశాన్ని ఇవ్వండని కోరుకుంటున్నారు. మరి గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు గానీ, తర్వాత

వచ్చిన ముఖ్యమంత్రులు గానీ, ఎన్నికల ముందు కాపులను బీసీల్లో చేరుస్తామని మాట ఇస్తారు, ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ మాట నీటి మీద మాటగా మారిపోతోంది. సంవత్సరాలు గడిచిపోయాయి వాళ్లకు ఎలాంటి న్యాయం జరగలేదు. అయితే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు 2014 ఎన్నికల ముందు, ఎన్నికల మేనిఫెస్టోలో కాపులను బీసీల్లో చేరుస్తామనేది మేనిఫెస్టో అంశాల్లో చేర్చి, వారికి మాట ఇవ్వడం జరిగింది. అయితే గత మూడు సంవత్సరాలుగా ఏ విధంగా వీరిని బీసీల్లో చేర్చాలి? ఇక్కడ క్యాబినెట్‌లో గానీ, శాసనసభలో గానీ, నిర్ణయం తీసుకొని పంపించడమే కాదు, నిర్ణయం తీసుకున్నాక న్యాయబద్ధంగా, టెక్నికల్‌గా ఎలాంటి అభ్యంతరాలు, అవాంతరాలు రాకుండా ఉండేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలని ఆలోచించి, కేఎల్ మంజునాథ్ గారి ఆధ్వర్యంలో బీసీ కమీషన్‌ను వేయడం జరిగింది. వారు 13 జిల్లాల్లో పర్యటనలు చేసి, కాపులు, తెలగ, ఒంటరి, బలిజ ఈ కులాల వారు ఏ విధంగా ఉన్నారు? వారి ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉంది? సామాజిక పరిస్థితి ఏ విధంగా ఉంది? వారి విద్యా ఏ విధంగా ఉంది? డ్రాప్‌అవుట్స్ ఎంత మంది ఉన్నారు? ఏ విధమైన ఇన్‌శానిటరీ కండీషన్స్‌లో వాళ్లు బ్రతుకుతున్నారు? పూరి గుడిసెల్లో ఎంత మంది ఉన్నారు? అనే వివరాలను చాలా పెద్దఎత్తున వారు స్టడీ చేసి ఒక నివేదికను ఇవ్వడం జరిగింది.

ఆ నివేదికలో నాలుగు నుండి అయిదు శాతం, కాపు, తెలగ, ఒంటరి, బలిజ కులాలకు రిజర్వేషన్ ఇవ్వొచ్చు అనేది నిన్ననే వారు తెలియజేశారు. అయితే నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారు నాలుగు నుంచి అయిదు శాతం రిజర్వేషన్‌ను ఆ నాలుగు కులాలకు ఇవ్వొచ్చు అని ఇచ్చిన నివేదికను ఆధారంగా తీసుకొని, 5 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని ముఖ్యమంత్రి గారు నిన్న క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈరోజు మరి శాసనసభకు దానిని తీసుకురావడం జరిగింది. అయితే ఈ సందర్భంలో కాపులందరూ చాలా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా శాసనసభ్యులందరం కూడా ఈ శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజానీకం అందరి అభిప్రాయంగా వారికి అభినందనలు, కృతజ్ఞతలు, ధన్యవాదాలను తెలియజేస్తున్నాం. అయితే ఇందులో ఇంకొక విషయం ఉంది. ఈరోజు ఏదైతే ప్రతిపక్ష పార్టీలు, ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి గారి గురించి అందరికీ తెలుసు. వారు ఎప్పుడూ కూడా అభివృద్ధి నిరోధకులుగా ఉంటారు. ఎవరికీ న్యాయం జరిగే దిశగా వారు ఆలోచించరు. రెండు నాలుకల దోరణిని అవలంభిస్తారు. కాపులకు రిజర్వేషన్‌ను ఇవ్వనంతవరకు సిఎం గారు నిర్ణయం తీసుకోవడం లేదు, ఎందుకు నిర్ణయం తీసుకోకూడదు, క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకొని వెంటనే ప్రకటించొచ్చు కదా అని అనేక పర్యాయాలు ఆయన

మాట్లాడటం జరిగింది. అయితే ఈరోజు రిజర్వేషన్‌ను ప్రకటించిన తర్వాత మళ్లా బీసీలకు అన్యాయం జరిగిపోతుందని ఇంకొక వైపు లేవలెత్తుతున్నారు. అయితే ఈ సందర్భంగా బీసీలుగా మేమందరం కూడా ఒకే విషయాన్ని ఈ శాసనసభ ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న బీసీ ప్రజానీకానికి తెలియజేస్తున్నాం. మా నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, వారు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు, ఇచ్చిన మాటను ఎక్కడా తప్పే ప్రసక్తి ఉండదు. అయిదు శాతం రిజర్వేషన్‌ను ఇవ్వని వారు ఏదైతే నిర్ణయం నిన్న తీసుకున్నారో, బీసీ రిజర్వేషన్లను అతిక్రమించకుండా, 29 శాతం బీసీలకు ఇస్తాము దానిని ఇస్తునే, అదనంగా 5 శాతం కాపులకు ఇవ్వడం జరుగుతుందని చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారు తెలియజేయడం జరిగింది. అలాంటి సందర్భంలో 29 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇస్తూ , వారి విద్యా ఉద్యోగ అవకాశాల్లో గానీ, రాజకీయ అవకాశల్లో గానీ ఎలాంటి మార్పులు ఉండవని, చాలా ఖచ్చితంగా చెప్పిన తర్వాత మరి ఈ విధంగా తప్పుడు ప్రకటనలు చేస్తూ, తప్పుడు ఆలోచనలను ప్రజల్లో రేకెత్తిస్తూ రెండు నాలుకల ధోరణితో మాట్లాడుతున్న ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిగారి మాటలను నమ్మవద్దని తెలియజేస్తున్నాము.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఏదైతే మాట ఇస్తారో ఆ మాటకు కట్టుబడి ఉంటారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్ర విభజన తర్వాత రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కూడా, ఋణమాఫీ నిమిత్తం రైతాంగానికి ఇచ్చిన మాట కోసం రూ.24 వేల కోట్లను ఖర్చు చేయడం గానీ, డ్వాక్రా మహిళలకు ఇచ్చిన రూ.10 వేల కోట్లు గానీ, పెన్షన్‌ను అయిదు రెట్లు పెంచి రూ.200 నుంచి రూ.1000 చేయడం గానీ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా, ఇచ్చిన మాట కోసం నిధులను వెచ్చించి ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిది. అలాంటి పరిస్థితుల్లో ఏదైతే బీసీలు ఈ రాష్ట్రంలో ఉన్నారో ఆ బీసీల యొక్క మనుగడ కోసం, వారి అభ్యున్నతి కోసం, ఎక్కడా ఏ విధమైన అడ్డంకులు లేకుండా చూసుకునే బాధ్యత ముఖ్యమంత్రి గారిది. వారు ఇచ్చిన మాట ఎప్పుడు కూడా తప్పరు. ఆ విధంగా అనేక సందర్భాలో మనం ప్రూవ్ చేసుకున్నాం. కనుక ఈరోజు బీసీలు మంత్రులుగా ఉన్నారు. బీసీ మహిళగా నేను చదువుకున్నాను. బీసీ మహిళగా డాక్టర్‌గా ఉద్యోగం పొందాను. తర్వాత జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా రెండు సార్లు అవకాశం పొందానంటే అది బీసీ మహిళను కాబట్టే ఆ విధంగా అవకాశం వచ్చింది. తర్వాత మళ్లీ ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా నాకు అవకాశం వచ్చిందంటే, అది బీసీ మహిళ కావడం వల్లనే అవకాశం వచ్చింది. బీసీలుగా పుట్టిన మేము ఇన్ని ఉన్నతమైన పదవులను పొందామంటే, అది తెలుగుదేశం పార్టీలోనే సాధ్యం. ఈరోజు ఇంత మంది బీసీ వర్గానికి చెందిన శాసనసభ్యురాళ్లుగా సభలో ఉన్నారు. అనంతలక్ష్మీ గారు గానీ, లక్ష్మిగారుగానీ, గీత

గారు గానీ, సుగుణమ్మ గారు గానీ, సత్యప్రభ గారు గానీ, ఇంత మందిమి ఇక్కడ శాసన సభ్యురాళ్లముగా ఉన్నామంటే, మేము బీసీలము కాబట్టి. అదేవిధంగా పురుషుల్లో కూడా అనేక మంది బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారు. కనుక ఈ పార్టీకి ఈ ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి బీసీలు మూల స్థంభాలు. ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో, ఈ ప్రభుత్వానికి బీసీలకు అన్యాయం చేయడమనేది ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉండదనే విషయాన్ని రాష్ట్రంలో ఉన్న బీసీలందరికీ చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాను. మేమంతా కూడా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో వారి మీద మాకు ఒక నమ్మకం ఉంది. ఎప్పుడు కూడా పేద ప్రజానీకానికి న్యాయం చేసి, అన్ని వర్గాల వారికి న్యాయం చేసే దిశగా ముఖ్యమంత్రి గారు పని చేస్తారు. కనుక బీసీలందరూ ఎలాంటి అపోహలకు, ఎలాంటి తప్పుడు ఆలోచనలకు వెళ్లకుండా, ఈ ప్రభుత్వం పైన ముఖ్యమంత్రి గారి నేతృత్వంపైన నమ్మకం ఉంచి ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా వాళ్లందరినీ మనస్ఫూర్తిగా వేడుకుంటూ తమరి దగ్గర సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

10.10 AM

మిస్టర్ స్పీకర్: జ్యోతుల నెహ్రూ గారూ..

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు రాష్ట్ర చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించే రోజుగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే, దశాబ్దాల తరబడి బి.సి.లుగా ఆర్థికంగానూ, సామాజికంగానూ వెనుబడినటువంటి ఒక కులంగా ఉంటూ బి.సి.లుగా కావాలని ఎన్నో పోరాటాలు చేసినటువంటి ఈ కాపు జాతికి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాటను నిలుపుకునే విధంగానూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగానూ ఈనాడు ఒక చక్కని నిర్ణయం తీసుకుని ఇటు ఏ ఒక్కరికి కూడా నష్టం లేకుండా గతంలో రిజర్వేషన్లు పొందుతున్నట్టి వర్గాలకు వీసం మాత్రం నష్టం లేకుండా, కాపులకు 5% రిజర్వేషన్లు ఇచ్చి వారి చిరకాల వాంఛ తీర్చినందుకు ముఖ్యంగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి, అలాగే నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నటువంటి కేబినెట్ సహచర సభ్యులందరికి ప్రత్యేకంగా ఈ శాసనసభ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు కాపుల తరఫున తెలియజేస్తున్నాను. ఈనాడు ఏదైతే కాపులు ఆశగా ఎదురుచూస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని సఫలీకృతం చేసి 9th షెడ్యూలుకు పంపించడానికి ఈ సభ ద్వారా తీర్మానం చేశారో, ఆ 9th షెడ్యూల్లో మళ్లీ చేర్చి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు కూడా, ఇది అమలు జరిగే వరకు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు పూర్తి బాధ్యతను తీసుకుంటారనేటటువంటి పరిపూర్ణ విశ్వాసం నాకుంది. కచ్చితంగా దాన్ని కూడా సాధిస్తారు. ముఖ్యంగా ఈ సభ ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి కాపు సోదరులందరిని కూడా ఒకటే కోరుతున్నాను. మనం ఎన్ని జన్మలెత్తినా సరే ఇవాళ వచ్చినటువంటి విద్యాపరంగా,

సామాజికపరంగానూ, ఉద్యోగపరంగానూ ఒక సాంఘిక సమానత్వం చేకూర్చడానికి అవకాశం కల్పించినటువంటి గౌరవ ముఖ్యమంత్రి గారిని మాత్రం మనం ఎన్ని జన్మలెత్తినా కూడా మర్చిపోకూడదు, ఇటువంటి మహోపకారం చేసినటువంటి ఆ మహానీయుడుకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలును నేను తెలియజేసుకుంటూ, అలాగే ఆంధ్ర రాష్ట్ర కాపుసోదరులందరు కూడా ఏకోన్ముఖంగా ఆయనకు మద్ధతివ్వాలని చెప్పి కోరుకుంటూ, కాపులను రిజర్వేషన్ల నందు చేర్చినందుకు ప్రత్యేకంగా ఈ సభకు కూడా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా, మీకు నమస్కారం. ఈ రోజు 02nd December, 2017 కాపు సామాజిక వర్గానికి ఒక మైలురాయిగా చెప్పుకోవచ్చు. ఎంతో కాలం నుంచి, ఎన్నో సంవత్సరాల నుంచి సుమారు 55 సంవత్సరాల నుంచి కూడా కాపు సామాజిక వర్గం బి.సి.లుగా కావాలనే డిమాండ్‌తో ఎన్నో యేళ్లుగా ఉద్యమాలు కూడా చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో కొన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికలకు ముందు మాత్రం మేం కాపు సామాజిక వర్గాన్ని బి.సి.ల్లో చేరుస్తామని చెప్పి, తీరా ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన తరువాత ఆ అంశాన్ని మర్చిపోవడమనేది అందరికీ తెలిసిన విషయమే. అదే పద్ధతి కొనసాగించకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఒక నిర్ణయాన్ని తీసుకుని కాపులకు రిజర్వేషన్ కల్పించే అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగింది. కాపు సామాజిక వర్గాన్ని బి.సి.ల్లోకి చేరుస్తామని చెప్పి వారు చెప్పడం జరిగింది. చెప్పిన తరువాత జస్టిస్ మంజునాథ్ గారి కమీషన్‌ను అందు నిమిత్తం ఏర్పాటుచేయడం జరిగింది. నిన్నే రిపోర్టు కూడా ఆ కమీషన్ నుంచి వచ్చిందని మాకు అనధికారికంగా తెలిసింది. కానీ, రిపోర్టైతే టేబుల్ మీద లేదు. మాకైతే ఇవ్వలేదు. ఏది ఏమైనప్పటికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్నటి కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం చేసి, కాపు సామాజిక వర్గాన్ని బి.సి.లుగా మార్చడానికి చేసిన ఈ బిల్లును మనమందరం కూడా ఆహ్వానించవల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారికి, కేబినెట్‌లో ఉన్న మంత్రులకు, ఇక్కడ ఉన్న సహచర ఎమ్మెల్యేలకు, తమరికి కూడా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అందుకు గల కారణం ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తోన్న కాపు సామాజిక వర్గానికి ఈరోజు ఒక మంచి రోజు.

అధ్యక్షా, ఇదే సందర్భంగా చాలా మంది అగ్రవర్ణాలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. పేరుకైతే అగ్రవర్ణం. కానీ, పేదరికంలో, బీదరికంలో ఎన్నో కష్టాలు పడుతున్నవారు కూడా వారిలో చాలా మంది ఉన్నారు. ఆ అగ్రవర్ణాల వాళ్లు అర్థికపరంగా వెనుకబడి ఉండి, పేరుకు మాత్రమే అగ్రవర్ణంలో ఉన్న వాళ్లకు కూడా న్యాయం చేయాల్సిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రి గారి మీద ఉంది. అందు నిమిత్తం కూడా సత్వరమే ప్రభుత్వపరంగా మంచి నిర్ణయం చేసినట్లైతే మిగిలిన సామాజిక వర్గాలు కూడా సంతోషపడతాయి.

అధ్యక్షా, అట్లాగే తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ఎన్నికలకు ముందే రజక సామాజిక వర్గాన్ని కూడా ఎస్సీ సామాజిక వర్గం క్రింద ఎస్సీ రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఆ వర్గానికి కూడా న్యాయం చేయవల్సిన బాధ్యత, అవసరం ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే, రజకులు చేస్తున్న పని అందరి బట్టలు ఉతకడమే కాకుండా అన్నింటికి వారి సేవలు అవసరమౌతున్నాయి. కాబట్టి వారి కోరిక మేరకు రజక కమ్యూనిటిని ఎస్సీ కమ్యూనిటిగా ప్రభుత్వపరంగా మనం మార్చవల్సిన అవసరమైతే ఉందనిచెప్పి మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. అలాగే, అగ్రవర్ణాలకు కూడా న్యాయం చేయవల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మరొకసారి గౌరవ ముఖ్యమంత్రి గారికి సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. చాలా మంది బీదరికంలో అగ్రవర్ణాలకు చెందిన వాళ్లున్నారు. నేనొకసారి పి.ఎ.సి. కమిటీ తరఫున శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్లాను. అక్కడకు వెళ్లితే మట్టి గంపలు, తట్ట గంపలు మోస్తూ, కూలీపనిచేస్తున్నవాళ్లు ఉన్నారు. ఆ సందర్భంగా నేను వారితో ముచ్చటించాను. మీరెక్కడ నివాసం ఉంటున్నారని నేనడిగితే, వాళ్లు పాకలు చూపించారు. దగ్గర్లోని పాకల్లో నివాసం ఉంటున్నామని వారు చెప్పడం జరిగింది. వాళ్లు నన్నెందుకు వచ్చి కలిశారంటే, వాళ్లు కూడా మా సామాజిక వర్గం కాబట్టి, లేకుంటే ఇంకా ఇతర అగ్రవర్ణ సామాజిక వర్గంలో ఉన్న వారు. వారు చెప్పిన విషయమే అది. ఎంతో బాధల్లో ఉన్నామండి, పేరుకైతే మంచి పేర్లు పెట్టుకుని ఉంటున్నాం, ఆ ఉన్న ఊరిలో ఇటువంటి తట్టలు మోసే పని, కూలీ పని చేస్తే మా పరువు పోతుంది, వీలుపడదనే ఉద్దేశంతో ఇతర జిల్లాలకు వలసలపై వచ్చి మేం పనులు చేసుకుంటున్నామని చెప్పి వాళ్లు చెప్పడం జరిగింది. ఆర్థికంగా, వెనుకబడిన అగ్రవర్ణాల్లో ఉన్న సామాజిక వర్గానికి కూడా దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు మిగిలిన వర్గాలకు ప్రభుత్వపరంగా ఏ విధంగా న్యాయం చేస్తున్నారో, అదే విధంగా న్యాయం చేకూర్చవల్సిన అవసరముందని చెప్పి మరొకసారి మీద్వారా వారికి తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం కల్పించిన మీకు కూడా నా ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: బండారు సత్యనారాయణ మూర్తి గారూ..

శ్రీ బండారు సత్యనారాయణమూర్తి (పెందుర్తి): అధ్యక్షా, ధన్యవాదాలు. సమాజంలో పుట్టిన ప్రతి మానవుడు కూడా తను అభివృద్ధి చెందాలని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, ఆలోచన చేస్తుంటారు. దురదృష్టమేమిటంటే, అనేక కులాలు, అనేక మతాలు ఒక రకంగా మన దేశంలో ఉన్నాయి. అయినప్పటికి కూడా సామాజికంగా అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఆ ఇబ్బందుల్లో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఎవరైతే వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తోన్న కులాలున్నాయో ఆ కులాల్లోనే వ్యత్యాసాలొచ్చాయి. ఎవరైతే ఈరోజు వ్యవసాయ కులాల్లో గ్రామాల్లో జీవిస్తున్నటువంటి వెనుకబడిన వర్గాలున్నాయో ఆ వర్గాలతో పాటు సమానంగా జీవిస్తోన్న వర్గం కాపు సామాజిక వర్గం.

అధ్యక్షా, నేను ప్రాతినిథ్యం వహిస్తోన్న నియోజకవర్గమైన పెందుర్తి అత్యంత కాపు సామాజిక వర్గమున్న నియోజకవర్గం. కానీ, వాళ్లకు ఆ వ్యత్యాసం లేదు. ఎందుకంటే, నన్ను నాలుగు పర్యాయాలు

ఎన్టీ రామారావు గారి దయ వలన, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దయ వలన శాసనసభ్యుడిగా నా నియోజకవర్గ ప్రజలు ఎన్నుకున్నారు. అంటే, వాళ్లకు గ్రామాల్లో వ్యత్యాసం లేదు. ఏ రకమైన భేదాలు లేవు. కానీ, ఎందుకో వ్యవసాయం మీద ఆధారపడి నిరుపేదలుగా ఉన్నటువంటి కాపు సామాజిక వర్గాన్ని ఆరోజున ఎందుకు అగ్రవర్ణాలుగా చూశారనేది నాకే అర్థంకానటువంటి పరిస్థితి. నేను శాసనసభ్యుడిగా ఉంటూ ఒక పాఠశాలకు వెళ్లడం జరిగింది. ఆ సందర్భంగా ఒక చిన్న అబ్బాయి, ఏడవ తరగతి చదువుతోన్న విద్యార్థి నా వద్దకు వచ్చి ఒక మాట చెప్పడం జరిగింది. ఏమనంటే, ''అంకుల్, నాకు స్కాలర్‌షిప్ ఇవ్వరట, నేనేమి తప్పు చేశాను'' అని ఆ విద్యార్థి అడిగినప్పుడు నాకు కళ్లెంబడి నీళ్లు పడ్డాయి. ఏమిటి ఈ దౌర్భాగ్యం? వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి, ఒక పేదవాడిగా వచ్చి స్కూల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థి, తన పక్కనుండే వేరే కులానికి చెందిన విద్యార్థి స్కాలర్‌షిప్పు మొత్తం తీసుకుంటూ అనుభవిస్తుంటే, నిర్భాగ్యుడిగా ఒక హాస్టల్ సీటు కూడా పొందలేనటువంటి పరిస్థితి కనబడినప్పుడు మేమేమి సమాధానం చెప్పలేని పరిస్థితిని, రోజులను ప్రస్తుతం చూస్తున్నాం. నేను కూడా గతంలో బి.సి. కమిటీలో మెంబర్‌గా ఉన్నప్పుడు కమిటీ తరఫున మేం ఆరోజున అన్ని జిల్లాలకు సమీక్ష సందర్భంగా క్షేత్రస్థాయిలో పోతుంటే ప్రతి జిల్లాలో కూడా ఇవే సమస్యలు కమిటీ దృష్టికి రావడమనేది జరిగేది. అదే కోవలో కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజానీకం కూడా అనేక సందర్భాలుగా వచ్చి మమ్మల్ని అడిగినటువంటి కోరికె ''మమ్మల్ని కూడా బి.సి.ల్లో చేర్చమని''. ఈ డిమాండ్ ఈరోజుది కాదు. ఆరోజున దామోదరం సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించేటప్పుడు ఆలోచించిన పరిస్థితి.

10.20 AM

ఈ డిమాండ్ ఇప్పటిది కాదు అధ్యక్షా ఆనాడు దామోదం సంజీవయ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలం నుండి ఆలోచించిన పరిస్థితి. అప్పటి కేబినెట్‌లో పనిచేసినటువంటి ఆనాటి కళా వెంటకరావు గారు ఏదో దృక్పథంతో దానిని నిలుపుదల చేయడం అప్పటినుండి 60-70 సంవత్సరాలుగా ఈ ఉద్యమం నడుస్తోంది. ఏ మంత్రి వచ్చినా, ఏ ప్రభుత్వం వచ్చినా ఈ ఉద్యమం ఆగకుండా కొనసాగుతోంది. అనేక సందర్భాలలో వారు మాకు ఏమి అక్కర లేదు, మీతోపాటు మాకు రిజర్వేషన్ ఇవ్వండి, కొంత న్యాయం చేయండి, మమ్మల్ని బీసీల్లో చేర్చండి అని అడుగుతుంటే ఎవరూ చేయని పరిస్థితుల్లో మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆనాడు పాదయాత్ర చేస్తుంటే ప్రతి ఇంటికి, గడపకు, ప్రతి గల్లీకి వెళ్లినప్పుడు స్వయంగా కాపులు వచ్చి చెప్పుకుని వారి హృదయాన్ని కాపులు కదిలించారు. వారి హృదయం కదలడంతోటే... ఇందుకు ఎవరూ సాహసించలేదు. ఎందుకంటే బీసీలకు వ్యతిరేకులం అయిపోతున్నాం, బీసీలకు దూరం అయిపోతున్నామనే రాజకీయ ఆలోచనతో ఆరోజు దూరంగా పెట్టని సందర్భంలో మన ప్రియతమ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దీనిపై దృష్టి సారించి వారికున్న విశాల దృక్పధంతో ఆనాడు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అమలు చేయడం కోసం ఏదో గత ప్రభుత్వాల మాదిరిగా... విజయ భాస్కరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో.. ఆనాడు తమరు కూడా శాసనసభ్యులుగా ఉన్నారు. అప్పుడు ఒక జి.ఓ ఇచ్చారు. ఆ జి.ఓ కేవలం.. చనిపోయిన వ్యక్తిని మనం విమర్శించ కూడదు. ఆ జి.ఓ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన జి.ఓ.. వ్యక్తి గతంగా మాట్లాడం కాదు ప్రభుత్వం కంటి తుడుపుగా జి.ఓ ఇచ్చి పండగ చేసుకునే పరిస్థితి చేస్తే.. దండుకున్నారు, పండగ చేసుకున్నారనే పరిస్థితి చేస్తే, అది సాధ్యం కాదని ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఈ కార్యక్రమానికి నాంది పలికి కాపు వర్గానికి దేవుడుగా మారారు.

అధ్యక్షా, నేను కూడా బీసీ వర్గానికి చెందిన వ్యక్తినే, చాలా మంది చెబుతున్నారు బీసీలకు అన్యాయం జరిగిందని ఎన్.టి. రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు, ఏనాడూ అయినా బీసీలం గర్వంగా ఉన్నాం అంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోనే అని గర్వంగా చెప్పవగలం.

(ఈ సందర్భలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

యర్రం నాయుడు గారి వంటి వ్యక్తిని కేంద్ర మంత్రిని చేసిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికే ఉంది. అందుచేత తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆదరణ కాని అనేక సంక్షేమ కార్యక్రమాలు కాని చేపట్టిం. ఈ రాష్ట్రంలో ఒక వ్యక్తి ఉద్యమాలు చేస్తున్నారు, ప్రజలను రెచ్చగొట్టే పరిస్థితి చేస్తున్నారు. తెలంగాణాలో ఉండి ఆంధ్రులు ద్రోహులు అని చెప్పి తెలంగాణ ఉద్యమానికి నాంది పలికి ఈరోజు తెలంగాణాలో ఒక సముచిత స్థానం మన పార్టీ కల్పిస్తే, ఈ రాష్ట్రానికి వచ్చి అయన మాట్లాడుతున్నారు. ఆయన ఈ రాష్ట్రంలోని బీసీలకు పదవులు ఇవ్వడం కోసం డబ్బులు తీసుకున్న నాయకుడు అడ్రస్ లేని నాయకుడుకు అడ్రస్ కల్పిస్తే, ఈరోజు ఆంధ్రాకు వచ్చి వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతుందని చెప్పే ధౌర్భాగ్యం ఉంది అధ్యక్షా. ఎక్కడ అన్యాయం అధ్యక్షా ఇందాక మంత్రి గారు స్పష్టంగా చెప్పారు మీ 50 శాతంలో మేము జోక్యం కల్పించుకో లేదు. 50 శాతం యథావిధిగా బీసీలకు రిజర్వేషన్ కొనసాగిస్తూ, అదనంగా 5 శాతం రిజర్వేషన్ కల్పించి షెడ్యుల్ 9 లో చేర్చడం కోసం పంపిస్తుంటే అభాగ్యులను ఆదరిస్తుంటే ఈరోజు వాళ్లను కళ్లు లేవా అని అడుగుతున్నాను. ఒక బీసీగా సమర్ధించడం మాత్రమే కాదు నేను బీసీ వర్గాలకు చెందిన ఒక శాసనసభ్యునిగా చెబుతున్నాను. ఇది న్యాయమే. సమాజంలో ఒక పక్కనున్న మన మిత్రునికి సముచిత స్థానం కల్పిస్తున్నాం.. ప్రక్కనున్న ఒక సభ్యునికి ప్రమాదం జరిగితే చూస్తుంటామా అధ్యక్షా.. కులం, మతం చూస్తామా అధ్యక్షా.. సహాయం

చేయాలా అని ఆత్రతతో చూస్తుంటాం. అదే మన ముఖ్యమంత్రి గారు చేసిన పరిస్థితి. సమాజంలో మనతో జీవించే వ్యక్తి రైతు బిడ్డలు అనాధిగా గ్రామాల్లో ఇబ్బంది పడుతుంటే వాళ్లకు కూడా న్యాయం చేయాలని ఈరోజు కర్నాటకలో.. తమిళనాడులో 59 శాతం రిజర్వేషన్ పెట్టారు. సుప్రీంకోర్టు కాదంటే షెడ్యూల్ 9 లో చేర్చి పార్లమెంట్‌లో ఆమోదింప చేయించుకుని తమిళనాడులో అమలు చేసుకుంటున్నారు. మన ముఖ్యమంత్రి గారికి ఆ ధైర్యం, నమ్మకం ఉంది. మన ముఖ్యమంత్రి గారిలో ఆ ధైర్యం, పట్టుదల ఉంది, సంఘటిత భావం ఉంది. కచ్చితంగా షెడ్యూల్ 9 లో చేర్చి.... అదృష్టవశాత్తు మనకు ఈరోజు కేంద్రంలో మన అలియన్స్ ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉంది కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ అంశం షెడ్యూల్ 9 లో పొందుపర్చడం ద్వారా కాపులకు న్యాయం చేయడం కోసం మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని ఒక వెనుకబడిన వర్గాలకు చెందిన శాసనసభ్యునిగా, నాయకునిగా నేను అభినందిస్తున్నాను, సమర్థిస్తున్నాను. ఇప్పటికైనా సరే ఈ కాపు వర్గానికి న్యాయం జరిగినందుకు యావత్ కాపు కూడా గర్వపడాలి. ఈరోజే కాదు అధ్యక్షా నేను మంత్రిగా పనిచేసిన కాలంలో మా మండలానికి వెళ్లిన సందర్భంలో.. ఆ రోజు కుప్పుస్వామి కమిషన్‌ను కూడా పంపించి మా మండలాన్ని కాపులను బి.సిలుగా చేర్చిన ఘనత కూడా ఆనాటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. ఉత్తరాంధ్ర లోని తూర్పు కాపులకు అవకాశం లేకపోతే ఆ జీఓ ద్వారానే ఉత్తరాంధ్రలో చాలా కాలంగా కాపులందరం బీసీలుగా చేసి.. మా మూడు జిల్లాలు కూడా ఆపథకం అమలౌతుంది. ఇతర జిల్లాలకు కూడా అవకాశం కల్పించినందుకు ఒక కాపు నియోజకవర్గంలోని శాసనసభ్యునిగా ఎంతో మంది కాపుల మద్ధతుతో ఈ సభకు వచ్చిన సభ్యునిగా మన ముఖ్యమంత్రి గారికి పాదాభివందనం చేస్తూ చక్కని చట్టాన్ని తెచ్చి రిజర్వేషన్ కల్పింప చేసినందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను, ధన్యవాదములు.

మిస్టర్ స్పీకర్ఃసూర్యారావు గారు.. ప్లీజ్.. బ్రీఫ్ .

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు) ఃస్పీకర్ సార్.. సుమారు 2 సంవత్సరాలు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి కాపు సామాజిక వర్గంలోని వారందరూ ఈ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాట ఎప్పుడు నిలబెట్టుకుంటారా చట్ట రూపంలో సభ ముందుకు చర్చకు వస్తుందా అనే ఆశతో ఎదురు చూస్తున్నటువంటి ఈ తరుణంలో మంజునాథ్ కమిటీని.. ఈ రోజు శాసనసభలో ప్రవేశపెట్టడమే కాకుండా దీనిని ఈరోజు ప్రజల ముందుకు చర్చకు పెట్టడం తద్వారా యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా ఈ విషయాల్లో అవగాహన చేసుకునేందుకు ఒక

మంచి వేదికగా చేసినటువంటి తమకు తమద్వారా ముఖ్యమంత్రిగారిని మనస్ఫూర్తిగా గౌరవిస్తూ నమస్కారం తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, కాపు సామాజిక వర్గం మా కోనసీమ ప్రాంతం, తూర్పుగోదావరి జిల్లాలో ప్రతి అడుగడుగున ఉన్నటువంటి ఒక పెద్ద సామాజికవర్గం. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న వర్గం అయినప్పటికీ అతి సామాన్యమైనటువంటి కుటుంబం ద్వారా వారియెక్క జీవన విధానాన్ని నడిపించుకునే అతి పేదవారిగా ఉన్న కుటుంబాలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి. ఇది గమనించినటువంటి మన ముఖ్యమంత్రి గారు తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో ఆరోజు వారు మాట ఇవ్వడం ఆ మాటను నిలబెట్టుకోవడం ఎవరిసెంటిమెంట్‌నూ దెబ్బతినకుండా వీటిపై ఎవరు ఛాలెంజ్ చేయకుండా ఉండేలాగా అందరూ అటు బలహీన వర్గాలకు చెందినటువంటి సామాజిక వర్గాలు ఎవరి సెంటిమెంట్ దెబ్బతీయకుండా వారి ప్రయోజనాలను కాపాడుతూ, వీరికి ఇచ్చిన మాట న్యాయ బద్ధమైనటువంటివని ధర్మానుసారంగా ఏదైతే అన్న మాట ఒకటి ఉందో ఆ మాటను నిలబెట్టుకోవడం కోసం సుమారు రెండు సంవత్సరాలు తపించి ఈ రోజు ఈ శాసనసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టడం ఒక చరిత్ర.

(ఈ సందర్భంలో సభానాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సభ నుండి బయటకు వెళ్లారు)

ఈ సందర్భంగా ఒక మాట చెప్పాలి. Those who knows History, can create a new history. ఎవరైతే దేశం యెక్క ఆ దేశాల యెక్క మానవ సంబంధ చరిత్రలు తెలుస్తాయో ఆ తెలిసినటువంటి వారు మరొక కొత్త చరిత్ర రాయడానికి ప్రయత్నిస్తారు. ఈ వేళ ముఖ్యమంత్రి గారికి సుమారు 40 సంవత్సరాల సుదీర్ఘంగా ఈ ప్రజా జీవనంలో వారికి ఒక అనుభం ఉంది. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వారి వెనుకున్నటువంటి మూడు సందర్భాల్లో ... ముఖ్యమంత్రి అనేటువంటి బాధ్యత ద్వారా వారు చేసినటువంటి రాజకీయ లేదా బాధ్యతలు అనేటువంటి వాటిల్లో ముఖ్యంగా ఈ కులాలు, మతాలు ఆయా సామాజిక స్థితి గతులను గమనించినటువంటి ముఖ్యమంత్రి గారు ఈరోజు ఈ బిల్లును సుమారు రెండు సంవత్సరాలు వారికున్నటువంటి యంత్రాంగం ద్వారా ఎక్కడా ఎవరికీ ఇబ్బంది లేకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. మొదటిలోనే ఏ రోజైతే జస్టీస్ మంజునాథ్ కమిటీని నియమించారో ఆరోజే ప్రజా సాధికారిక సర్వేను నిర్వహించారు. ఆ విధంగా చూస్తే సుమారు ఈరోజు 49 లక్షల జనాభా కలిగినటువంటి కాపులు కాపు, బలిజ, ఒంటరి కాపు ఈ విధంగా నాలుగు కులాలు ఏ వైతే ఉన్నాయో వారి అందరి యెక్క సామాజిక స్థితి గతులను ప్రతీ కుటుంబాన్ని టచ్ చేసి

చూశారు. వీరందరిలో ఒక ఉదాహరణ చెబుతాను... మా రాజోలు నియోజకవర్గంలో మోరి, ఆ చుట్టుప్రక్కన ఉండే 7-8 గ్రామాల కాపు సామాజిక వర్గానికి చెందిన స్త్రీలు అందరూ జీడిపప్పు పరిశ్రమలో పనిచేస్తారు. వ్యవసాయ పనుల కన్నా అత్యంత ప్రమాదకరమైన, బాధ్యతా కరమైన పని ఇది. జీడిపప్పుడు వేడి చేయడం, వలవడం, వలచినపప్పును శుభ్రపరచడం వంటి పనులు చేయడం వంటి పనులను సుమారు 10-15వేల మంది స్త్రీలు కాపు సామాజిక వర్గం వారు మాత్రమే ఈ పని చేస్తారు. అంటే ఎంత దయనీయమైనటువంటి పరిస్థితుల్లో ఈ సామాజికవర్గం ఉందనే మాట చెప్పడం కోసమే ఈ ఉదాహరణ తమకు చెబుతున్నాను అధ్యక్షా.. సమాజంలో చాలామంది పేదవారు ఆయా వృత్తులు చేసుకుంటూ బ్రతుకుతున్నారు. కాని ఈ కాపు సామాజికవర్గం వారు ప్రత్యేకించి మా నియోజకవర్గంలో సుమారు 15-20వేల మంది స్త్రీలు ఈ పనిమీదనే ఆధారపడి జీవన విధానం సాగిస్తున్నటువంటి నేపథ్యం ఉంది. ఈ సామాజిక వర్గం వారు ఎక్కడ చూసినా ట్యాక్సీ డ్రైవర్స్ గానో, కారు డ్రైవర్స్ గానో కార్పెంటర్ గానో మేషినరీ గానో ఈ విధమైనటువంటి పనులు తప్ప ఎక్కడో నూటికి కోటికో రెండు, మూడు శాతం మాత్రమే భూస్వాములుగానో వ్యాపారస్తులు గానో ఉన్నటువంటి కాపులు తప్ప, సుమారు 95 శాతం పేదవారే ఉన్నారు. వీరికి బి.సి రిజర్వేషనే కాకుండా అందులో వీరికి ప్రత్యేకంగా విద్యా ఉద్యోగపరమైన రిజర్వేషన్ ఉంది. ఇది చాలా అవసరం.

10.30 AM

అదేవిధంగా విద్య లేకపోతే మానవ వికాసానికి దోహదపడదు. అలాంటిది మనిషి అభివృద్ధిలో నడవాలన్నా, ఒక జ్ఞానవంతుడు కావాలన్నా బేసికల్‌గా విద్య కావాలి. విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు, తద్వారా ఉద్యోగాలు వస్తాయి. తద్వారా సామాజికంగా వెనుకబాటుతనం ఏదైతే ఉందో, ఏదైతే అసమానతలతో ఉన్నారో, ఆ అసమానతలు పోయి ఒక ఆర్థికపరమైన పురోగతిలో మీరు జీవిస్తారనే ఒక బేస్ ఫండమెంటల్ ఆలోచన ఇందులో దాగి ఉంది. అందుచేత ఈ రెండు రిజర్వేషన్లూ ముఖ్యంగా విద్య కోసం, అదేవిధంగా ఉద్యోగం కోసం ఏదైతే ఈ 5 శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టారో ఇది చాలా హర్షించదగినది. మనస్ఫూర్తిగా దీనిని మేము స్వాగతిస్తున్నాము, హర్షిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్: రామా నాయుడుగారు.

(ఈ సమయంలో సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావుగారు తన ఉపన్యాసాన్ని ఇంకనూ కొనసాగిస్తున్నారు)

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః ఇప్పటికే కాపు సామాజికవర్గమంతా ముఖ్యమంత్రిగారిని ఒక సమానత్వం కోసం... పూర్వకాలం నుంచీ మన దేశంలో త్యాగమూర్తులు దేనికోసం అయితే పోరాడారో, ఆరోజు డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు భారత రాజ్యాంగాన్ని రాయటానికి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించారు. వేల సంవత్సరాలు బానిసతత్వంతో, అనేక అంటరానితనం, వ్యత్యాసాలతో ఈ దేశం పరిపాలించబడిందో ఆ సమయంలో 2000 సంవత్సరాల తర్వాత అంబేడ్కర్‌గారు రాజ్యాంగం రాయటానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించారు. ఇవాళ ఈ 70 సంవత్సరాలు ఈ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ఈ కాపు సామాజిక వర్గంలో ఉన్నవారు ఈ ఆర్థిక అసమానలతో సమాజంలో సమానత్వం కోసం పోరాడారో, అది ఇవాల్టికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి ద్వారా పరిపూర్ణమవుతున్నందుకు నిజంగా నేను బడుగు వర్గాలు, బలహీనవర్గాల వారికి వ్యక్తిగతంగా నా మద్దతు కూడా తెలియజేస్తున్నాని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః రామా నాయుడుగారు.

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులు ఎవరైతే ఉన్నారో వారిని బీసీలుగా చేర్చాలనే కోరిక, డిమాండ్ ఏదైతే ఉందో అది ఈరోజే కాదు, గత మూడు దశాబ్దాలుగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కోరిక. అటువంటి కోరికకు డిమాండ్‌తో ఈ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నడిపిన పరిస్థితిని మనందరం కూడా చూశాము. అటువంటి పరిస్థితిలో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారియొక్క సారథ్యంలో ఆ కాపుల యొక్క చిరకాల కోరిక, డిమాండ్, బీసీలుగా చేర్చే కార్యక్రమం తీసుకున్నందుకు ముందుగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు, కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. ఎందుకంటే గతంలో మేమందరం కూడా చూశాము. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది నాయకులు కాపులను బీసీలుగా చేరుస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కాపుల అభివృద్ధి కోసం గాని, కాపుల సంక్షేమం కోసం గాని ఎక్కడా కూడా పట్టించుకొననటువంటి పరిస్థితి గతంలో ఉంది. ఎందుకంటే ఆరోజు ప్రత్యేకించి 2004లో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చి, ఆరోజు హామీ ఇవ్వడమే కాదు, కాపు నాయకులను కూడా ఆరోజు దిల్లీకి తీసుకెళ్లి స్వయంగా శ్రీమతి

సోనియా గాంధీగారిచేత కూడా హామీ ఇప్పించి, మానిఫెస్టోలో పెట్టి 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కాపులకు ఏమాత్రం కూడా న్యాయం చేయలేనటువంటి పరిస్థితి, దుస్థితి ఆరోజు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి కాంగ్రెస్ హయాంలో మేమందరం చూశాము.

ఎందుకంటే ఆరోజు పుట్టస్వామి కమిషన్ ఉంది. ఆ పుట్టస్వామి కమిషన్ కూడా బుట్టదాఖలు చేసిన పరిస్థితిని ఆ 10 సంవత్సరాల్లో మేము చూశాము. అంతేకాదు, దాల్వాయి సుబ్రమణ్యంగారు అనే బీసీ కమిషన్ ఏదైతే ఉందో, ఆ బీసీ కమిషన్ సర్వే చేయడం కోసం ఒక్క రూ.46 లక్షలు కేటాయించమని ఆనాటి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగితే రూ.46 లక్షలు కూడా కేటాయించలేనటివంటి పరిస్థితిని ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చూశాము.

అంతేకాదు, ఏదైతే దాల్వాయి సుబ్రమణ్యంగారు జి.ఒ. 30 ద్వారా 14 కులాలు ఉంటే అందులో 8 కులాల మీద మాత్రమే సర్వే జరిపి వారిని మాత్రమే బీసీలుగా చేర్చి, ఎవరైతే చిరకాల కోరిక ఉన్న కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులస్తులను ఆరోజు బిసీలుగా చేర్చని ప్రక్రియ కూడా ఆనాటి కాంగ్రెస్ హయాంలో జరిగింది. మరి ఈ రకంగా 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. అందులో మొదటి ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి కాపులకు చేసింది సున్న, రెండవ ముఖ్యమంత్రి కె. రోశయ్యగారు కాపులకు చేసింది సున్న, మూడవ ముఖ్యమంత్రి ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు కాపులకు చేసింది సున్న. కానీ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు గతంలో ఎప్పుడూ కూడా కాపులను బీసీల్లో చేరుస్తామని ఆరోజు 1989లో హామీ ఇవ్వలేదు, 1994లో హామీ ఇవ్వలేదు, 1999లో హామీ ఇవ్వలేదు, 2004లో హామీ ఇవ్వలేదు, 2009లో హామీ ఇవ్వలేదు, కానీ 2014లో ఏదైతే తన పాదయాత్రలో కాపుల యొక్క కష్టాలను, కన్నీళ్లను దగ్గరుండి చూసిన వ్యక్తిగా ఆరోజు కాపులను బీసీలుగా చేరుస్తామని మొట్టమొదటిసారిగా 2014లో చంద్రబాబునాయుడుగారు హామీ ఇచ్చారు. ఆరోజు ఇచ్చిన హామీకి ఇవాళ కట్టుబడి, ఇవాళ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేకించి ఈ కాపుల రిజర్వేషన్‌కు సంబంధించిన ప్రక్రియ కోసం ఏదో ఒక జి.ఒ. కనుక విడుదల చేసినట్లయితే రేపు అది కోర్టులో నిలబడదు అనే ఉద్దేశంతో ఆరోజు బీసీ కమిషన్‌ను ఏర్పాటుచేసి, దాని ద్వారా కాపులను చేర్చాలనే ప్రక్రియకు ఆరోజు శ్రీకారం చుట్టారు. అంతేకాదు, ఆ బీసీ కమిషన్ నివేదిక వచ్చేవరకూ కాపులకు ఈ రాష్ట్రంలో న్యాయం జరగాలనే ఆలోచనతోనే ఒక కాపు కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి ఇవాళ రూ.1 లక్ష వరకూ సబ్సిడీతో ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాపులకు రుణ సదుపాయం అందిస్తూ, అదేవిధంగా కాపులకు సంబంధించిన పిల్లలు ఎవరైతే ఉన్నారో గతంలో ఎంతో తెలివితేటలు ఉన్నప్పటికీ కూడా విదేశీ విద్య అంటే ఒక కలగా

ఉన్న పరిస్థితిలో కూడా "కాపు విదేశీ విద్యా దీవెన" ద్వారా రూ.10 లక్షలు ఇచ్చి ఇవాళ విదేశాల్లో కూడా కాపులు చదువుకునే విధంగా చంద్రబాబునాయుడుగారు అవకాశాలు కల్పిస్తున్నారు.

అదేవిధంగా ఎవరైతే కాపులకు సంబంధించిన పిల్లలు, ఒక IAS, IPS కావాలంటే వాళ్లకి కూడా నెలకు రూ.18,000 స్టైఫండ్ ఇచ్చి ఇవాళ ఆ స్టడీ సర్కిల్స్‌లో వాళ్లకు ఉచితంగా కోచింగ్ ఇచ్చే విధానం గాని, (బెల్) అదేవిధంగా కాపుల పిల్లలకు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్స్ ఇతరత్రా అవసరాలు తీరేవిధంగా గాని, ఈరకంగా అనేక రకమైన సంక్షేమ అభివృద్ధి పథకాలు ఈ మూడున్నర సంవత్సరాల్లోనే చంద్రబాబునాయుడుగారు కాపులకు ఇచ్చిన పరిస్థితిని మనం చూశాము. ఈ రకంగా వారిని ఆర్థికంగా ఆదుకుంటూనే, మళ్లీ ఈరోజు ఏదైతే ఆ బిసి కమిషన్ రిపోర్టులు కూడా అమలు చేస్తూ, ఎందుకంటే గతంలో మేము చూశాము, ఏదైనా కమిషన్ ఏర్పాటుచేయడం అంటే అది కేవలం కాలయాపనకు మాత్రమే అనే పరిస్థితి అని గతంలో ఈ రాష్ట్రంలో చూశాము. కానీ దానికి భిన్నంగా ఇవాళ ఒక కమిషన్‌ను నియమించడం, ఆ కమిషన్ రిపోర్టులు కూడా ఇన్‌టైంలో తీసుకుని దానిని అమలుపరుస్తున్న ఘనత ఒక్క చంద్రబాబునాయుడిగారిదే అన్న విషయం కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, మరి ఆ బిసి కమిషన్ కూడా 22 నెలలు ఈ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలూ కూడా తిరిగి ఎక్కడైతే కాపులు ఉన్నారో వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను సర్వే చేసి, ఎందుకంటే కాపుల్లో ఎక్కడైనా అడపాదడపా ఒక ఉన్నతోద్యోగో, ఒకరో ఇద్దరో పారిశ్రామిక వేత్తలో, ఒకటో అర సినీరంగ ప్రముఖుడు ఉన్నంత మాత్రాన అది కాపుల అభివృద్ధికి ప్రామాణికం కాదు. ఎక్కడైతే కాపులు క్రింది స్థాయిలో, కొన్నిచోట్ల చూశాము, పూసలు, గాజులు అమ్ముకొంటూ..

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

డా. నిమ్మల రామానాయుడు: కొన్ని చోట్ల ఇటుక బట్టీల్లో పనిచేస్తూ, అట్టడుగు వర్గాలు అంటే, రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్న కాపుల స్థితిగతులను సర్వే చేసి ఇవాళ నాలుగు నుంచి ఐదు శాతం వరకు రిజర్వేషన్ ఇమ్మని ఏదైతే బిసి కమిషన్ రిపోర్టులను సబ్‌మిట్ చేయడం, దానిని ఇవాళ చంద్రబాబునాయుడుగారు ఆమోదింపచేయడం చాలా సంతోషం, ఆనందదాయకం.

(మైకు కట్ చేయబడింది)

కచ్చితంగా ఆనాడు దామోదర సంజీవయ్యగారు కాపులకు న్యాయం చేశారు, మళ్లీ ఈరోజు చంద్రబాబునాయుడుగారే కాపులకు న్యాయం చేశారని మీద్వారా ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ఃసత్యప్రభగారు.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు)ఃఅవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు మంజునాథ్ కమిషన్ ద్వారా ముందెన్నడూ తొందరపాటు కాకూడదని మన ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఈరోజు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు తీసుకున్న ఈ నిర్ణయం కాపులను బీసీల్లో చేర్చడం. కాపురస్తులందరికీ ఒక విన్నపం ఏమంటే, అందరూ ఈరోజు మన ముఖ్యమంత్రిగారికి వాళ్లు జీవితాంతం రుణపడి ఉంటారని సభాముఖంగా విన్నపిస్తున్నాను. కాపు కులస్తురాలైన, సామాన్య గృహిణిగా ఉన్న నన్ను కూడా ఈరోజు ఈ పవిత్రమైన ఈ శాసనసభలో ఒక శాసనసభ్యురాలిగా మాట్లాడిస్తున్నారంటే అది ఆయన ఔన్నత్యానికి గుర్తు అని మీద్వారా తెలుపుతున్నాను. బ్రిటీషర్స్ ఆలోచించినా, చేయలేకపోయిన ఈ ఒక్క నిర్ణయాన్ని నీలం సంజీవరెడ్డిగారు ఆరోజు చాలా వరకు అడ్డుకున్నారు. తర్వాత వచ్చిన నాయకులు ఎందరున్నా కూడా అందరూ కాంగ్రెస్ ప్రభుత్వంలో దానికి అడ్డుపడినా అన్న ఎన్‌టి రామారావుగారి ఆలోచనా ప్రకారం ఈరోజు కాపులకు గుర్తింపు ఇచ్చి వాళ్లని ముందుకు తేవాలని నడిపించిన వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారే అని ధృవపరస్తున్నాను. అలనాడు కాపు కులదీపం కృష్ణదేవరాయలు ఎన్నో మణిమాణిక్యాలను తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాసుడికి సమర్పించినా, ఈరోజు ఆయన సమర్పించిన మంగళ సూత్రాన్ని శ్రీనివాస కల్యాణంలో ప్రతీ ఒక్కరికీ చూపిస్తూ అమ్మవారికి మాంగళ్యధారణ చేస్తున్నారు.

10.40 AM

అంత ఉన్నత కుటుంబంలో ఉన్న కాపులలో ఈరోజు కూడా సభ్యులు సత్యనారాయణ, ఇతర సభ్యులు చెప్పినట్లు ఎంతోమంది వాళ్ల బిడ్డలను చదివించుకోలేని నిర్గతికలుగా, యువకులు వాళ్ల కాళ్లపై వారు నిలబడి ఎన్నో ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసుకోవాలనే ప్రయత్నంలో కూడా దిక్కుచోచని స్థితిలో, ఈరోజు వారందరికీ దారిదీపంగా మన ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ గౌడ్‌లైన్స్‌తో తీసుకున్న ఈ కమీషన్ ఎంతో ఉన్నత స్థితికి ఈ కాపు కులస్తులందరినీ తీసుకుంటుందని ఆశాభావం వారిలో ఉందనే నమ్మకానికి మారుపేరుగా వారందరూ మీ వెంటనే ఉండి మీకు చేదోడువాదోడుగా నడుస్తూ వారి నమ్మకాన్ని నిరూపించుకుంటారని, సామాజికంగా, రాజకీయంగా ఆర్థికపరంగా దీనులను ఆదుకుందామని తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా ఈరోజు కాపు, తెలగ, ఒంటరి కులాల వారు ఎంతోమంది బీద స్థితిలో ఉన్నారు. మన ముఖ్యమంత్రి గారు ఈ అవకాశం కల్పించారు. ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటకలో బీసీల ఆవశ్యకతను గుర్తించి రిజర్వేషన్ ఎప్పుడో ఇచ్చారు. ఈరోజు మన ఆంధ్ర రాష్ట్రంలో కూడా గుర్తింపు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి గారికి మరొక్కసారి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన చేపట్టిన పోలవరం ప్రాజెక్టు అయితేనేమి, మన రాజధాని నిర్మాణం అయితేనేమి, హైటెక్ సిటీ అయితేనేమి, అలాగే ఈ కాపు రిజర్వేషన్‌కు ఇచ్చిన ప్రాముఖ్యత చరిత్రలో నిలిచిపోతుందని మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వర్మ గారూ..

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మంచి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు మీ ద్వారా స్వాగతిస్తున్నాను. ముఖ్యంగా ఈ కాపు రిజర్వేషన్ అన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాదయాత్రలో పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం పట్టణంలో ఆరోజు అనౌన్స్ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. వారికెవరికీ నష్టం కలగకుండా, వారి హక్కులను భంగం కలగకుండా వారిని బీసీలలో చేరుస్తామని ఆరోజు పిఠాపురంలో ప్రకటన చేయడం జరిగింది. మా జిల్లాలో చాలామంది పోరాటాలు చేస్తున్నారు. ఇదివరకు విజయభాస్కర్ రెడ్డి గారు కంటితుడుపు చర్యగా ఒక జీవో ఇస్తే, ఉద్యమాలు మానేసిన నాయకులు ఉన్నారు.

అదేవిధంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పాదయాత్రలో కాపుల కష్టాలను దగ్గరగా ఉండి చూసి, వారిని ఆర్థికంగా నిలబెట్టాలని తెలుగుదేశం పార్టీ మేనిఫేస్టోలో పెట్టడం, అది ప్రజల ఆమోదం పొంది, కాపులను బీసీలలో చేర్చే ప్రక్రియ కూడా ఆమోదం పలికిందని తెలియజేయడం జరుగుతోంది.

అధికారం వచ్చింది, కాపులను బీసీలలో చేర్చే కార్యక్రమం చంద్రబాబు నాయుడు గారు మొదలుపెట్టారు. ఏదైతే చంద్రబాబు నాయుడు గారు మాటిచ్చారో, మాట ఇచ్చారంటే పని అయిపోతుందని ఒక నమ్మకం ప్రజలలో ఉంది. అదేవిధంగా మా జిల్లా నుంచి ముద్రగడ పద్మనాభం గారు ఉద్యమం మొదలు పెట్టారో, చంద్రబాబు నాయుడు గారు మాట ఇస్తే పని అవుతుందని, దీని లబ్ధి ఏవిధంగా తీసుకోవాలని ఆయన ఈరోజుటికి కూడా కార్యక్రమాలు చేయడం మనందరం చూస్తున్నాం. చంద్రబాబు నాయుడు గారు ఏదైతే ప్రకటన చేశారో, తరువాత ఉద్యమం పేరిట 'తుని' లో ఒక సభ

పెట్టి, రైళ్లు కూడా దగ్ధం చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. అదే సమయంలో పోలీసులను సంయమనం పాటించాలని, ఒక్క లాఠీ కూడా ఝళిపించకుండా చేయాలని చంద్రబాబు నాయుడు గారు చెప్పారు.

రాష్ట్ర ప్రజలు ముందుగా అర్థం చేసుకోవాల్సిన విషయం ఏమంటే ఆరోజు 'తుని' సభకు ముందు భూమా కరుణాకర్ రెడ్డి గారు ఎన్నోసార్లు రహస్య పర్యటన కిర్లంపూడికి చేయడం జరిగిందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డి గారు ఏదోవిధంగా కాపులను బీసీలలో చేర్చకుండా ఆపాలని, దీనిని ఏదోలా రెచ్చగొట్టి, కులాల మధ్య పోట్లాటలు పెట్టాలని, ఆరోజు జగన్మోహన్ రెడ్డి గారు భూమా కరుణాకర్ రెడ్డిని, విజయసాయి రెడ్డిని తునికి పంపించారని తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు అధికారంలో వచ్చాక బీసీ కమీషన్ వేసి, కాపు కార్పోరేషన్ పెట్టి రూ.1,000 కోట్లు కాపులకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కాపు యువకులందరినీ ఆర్థికంగా నిలబెట్టడానికి.. నా నియోజకవర్గమే తీసుకుంటే సుమారు 2,000 మంది పైచిలుకు రూ.2 లక్షలు, వ్యాపారంలో లక్ష రూపాయలు సబ్సిడీ ఇచ్చేవిధంగా వారిని సపోర్ట్ చేయడానికి చాలా కార్యక్రమాలు చేయడం జరిగింది. అదేకాకుండా పిఠాపురంలో ఉప ముఖ్యమంత్రి పదవిని కాపులకు ఇస్తామని, దానిని నిమ్మకాయల చిన రాజప్ప గారికి ఇచ్చారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుంటే, పూర్వం రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి కూడా కాపులకు న్యాయం చేయాలనే ఆలోచన గానీ, 2004లో మేనిఫేస్టోలో 17వ పేజీలో పెట్టారు. అది ఆ పేజీకే పరిమితం అయ్యింది తప్పితే ముందుకు తీసుకొవెళ్లడం రాజశేఖర్ రెడ్డి గారు ఏరోజు కూడా చేయలేదు.

2014లో చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీ మేరకు, కమీషన్ అన్ని సంవత్సరాలు ఎందుకు, ఇన్ని నెలలు ఎందుకు, రెండు, మూడు రోజులు ఇవ్వండని చాలామంది డిమాండ్ చేయడం జరిగింది. ఆ డిమాండ్ చేసిన వ్యక్తులు ఎంపీలుగా ఉన్నప్పుడు గానీ, మంత్రులుగా చేసినపుడు గానీ, ఎమ్మెల్యేగా ఉన్నపుడు గానీ ఏ రోజు కూడా ఈ కాపు సామాజిక వర్గం గురించి మాట్లాడిన దాఖలాలు లేవని మీకు తెలియజేస్తున్నాను.

(బెల్)

చంద్రబాబు నాయుడు గారు దృష్టిలో రెండే రెండు కులాలు ఉన్నాయి, వేరే కులాలు లేవు. ఒకటి ధనవంతులు, రెండు పేదవారు. పేదరికంలో ఉన్న కులాలు ఏవైతే ఉన్నాయో, అందులో కాపులు చాలా పేదరికంలో ఉన్నారు కాబట్టి వారిని ఆర్థికంగా నిలబెట్టాలని ఈరోజు బీసీ రిజర్వేషన్‌లో 5 శాతం

పెట్టడం జరిగింది. ఇటు కాపులనే కాకుండా అటు బ్రాహ్మణులను, వైశ్యులను ఆదుకోవడం జరిగింది. పేదరికంలో ఏ కమ్యూనిటీలు ఉన్నాయో వారందరినీ ముందుకు తీసుకొవెళ్లడం జరిగింది.

ఈరోజు ఈ 'కాపు రిజర్వేషన్' ద్వారా బీసీ హక్కులకు గానీ, వారికొచ్చే రిజర్వేషన్స్‌లో గానీ, వారికొచ్చే ఆర్థిక ప్రయోజనాలలో గానీ, దేనికీ నష్టం కలుగకుండా చంద్రబాబు నాయుడు గారు కాపులను బీసీలలో జాయిన్ చేస్తున్నారు. ఏవిధమైనా ఇబ్బంది రాకుండా, శాశ్వతంగా కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొనేవిధంగా ఈరోజు శాసనసభలో చట్టం పెట్టి, సభ ద్వారా దిల్లీకి పంపే ఏర్పాటు చేయడం గొప్ప గర్వకారణమని తెలియజేస్తున్నాను. ఎందుకంటే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు జీవోలు ఇచ్చి కంటితుడుపు చర్యగా చేశారు. పోరాటం చేస్తున్న ముద్రగడ పద్మనాభం గారు రాజశేఖర్ రెడ్డి గారు ఇచ్చిన టిక్కెట్‌తో పోటీచేశారు. ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు కాపు రిజర్వేషన్స్ పూర్తి చేయకపోయినా, ఆయనను ప్రశ్నించలేదు. ఈరోజు కావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముసుగులో తెలుగుదేశం పార్టీని ఇరుకున పెట్టాలని రకరకాల ఉద్యమాలు చేస్తున్నారు. ఏదిఏమైనా చంద్రబాబు నాయుడు గారు ఈరోజు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు మీ ద్వారా ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బడేటి కోట రామారావు (బుజ్జి) (ఏలూరు) ः ధన్యవాదాలు అధ్యక్షా, పేదవర్గాలు కాపులకు రిజర్వేషన్ విధానం తీసుకున్న ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫేస్టోలో ఒక భాగంగా ఉన్నప్పుడు, ఏ ఒక్క కాపు నాయకులు కూడా, ఆరోజు తెలుగుదేశం పార్టీ పేద కాపులను ఈ రకమైన రిజర్వేషన్ విధానం ప్రవేశపెడుతుందని ఆరోజు క్యాన్వాస్ చేసిన సంఘటనలు లేవు. అందరికీ తెలుసు, ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోనున్న కాపు సోదరులకు ఒకటే తెలియజేస్తున్నాం. ఏదైతే తెలుగుదేశం పార్టీ మేనిఫేస్టోలో పెట్టిందో బీసీలకు ఎక్కడా అన్యాయం జరగకుండా, ఇంతకాలం చేయగలగలేని పని ఆరోజు కార్పోరేషన్ వెంటనే ఏర్పాటుచేసి అనేక మంది పేదవర్గాలుగా ఉన్న కాపులకు అనేక రకాలుగా ఆర్థిక సహాయాలు చేయడం, చదువుకున్న వారికి ఎలాంటి సహాయం చేసిందో ఇందాక గౌరవసభ్యులు విశదీకరించి చెప్పారు. జరిగిన విషయాలను నేను చెప్పదలుచుకోలేదు.

ఎన్టీ రామారావు గారు బీసీలను పైకి తీసుకొరావడానికి పార్టీని స్థాపించారో, బీసీ సోదరులందరికి కూడా ఈ సభ ద్వారా తెలియజేసేదేమంటే, ఆంధ్రప్రదేశ్‌లోనున్న బీసీలందరూ కూడా భవిష్యత్తులో ఎక్కడా కూడా, ఈ శాసనసభలో ఉన్న కాపు నాయకులు గానీ, భవిష్యత్తులో వచ్చే కాపు నాయకులు గానీ, ఎక్కడా కూడా లోకల్ బాడీ ఎన్నికల్లో రిజర్వేషన్లు మేము అడగమని ప్రెజర్ తీసుకొరమ్మని, ఆల్‌రెడీ చట్టం చేశాం. ఎప్పుడు కూడా మేము ఆర్థికంగా వెనుకబడిన కాపుల గురించి పోరాటం చేశాం తప్పితే

రాజకీయ రిజర్వేషన్ గురించి ఎక్కడా కూడా, భవిష్యత్తులో కూడా చేయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. దీనికి కృతజ్ఞతగా, అవకాశం ఉన్న చోట, బీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో .. ఆల్‌రెడీ గత కార్పోరేషన్ ఎన్నికల్లో రెండు ఓసీ సీట్లల్లో ఒక బీసీ మహిళకు, ఒక ఎస్సీ మహిళకు నా నియోజకవర్గంలో సీట్లు ఇవ్వడమే కాకుండా ఆ ఇద్దరినీ గెలిపించానని ఈ సభ ద్వారా బీసీ, ఎస్సీ సోదరులుకందరికీ తెలియజేస్తున్నాను. నాయకుల్లో చిత్తశుద్ధి ఉంటే ఏ ఒక్క కులం భయపడాల్సిన అవసరం లేదు. కాబట్టి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ఏదైతే మేనిఫేస్టోలో చెప్పిందో దానిని అనుసరించి అన్నీ అమలు చేస్తుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

10.50 AM

నిన్న సడన్‌గా ఉద్యమ నాయకులమని చెప్పుకుంటున్నారో ఆ ఉద్యమ నాయకులు తేరుకుంటానికి సమయం పట్టక.. రేపు ఒక కమిటీ వేసి మాట్లాడతాం. మాకు గాడ్ ఫాదర్ ఉన్నారు. పి.జే గారు లాగా సలహా ఇచ్చే కమిటీ నాయకులు ఉన్నారు. ఆ కమిటీ ఏ రకమైన నిర్ణయాలు తీసుకుంటారో ఆ నిర్ణయాల ప్రకారం మాట్లాడే ఆలోచన విధానంతో ఒక రాజకీయ దురుద్దేశంతో వాళ్లు ఉన్నారు. ఈ ప్రభుత్వం అటువంటి వాళ్లకు అవకాశం ఇవ్వకుండా చేస్తుంది.

(బెల్)

ముఖ్యంగా కాపు సోదర సోదరీమణులందరూ అర్థం చేసుకోవాలని, భవిష్యత్తులో ఈ ప్రభుత్వం చేసే పనులకు మద్దత్తు ఇవ్వవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: కూన రవికుమార్ గారూ.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర జనాభాలో 11.67శాతం ఉన్న కాపు తెలగ, ఒంటరి, బలిజ కులాలను బీసీలుగా గుర్తించి, ఇప్పుడున్న రిజర్వేషన్ 50శాతం కన్నా ఎక్కువ వస్తుంది కాబట్టి 5శాతం అధనంగా రిజర్వేషన్ శాతం కల్పించి ఏదైతే కేంద్రప్రభుత్వం పరిధిలో ఉన్న షెడ్యూల్ 9లో చేర్చే విధంగా ఈ శాసనసభలో బిల్లు పెట్టినందుకు నేను ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని, సంబంధిత మంత్రిగారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈనాలుగు కులాలకు రిజర్వేషన్ కల్పించాలని ఒక శాస్త్రీయమైనటువంటి పద్ధతుల్లో ఈరోజు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది, దీనికి ఎందుకు రిజర్వేషన్ కల్పించాలనే దానికి కొంత నేపథ్యం ఉంది. మనకు మద్రాసు province రాష్ట్రంగా ఉండేటప్పుడు ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వ కాలంలోనే ఈదేశంలో అనేక కులాలకు రిజర్వేషన్లు ఉండేవి. ఇప్పుడు కాపు తెలగ, ఒంటరి, బలిజ కులాల వారు ఆనాడు 1917వ

సంవత్సరం నుంచి వీళ్లందరూ బీసీ వెనుకబడిన జాబితాలో ఉన్న కులాలే. మనకి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మద్రాసు రాష్ట్రం నుంచి మద్రాసీలుగా పిలివబడే ఈ రాష్ట్రం నుంచి మన తెలుగువారు భాషా ప్రయుక్త రాష్ట్రాలు అనే federal concept తో ఆనాడు రాష్ట్రాలుగా విడిపోయేటప్పుడు, ఆంధ్రరాష్ట్రం తేదీన 01 అక్టోబర్ 1953వ సంవత్సరంలో ప్రారంభమైనప్పుడు అప్పుడు ఈ కులాలన్నీ వెనుకబడిన కులాలుగా గుర్తించబడిన విషయాన్ని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా, 1956వ సంవత్సరంలో మరలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించేటప్పటికీ కూడా ఈ కులాలన్నీ బీసీలుగా గుర్తించబడ్డారు. అయితే తరువాత వచ్చిన ప్రభుత్వాలు ఈ కాపు తెలగ, ఒంటరి, బలిజ కులాల్ని వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న కాపులను బీసీలుగా గుర్తిస్తూ, ఏదైతే కాస్త అప్పటికే అభివృద్ధి దశలో పయనిస్తున్న జిల్లాల్లో ఉన్న కాపులను ఓసీలుగా గుర్తిస్తూ ఆరోజు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పుడు ఉన్న ప్రభుత్వం ఆ రకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఈరోజు ఈసభలోనే ఒక సభ్యుడు మాట్లాడాడు. నా స్వయాన పుట్టినటువంటి అన్నదమ్ములు విజయవాడలో నివసిస్తున్న ఆపిల్లలకి రిజర్వేషన్ వర్తించలేదు, అదే సొదరులు వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించబడిన విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం అలాగే ఇప్పుడు విడిపోయిన తెలంగాణా రాష్ట్రంలో మున్నూరు కాపులుగా గుర్తించబడినటువంటి కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు, ఆనాటికి వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నటువంటి ఆయా జిల్లాల్లో ఉన్న కాపు సోదరుల్ని వెనుకబడిన తరగతులుగా గుర్తిస్తూ, రాష్ట్రంలో ఉన్న మిగిలిన జిల్లాల్లో ఉన్న ప్రాంతాల్లో ఉన్న వాళ్లందర్ని కూడా ఆనాడు బీసీలనుంచి తొలగించారు. ఈరోజు ఈ వ్యత్యాసాలు పోవాలి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే సామాజిక న్యాయం కోసం పుట్టిన పార్టీ ఆనాడు గౌరవ నందమూరి తారకరామారావు గారు స్థాపించిన ఈ తెలుగు దేశం పార్టీ, ప్రధానమైన ఉద్దేశం ఈరాష్ట్రంలో సాంఘిక, సామాజిక న్యాయం కావాలనేటువంటిది. ఈరోజు సామాజిక న్యాయం జరగాలనేది ఈనాడు చంద్రబాబునాయుడు గారి తాలుకా ఆశయం. ఈరోజు ఆ ఆశయాలు నెరవేరాలంటే అట్టడుగున ఉన్న వర్గాలు కూడా ఈరోజు ఈ సమాజంలో అందరితోబాటుగా సమానమైన అవకాశాలు పొందాలంటే ఏవైతే కులాలు, అణగారిన వర్గాలుగా ఉన్న ఈ కులాలకు తప్పనిసరిగా రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపైన ఉందని తెలియజేస్తున్నాను. ఈరోజు ఒక్కసారి పరిశీలన చేస్తే ఆనాడు చంద్రబాబునాయుడుగారు పాదయాత్ర చేసినప్పుడు ఎవరూ ఆయన దగ్గరికి వచ్చి మాకు రిజర్వేషన్ పెట్టండని అడగలేదు. ఈరోజు ఉద్యమాలు చేస్తున్న నాయకులు గానీ, ఉద్యమం పేరు చెప్పి రాజకీయ నిరుద్యోగం ఉన్న వ్యక్తులు, ఉద్యమాల పేరు చెప్పి మళ్లీ రాజకీయంగా వెలుగులోకి రావాలనే తపన

పడేటువంటి వ్యక్తులు ఆరోజు వీళ్లందరు ఏమయ్యారో ఈ సభ ద్వారా ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబునాయుడుగారు సుదీర్ఘమైన పాదయాత్ర చేసినప్పుడు ఎన్నో వర్గాల వారిని కలిశారు. ఎంతోమంది పేదవాళ్ల పరిస్థితుల్ని గమనించారు. అందుకనీ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రూపొందించినప్పుడే ఏయే వర్గాలను ఏయే క్రమంలో ఆదుకోవాలనే ఒక నిర్ణయానికి వచ్చి ఆనాడు మా తెలుగుదేశం పార్టీకి ఒక దేవుడులాగా ఉన్న మేనిఫెస్టోని రూపొందించి ఈ రాష్ట్ర ప్రయెజనాల కోసం రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమం కోసం రూపొందించబడినదే మా తెలుగుదేశ ప్రభుత్వం మేనిఫెస్టో అని మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు దానికి ఒక శాస్త్రీయమైన విధానం తేవాలి ఎందుకంటే, గతంలో ఉన్న ప్రభుత్వాలు ఆనాడు 5శాతం రిజర్వేషన్ ముస్లీంల కోసం పెడితే, ఇక్కడ ఉన్న హైకోర్టుగానీ, సుప్రీంకోర్టు గానీ వాటిని రద్దు చేసిన సందర్భాలు మనకు తెలుసు. ఎందుకంటే ఏ రాష్ట్రంలో అయినా 50శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకి లోబడి ఈరోజు చట్టాల్ని రూపొందిస్తున్న పరిస్థితి ఉంది. ఈరోజు మనం 29శాతం బీసీలకి ఇప్పటికే రిజర్వేషన్లు కల్పిస్తున్నాం. ఈసమాజంలో ఈ రాష్ట్రంలో నిన్న ప్రభుత్వం చేసిన పల్స్ సర్వే, సాధికారత సర్వే ప్రకారం చూసుకుంటే 49.17శాతం ఉన్న బీసీలకు ఏదైతే 29శాతం రిజర్వేషన్ల అని ఉందో దాంట్లో ఎక్కడా ఒక్క అర, పావు శాతం ఎక్కడా కూడా తగ్గించకుండా ఇతరకులాలు కూడా ఏదైతే వెనుకబడిన కులాలు ఉన్నారో అణగారిన వర్గాలు ఉన్నారో, ఎవరైతే చదువుకోవడానికి అవకాశాలు లేకుండా, పైస్థాయికి వెళ్లడానికి అవకాశం లేకుండా ఉన్నారో, ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు పొందలేకుండా ఉన్నారో వారికి కూడా సమానమైన అవకాశాలు కల్పించాలని ఒకే ఒక లక్ష్యంతోనే ఈనాడు ఈకాపు రిజర్వేషన్ బిల్లుని తీసుకువచ్చినందుకు నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈరోజు రాష్ట్రంలో వాళ్లు కూడా 11.67 శాతం ఉన్నారు. నేను ఉదయమే పరిశీలన చేశాను. ఎవరో ఓసీలు రిజర్వేషన్ మాకు తగ్గిపోయిందని అని అంటున్నారు. నేను వారందరికీ ఈ సభ ద్వారా వివరణ ఇస్తున్నాను. ఓసీలుగా ఉన్న నిన్నటివరకు పరిగణించినటువంటి ఈ నాలుగు కులాలు వారు 11.67శాతం ఉంటే అందులో 5.89శాతం మంది ఈరోజు చాలా నిరుపేద స్థితిలో ఉన్నారు, వారికి అవకాశాలు కల్పించాలని ఈనాడు బిసి కమీషన్ ఇచ్చిన నివేదికల్లో రూపొందించారంటే ఈనాడు ఆ కులాలు ఏ పరిస్థితిల్లో ఉన్నాయో ఒక్కసారి మనందరం అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అందుకనే నిన్నటివరకు ఈ ఓసీలుగా గుర్తించబడిన కులాలు వాళ్లని ఈరోజు 11.67శాతం బీసీల్లోకి గుర్తించబడిన తరువాత ఇంకా ఓసీలుగా ఉన్న వారికి ఓపెన్ కాంపిటేషన్‌లో ఇంకాస్త రిజర్వేషన్ పెరిగి ఈరోజు ఎంతోమందికి ఓపెన్ కాంపిటేషన్‌లో కూడా ఇటు విద్యలోగానీ అటు ఉద్యోగాల్లో గానీ పొందడానికి meritorious కి ఇంకా ఎక్కువ అవకాశం ఈ బిల్లు ద్వారా పొందడానికి అవకాశం ఏర్పడుతోందని

తెలియజేస్తున్నాను. అందుకని ఈరాష్ట్రంలో ఇంకా కొన్ని కొన్ని కులాలు ఉన్నాయి. ఈరోజు మా శ్రీకాకుళం జిల్లాలో చూసుకుంటే బెంతో ఒరియాలు, ఈరాష్ట్రంలో చూసుకుంటే బేడ బుడగ జంగాలకు ఇంకా ఏ రిజర్వేషన్లు లేకుండా సతమతమయ్యే పరిస్థితిలో ఉన్నారు.

11.00 AM

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వారి జనాభా శాతం నిష్పత్తి చూసుకుంటే, 1.5 శాతం ఉండే అతి తక్కువ జనాభా ఉండే కులాలను కూడా సత్వరమే బీసీ కమీషన్ ద్వారా వారి ఆర్థికస్థితిగతులు మొదలైన అన్ని వివరాలను అధ్యయనం చేసి ఆ కులాలను కూడా బీసీల్లో చేర్చవలసిన అంశం ఈసభ ద్వారా ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా తమరిద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటే, అణగారిన వర్గాలు ఇంకా ఉన్నాయి. ఈరోజు మరికొన్ని కులాలు ఎస్సీ, ఎస్టీలుగా గుర్తించాలని, ఉన్నటువంటి వాటిని కూడా పరిశీలన చేసి, కేంద్రప్రభుత్వానికి సభద్వారా పంపించి ఈరాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కులాలు, అన్ని వర్గాలు, అన్ని మతాలు, ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం, సాంఘిక న్యాయం, సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు సమన్యాయం దక్కేంతవరకూ తెలుగుదేశం ప్రభుత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో అన్ని చర్యలు తీసుకోవాలి. ఈ బిల్లు వల్ల ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 49.17 శాతం బీసీలుగా గుర్తించబడిన కులాలకు సంబంధించిన వారెవరూ ఎటువంటి ఆందోళన గానీ, ఎటువంటి అపోహ గానీ పడవలసిన అవసరం లేదని ఈ సభద్వారా నేను తెలియజేస్తున్నాను. ఎవరైనా స్వార్థ ప్రయోజనాల కోసం గానీ, రాజకీయ ప్రయోజనాల కోసం గానీ ఎవరైనా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, విజ్ఞులైనటువంటి బీసీ సోదరులు ఒకసారి దానిని ఆలోచించాలని ఈ సభద్వారా నేను వారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సభలో లేకపోవచ్చు. కానీ, ఆనాడు కాపులకు రిజర్వేషన్లు కావాలని రాజకీయ నిరుద్యోగిగా ఉన్నటువంటి ఒక వ్యక్తిని రెచ్చగొట్టి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నడూ, ఎప్పుడూ జరగనటువంటి సంఘటన, ఒక రైలును, పోలీసుస్టేషన్‌ను, అనేక వాహనాలను దహనం చేసే కార్యక్రమాన్ని చేశారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో కాపు కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో దాదాపు రూ. 2 వేల కోట్లు నేటి వరకూ కాపుల అభివృద్ధికోసం కాపు కార్పోరేషన్ ద్వారా ఖర్చుచేయడం జరిగింది. ఈ నాలుగు కులాల్లో ఉన్న కాపులు, శెట్టిబలిజ, ఒంటరి మరియు తెలగ కులాలకు చెందిన వారు 47.78 శాతం మంది అసంఘటిత కార్మికులుగా, 52.29 శాతం మంది తెల్లరేషన్ కార్డులు కలిగివుండడం,

64.4 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువున, 5.68 శాతం మంది పట్టభద్రులుగా ఉన్నారు. వారిలో కేవలం 1.13 శాతం మంది మాత్రమే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులుగా ఉన్నారు. నేడు ప్రభుత్వం నియమించిన బీసీ కమీషన్ ఈ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల్లో పర్యటించి వారి ఆర్థిక స్థితిగతులను, వారిలో ఎంతమంది చదువుకున్నారో, ఎవరెవరు ఏ వృత్తి చేస్తున్నారో, ఎంతమందికి తెల్లకార్డులు కలిగివున్నారో, ఎంతమంది దారిద్ర్యరేఖకు దిగువున ఉన్నారో సర్వేను నిర్వహించారు.

అధ్యక్షా, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తామని మాయ మాటలు చెప్పింది. ఆనాడు 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్న కాపులను దగా చేసిందనడానికి ఇదొక నిదర్శనం. ఇంత మంది నిరుపేదలున్నటువంటి కులాలను బీసీలుగా గుర్తించకపోవడం ఇన్నాళ్లూ ఆ ప్రభుత్వాలు చేసినటువంటి మహాదారుణం. అటువంటి రాజశేఖర్‌రెడ్డి తనయుడైన జగన్మోహన్‌రెడ్డి ఈరోజు కాపుల దగ్గరకు వెళ్లి మీకు రిజర్వేషన్లు ఇంకా చంద్రబాబునాయుడుగారు కల్పించడంలేదని వారిని రెచ్చగొట్టే ప్రక్రియలు చేయడం, అలాగే బీసీల దగ్గరకు వెళ్లి మీ రిజర్వేషన్లు తగ్గిస్తున్నారని చెప్పి ఒక తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. వీటన్నింటికీ కూడా ఈ సభ ద్వారానే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి విజ్ఞులైన ప్రజలందరికీ, బీసీ సోదరులందరికీ కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మనతోపాటుగా మనలాగే ఎవరైతే అసంఘటిత కార్మికులుగా ఉన్నారో, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కులాలు ఏవైతే ఉన్నాయో ఈరోజు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో 11.67 శాతం ఉన్న వారి జనాభాలో కేవలం 1.13శాతం ఉన్నారంటే ఆ కులాలు ఇంకా ఎంతగా వెనుకబడి ఉన్నాయో ఒక్కసారి సహృదయంతో అందరూ కూడా అర్థం చేసుకోవాలని నేను తెలియజేస్తున్నాను. ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం ఈ సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు పూర్తి మద్ధతును శాసనసభ్యులందరూ కూడా ఇస్తూనే, బయట ప్రజానీకం, బీసీ సోదరులు కూడా గుర్తించి, గౌరవించి మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి మద్ధతు పలకాలని మీద్వారా, ఈ సభ ద్వారా ప్రజానీకానికి తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, ఈరోజు ఒక చారిత్రాత్మకమైన బిల్లును ఈ శాసనసభలో ప్రవేశపెడుతున్న సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు గారికి ఈ సామాజిక వర్గం తరపున హృదయ

పూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలామంది పెద్దలు మాట్లాడారు. నేడు ఈ రాష్ట్రంలో ఉన్న ఈ సామాజిక వర్గానికి చెందిన వారి పరిస్థితులు ఏమిటని బీసీ కమీషన్ ద్వారా ప్రభుత్వం దృష్టికి, ఈ రాష్ట్ర ప్రజానీకం దృష్టికి కూడా రావడం జరిగింది. ఒక జి.ఓ. ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తే సరిపోతుంది, ఈ ప్రభుత్వం అధికారంలో ఉండి ఎందుకు చేయలేకపోతోందని గతంలో చాలామంది నాయకులు అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు కాపులను బీసీలలో చేరుస్తామని ఆనాడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీని నమ్మి ఈ సామాజిక వర్గాలు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించడం జరిగింది. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు సుమారు 100 నియోజకవర్గాల్లో ఈ సామాజికవర్గం ఓట్లు అధికంగా ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు ఆనాడు పార్టీ అధ్యక్షుడిగా ఇచ్చిన మాటపై నమ్మకం మీద ఈ సామాజిక వర్గం ఓట్లు వేశారని నమ్మిన వ్యక్తిగా, శాశ్వతమైన పరిష్కారం ఉండాలనే వ్యక్తిగా జి.ఓ.ల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం కాదని, ఒక శాశ్వతమైన పరిష్కారం చేయాలని, జి.ఓ.లను ఇచ్చినట్లయితే మళ్లీ కొంతమంది రాజకీయం చేస్తారనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు శాసనసభలో బిల్లును తీసుకురావడం జరిగింది. గతంలో జి.ఓ.నెం. 30 ఇచ్చారని చాలామంది పెద్దలు మాట్లాడుతున్నారు. ఆ జి.ఓ. నెం.30 వల్ల ఏవిధమైన ప్రయోజనం ఉండదు. ఆ జి.ఓ. నెం. 30 ను కావాలంటే రేపే పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ, దీనివల్ల లాభంలేదని, శాశ్వతమైన పరిష్కారం చేయడం కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు సహృదయంతో ఆలోచించి ఈ బిల్లును తీసుకువచ్చారు.

అధ్యక్షా, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా ఆనాడు రాజ్యాంగాన్ని రచించినటువంటి డా.బి.ఆర్. అంబేద్కర్‌గారు ఏవిధంగా ఈ దేశ ప్రజల హృదయాల్లో ఉండిపోయారో, రాష్ట్ర చరిత్రలో ఆ విధంగా నేడు శాసనసభలో ఈ బిల్లును తీసుకువచ్చి ఈ సమస్యకు పరిష్కారం తీసుకువచ్చినటువంటి వ్యక్తిగా ఈ సామాజికవర్గాల ప్రజల గుండెల్లో శ్రీ చంద్రబాబు నాయుడుగారు శాశ్వతంగా ఉంటారని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఈరోజు బీసీల కోసం ఉద్యమిస్తామని, రిజర్వేషన్ల కోసం ఉద్యమిస్తామని అనేకమంది నాయకులు మాట్లాడుతున్నారు. వారు ఎప్పుడూ ప్రజల్లో అశాంతిని రేకెత్తిస్తూ, దానిద్వారా వారి మనుగడను కాపాడుకోవడం కోసం చేస్తున్నటువంటి ప్రయత్నాలే అని చెప్పవచ్చు. ఈ విధంగా మాట్లాడే

నాయకులు గానీ, తెలంగాణ నుంచి ఇక్కడకు వచ్చిన బీసీ నాయకులు గానీ, కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు గానీ, ఈ సమస్య నేడు పరిష్కారం అవుతున్నందుకు వారు స్వాగతించవలసిన అవసరముంది. బీసీలుగా చెప్పుకునే నాయకులు ఎవరైతే ఉన్నారో ఇప్పటివరకూ ఈ రిజర్వేషన్లు అనుభవిస్తున్న వ్యక్తుల నుంచి క్రీమీలేయర్ అనే విషయాన్ని ఎందుకు వారు తెరమీదకు తీసుకురాలేకపోతున్నారు? ఈ సమాజంలో ఉన్న ప్రజలందరూ కూడా రాజ్యాంగం ద్వారా వచ్చినటువంటి హక్కులను అందరూ అనుభవించాలనే ఉద్దేశంతో వచ్చినపుడు, ఒకసారి ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన వారిని క్రీమీలేయర్‌గా తీసివేసి బీసీలందరికీ న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎందుకు ఈ నాయకులు ఉద్యమాలు చేయడం లేదో ఆ దిశగా కూడా ఒకసారి ఆలోచించవలసిందిగా నేను తమరిద్వారా మనవిచేస్తున్నాను.

11.10 AM

ఈరోజు కల్పిస్తున్నటువంటి 5శాతం రిజర్వేషన్లను మాకు కూడా ఒకసారి లాభం పొందిన వారికి భవిష్యత్తులో ఇవ్వవలసిన అవసరంలేదు. అలాగే నాలాంటి వారికి, చాలా మంది శాసనసభలో ఉన్నటువంటి వారికి రిజర్వేషన్లు కల్పించవలసిన అవసరంలేదు. రిజర్వేషన్ల గురించి పెద్దలు మాట్లాడిన అంశాలలో గానీ, లేదా మంజునాథ కమిషన్ ఇచ్చిన సిఫార్సులలో గాని, ఏస్థాయిలలో ఉన్నారో చూసి, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సర్వీసులలో పాయింట్ 1శాతం మాత్రమే ఉద్యోగావకాశాలు దక్కుతున్న వారికి, రిక్షాకార్మికులు, గాజులు అమ్ముకునేవారు, బడ్డీకొట్లలో పనిచేసేటువంటివారు, అసంఘటితంగా ఎవరైతే ఉన్నారో వారి కోసం రిజర్వేషన్లు అడుగుతున్నారే కానీ ఆర్థిక స్తోమత ఉన్న వారికి రిజర్వేషన్లు అవసరం లేదని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజు చాలా మంది చాలా విషయాలు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ రాష్ట్రంలో కాపులంతా చంద్రబాబునాయుడుగారి నాయకత్వాన్ని నమ్మి ఆరోజు ఎన్నికలలో గెలిపించడం జరిగింది. ఎవరికి ఎక్కడ ఏవిధంగా ఓట్లు వేశారనేది, ఏవిధంగా సహకరించారనేది ఈ రాష్ట్ర ప్రజలందరకూ తెలుసు. 1983 సంవత్సరంలో అన్న నందమూరి తారక రామారావుగారు తెలుగుదేశం పార్టీను స్థాపించిన దగ్గర నుండి ఈరోజు వరకూ కూడా ప్రతీ ఎన్నికలలో ఈ సామాజిక వర్గం మద్దతు ఇచ్చింది. ఈ సామాజిక వర్గానికి రాజ్యసభలో గానీ, అసెంబ్లీలో గానీ, మంత్రివర్గంలోగానీ అనేకరకాలైనటువంటి అవకాశాలు కల్పించిన పార్టీ ఏదైనా ఉందా అంటే అది తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా మీకు మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, ప్రస్తుతం ఇచ్చే 5శాతం రిజర్వేషన్‌ను ఇంకా పెంచడానికి అవకాశం ఉంటే ఒకసారి ఆలోచించవలసినదిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే ఈ రాష్ట్రంలో ఉన్న అనేక రాజకీయ పార్టీలు ఈ సామాజిక వర్గాన్ని ఎన్నికలలో ఓటు బ్యాంకు గానే వాడుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని రెండు సార్లు మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికల తరువాత ఏరోజునా దాని గురించి పట్టించుకోలేదు. కానీ, మన గౌరవ

ముఖ్యమంత్రిగారు కాపులను బీసీలో చేర్చడానికి మేనిఫెస్టోలో పెట్టాలని తీసుకున్న నిర్ణయం కోసం అనేక రకాలుగా, అనేక మంది మాట్లాడినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలతోపాటు కాపు రిజర్వేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చి ఒక కమిషన్ ఏర్పాటుచేసి చట్టబద్ధత కలిగించే విధంగా చేసిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రిగారని మీకు తెలియజేస్తున్నాను. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడిగా అనేక సందర్భాలలో ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. బీసీలలోకి కాపులను చేరిస్తే బీసీలు నాదగ్గరకు వస్తారు. లేకపోతే కాపులను బీసీలలో చేర్చకపోతే దానిని ఆయుధంగా తీసుకుని వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవచ్చని కపటప్రేమ తప్పితే గత మూడున్నర సంవత్సరాలుగా ఏరోజు అయినా, ఇక్కడ అసెంబ్లీలో చర్చలు జరుగుతున్నప్పుడు కాపుల గురించి మాట్లాడిన సందర్భం ఉందా అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు కాపులను బీసీలలోకి చేరిస్తే కాపు సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీకి ఓటు బ్యాంకుగా మారుతుందనే భయంతో ఎవరో ఒకరు ఎదో ఒక వర్గం నా పక్కకు చేరుతుందని ఆలోచించారు. ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రిగారు చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుని బీసీ సోదరులకు ఎక్కడా ఏవిధమైన ఇబ్బందులు, నష్టం లేకుండా కాపులను బీసీలలోకి చేర్చడానికి ఒక చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేసిన ముఖ్యమంత్రిగారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్రప్రభుత్వానికి పంపించిన తరువాత అక్కడ ఉన్న బీజేపి ప్రభుత్వం కూడా సహకరించాలని కోరుతున్నాము. ఇంతకుముందు గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు బీజేపి పక్షాన మన ముందు మాట్లాడారు. కానీ, మీరు పంపిస్తున్న బిల్లుకు కేంద్ర ప్రభుత్వంలో మా పార్టీతో మాట్లాడి సహకరిస్తామని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. కేంద్రప్రభుత్వంలో బీజేపి అధికారంలో ఉంది కాబట్టి తప్పనిసరిగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ బిల్లు ఈరోజుతో అయిపోవడం కాకుండా అక్కడ కూడా చేయిస్తారనే విశ్వాసం నమ్మకం మాకు ఉందనే విషయాన్ని మనవి చేసుకుంటున్నాను. ఈరోజు కాపులకు రిజర్వేషన్ కోసం ఉద్యమం చేస్తున్న నాయకులందరినీ కూడా విజ్ఞతతో ఆలోచించమని కోరుకుంటున్నాను. మరొకసారి కాపులను బీసీలలోకి చేర్చినందుకు ఈ కులమంతా శాశ్వతంగా మీకు రుణపడి ఉంటుందని తెలియజేస్తున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర చరిత్రలో నిలచిపోతారు. మరో అంబేడ్కర్‌లాగా ఈ సామాజికవర్గం గుర్తుంచుకుంటుందని మనవి చేస్తూ వారికి నా హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ (అనకాపల్లి): అధ్యక్షా, ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి వలన, కాపులకు రిజర్వేషన్ కల్పించడం వల్ల యావత్తు ఆంధ్రప్రదేశ్ అంతా పండుగ వాతావరణం నెలకొంది. హిందువులకు భగవద్గీత, క్రైస్తవులకు బైబిల్, ముస్లింలకు ఖురాన్. అలాగే తెలుగుదేశం పార్టీకి ఎలక్షన్ మేనిఫెస్టో. ఆ మూడు బుక్స్‌ను మూడు మతాలవారు

ఏవిధంగా ఆదరిస్తారో అలాగే ఈరోజు తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో ఉన్న కాపులకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని అమలుచేసి బీసీలో కలుపుతున్నారు. ఆరోజు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు సుదీర్ఘ పాదయాత్రలో కాపులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఈ అంశాన్ని ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారు. బీసీ నాయకులు ఎవరూ దానిని వ్యతిరేకించలేదు. కానీ, ఈరోజు ప్రక్క రాష్ట్రం నుండి బీసీ నాయకులు గత మూడు రోజుల నుండి మాకు ఫోన్‌లు చేసి, మీటింగ్‌లు పెట్టాలని చెబుతున్నారు. అంతకు ముందు నేను బీసీ ఎమ్ఎల్ఏ అని వారికి గుర్తులేదు. నేను గవర కులంలో పుట్టాను. గవర కులం అనేది విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఉంటుంది. మా కులానికి ప్రాతినిధ్యం ఇచ్చింది కూడా అలనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారూ, ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారూ. మా కులానికి అన్యాయం జరిగిపోతుందని గత మూడు రోజులుగా మా నియోజకవర్గంలో రెచ్చగొడుతుంటే మాదగ్గర బీసీ కులాలు అందరూ ఒకటే శైలిలో గుణపాఠం చెబుతున్నారు. తెలంగాణలో కె.సి.ఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత మన ఆంధ్రా నుండి వలస వెళ్లిన 16కులాలను బీసీల నుండి ఓసీలకు మార్చారు. దానిలో మా కులంతో పాటు కాళింగ, కొప్పులవెలమ లాంటి కులాలను ఓసీ లోకి మార్చారు. అప్పుడు ఈ బీసీ నాయకులు ఆ రాష్ట్రంలోనే ఉండి ఎందుకు మాట్లాడలేదు? 16 బీసీ కులాలవారు హైదరాబాదులో అసెంబ్లీ ఎదురు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి విన్నవించుకున్నారు. హైకోర్టు తిరస్కరించేసరికి మరలా సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే కూడా తెచ్చుకున్నారు. అప్పుడు ఈ బీసీ నాయకులు మాట్లాడలేదు. కరపత్రాలు ముద్రిస్తారు. పదవులకు డబ్బులు వసూలు చేస్తారు. పక్క రాష్ట్రం నుండి వచ్చి నేను బీసీ నాయకుడ్ని అని చెబుతారు. వీరు మొన్న తునిలో జరిగిన సంఘటనలా చేయాలని చూస్తున్నారు. కానీ, ప్రజలు ఎవరూ ఇష్టపడడంలేదు. వారిని ఒక చీడ పురుగులాగా చూస్తున్నారు. మీరు బీసీ ఎమ్.ఎల్.ఏలు కాదా, బీసీలందరూ బహిరంగసభలు, సమావేశాలు ఏర్పాటుచేయాలని చెబుతున్నారు.

అధ్యక్షా, మంజునాథ కమిషన్ వచ్చినప్పుడు మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు మాకందరికీ మెసేజ్ పంపించి, మీరంతా వెళ్లి కమిషన్‌కు రిపోర్టు ఇమ్మని సూచించారు. అన్ని కులాల వారు కూడా వెళ్లి రిపోర్టు సమర్పించారు. అందులో ఎవరూ కూడా కాపులకు రిజర్వేషన్లను కల్పించవద్దని చెప్పలేదు. ఈరోజు ప్రక్క రాష్ట్రం నుండి ఒక చీడ పురుగులా వచ్చి వ్యతిరేకిస్తున్నారు. గతంలో ఆంధ్రరాష్ట్రం నుండి తెలంగాణ విడిపోయినప్పుడు ఉమ్మడి రాష్ట్రం గొడవలలో కూడా వారు తెలంగాణ రాష్ట్రానికే సపోర్టు చేశారు. ఈరోజు బీసీల విషయంలో లేనిపోని దుష్ప్రచారం చేసి రెచ్చగొడుతున్నారు. మంజునాథ కమిషన్‌లో కాపులను బీసీలో చేర్చడం న్యాయమని అన్ని బీసీ కులాలు కూడా ముక్తకంఠతో అంగీకరించి మా గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నారు. ఉత్తరాంధ్రాలో రెండవ పెళ్లి చేసుకున్న వారిని గతంలో తూర్పుకాపులుగా ధృవీకరించారు. మహిళలు రెండవ పెళ్లి చేసుకునే వెసులుబాటు ఉండడం వలన

వారిని బీసీలుగా గుర్తించారు. ఇప్పడు యావత్తు 13జిల్లాలలో కూడా కాపులను బీసీలో చేర్చినందుకు నవ్యాంధ్రప్రదేశ్ ప్రజానీకం మాత్రమే కాకుండా యావత్తు భారతదేశంలో ఉన్న కాపులంతా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నారు.

ఉ.11.20

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, ఈరోజు శాసనసభలో కాపుల రిజర్వేషన్ గురించి ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గురించి చాలామంది సభ్యులు చక్కగా, సూటిగా, స్పష్టంగా, జనరంజకంగా మనుషుల హృదయాలలో దూసుకొనిపోయే విధంగా అనేక విషయాలు ప్రస్తావించారు. వాటి జోలికి నేను వెళ్లదలచుకోలేదు. రెండు మూడు అంశాలు మాత్రమే తమ దృష్టికి తీసుకొస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఏయే హామీలు ఇచ్చిందో, ఎన్నికల మేనిఫెస్టోలో ఏవి పొందుపరచారో వాటిని తూ.చ తప్పకుండా నూరుశాతం అమలుచేయాలని ఎంతో చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేస్తుందని ఈ రాష్ట్ర ప్రజలకు తమరిద్వారా మనవిచేస్తున్నాను. కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలకు 5శాతం రిజర్వేషన్ కల్పించాలని, రాజకీయాలకు సంబధం లేకుండా విద్య, ఉద్యోగం, సంక్షేమంలోను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం, ఈ రాష్ట్ర చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక సంఘటన. ఈ రాష్ట్రంలోని కాపులందరికీ ఈరోజు పర్వదినం. కాపులు రిజర్వేషన్లకోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూశారు. ఏ ఒక్క పార్టీ కూడా పట్టించుకోని పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైనది. కాపుల హృదయాలలో నిలిచిపోయే సంఘటన. అంతేకాకుండా, చంద్రబాబు నాయుడుగారు ఏదైనా హామీ ఇస్తే తప్పకుండా నిలబడతారని, తన హామీలను నెరవేర్చుకుంటాడనేందుకు ఇదొక మంచి ఉదాహరణ. జీవోలు జారీచేసినచో వాటికి రాజ్యాంగపరమైన ఇబ్బందులు వస్తాయనే ఆలోచనతో షెడ్యూలు 9లో పొందుపరచమని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం గౌరవ ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధికి, సమర్థతకు ఇదొక తార్కాణంగా నిలిచిపోతుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ నేతృత్వంలో కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం జరిగింది. కానీ వారు పట్టించుకొనే పాపాన ఏ కోశానా వెళ్లలేదు.

గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయభాస్కరరెడ్డిగారు జీవో నం.30 ఇచ్చారు కానీ చాలా అస్పష్టంగా ఉంది. ఎంత రిజర్వేషన్ ఇవ్వాలి, ఏ గ్రూప్ కింద ఇవ్వాలని, ఆర్థికపరమైన పరిమితి ఎంత, ఒక వేళ రిజర్వేషన్లు 50శాతం దాటితే రాజ్యాంగపరమైన ఇబ్బందులు వస్తాయి కాబట్టి వాటిని ఏవిధంగా చేయాలని చెప్పలేదు. 1961లో దామోదరం సంజీవయ్యగారు కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసినా 1965లో ముఖ్యమంత్రి అయిన కాసు బ్రహ్మానందరెడ్డిగారు ఆ జీవోను రద్దుచేశారు. రాజశేఖర రెడ్డిగారు కాపుల మీద కపటప్రేమ చూపించి కల్లబొల్లి కబుర్లు చెప్పి మొసలికన్నీరు కార్చారు తప్ప కాపులకు ఏమీ చేయలేదు. ఎనిమిది కులాలలను బీసీలలో చేర్చి మిగిలిన కులాలను వదలిపెట్టారు. కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలకు రిజర్వేషన్ కల్పించలేదు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో దాల్వా సుబ్ర

హ్మణ్యం అధ్యక్షతన కమీషన్ వేశారు. కానీ ఆ కమీషన్ అయిన ఖర్చు రూ.40లక్షలు కూడా ఇవ్వలేదంటే వారికి కాపులపట్ల ఎంత శ్రద్ధ ఉందో అర్థమవుతుంది. మా ప్రభుత్వం కాపుల పట్ల అంకితభావంతో అనేక కార్యక్రమాలు చేపట్టింది. కాపులకు చాలామందికి మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించడం జరిగింది. కాపులకు శాసనసభా స్థానాలు, శాసనమండలి స్థానాలు కల్పించడంతోబాటు కార్పోరేషన్ పదవులు ఇవ్వడంతోబాటు కాపు కార్పోరేషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది.

ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్య అవసరం కాబట్టి విద్యావిధానంలో కూడా ఖర్చుపెట్టడం, తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం వలన కాపుల పట్ల ఈ ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతోబాటు ఇవ్వనివాటిని కూడా అమలుపరిచారు. రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ, నిరుద్యోగభృతి కల్పించడంతోబాటు బోయలను ఎస్టీలలో చేర్చేందుకు ముఖ్యమంత్రిగారు చేస్తున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవి. వాటిని రాష్ట్ర ప్రజలు తప్పకుండా గుర్తుపెట్టుకుంటారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సర్వతోముఖ వికాసానికి రాష్ట్రంలో రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా ఎంతో చిత్తశుద్ధితో అహర్నిశలూ కృషిచేస్తున్న ముఖ్యమంత్రి ఉండడం మనందరి అదృష్టంగా భావిస్తున్నాను. ఈ చట్టసభలో కాపులను బీసీలలో చేర్చి 'ఎఫ్' కేటగిరీలో చేర్చి రిజర్వేషన్ కల్పిస్తూ మంచి నిర్ణయం తీసుకున్నందుకు మేమంతా హర్షిస్తున్నాం. ఈ సమయంలో ప్రతిపక్ష నాయకుడు సభలో లేకపోవడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న దురదృష్టమని తెలియజేస్తూ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం, నేను నా పాదయాత్రలో ప్రకటించిన విధంగా నిన్న కేబినెట్‌లో నిర్ణయించి ఈరోజు శాసనసభలో ఈ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించడం జరుగుతుంది. కాపులకు రిజర్వేషన్లు కల్పించడంకోసం జస్టిస్ మంజునాథ్ అధ్యక్షతన ఒక కమీషన్ 18.1.2016న నియమించాం. ఆ కమీషన్ అధ్యయనం చేసి రిపోర్టు ప్రభుత్వానికి సమర్పించాలి. Under Section 3 of the Andhra Pradesh Commission for Backward Classes Act, 1993, a commission was constituted. ఆ తరవాత ఒక జీవో నం.6 ద్వారా 24.2.2016లో ఆచార్య సుబ్రహ్మణ్యం, ఆచార్య మల్లెల పూర్ణచంద్రరావు, శ్రీమంతుల సత్యనారాయణలను సభ్యులుగా నియమించాం. కమీషన్‌కు కావాల్సిన డేటా అందించేందుకు సభ్యకార్యదర్శిని కూడా నియమించడం జరిగింది. దీని పూర్వాపరాలలోకి ఒకసారి వెళ్లాల్సిన అవసరముంది. 1915లో బ్రిటీష్ వలసరాజ్యం కాపు, బలిజ, ఒంటరి, తెలగ కులాలను బీసీలలో చేర్చి under notification No. 67, Education Department, CG No.67 గతంలో జారీచేశారు. 1953లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం దీనిని అడాప్ట్ చేసుకుంది. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరవాత list of backward classes, as existed in the composite Madras State, was adopted with slight modification. తరవాత కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తరవాత దానిని అడాప్ట్ చేశారు. 1953లో

చాలా మార్పులు జరిగాయి కాబట్టి సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు కూడా తెలియాలి. భారత ప్రభుత్వం కాకా కలేల్కర్ అధ్యక్షతన మొట్టమొదటి బీసీ కమీషన్‌ను నియమించింది. The Central Commission found that certain text approved by the Commission to be vague and therefore, direcsted the State Government to choose their own criteria for determining backward classes. వెనుకబడిన కులాలను గుర్తించడం రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటే సరిపోతుందని చెప్పింది. That was the outcome of Kaka Kalelkar's Commission report. 1956లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరవాత రెండు లిస్టులు ఒకటి ఆంధ్రాకు, రెండోది తెలంగాణకు మెయింటైన్ చేశారు. In 1956, Telaga, Kapu, Ontari and Balija communities were taken away from backward communities. నీలం సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎటువంటి స్టడీ, ఎక్సర్ సైజ్ చేయకుండా వాటిని తీసివేశారు. In 1961 vide G.O.Ms.No.3250, Education and Social Welfare Deprtemnt, 14-10-1961, Sri Damodaram Sanjeevaiah Government grouped the Telaga, Costa Kapu, Balija and Ontari communities from OC group to BC group.. అపుడు మరలా ఒక జీవో ఇచ్చారు.

11.30 AM

1963లో G.O.Ms.No.1886, specifying the list of certain students belonging to backward classes for the purpose of selecting candidates in the the medical colleges and to provide 25% of the seats to be reserved. During the same year, the High Court has struck down the GO 1886 by holding that the state has placed no material before the the Court to determine backward classes in these communities.

అధ్యక్షా, 1963 లోనే the State Government under the leadership of Sri Kasu Brahmanda Reddy అని వెంటనే కొట్టేశారు. దానిపైన 1964 లో, the State Government under the Leadership of Kasu Brahmananda Reddy, issued GO MS No.301, Education, dt. 3-2-1964, scrapping the then existing list of backward classes and directed that financial assistance to be given to economically poorer sections of the population whose family income was below Rs.1500/- per annum... అని వారు ఇచ్చారు. 1966 లో G.O.Ms.No.1980, Education Department, Dated 29.07.1966 was issued based on the report of the Cabinet Sub Committee and Director, Social Welfare, showing 112 commuties as backward, being eligible for scholarships and reservation of seats to professional colleges and Government Services. అని మరలా 1966 లో ఇచ్చారు. అది మరలా హైకోర్టుకు వచ్చింది. అక్కడ P.Sagar and State of Andhra Pradesh, Quashed G.O.Ms.No.1980. ఈ కేసును కూడా మెటీరియల్ సరిగా లేదని కొట్టేశారు. ఇది సుప్రీంకోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టులో కూడా హైకోర్టు ఆర్డర్స్ కరెక్ట్ అని వాళ్లు కూడా కొట్టేశారు. తరువాత అనంతరామ్ కమీషన్ 1970 లో వచ్చింది. The Commission drew up the list consisting of 93 classes to be included in the list of backward classes. The Government accepted the recommendation and issued GO MS No.1973 of 1977, making 25 % reservations to them but the list does not include Kapu Community.

ఇవన్నీ హిస్టారికల్‌గా మీరు చూస్తే బ్రిటీష్ పీరియడ్‌లో రిజర్వేషన్ ఉండటం, తరువాత తీసేయడం, వివిధ కమీషన్లు రావడం జరిగింది. 1982 లో మురళీధరరావు కమీషన్ వచ్చింది. ఆ కమీషన్‌లో కూడా కాపు, బలిజ, ఒంటరి, తెలగ లను వెనుకబడిన తరగతుల్లో ఇన్‌క్లూడ్ చేయలేదు. రికమెండేషన్ ఇవ్వలేదు. In all India level, 1992, Supreme Court of India in Indra Sahney and Union Government of India directing the State Governments to constitute a permanent body, both at the Central and State levels, within four months, from the date of the judgement, in the nature of commission and tribual to decide the complaints of wrong inclusion or non-inclusion of classes in the list of backward classes... అన్నప్పుడు పుట్టుస్వామి కమీషన్ అప్పుడు వచ్చింది.

అధ్యక్షా, 1994లో G.O.No.30, TELAGA, it categories Kapu, Balija, Ontari are again grouped into B.C. అది కూడా సరిగా చేయకుండా 1994 లో G.O.No.30 was struck down by the High Court of Andhra Pradesh, by majority judgement and asked to survey these groups to ascertain their status. Bu the then State Government did not choose to challenge the High Court Judgement in the Supreme Court itself. అంటే ఇచ్చారు గానీ కోర్టులో కొట్టేసిన తరువాత పట్టించుకోలేదు. In 2002, National Commission for Backward Classes rejected the plea to include Kapu into national list of Backward Classes. In 2003, National Commission for Backward Classes rejected the plea to include Thoorpu Kapu into Central list of O.B.Cs. opined Kapus is not to be considered as OBCs అని కేసు కొట్టేశారు.

2004లో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారు. 2009 లో ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారు. జస్టిస్ దళ్వాయి సుబ్రహ్మణ్యం కమీషన్ వేశారు. 17 కులాలను రెఫర్ చేస్తే 13 కులాలను వెనుకబడిన తరగతుల్లో కలిపారు. కాపు, తెలగ, ఒంటరి, బలిజ ఈ నాలుగు కులాలను మాత్రం పట్టించుకోలేదు. అంటే ఏదైతే చిత్తశుద్ధితో వీళ్లు మాట్లాడుతున్నారో, వివిధ చరిత్రలు మీరు చూశారు. ఇక్కడ సభలో కూడా మాట్లాడుకున్నాం. స్వాతంత్ర్యం రాకమునుపే బ్రిటీష్ పీరియడ్‌లో బి.సి.లుగా ఉన్న మాట వాస్తవం. 1953లో వచ్చినప్పుడు రెండు లిస్టులు నిర్వహించిన మాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్‌లో రెండు రాష్ట్రాలు కలిసిన తరువాత లిస్టులు నిర్వహించిన మాట వాస్తవం. తరువాత వచ్చిన ప్రభుత్వంలో 1956 నుంచి అనేక మార్పులకు దారితీసాయి. 2004లో దళ్వాయి సుబ్రహ్మణ్యం కమీషన్ వేశారు. 17 కులాలను రిఫర్ చేశారు. 13 చిన్న చిన్న కులాలకు ఇచ్చారు. ఈ నాలుగు కులాలను మాత్రం కలపకుండా వదిలిపెట్టారు. తరువాత వీళ్లు పట్టించుకున్న దాఖలాలు లేవు. మేము అధికారంలోకి వచ్చాక దీనికి ఒక కమీషన్ వేసి ఒక పద్ధతి ప్రకారం చాలా మంది సభ్యులు చెప్పారు. నేను పాదయాత్రలో రాష్ట్రమంతా తిరిగినప్పుడు ప్రజల సమస్యలను అధ్యయనం చేశాం. ప్రజలకు దగ్గరిగా ఉండి చూశాం. నేను చూసినప్పుడు నాకు అనిపించింది, ఎవరైతే కాపులున్నారో, ఎవరైతే బలిజ, తెలగ, ఒంటరి వీళ్లందరున్నారో వీళ్లు చాలా వెనుకబడి ఉన్నారు. వీళ్లకు కూడా న్యాయం చేయాలనే ఉద్దేశంతో నేను

తూర్పుగోదావరి జిల్లాలో పిఠాపురంకు వచ్చినప్పుడు ఆరోజు ఆలోచించడం జరిగింది. మా సీనియర్ నాయకులు రామకృష్ణుడు గారు, చిన్నరాజప్ప గారు అందరితో మాట్లాడి తప్పకుండా చేయాలనే ఉద్దేశంతో మొట్ట మొదటి సారి అక్కడ నేను ప్రకటించాను. ఆ మాట ప్రకారమే నేను పాదయాత్రలో చెప్పింది చేశాను. నాకెవరూ చెప్పలేదు. ఎవరూ కోరలేదు. నేనే చూశాను. ఈరోజు మాట్లాడే ప్రతీ ఒక్కరూ చరిత్ర చూస్తే, బ్రిటీష్ పీరియడ్‌లో రిజర్వేషన్ ఉంది. తరువాత వివిధ ప్రభుత్వాలలో జరిగిన పరిణామాలను చూసిన తరువాత ఈరోజున ఒకటే ఆలోచించాం. వీళ్లకు సమాజంలో ఒక స్థిరత్వం ఉండాలి. ఈ సందర్భంలో మనమందరం డాక్టర్ అంబేద్కర్ గారిని గుర్తు పెట్టుకోవాలి.

సమాజంలో సాంఘిక, ఆర్థిక, సామాజిక అసమానతలున్నాయి. దీనివలన కొన్ని కులాల్లో, కొంత మందిలో ఎప్పుడూ కూడా ఒక భావన ఉంది. మాకు ఈ ప్రభుత్వాల వలన అన్యాయం జరుగుతున్నది, సమాజంలో చిన్నచూపు చూస్తున్నారనే బాధ ఎప్పుడూ ఉంటుంది. ఎప్పుడైతే సరైన అవకాశాలు రాలేదో అప్పుడు ఆ బాధ ఉండే అవకాశం ఉంటుంది. అందుకే అంబేద్కర్ గారు ఆరోజు ఆలోచించి రిజర్వేషన్లు పెట్టారు కాబట్టి, ఆ రిజర్వేషన్ల ప్రకారం ఎవరైతే సామాజికంగా వెనుకబడి పోయారో, మొన్నటి వరకూ అంటరానితనంతో బాధపడే వ్యక్తులకు కూడా ఈరోజు సమాజంలో అందరితో సమాన అవకాశాలు వచ్చే దిశగా ముందుకు పోగలుగుతున్నారు. ఇప్పటికి కూడా ఇంకా సమస్యలున్నప్పటికీ వాళ్లు కూడా వ్యక్తులుగా గుర్తింపబడుతున్నారంటే ఆరోజు అంబేద్కర్ గారు చూపించిన స్ఫూర్తి, ఈ రిజర్వేషన్లని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. (సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, ఈరోజు ఇంకో విషయం మనమందరం గుర్తు పెట్టుకోవాలి. నేను ఆరోజు terms of reference ఇచ్చినప్పుడు చాలా స్పష్టంగా ఇచ్చాను. "To examine and consider the inclusion of Kapu, Telaga, Balija and Ontari Communities as backward classes for the purpose of obtaining reservations in Education and in public appointments, without affecting the entitilement of present backward classes, in the list of GO MS No. 30, BC Welfare Department, Dt. 25-08-1994 and tender advice to Government of Andhra Pradesh within a suggested time frame of 8 months or earlier. అధ్యక్షా, ఆరోజు కూడా నేను చాలా స్పష్టంగా ఉన్నాను. తెలుగుదేశం పార్టీకి వెన్నెముక బి.సి.లు. బి.సి.లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడా నిర్లక్ష్యానికి గురి చేసే సందర్భం ఉండదు. బి.సి.లు లేకపోతే తెలుగుదేశం పార్టీ ఉండదు. ఇది నగ్న సత్యం. రెండో ఆలోచన లేదు.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

11.40 AM

ఎవరు చెప్పినా ఎంటర్‌టెయిన్ చేసే పరిస్థితి లేదు. నా ఆలోచన ఒక్కటే, ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు న్యాయం చేయాలి. ఈ రోజు ప్రపంచీకరణలో, ఆధునికీకరణలో, మోడ్రనైజేషన్‌లో చాలా వరకు చేతి వృత్తులు, కులవృత్తులు వెనుకబడిపోయాయి. అందుకే ఈ సంవత్సరం రూ.10 వేల కోట్ల బడ్జెట్‌ని

పెట్టాము. అవసరమైతే ఇంకా ఎక్కువ కేటాయించి వాళ్లను ఆదుకుంటాం. ఈరోజు మొట్టమొదటి సారిగా బీసీలు మంత్రులు అయ్యారంటే, తగిన ప్రాతినిధ్యం వచ్చిందంటే, ఆరోజు సమైఖ్యాంధ్రప్రదేశ్‌లో కూడా, బీసీలకు గుర్తింపును తెచ్చిన ఏకైక పార్టీ, ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు గారు. ఆ విషయంలో second thought లేదు. ఆదే మాదిరిగా ఈరోజు కూడా విస్మరించే సమస్య ఉండదు. అయితే ఈరోజు జరిగిన పరిణామాల్లో, ఎవరైతే కాపులు ఎన్నో సంవత్సరాలుగా బాధపడుతున్నారో, వారి పరిస్థితులను చూసిన తర్వాత నేను ఆరోజు కూడా చెప్పింది, బీసీలకు ఎక్కడా అన్యాయం జరగకుండా, ఎక్కడా ఇబ్బంది లేకుండా ఈరోజు రిజర్వేషన్‌ని తీసుకొస్తున్నాం. ఆ రోజు కూడా నేను మ్యానిఫెస్టోలో పెట్టాను. దాని పర్యవసానంగానే ఈరోజు తీసుకువచ్చే పరిస్థితి వచ్చింది.

And also such advice my cover the percentage of reservation for Kapu, Telaga, Balija and Ontari communities. To suggest a separate group in which Kapu, Telaga, Baliji and Ontari communities should be included. The economic criteria to be applied for the entitlement of benefits..అని మనం పెట్టి, reference under Section-9 of AP Commission for BC Act 1993 and Article-15 (4) of the Indian Constitution అని రెఫరెన్స్ ఇచ్చాము. అదేమాదిరిగా ఇంకొక విషయం కూడా ఇక్కడ ఉండే మెంబర్లందరికీ ఐడియా ఉండాలి. చాలాసార్లు చాలా సందర్భాల్లో మీరు చూస్తే ఒకొక్క కమ్యూనిటీలో అక్కడ ఉండే అసమానతలు గానీ, న్యాయం జరగాలనే ఆవేదన గానీ, దీంతో ఒక్కొక్కరు ఒక్కొక్క లెక్క వేసుకొని వస్తున్నారు. ఆ లెక్క ప్రకారం చూస్తే, మన రాష్ట్ర జనాభా డబుల్ ఉంటుంది. వారికి వారు ప్రాజెక్ట్ చేసుకొని వస్తున్నారు. తప్పు లేదు. కానీ వారి ఆవేదన ఏమంటే, ఎక్కువ చెబితే కనీసం కొంతవరకైనా వస్తాయనే ఉద్దేశంతో ఆ విధంగా చెబుతున్నారు. మొట్టమొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాసాధికార సర్వేని కండక్ట్ చేశాము. ఆధార్ అకౌంట్ వచ్చింది. ఇప్పుడు ఆధార్ అకౌంటు ప్రతి ఒక్క వ్యక్తిని అథెంటికేషన్ చేయడానికి ఆధార్ అకౌంట్ వచ్చింది. ఈ మనిషి ఉన్నాడా లేడా, రేషన్ ఇచ్చినా, పెన్షన్ ఇచ్చినా, లేక స్కాలర్‌షిప్ ఇచ్చినా ఈరోజు ఆధార్ అకౌంటు తప్పనిసరి చేశాం. చివరికి నరేగాలో కూలి పనులకు డబ్బులిచ్చినా ఆధార్ నెంబర్ తప్పనిసరి చేశాం. దీని వల్ల ఇక బోగస్ అనేది ఉండదు. మన రాష్ట్రంలో ఇప్పటికి 4 కోట్ల 35 లక్షల మంది ఉన్నారు. మీకెవరికైనా సందేహం ఉంటే, నేను చెప్పిన లెక్కలు ఈ ఊర్లో ఇది కాదు అని అనుకుంటే, ఆ ఊర్లో ఇంకే ఎవరైనా ఉంటే వాళ్లను కూడా తీసుకుపోయి మీరు ఆధార్ అకౌంటు చేపించండి, ఆటోమెటిగ్‌గా అకౌంట్ ఫర్ అవుతారు. వాళ్లకు అన్ని బెనిఫిట్స్ వస్తాయి. నేను మొన్న కూడా చెప్పాను. భవిష్యత్తులో, పేదవాడు పేదవాడిగా పరిగణించబడతాడు, ఇక్కడ రాజకీయం లేదు, వారికి అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు ఎవ్వరి రికమండేషన్ లేకుండా నేరుగా ఇచ్చే బాధ్యతను ఈ

ప్రభుత్వం తీసుకుంటుందని చాలా స్పష్టంగా చెప్పాము, దానికి కట్టుబడి ఉన్నామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

ప్రజాసాధికార సర్వే ద్వారా మనం ఇన్ఫర్మేషన్‌ని తీసుకున్నాం. కమిటీ అయితే ఫీడ్‌బ్యాక్ తీసుకోవడానికి అన్ని జిల్లాలకు వెళ్లారు. 13 జిల్లాలో హియరింగ్స్ పెట్టారు. వేరియస్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్ నుంచి డేటాను తీసుకున్నారు. ఎంప్లాయ్‌మెంటుకు సంబంధించిన డేటా తీసుకున్నారు. ఎడ్యుకేషన్‌కి సంబంధించిన డేటాను తీసుకున్నారు. ఇవన్నీ తీసుకున్న తర్వాత వీళ్లు కొన్ని రెకమండేషన్స్‌ని చేయడం జరిగింది. ఆ రెకమండేషన్స్ ప్రకారం మీరు చూస్తే, మేము ఇచ్చిన దాని మీద ఒక ఫీడ్ బ్యాక్‌ని కూడా వాళ్లు తీసుకున్న తర్వాత, వాళ్ల యొక్క ఫాలోయింగ్ ఇవన్నీ బ్యాక్‌వర్డ్‌నెస్ ఉందని, వాళ్లు కొన్ని ఇండికేషన్స్‌ని రిపోర్టులో ఇచ్చారు.

స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఎక్కువగా ఉన్నారని ఇదొక క్రైటేరియాగా తీసుకున్నారు. ల్యాండ్‌లెస్ పూర్ అండ్ మ్యాన్యువల్ లేబర్‌ని తీసుకున్నారు. People living in huts and thatched houses data తీసుకున్నారు. Slum dwellers living in bad environment data తీసుకున్నారు. English..Menient job workers. తీసుకున్నారు. Tenent cultivators and share croppers data తీసుకున్నారు. Hackers and homilies data తీసుకున్నారు. Rickshaw pullers and auto drivers data తీసుకున్నారు. White Card Holders and Families below poverty line తీసుకున్నారు. Kapu Community's social position in relation to forward classes తీసుకున్నారు.

ఈ వివరాలన్నీ తీసుకున్న తర్వాత వీళ్లు ఎస్టాబ్లిష్ చేసిందేమంటే, రాష్ట్రం మొత్తంలో కాపులు 38,09,362 మంది ఉన్నారు. ఇది మొత్తం జనాభాలో 8.72 శాతంగా ఉంది. తెలగ కులం వారు 4,81,361 ఉన్నారు. 1.11 పర్సెంటుగా ఉన్నారు. బలిజ కులం వారు 7,51,031 మంది ఉన్నారు. 1.73 పర్సెంటుగా ఉన్నారు. ఒంటరి కులం వారు 13,058 మంది ఉన్నారు. 0.03 పర్సెంటుగా ఉన్నారు. మొత్తం జనాభాలో ఈ నాలుగు కులాల వారు 11.65 శాతంగా ఉన్నారు. ఈ కులాల్లో 15 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఎడ్యుకేషన్ డ్రాప్‌ఔట్స్‌ని చూస్తే, కాపులు 16.18 శాతం, తెలగ 16.51 శాతం, బలిజ 16.97 శాతం, ఒంటరి 16.46 శాతంగా ఉన్నారు. ఆర్గనైజ్డ్ సెక్టర్‌లో పని చేస్తున్న వర్కర్లను చూస్తే, కాపు 48.89 శాతం, తెలగ 46.56 శాతం, బలిజ 43.66 శాతం, ఒంటరి 55.97 శాతంగా ఉన్నారు. తెల్లరేషన్ కార్డులను కలిగిన కాపులు 52.90 శాతం, తెలగ 56.24 శాతం,

బలిజ 48.22 శాతం, ఒంటరి 53.75 శాతంగా ఉన్నారు. 6 నుండి 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న స్కూల్ డ్రాప్‌ఔట్స్‌ని చూస్తే, కాపులు 11.64 శాతం, తెలగ 11.67 శాతం, బలిజ 12.36 శాతం, ఒంటరి 12.14 శాతంగా ఉన్నారు. నిరక్షరాస్యులను పరంగా చూస్తే, కాపులు 26.20 శాతం, తెలగ 26.50 శాతం, బలిజ 26.54 శాతం, ఒంటరి 36.16 శాతంగా ఉన్నారు. కార్మికులుగా పని చేస్తున్న స్త్రీలను చూస్తే, కాపులు 22.79 శాతం, తెలగ 22.09 శాతం, బలిజ 21.06 శాతం, ఒంటరి 26.40 శాతం ఉన్నారు. మార్చినల్ రైతులు – కాపులు 13.80 శాతం, తెలగ 14.65 శాతం, బలిజ 11.80 శాతం ఉన్నారు. చిన్న రైతులుగా కాపులు 4.92 శాతం, తెలగ 4.03 శాతం, బలిజ 6.82 శాతం ఉన్నారు. నిర్మాణాల్లో పని చేసే కార్మికులు. కాపులు 4.5 శాతం, తెలగ 6.63 శాతం, బలిజ 4.81 శాతం, ఒంటరి 3.32 శాతం ఉన్నారు. బిలో పావర్టీ కుటుంబాలు. కాపులు 66.25 శాతం, తెలగ 60.49 శాతం, బలిజ 58.63 శాతం, ఒంటరి 70 శాతం ఉన్నారు. పట్టభద్రుల్లో చూస్తే కాపులు 5.41 శాతం, తెలగ 6.50 శాతం, బలిజ 6.43 శాతం, ఒంటరి 2.94 శాతం ఉన్నారు. ఇవన్నీ స్టడీ చేసిన తర్వాత బీసీ కమీషన్ వారు ఒక కంక్లూజన్‌కి వచ్చారు. ఆ కంక్లూజన్ ప్రకారం, ఈరోజు ఈ వివరాలన్నీ చూసిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చి, ఎంప్లాయిమెంటు అయితే 1.13 శాతమే ఉన్నారని ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ నిర్ణయానికి వచ్చిన తర్వాత లో-లిటరసీ వచ్చిందని, ఇవన్నీ చూసిన తర్వాత వాళ్లు ఇచ్చింది, చాలా స్పష్టంగా రాజకీయ రిజర్వేషన్లలో వెరిఫై చేసినప్పుడు బెటర్‌గా ఉన్నారని కూడా ఇచ్చారు. నేను ఒక్కటే హామీనిస్తున్నాను. తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేలను చూశారు. చాలా మంది ఉన్నారు. క్రింద స్థాయిలో కూడా చాలా మంది సర్పంచ్‌లు ఉన్నారు. అందుకే మా లీడర్స్ ఒక మాట చెప్పారు. మాకు రాజకీయ రిజర్వేషన్ అవసరం లేదు. మా కమ్యూనిటీ విద్యాపరంగా వెనుకబడి ఉన్నాము. ఆర్థికపరంగా వెనుబడి ఉన్నాం. ఉద్యోగాల విషయంలో వెనుకబడి ఉన్నాం. మాకు రాజకీయ రిజర్వేషన్ లేకుండా ఈ మూడింటిలో చేయుతనివ్వమని చాలా స్పష్టంగా కోరారు. నేను ఒక్కటే హామీనిస్తున్నాను. ఇప్పటికే ఉన్నారు. ఏదైనా ఉంటే అన్ని విధాలా తగిన ప్రతినిధ్యమిచ్చి పైకి తెచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటామని నేను మీకు తెలియజేస్తున్నాను.

11.50 AM

అదే మాదిరిగా ఇక్కడ బి.సి.ల్లో కూడా అనుమానం రావడానికి వీలులేదు. ఎందుకంటే, ఆరోజున గానీ, ఈరోజు గానీ చాలా స్పష్టంగా మేం ఉన్నాం. ఇప్పటికే 50% Reservations కు మనం చేరుకున్నాం. 50% Reservations కు మనం రీచ్ అయిన తరువాత ఇది 50% కంటే ఎక్కువగా రావాలి. ఇది Government of India Schedule 9 నందు అమెండ్ చేసి అదనంగా మనకివ్వాల్సిన

అవసరముంది. అందుకనే మనం ఇక్కడి నుంచి రెకమెండ్ చేస్తున్నాం. అది కూడా 50% పైనివ్వాలనే ఉద్దేశంతో మనం బిల్లును కూడా తీసుకువచ్చాం. ఇప్పుడెవరికి కూడా, బి.సి.లెవ్వరికి కూడా ఎటువంటి అనుమానాలు రావాల్సిన అవసరం లేదు. ఒకవేళ ఎవరైనా మాట్లాడితే కూడా రాజకీయ దురుద్దేశాలతో మాట్లాడాల్సిందే తప్ప వెనుకబడినవర్గాలకు నష్టం జరిగే సమస్య, నష్టం జరిగే పని ఈ ప్రభుత్వం ఎప్పుడూ తలపెట్టదని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

ఈరోజున ఉండే 25% రిజర్వేషన్లు వాళ్లకుంటాయి. అదే మాదిరిగా మిగిలిన ఎస్సీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. ఎస్టీలకుండే రిజర్వేషన్లు ఉన్నాయి. మైనారిటీలకిచ్చిన రిజర్వేషన్లు కూడా ఉన్నాయి. అందుకే మీరు చూస్తే A, B, C,D, E ఉంటే, ప్రత్యేకంగా 'F' ను తీసుకువచ్చి, కమీషన్ 4 గానీ, 5% గానీ రిజర్వేషన్ శాతం కాపు సామాజిక వర్గానికి ఇవ్వొచ్చని సూచిస్తే, ఈ ప్రభుత్వం కాపుల పైన ఉండే అభిమానంతో 5% రిజర్వేషన్‌ను నిన్న కేబినెట్‌లో ఫైనలైజ్ చేశాం.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

అంటే, 25% బి.సి. రిజర్వేషన్లు ఉంటాయి. ఎస్సీ రిజర్వేషన్లు ఉంటాయి. అలాగే ఎస్టీ రిజర్వేషన్లు, మైనార్టీలకు 4% రిజర్వేషన్లు ఉంటాయి. వాటితో పాటు అదనంగా కాపు సామాజిక వర్గానికి 5% రిజర్వేషన్లను 'F' category క్రిందకు తీసుకువచ్చి పెట్టడం జరిగిందని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అందుకనే, ఇంకోపక్కన చూసినప్పడు ఇది ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. అందులో కూడా సంవత్సరానికి రూ.1000.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని commitment ఇచ్చి నిధుల కేటాయింపులు చేస్తున్నాం. స్వయం ఉపాధితో పాటు, ఎం.ఎస్.ఎం.ఇ.లు గానీ, విదేశీ విద్యా జీవన్ పథకం గానీ, అదే విధంగా విద్యోన్నతి పథకం గానీ, ఇంకోపక్కన మీరు చూస్తే, Skill Development, కాపు భవనాలు, స్కాలర్‌షిప్పులు వంటి వాటిని చూసినప్పుడు పెద్దయెత్తున మనం కార్యక్రమాలను ప్రభుత్వపరంగా నిర్వహించడం జరుగుతోంది. నేను ఈ సందర్భంగా ఒకటే హామీ ఇస్తున్నాను. రాష్ట్రమంతా ప్రజానీకం ఆసక్తిగా ఈరోజు ఎదురు చూస్తున్నారు. ఒకపక్క ఎన్నో సంవత్సరాలుగా చరిత్రలో స్వాతంత్ర్యం రాకమునుపే బి.సి.ల్లో ఉండటం, వచ్చిన రాజకీయ పరిణామాల్లో చాలా మార్పులు, చేర్పుల్లో అనేక విధాలుగా ప్రయత్నం చేసినా 1953 వ సంవత్సరం నుంచి మరల రిజర్వేషన్లు రాలేదు. అదే మాదిరిగా, ఎందుకంటే, ఈరోజున ఇక్కడ ఉండే ప్రతి ఒక్కరిలో కూడా ఒక బాధ, ఆవేదన, తపన వంటివన్నీ ఉంటాయి. ఎందుకంటే, స్వాతంత్ర్యం రాకమునుపు బ్రిటీష్ పాలకులు మమ్మల్ని బి.సి.లుగా recognize చేశారు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మా రిజర్వేషన్లు పోయినాయనే బాధ కూడా ఉంటుంది. అది first time జరిగింది మీరు చూస్తే, 1956 వ సంవత్సరంలో జరిగింది. 1956లో మొదటిసారిగా రిజర్వేషన్లు ఇచ్చిన విధానాన్ని మీరు చూస్తే, రెండు లిస్టులు maintain చేసి, ఒకటి

ఆంధ్రకు మరొకటి తెలంగాణకు అని రెండు లిస్టులు మెయింటేన్ చేసి తరువాత తెలగ, కాపు, ఒంటరి, బలిజ వంటి నాలుగు కమ్యూనిటీలను exclude చేయడం, దామోదరం సంజీవయ్య గారు ప్రయత్నం చేయడం, కోర్టులో కొట్టివేయడం తరువాత 1994వ సంవత్సరంలో మరల ఒక జీవో ఇవ్వడం, అది కూడా కొట్టేయడం అంటే ఎక్కడికక్కడ ప్రయత్నం చేసినట్టుగా కనబడినా ఫలితం మాత్రం రాలేదు. నేను ఈ హౌస్‌లో మొట్టమొదటిసారిగా కాపులకు కూడా ఒక కార్పొరేషన్‌ను ప్రభుత్వపరంగా ఏర్పాటుచేసి రూ. 1,000.00 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని చెప్పి నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

దానివల్ల గడచిన రెండు సంవత్సరాలుగా మంచి ఫలితాలొచ్చాయి. అదే సమయంలో నేను కూడా ఒక జీవోను ఇష్యూ చేసి ఉండినట్లైతే ఎలా ఉండేది? చాలా మంది అన్నారు. నా మీద వత్తిడి తీసుకువచ్చారు. ఆరోజు వత్తిడి తీసుకువస్తే, ఒక జీవో ఇవ్వమంటే, నేను జీవో ఇస్తే దాని వల్ల న్యాయం చేసినవాడినవను. చేసే పనిని చిత్తశుద్ధితో చేయాలి, పద్ధతి ప్రకారం చేయాలి, అందుకే కమీషన్ వేసి, కమీషన్‌కు కూడా ఎనిమిది నెలలు టైమ్ పెట్టాం. కానీ, ఆ టైమ్‌కు కమీషన్ రిపోర్ట్ రాకపోతే, మూడు సార్లు రిమైండర్ చేశాం. రిక్వెస్ట్ చేశాం. మాకు టైమ్ అవుతోంది, మీరు రిపోర్ట్ ఇవ్వండని మూడుసార్లు మేం ఆ కమీషన్‌ను రిక్వెస్ట్ చేశాం. నిన్నటి రోజున కమీషన్ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడం, ఆ రిపోర్ట్‌ను బేస్ చేసుకుని నిన్నే కేబినెట్ మీటింగ్ కూడా జరిగింది. ఆ కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం కూడా చేశాం. నిర్ణయం చేసిన తరువాత డిలే కాకూడదనే ఉద్దేశంతో ఎందుకంటే మళ్లీ దిల్లీకి కూడా పోవాల్సి ఉంటుందనే ఉద్దేశంతో ఈరోజు ఉదయం కూడా మరొకసారి గం.8.30 ని.లకు కేబినెట్ మీటింగ్‌ను ఏర్పాటుచేసుకుని చట్టాన్ని కేబినెట్‌లో accept చేశాం. Accept చేసిన చట్టాన్ని ఇక్కడకు తీసుకవచ్చామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. కాబట్టి ఈరోజు అందరికీ ఇంకా కొన్ని కోరికలున్నాయి. కొన్ని ఆశలు కూడా ఉంటాయి. అదే సమయంలో సాధ్యసాధ్యాలను కూడా చూసుకోవాల్సి ఉంటుంది. ఇందాక విష్ణుకుమార్ రాజు గారు కూడా ఒక మాట అన్నారు. నేను ఒకటే చెబుతున్నాను. ఈ ప్రభుత్వం ఉద్దేశం ఒకటే. నేను ఇంతకు మునుపు కూడా చెప్పాను. ఒకటి డబ్బులు ఉండే వాళ్ల కులం, రెండవది డబ్బులు లేని వాళ్ల కులం. ఈరోజున అగ్రవర్ణాల్లో కూడా కొంత మంది పేదవాళ్లున్నారు. ఈ సభ ద్వారా నేను ఒకటే హామీ ఇస్తున్నాను. నేను మొన్న కూడా ఇదే అసెంబ్లీలో చెప్పాను. పేదరికం లేని, ఆర్థిక, సామాజిక అసమానతలు లేని, ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, ఆనందదాయకమైన సమాజ స్థాపనకు నిరంతరం పోరాటమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పెట్టుకుని ఉన్నాం, ముందుకు పోతున్నాం, అందుకే నేను హామీ ఇస్తున్నాను. First time, అగ్రవర్ణాల్లో ఉండే పేదవాళ్లకు కూడా బడ్జెట్‌లో పెట్టిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమనే విషయాన్ని నేను మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, పేదరికమనేది కులంతో పుట్టింది కాదు. కానీ, సామాజిక వెనుకబాటుతనం మాత్రం కులంతో వస్తుంది. ఈరోజు షెడ్యూల్డు కులాల వాళ్లున్నారు. మొన్న ఇక్కడే హౌస్‌లో చెప్పారు. వాళ్లకు ఆరోగ్య పరంగా కూడా గ్యాప్ ఉంది. అలాంటి గ్యాప్‌ను కూడా మీరు పూడ్చాల్సిన అవసరముందని చెప్పారు. విద్యాపరంగా, ఆరోగ్యపరంగా గ్యాపులున్నాయి. కొంత మంది ఆలోచన విధానంలో అప్పర్ క్యాస్ట్‌లో వాళ్లకు వచ్చినటువంటి advantages వల్ల చాలా చురుగ్గా ఉంటారు. అదే విధంగా చైతన్యం కూడా లేకుండా కొంత మంది ట్రైబల్స్‌లో చాలా ఇబ్బందులు కూడా ఉంటాయి. అందుకే, వీటినన్నింటినీ ఎప్పటికప్పుడు conscious గా ప్రభుత్వాలు ఆలోచించి గ్యాపులు పూరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు. అందుకే ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా inclusive growth rate కు కట్టుబడి ఉంది. కేవలం ఆర్థిక అసమానతలను తగ్గించడమే కాదు, సామాజిక అసమానతలు తగ్గించడానికి ఇంకోపక్క విద్యాపరంగా అసమానతలను తగ్గించడానికి అన్ని విధాలా ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఈరోజున కాపు రిజర్వేషన్లకు సంబంధించి ఇక్కడ హౌస్‌లో ప్రక్రియ అయిపోయినాక మళ్లీ దిల్లీకి తీసుకుపోతాం, follow up చేస్తాం. అందుకు మీ అందరి యొక్క సహకారం అవసరం. ఈ బిల్లును మళ్లీ దిల్లీలో Government of India 9th Schedule లో include చేసి దాన్ని accept చేయాల్సిన అవసరముంది. కానీ, accept చేస్తేనే అది చట్టం అవుతుంది. దానివల్ల మొన్న కూడా మనం మళ్లీ ఒకసారి చూశాం. ఈరోజున దేశంలో జరిగేటివి, మనం దాచిపెట్టుకున్నా అవి దాగవు. ఒక కేసు చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం చేసిన దాన్ని కొట్టేసిన పరిస్థితి వచ్చారు. 50% రిజర్వేషన్లు క్రాస్ అయినాయనే ఉద్దేశంతో Government of India కొట్టేయడం జరిగింది. అందుకే అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. చివరకు మనం చేయాల్సింది ఏమిటంటే, కేంద్ర ప్రభుత్వాన్ని మెప్పించి, గట్టిగా అందరం ప్రయత్నం చేసి తప్పకుండా దీన్ని చట్టంగా ఆమోదించే బాధ్యతను మనమందరం తీసుకోవాల్సిన అవసరముంది. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

అందుకనే ఈ హౌస్‌లో ఇంకా కొంత మంది మాట్లాడుతున్నారు. కొంత మంది మాట్లాడే మాటలను వింటుంటే నాకు ఆశ్చర్యమేస్తోంది. కొన్ని కొన్ని విషయాల్లో ఇండైరెక్టుగా పేపర్లల్లో వ్రాసుకుంటారు. ఎప్పుడు కూడా వాస్తవంగా బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. కొంత మందికి సమస్యలు పరిష్కారమై, సుస్థిరమైన సమాజంగా ఉండాలనే విధంగా పనిచేస్తే ఓర్వలేని పరిస్థితి కొంత మందికి ఉంది. వారి భావన ఎలా ఉంటుందంటే, ఎప్పుడు కూడా సమాజం అతలాకుతలం కావాలి, ఎక్కడ చూసినా ఆందోళనలుండాలనే ఉంటుంది. ఆ పరిస్థితులు రావాలని కోరుకునే వాళ్లున్నారు. ఇప్పుడే కొంత మంది ఆవేదన కూడా వ్యక్తం చేశారు. ఇక్కడ ఉండే వాళ్లే కాకుండా బయట ఉండే వాళ్లు కూడా

మాట్లాడుతున్నారని చెబుతున్నారు. కానీ, ఇది కరెక్టు కాదు. మనకుండే ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో సుస్థిరమైన సమాజం కోసం ఏం చేయాలి, ఆర్థిక అసమానతలను ఏ విధంగా తగ్గించాలి, ఏ విధంగా మనం నిరంతరం పనిచేస్తే తగ్గుతాయో దాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేస్తాం. కాబట్టి నేను ప్రతి ఒక్కరినీ కోరేది ఈ సభలో చాలా సంతోషంగా ఉంది. రాజకీయాలకతీతంగా అన్ని కులాలు కూడా ఏక కంఠంతో కాపులకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని యాక్సెప్ట్ చేశారంటే మనస్ఫూర్తిగా మిమ్మల్నందరినీ అభినందిస్తున్నానని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

వెనుకబడిన వర్గాలు, అదేమాదిరిగా కాపు గానీ, మిగిలిన అగ్రవర్ణాలు గానీ అందరు కూడా ఒకే మాట మీదకు వచ్చారు. మనమందరం ఎక్కడ పేదరికం ఉంటే, ఎక్కడ అసమానతలుంటే, ఆ అసమానతలను రూపుమాపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

12.00 NOON

సుస్థిరమైన సమాజం కోసం పనిచేస్తే ఓర్చుకోలేని మనస్తత్వం కూడా కొంతమందికి ఉంది. సమజం ఎప్పుడూ అతలాకుతలం కావాలి ఎక్కడ చూసినా అందోళన ఉండాలని ఆలోచించే పరిస్థితికి వచ్చారు. ఇక్కడ ఉండే వాళ్లు మాట్లాడకుండా బయట ఉండే వాళ్లు మాట్లాడుతున్నారు, ఇప్పుడే కొంతమంది ఆవేదన కూడా వ్యక్తం చేశారు, ఇది కరెక్టు కాదు. మనకుండే ప్రత్యేకమైన పరిస్థితుల్లో సుస్థిరమైన సమాజం కోసం ఏం చేయాలి, ఆర్థిక అసమానతలు ఏవిధంగా తగ్గించాలి, నిరంతరం మనం పనిచేస్తే తగ్గుతాయో అది దృష్టిలో ఉంచుకుని నిరంతరం పనిచేస్తాం.

ఈ సభలో నేను ప్రతి ఒక్కరినీ కోరేది రాజకీయాలకు అతీతంగా అన్నీ కులాలు కూడా ఏక కంఠంతో కాపులకు రిజర్వేషన్ కల్పించేందుకు అనుమతించారంటే అందుకు మనస్ఫూర్తిగా మిమ్మల్ని అందరినీ అభినందిస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

వెనుకబడిన వర్గాలు, కాపులు కాని, మిగిలిన అగ్రవర్ణాలు కాని అందరూ ఒకేమాట మీదకు వచ్చారు. ఎక్కడ పేదరికం ఉంటే, ఎక్కడ అసమానతలు ఉంటే ఆ అసమానతలను రూపు మాపే బాధ్యత మనందరం కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది అందుకు మీ అందరూ కలసి రావాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

ఈ రోజు ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చే వరకు అందరం ప్రయత్నం చేయాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటున్నాను. ఇందుకు అందరూ సహకరిస్తారని భావిస్తూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా జైహింద్.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు. ఇదే సందర్భంలో సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి , శ్రీ తోట త్రిమూర్తులు మరికొంత మంది సభ్యులు Thank You C.M. గారు అని రాసి ఉన్న ప్లకార్డులను గౌరవ సభాపతి గారి వైపు చూపారు)

MR.SPEAKER : No Display of Placards Please.. The Question is ..

(ఈ సందర్భంలో రవాణా, బి.సీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా సభాపతి గారిని కోరారు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు : సార్.. ఇంత వరకు ఈ కులాలు.. నాలుగు జిల్లాలకు, నాలుగు ప్రాంతాలకు పరిమితం అయినది, ఈ చట్టంలో మొత్తం రాష్ట్రంలోని 13 జిల్లాలకు వర్తించేట్లు చేశాం. అదే విధంగా క్రిమిలేయర్ విధానాన్ని కూడా పెట్టాం. ఎవరు అయితే అర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన వ్యక్తులు ఉంటారో వారిని ఎలిమినేట్ చేసుకునేందుకు కూడా అవకాశం ఇచ్చారు. పాయింట్ నంబరు.06 ను మరలా ఒకసారి చదివి వినిపిస్తాను. No Reservation to the Political posts or positions. This act shall not be confined as giving reservations to political positions or political posts for the Kapus as the same is confined to the reservations for admissions into educational institutions in the State and in the services under the State. క్లియర్ కట్‌గా చట్టంలో పెట్టాం. ఎవరూ దీనిమీద అనుమానం చెందవలసినటువంటి అవసరం లేదు. రాష్ట్రంలోని అన్ని వర్గాలు కూడా దీన్ని గమనించి అందరూ సహకరించవలసిందిగా, ఈ చట్టాన్ని పాస్ చేయవల్సిందిగా కోరుకుంటున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of Appointments or Posts in the Services under the State) Bill, 2017 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote.

"There are no amendments to Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the Question is:

"Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister to move the Bill for passing.

MINISTER FOR BC WELFARE AND EMPOWERMENT, TRANSPORT, HANDLOOMS AND TEXTILES (Sri Atchannaidu Kinjarapu): Sir, I beg to move:

"That the Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of Appointments or Posts in the Services under the State) Bill, 2017, be Passed."

MR. SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Kapu (Reservation of seats in Educational Institutions and of Appointments or Posts in the Services under the State) Bill, 2017, be Passed."

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

MR. SPEAKER: Now, We take up another Government Bill.

2. THE ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALISATION OF STAFF PATTERN AND PAY STRUCTURE)(SECOND AMENDMENT) BILL, 2017

MR.SPEAKER: I request the Minister for Finance and Legislative Affairs to move the motion to introduce the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure)(Second Amendment) Bill, 2017.

MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (Sri Yanamala Ramakrishnudu) : Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure)(Second Amendment) Bill, 2017."

MR. SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I request the Minister for Finance and Legislative Affairs to move the motion for taking into Consideration the Andhra Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017.

MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (Sri Yanamala Ramakrishnudu) : Sir, I beg to move:

"That the Andhra Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017 be taken into Consideration."

MR.SPEAKER: Motion moved. Now, The Minister will explain the salient features of the Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా శ్రీ కిడాంబి శ్రీకాంత్ షటిల్‌లో ఈమధ్యన గణనీయంగా ప్రదర్శన చేయడమే కాకుండా సుమారు నాలుగు సూపర్ సీరీస్‌లో టైటిల్ సాధించినటువంటి వ్యక్తి, ఈయనకు సర్వీసు కమిషన్.. ఎగ్జమ్షన్ చేస్తూ, డెప్యూటీ కలెక్టర్ పోస్ట్ ఇవ్వాలని ఆయన మీద ఈ యొక్క బిల్లు ఉంది. దీనిని సభ్యులందరూ కూడా అప్రూవ్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017 be taken into Consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote.

"There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House."

Now, the Question is:

"Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: I shall now request the Minister to move the Bill for Passing.

MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (Sri Yanamala Ramakrishnudu) : Sir, I beg to move:

"That the Andhra Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017 be Passed."

MR. SPEAKER: Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Second Amendment) Bill, 2017 be Passed."

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

మిస్టర్ స్పీకర్ ః ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వాల్మీకి, బోయలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా.. వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని కోరుతూ నిన్ననే కేబినెట్‌లో నిర్ణయించాము. అదే సమయంలో ఈ అసెంబ్లీలో కూడా తీర్మానం పెట్టి గవర్నమెంట్ అఫ్ ఇండియాకు పంపించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు ఉండే షెడ్యూల్డ్ తెగలకు ఇబ్బంది లేకుండా ఈ రిజర్వేషన్స్ అమలు చేయాలని చెప్పి కూడా కేంద్రాన్ని కోరుతున్నాం. ఇది కూడా ఆరోజు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చడం జరిగింది. వేరే రాష్ట్రంలో వాల్మీకి, బోయలందరూ కూడా షెడ్యూల్డ్ తెగల జాబితాలో ఉన్నారు కాబట్టి ఇక్కడ కూడా చేర్చాలని వీరిని ఇంక్లూడ్ చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం

"అధ్యక్షా.. భారతదేశంలోని అత్యధిక రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలుగా ఉన్న వాల్మీకి/బోయలను మన రాష్ట్రంలో కూడా ఎస్‌టీ జాబితాలో చేర్చాలన్న దశాబ్దాల నాటి డిమాండుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానిస్తోంది. వాల్మీకి/బోయల పురాతన, చారిత్రక, భౌగోళిక, సాంఘిక, లక్షణాలు, వారి సంస్కృతి, వెనుకబాటుతనం, ఆర్థిక స్థితిగతులు, అనేక అధ్యయన కమిటీలు, కమిషన్లు వీరిపై చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకుని వెంటనే ఈ కులాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలోకి చేర్చడానికి అవసరమైన చర్యలను సాధ్యమైనంత త్వరగా తీసుకొనవలసిందిగా భారతదేశ ప్రభుత్వాన్ని కోరుతూ ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

వాల్మీకి, బోయ అనే రెండు పేర్లతో పిలిచే ఈ పురాతన తెగ షెడ్యూల్డ్, నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా చెల్లాచెదురుగా విస్తరించి అత్యంత దయనీయ పరిస్థితులలో జీవిస్తున్నట్లు అనేక సమగ్ర అధ్యయనాల ద్వారా వెల్లడైన అంశాలన్నింటినీ కూలంకషంగా చర్చించి వీరు భారతదేశంలో ఉన్న 33 గిరిజన గ్రూపులలో ఒక్కటిగా నిర్ధారిస్తూ ఈ శాసనసభ తీర్మానిస్తున్నది. షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వ నియమిత లోకూర్ కమిటీ నిర్దేశించిన అర్హతలన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించి ఉన్న వాల్మీకి, బోయలు కలిగి ఉన్నట్టుగా ఈ శాసనసభ భావిస్తున్నది.

బోయ/వాల్మీకి/వాల్మీకిబోయ/బోయవాల్మీకి/దొంగబోయ/దొర/గెంటు/మెండిబోయ బేదర్ కిరాతక/నిషాద/ఎల్లాపి/చుండువాళ్లు/పెద్దబోయ/తలయారి/తలారి/ఎల్లాపు/చుండి నాయకులు/

గురికర/కలావతిలబొయ/కావలివారు/ కిరాతకులు/నాయకులు /నిషాదులు/శబరి/ సుంకులమ్మ బోయ తదితర పేర్లతో పిలిచే ఈ తెగలవారు విభిన్నమైన సంస్కృతి, సాధారణ జనాలతో కలవలేక పోవడం, భౌగోళిక ఒంటరి జీవనం, వెనుకబాటుతనం, సాంఘిక పరిస్థితి, జాతరలు, జీవన విధానం, జీవన సామర్థ్యం, శారీరక రూపము, సామాజిక, ఆర్థిక పరిస్థితి, అత్యల్ప అక్షరాస్యత, జనాభా తరుగుదల తదితర లక్షణాల ద్వారా దేశంలోని ఇతర గిరిజన తెగలలో ఒకటిగా అనేక అధ్యయనాలు స్పష్టంగా ప్రకటించి ఉండటాన్ని ఈ శాసనసభ గుర్తించింది. వీటికి తోడు మాజీ నేరస్థులనే ముద్ర అమానవీయ వివక్ష, గ్రామ శివార్లకే పరిమితం చేసిన సామాజిక కట్టుబాట్లు, మగవాళ్లు వేటను, మహిళలు అటవీ ఉత్పత్తులను ఆధారంగా చేసుకుని జీవంచడం తదితర అంశాలన్నింటి దృష్ట్యా వీరిని షెడ్యూల్డ్ తెగల జాబితాలోకి చేర్చడమే అన్ని విధాలుగా న్యాయం చేసినట్టు అవుతుందని శాసనసభ అభిప్రాయ పడుతోంది.

ఇప్పటికే కర్నాటక తదితర అనేక రాష్ట్రాలలో వీరిని షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు. 1961లో భారతదేశపు జనగణన ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త జనరల్ బీ.కే రాయ్‌బర్మన్, 1961-62 ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల విచారణ కమిటీ, 2016 ప్రొఫెసర్ పి.డి సత్యపాల్ కుమార్ కమిటీ 2017 ఆంధ్రప్రదేశ్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్ తదితర కమిటీలు, కమిషన్లు అధ్యయనం జరిపి చేసిన సిఫారసులు, కేంద్ర ప్రభుత్వ లోకూర్ కమిటీ నిర్దేశిత అర్హతలు.. అన్నింటిని పరిశీలించి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఉపనామాలతో పిలువబడుతున్న వాల్మీకి, బోయలను షెడ్యూల్డ్ తెగలోకి చేర్చడం అత్యంత ఆవశ్యమని ధృవీకరిస్తూ, అందుకు అనుగుణమైన చర్యలు తీసకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

12.10 PM

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాల్సిందిగా కోరతున్నాను."

MR.SPEAKER: Resolution moved. Now, Discussion on the Resolution. కాలవ శ్రీనివాసులు గారు.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)ః ధన్యవాదాలు అధ్యక్షా, 60 ఏండ్లుగా ఒక సామాజిక వర్గం అత్యంత పురాతనమైన ఆటవిక తెగగా, ఎప్పుడో దశాబ్దాలనాడు గుర్తించిన ఒక సామాజికవర్గం

అన్ని అర్హతలూ ఉండి, అన్ని కమిషన్‌లూ సిఫార్సులు చేసినా ఈనాటికీ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా తగిన గుర్తింపును, గౌరవాన్ని నోచుకోక తీవ్రమైన ఆవేదనలో ఉన్న ఒక సామాజిక వర్గ అభ్యర్థనను మన్నించి తన పాదయాత్రలో మా నాయకుడు చంద్రబాబునాయుడుగారు అడుగడుగునా ఆ సామాజికవర్గం పడుతున్న కష్టాలు, అట్లాగే వాళ్ల వెనుకబాటుతనం, విద్య, ఉద్యోగాల్లో వాళ్లు కనీస గుర్తింపు కూడా నోచుకోని వైనం, ఇవన్నీ చూసిన తర్వాత ఈ సామాజికవర్గానికి తప్పకుండా న్యాయం జరగాలని ప్రగాఢంగా విశ్వసించి, మరి ఈరోజు ఈ తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం ద్వారా దశాబ్దాల దోపిడీకి గురికాబడిన అణగారిన ఒక సామాజికవర్గంలో ఒక సరికొత్త ఆశలను భవిష్యత్ మీద నమ్మకాన్ని కలిగించిన నాయకుడు నారా చంద్రబాబునాయుడుగారు అనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎందుకంటే అనేక కమిషన్లు, భారతదేశపు జనగణన ప్రముఖ సామాజిక శాస్త్రవేత అయిన బి.కె. రాయ్ బర్మన్‌గారు 1961 లోనే ఈ జాతిని ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారు. తర్వాత 1961-62 లో ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు తెగల విచారణ కమిటీ కూడా బోయ సామాజికవర్గాన్ని ఎస్టీల్లో ఉంచాలని సిఫార్సు చేసింది. తర్వాత అనేక కమిటీలు సిఫార్సులు చేసినా, మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలతో ఏర్పాటైన ప్రొఫెసర్ పి.డి. సత్యపాల్ కుమార్ కమిటీ గాని, అలాగే కారెం శివాజి గారి నాయకత్వంలో ఏర్పాటైన ఎస్సీ, ఎస్టీ కమిషన్ గాని, అన్ని జిల్లాల్లోనూ ఈ సామాజిక వర్గ స్థితిగతులను అధ్యయనం చేసిన తర్వాత ఈ రకమైన అభిప్రాయానికి వచ్చి తప్పకుండా వాల్మీకి, బోయలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీలుగా గుర్తించాలనే సబబైన, సహేతుకమైన, సమున్నతమైన నిర్ణయాన్ని తీసుకోవడం ద్వారా, మరి దశాబ్దాల కాలంగా ఆశగా ఎదురుచూస్తోన్న ఒక సామాజికవర్గానికి న్యాయం జరిగేదానికి ఒక పెద్ద దిక్కుగా, ఆ సామాజికవర్గానికి కనిపిస్తున్న దైవంగా ఈరోజు చంద్రబాబునాయుడుగారు తీసుకున్న ఈ నిర్ణయానికి మరి నేనే కాదు అధ్యక్షా, ఎక్కడో ఉన్న నన్ను తీసుకొచ్చి రాజకీయాల్లో ఇంతగా ప్రోత్సహించి ఇంతటి స్థానాన్ని అరవై ఏండ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఏ వాల్మీకి, బోయ సామాజికవర్గానికి సంబంధించిన ప్రతినిధి కూడా మంత్రివర్గంలోకి వచ్చిన సందర్భం లేదు. మొట్టమొదటిసారిగా నాకే అవకాశం ఇచ్చారు.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అంటే గురువు అయినా, దైవం అయినా, మార్గదర్శి అయినా నాకు అన్నీ చంద్రబాబునాయుడుగారే. ఈరోజు నాకే కాదు, దాదాపు 20 లక్షల మంది వాల్మీకి, బోయ సామాజికవర్గం మొత్తానికి ఒక ఆరాధ్య దైవంగా, కనిపించే దైవంగా చంద్రబాబునాయుడుగారు మారతారనేదాంట్లో ఎలాంటి సందేహం లేదు. అందరికీ అన్ని పండగలు ఉంటాయి. వాల్మీకి, బోయ సామాజికవర్గానికి "మహర్షి వాల్మీకి జయంతి" ఒక

పెద్ద పండగ. ఈరోజు అట్లాంటి మరో పండగను ఈ రాష్ట్ర శాసనసభ వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి అందిస్తున్నందుకు శతకోటి వందనాలతో ధన్యవాదాలను తెలియజేస్తూ, తప్పకుండా ఈ వాల్మీకి, బోయ సామాజికవర్గం గిరిజన తెగలలో చేరితే మాకేమైనా, మా హక్కులు, మా రాయితీలకు ఇబ్బందులు ఎదురవుతాయని, ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఇంతకుముందు అర్హతలు, హక్కులు అనుభవిస్తున్న ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. ఈ సభ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి సామాజికవర్గం తరఫున ముఖ్యమంత్రిగారికి, సభకు, తమరికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మరి కేంద్రంలో కూడా ఇది ఆమోదం పొందడానికి అన్ని రకాలుగా తగిన సహాయసహకారాలు అందించి, ఆదుకోమని మీద్వారా మనవి చేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూగారు తమ స్థానంలో కూర్చుని ముందు ప్లకార్డును పెట్టుకుని ఉన్నారు.)

MR.SPEAKER: Nehru garu please remove the placard. Yes, Vishnukumar raju garu.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, అణగారిన వర్గాలకు న్యాయం చేకూర్చటంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు చేస్తున్న కృషిని ప్రతీ ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అట్లాగే మా నియోజకవర్గంలో "మందల కమ్యూనిటీ" అని ఉంది. వారి జీవనోపాధి ఏమిటంటే చీపుర్లు అమ్ముకోవడం, పూసలు అమ్ముకోవడం, కొండ ప్రాంతంలో ఉండే ఉడతలును పట్టుకోవడం, మిడతలను పట్టుకోవడం, తాబేళ్లు లాంటివి పట్టుకోవటం అవే వారి ఆహార జీవన విధానంగా ఉండేది. ఉడుములు కూడా పట్టుకుని వాళ్లు ఆహారం కింద తినే పరిస్థితి. ఇప్పుడు ఏమయిందంటే ఈ ఉడుములు పట్టుకుంటే వాళ్లని తీసుకెళ్లి జైల్లో పెడుతున్నారు. కానీ వారికి నిజమైన గుర్తింపు మాత్రం రాలేదు. వాళ్లని కూడా ఎస్సీల్లో చేర్చాలని చెప్పి ఎంతో కాలం నుంచి డిమాండ్ ఉంది. వారికి డిమాండ్ చేయటానికి కూడా వారి సామాజికవర్గం నుంచి ఎవరూ కూడ, అధికారపక్షం గాని, కనీసం ఎక్కడా కూడా రాజకీయంగా గాని, చదువుకునేవారు గానీ ఎవరూ లేరు. కాబట్టి దయచేసి "మందల

కమ్యూనిటీ" ని కూడా తప్పనిసరిగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారిని ఎస్సీలుగా గుర్తించి వారికి కూడా తగిన న్యాయం చేయవలసిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇందాక "రజక కమ్యూనిటీ" గురించి కూడా ప్రస్తావించాను. వారిని కూడా ఎంతో కాలం నుంచి షెడ్యూల్డ్ క్యాస్ట్‌లో పెట్టాలని చెప్పి వారు కూడా డిమాండ్ చేస్తున్నారు. వారి డిమాండ్ కూడా న్యాయమైన రీతిలో ఉంది కాబట్టి, దయచేసి వారిని కూడా షెడ్యూల్డ్ క్యాస్ట్‌లో పెట్టవలసిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఈ సభను కోరుతున్నాను.

MR.SPEAKER : Now, the question is

ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం.

అధ్యక్షా.. భారతదేశంలోని అత్యధిక రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలుగా ఉన్న వాల్మీకి/బోయలను మన రాష్ట్రంలో కూడా ఎస్‌టీ జాబితాలో చేర్చాలన్న దశాబ్దాల నాటి డిమాండుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానిస్తోంది. వాల్మీకి/బోయల పురాతన, చారిత్రక, భౌగోళిక, సాంఘిక, లక్షణాలు, వారి సంస్కృతి, వెనుకబాటుతనం, ఆర్థిక స్థితిగతులు, అనేక అధ్యయన కమిటీలు, కమిషన్లు వీరిపై చేసిన సిఫారసులను పరిగణనలోకి తీసుకుని వెంటనే ఈ కులాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలోకి చేర్చడానికి అవసరమైన చర్యలను సాధ్యమైనంత త్వరగా తీసుకొనవలసిందిగా భారతదేశ ప్రభుత్వాన్ని కోరుతూ ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

వాల్మీకి, బోయ అనే రెండు పేర్లతో పిలిచే ఈ పురాతన తెగ షెడ్యూల్డ్, నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా చెల్లాచెదురుగా విస్తరించి అత్యంత దయనీయ పరిస్థితులలో జీవిస్తున్నట్లు అనేక సమగ్ర అధ్యయనాల ద్వారా వెల్లడైన అంశాలన్నింటినీ కూలంకషంగా చర్చించి వీరు భారత దేశంలో ఉన్న 33 గిరిజన గ్రూపులలో ఒక్కటిగా నిర్ధారిస్తూ ఈ శాసనసభ తీర్మానిస్తున్నది. షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వ నియమిత లోకూర్ కమిటీ నిర్దేశించిన అర్హతలన్నింటినీ ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించి ఉన్న వాల్మీకి, బోయలు కలిగి ఉన్నట్టుగా ఈ శాసనసభ భావిస్తున్నది.

బోయ/వాల్మీకి/వాల్మీకిబోయ/బోయవాల్మీకి/దొంగబోయ/దొర/గెంటు/మెండిబోయ బేదర్ కిరాతక/నిషాద/ఎల్లాపి/చుండువాళ్లు/పెద్దబోయ/తలయారి/తలారి/ఎల్లాపు/చుండి నాయకులు/ గురికర/కలావతిలబొయ/కావలివారు/ కిరాతకులు/ నాయకులు /నిషాదులు/శబరి/ సుంకులమ్మ బోయ తదితర పేర్లతో పిలిచే ఈ తెగలవారు విభిన్నమైన సంస్కృతి, సాధారణ జనాలతో కలవలేక

పోవడం, భౌగోళిక ఒంటరి జీవనం, వెనుకబాటుతనం, సాంఘిక పరిస్థితి, జాతరలు, జీవన విధానం, జీవన సామర్థ్యం, శారీరక రూపము, సామాజిక, ఆర్థిక పరిస్థితి, అత్యల్ప అక్షరాస్యత, జనాభా తరుగుదల తదితర లక్షణాల ద్వారా దేశంలోని ఇతర గిరిజన తెగలలో ఒకటిగా అనేక అధ్యయనాలు స్పష్టంగా ప్రకటించి ఉండటాన్ని ఈ శాసనసభ గుర్తించింది. వీటికి తోడు మాజీ నేరస్థులనే ముద్ర అమానవీయ వివక్ష, గ్రామ శివార్లకే పరిమితం చేసిన సామాజిక కట్టుబాట్లు, మగవాళ్లు వేటను, మహిళలు అటవీ ఉత్పత్తులను ఆధారంగా చేసుకుని జీవంచడం తదితర అంశాలన్నింటి దృష్ట్యా వీరిని షెడ్యూల్డ్ తెగల జాబితాలోకి చేర్చడమే అన్ని విధాలుగా న్యాయం చేసినట్టు అవుతుందని శాసనసభ అభిప్రాయ పడుతోంది.

ఇప్పటికే కర్నాటక తదితర అనేక రాష్ట్రాలలో వీరిని షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు. 1961లో భారతదేశపు జనగణన ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త జనరల్ బీ.కే రాయ్‌బర్మన్, 1961-62 ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల విచారణ కమిటీ, 2016 ప్రొఫెసర్ పి.డి సత్యపాల్ కుమార్ కమిటీ 2017 ఆంధ్రప్రదేశ్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్ తదితర కమిటీలు, కమిషన్లు అధ్యయనం జరిపి చేసిన సిఫారసులు, కేంద్ర ప్రభుత్వ లోకూర్ కమిటీ నిర్దేశిత అర్హతలు.. అన్నింటిని పరిశీలించి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ఉపనామాలతో పిలువబడుతున్న వాల్మీకి, బోయలను షెడ్యూల్డ్ తెగలోకి చేర్చడం అత్యంత ఆవశ్యమని ధృవీకరిస్తూ, అందుకు అనుగుణమైన చర్యలు తీసకోవాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted by the House.

MR.SPEAKER: All the Questions and Short Notice Questions are deemed to have been answered.

ప్రశ్ననెం.3415 (11)

శ్రీ ఎం. సునీల్ కుమార్,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో ఇటీవల కాలంలో నమోదైన డెంగ్యు జ్వరం కేసుల సంఖ్య ఎంత ;

బి) డెంగ్యు జ్వరం వల్ల మరణించిన వ్యక్తుల సంఖ్య ఎంత ;

సి) డెంగ్యు జ్వరాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం ఏవేని చర్యలను తీసుకున్నదా ; అయితే, ఆ వివరాలేమిటి ?

సమాధానం

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో, 2017లో, 01-01-2017 నుండి 05-11-2017 వరకు మొత్తం 28,141 సెరా నమూనాలను సేకరించి, నిఘా పర్యవేక్షణ ఆసుపత్రుల (ఎస్ఎస్ హెచ్‌లు)లో డెంగ్యుకు సంబంధించిన పరీక్షను నిర్వహించడమయింది. ఆ పరీక్షలో 3,750 డెంగ్యు పాజిటివ్‌లను కనుగొనడమయింది.

బి) డెంగ్యు జ్వరం కారణంగా ఏ వ్యక్తీ మరణించలేదు.

సి) డెంగ్యు జ్వరాన్ని నివారించి, నియంత్రించడానికి ప్రభుత్వం సముచిత చర్యలను తీసుకుంటున్నది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

గౌరవ శాసన సభ్యులు శ్రీ ఎం. సునీల్ కుమార్ గారు ఇచ్చిన నోటీసు నెం.3415 లోని (సి) ఖండానికి సమాధానం

* డెంగ్యు కేసులకు సంబంధించి సత్వర స్క్రీనింగ్ కోసం నిఘా కార్యకలాపాలను విస్తృత పరచడమయింది. అంతేగాక, డెంగ్యు పాజిటివ్ కేసులన్నింటికి సత్వర సహాయ చికిత్సను అందించేటట్లు చూడడమయింది.

* రాష్ట్రంలో నిఘా పర్యవేక్షణ ఆసుపత్రులన్నింటి (ఎస్.ఎస్.హెచ్‌లు)కి డెంగ్యు మరియు చికున్‌గున్యాలను పరీక్షించడం కోసం 'ఎలిసా' కిట్లను క్రమంతప్పకుండా సరఫరా చేయడానికి ఏర్పాట్లు చేయడమయింది.

* డెంగ్యు కేసులు మరియు ఇతర కాలానుగుణ వ్యాధులను రోజులవారీ/వారంవారీ/నెలవారీ నివేదించడానికి జిల్లా/ఎస్.ఎస్.హెచ్‌లతో సమర్థవంతమైన సహకారం కోసం జిల్లా మరియు రాష్ట్ర అంటువ్యాధి విభాగాలను ఏర్పాటు చేయడమయింది.

* ప్రభావిత ప్రాంతాలలో రోగవాహకాలను నియంత్రించడానికి 8 వారాల పాటు లార్వా నిరోధక కార్యకలాపాలను విస్తృతంగా చేపట్టడమయింది.

* రోగవాహక దోమల వ్యాప్తిని నియంత్రించడానికి పాజిటివ్ కేసులుగల 50 గృహాలలోపల మరియు చుట్టు ప్రక్కల పైరెత్రం/సైపెనోత్రిన్ స్ప్రేను స్ప్రే చేయడమయింది.

* అవసరమయిన పరిహార చర్యలను చేపట్టడానికి లార్వా నిరోధక మందులను మరియు కీటక నిరోధక మందులను తగినంత పరిమాణాలలో ఉండేటట్లు చూడడమయింది.

* ప్రధానంగా ఆయాకాలాలలో వచ్చే వ్యాధులపై వ్యక్తిగత శుభ్రత మరియు పర్యావరణ పారిశుద్ధ్యంపై చంద్రన్న సంచార చికిత్స వాహనాల ద్వారా చైతన్యం కలిగించడం.

* వ్యక్తిగత సమాచారం, బృంద అవగాహనా కార్యకలాపాలు మరియు ప్రసార మాధ్యమాలు వంటి వివిధ విధానాల ద్వారా ఆరోగ్యంపై అవగాహనను కల్పించడం జరుగుతున్నది.

* సమాజంలో డెంగ్యూ, నివారణ మరియు నియంత్రణపై వ్యక్తిగత సమాచారాన్ని మరియు బృంద అవగాహనా కార్యకలాపాల కోసం మహిళా బృందాలు, నైవాసిక సంక్షేమ సంఘాలు, పాఠశాల అధ్యాపకులు, అనియత సర్వీసు ప్రొవైడర్లకు ప్రవేయం కల్పించడమయింది.

* ఆరోగ్య శిబిరాలు, ఇంటింటి అన్వేషణ, వ్యాధివాహక దోమల వ్యాప్తిని నిరోధించడం కోసం శుక్రవారాన్ని డ్రై డేగా తగురీతిగా పాటిస్తూ దోమల వ్యాప్తి తగ్గింపు పద్ధతులను అనుసరించడం, మలేరియా, డెంగ్యూ మరియు ఇతర 'విబిడి'ల నివారణ మరియు నియంత్రణ కోసం పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం, అవగాహనా శిబిరాలను నిర్వహించడానికి పట్టణ ప్రాంతాలలో 2017, సెప్టెంబరు 25 నుండి సంచార మలేరియా మరియు డెంగ్యూ, క్లీనిక్‌లు (ఎం.ఎం.డి.సి.లు) పనిచేస్తున్నాయి.

* ఆరోగ్య శాఖ సమన్వయంలో మలేరియా, డెంగ్యూలు అధికంగా ప్రబలే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలలో వ్యాధివాహక దోమల వ్యాప్తిని నియంత్రించడం కోసం టెమిఫోస్‌తో డొమెస్టిక్ మరియు పెరీ డొమెస్టిక్ బ్రీడింగ్ ప్రాంతాలను శుద్ధి చేసే విధంగా చూడాలని పంచాయితీరాజ్ మరియు పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖలను కోరడమయింది.

* నివారణ చర్యలను చేపట్టడానికి ప్రజలకు సాధికారత కల్పించడానికి అంటువ్యాధులు ప్రబలే ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధతో డెంగ్యూ మరియు చికున్‌గున్యా నివారణకు సామాజిక అవగాహనను / సమీకరణను పెంచడం.

* వ్యాధులు అధికంగా ఉన్న అన్ని ప్రాంతాలలో మరియు అధిక ప్రమాద ప్రాంతాలలో కీటకాలపై నిఘా మరియు లార్వా వ్యతిరేక కార్యకలాపాల స్థితిని పర్యవేక్షించి జిల్లా మలేరియా అధికారులు, సీనియర్ ఎంటొమోలజిస్టులు, సహాయ మలేరియా అధికారులకు ప్రమేయం కల్పిస్తూ జిల్లాలలో ఏర్పాటు చేసిన ఎంఎండిసి లు మరియు ఎంటొమెలాజికల్ బృందాల పనితీరు పరిస్థితిని తగురీతిగా పర్యవేక్షించడానికి అన్ని జిల్లాలకు రాష్ట్ర స్థాయి నోడల్ అధికారులను పంపడమయింది.

* రోజు వారీ / వారంవారీ నివేదికల ఆధారంగా వ్యాధులు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అవసరమైన ముందస్తు మరియు నివారణా చర్యలను తీసుకోవడానికి అన్ని జిల్లాలకు హెచ్చరికలను పంపడమయింది. తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికలను జిల్లాల నుండి పొందడమయింది.

* వీడియో కాన్ఫరెన్సులు, టెలికాన్ఫరెన్సులు, క్షేత్రస్థాయి పర్యటనలు మరియు శాఖాధిపతులు మరియు ఇతర కార్యక్రమ అధికారులతో రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాల ద్వారా గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి రాష్ట్రస్థాయిలో పరిస్థితిని సునిశితంగా పర్యవేక్షించడమయింది

ప్రశ్ననెం. 3321 (112)

సర్వశ్రీ
యరపతినేని శ్రీనివాసరావు,
జి.వి. ఆంజనేయులు,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) 2004-2014 కాలంలో గుంటూరు మిర్చియార్డులో జరిగిన అక్రమాలపై నిఘా శాఖ ఒక నివేదికను సమర్పించిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ఆ వివరాలేమిటి ;

సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

సమాధానం

ఎ) అవునండీ, 19-04-2016 తేదీగల నెం.2787/వి&వి/డి3/2013 ద్వారా ప్రధాన పరిపాలన నిఘా & అమలు శాఖ ఒక నివేదికను సమర్పించింది.

బి) 03-05-2008 తేదీన గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద జరిగిన అగ్ని ప్రమాదంలో బీమా మొత్తాన్ని పంపిణీ చేయడంలో అవకతవకలు జరిగినట్లు వి & ఇ శాఖ కనుగొని, క్రింది అధికారులపై తగిన చర్య తీసుకోవలసిందిగా సిఫారసు చేసింది.

1. శ్రీ మహ్మద్ ఇస్రార్ అహ్మద్, వ్యవసాయ మార్కెటింగ్ కమీషనర్ & డైరెక్టరు ప్రస్తుతం మార్కెటింగ్ డైరెక్టరుగా కార్యాలయంలో పనిచేస్తున్న విజయవాడలోని మునుపటి మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టరు.
2. శ్రీ ఎం. శివరామయ్య, సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి (రిటైర్డు)
3. శ్రీ వి. హరినారాయణ రావు, సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి (రిటైర్డు)
4. శ్రీ ఐ. నరహరి, మునుపటి సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి, గుంటూరు(రిటైర్డు)

సి) ప్రస్తుతం మార్కెటింగ్ డైరెక్టరుగా పనిచేస్తున్న విజయవాడలోని మునుపటి మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ మహ్మద్ ఇస్రాల్ అహ్మద్ మరియు గుంటూరు ఎఎంసిలోని మునుపటి సెలక్షన్ గ్రేడు కార్యదర్శి, శ్రీ ఐ. నరహరి (రిటైర్డు) పై ఆరోపణ అంశాలను ప్రభుత్వం రూపొందించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు తమ ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించారు. ఇది పరిశీలనలో ఉన్నది. మిగిలిన ఇద్దరు ఉద్యోగులు, అంటే, శ్రీ ఎం. శివరామయ్య, శ్రీ వి. హరినారాయణరావు ఇప్పటికే సర్వీసు నుండి రిటైరు అయ్యారు.

ప్రశ్ననెం.3423 (113)

డా. దేశాయి తిప్పా రెడ్డి,
ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) మదనపల్లి టమాటా మార్కెట్ యార్డు ఆధునీకరించేందుకు ప్రభుత్వం ఏవేని పనులు మరియు కార్యక్రమాలను చేపట్టడమయిందా ;

బి) అయితే, ఆ వివరాలేమిటి ?

సమాధానం

ఎ) అవునండీ.

బి) మదనపల్లి మార్కెట్ యార్డులో టమాటా వేలం షెడ్లు, సిసి రోడ్లు, నీటి సరఫరా, పారిశుధ్యం ఏర్పాట్లు, రైతు విశ్రాంతి గృహాలు, క్యాంటిన్ భవనం మరియు విద్యుద్దీకరణ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయడానికి రూ.4.49 కోట్ల వ్యయంతో ఆధునీకీకరణ కార్యక్రమం క్రింద వివిధ నిర్మాణాత్మక కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. 2018, ఫిబ్రవరి నాటికి ఈ అన్ని పనులను పూర్తి చేయడమవుతుంది.

ప్రశ్నసెం. 3506 (114)

సర్వశ్రీ/శ్రీమతి
డా. నిమ్మల రామానాయుడు,
గుండా లక్ష్మీదేవి,
లలిత కుమారి కొల్లా,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో ఐరిస్ మరియు వేలిముద్రల నిర్ధారణ కానందువల్ల రేషన్ కార్డుదారులు తమ రేషన్‌ను పొందలేకపోతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ;

బి) అయితే, వారికి రేషన్‌ను సమకూర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ;

సి) అట్టి సాంకేతిక లోపాలు ఆహార భద్రతా చట్టానికి భారీగా తూట్లు పొడుస్తున్న విషయం కూడా వాస్తవమేనా ;

డి) అయితే, సదరు సాంకేతిక లోపాలను సరిదిద్ది, సదరు చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

సమాధానం

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) లేదండీ.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ప్రశ్ననెం. 3345 (115) శ్రీ అత్తర్ చాంద్ భాషా,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో కొత్తగా ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించిందా ;

బి) అయితే, ఆ వివరాలేమిటి ;

సి) ఎప్పటిలోగా సదరు భవన నిర్మాణం పూర్తవుతుంది. కోర్సులు ఎప్పటినుండి ప్రారంభమవుతాయి ?

సమాధానం

ఎ) అవునండీ.

బి) 2016లో 13వ చట్టం క్రింద 2016 సంవత్సరంలో ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పడమయింది.

బి) భవనాల నిర్మాణం కోసం ముందుగా రూ.18.3 కోట్లను మంజూరు చేసింది. ప్రాధాన్యత మేరకు భవన నిర్మాణాన్ని ప్రారంభించి, పూర్తి చేయడం జరుగుతుంది.

ప్రశ్ననెం.3442 (116) డా॥ అప్పల నాయుడు కొండపల్లి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) విజయనగరం జిల్లాలోని తాడిపూడి రిజర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా ;

బి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి.?

సమాధానం

ఎ) అవునండీ.

బి) సిఎఫ్ఏ నిధులతో తాడిపూడి రిజర్వాయర్ వద్ద ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి కార్పోరేషన్ లిమిటెడ్ (ఏపిటిడిసి) ఒక రెస్టారెంట్‌ను నిర్మించడం జరిగింది. అది పనిచేస్తున్నది. దానికి అదనంగా, స్థానిక పర్యాటక నిధులతో బోటింగ్, ఫ్లోటింగ్ రెస్టారెంట్ మరియు సాహసోపేత కార్యకలాపాలు మొదలగు సౌకర్యాలను ఆభివృద్ధి చేయాలని జిల్లా పర్యాటక ప్రోత్సాహక కౌన్సిల్ ఉద్దేశించింది. ఈ విషయంలో, విజయనగరం జిల్లా కలెక్టరు 2017, అక్టోబరు నెలలో రూ.200.00 లక్షలకు పరిపాలక మంజూరునిచ్చారు. ప్రస్తుతం, కాన్సెప్ట్ ప్రణాళికలు, అంచనాలను రూపొందించడమవుతున్నది. త్వరలో టెండర్లను పిలవడం ద్వారా పనులను చేపట్టడం జరుగుతుంది.

ప్రశ్ననెం. 3409 (117)

శ్రీ సంజీవయ్య కిలివేటి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) సూళ్ళూరుపేటలోని సూళ్ళూరుపేట రైతుల సహకార సంస్థ లిమిటెడ్ (రిజిస్టర్ నెం. ఎల్. 1719)లో రైతు రుణాలు మరియు డిపాజిట్ల విషయంలో అవకతవకలు చోటు చేసుకున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ;

బి) అయితే, అందుకు సంబంధించి తీసుకున్న చర్య ఏమిటి ?

సమాధానం

ఎ) అవునండీ.

ఫిక్స్‌డ్ డిపాజిట్లను వాపసు చేసేందుకు లిక్విడిటీ దామాషాను గమనించకుండా భవన నిర్మాణం కోసం నిధులను మళ్లించడం, ఇఫ్కో మరియు మాక్కెఫెడ్‌లకు చెల్లించే బకాయిల పెండింగు, పరపతియేతర వ్యాపారం క్రింద పరపతి విక్రయాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లను వాటి గడువు ముగిసిన తర్వాత కూడా చెల్లించకపోవడం మున్నగు వంటి వాటి విషయంలో సూళ్ళూరుపేట రైతుల సేవా సహకార సంస్థ లిమిటెడ్ నిర్వహణలో కొన్ని అవకతవకలను గుర్తించడమయింది.

బి) 22-07-2017 తేదీగల ఆర్‌పి. నెం.1137/2017/సి1 ప్రొసీడింగుల ద్వారా నెల్లూరులోని జిల్లా సహకార అధికారి సూళ్ళూరుపేట రైతుల సేవా సహకార పరపతి సంస్థ లిమిటెడ్‌లోని వ్యవహారాలకు సంబంధించి 1964, ఏపిసిఎస్ చట్టంలోని 51వ విభాగం క్రింద విచారణకు ఆదేశించడమయింది. విచారణ పురోగతిలో ఉంది.

ప్రశ్ననెం.3366 (118) శ్రీ జనార్ధన రెడ్డి, బి.సి.
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు పరిమితంగా ఉన్నందువల్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు పోందేందుకు రాష్ట్రంలోని ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని మధ్యతరగతి మరియు దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు రుణాలు తీసుకొని, కష్టాలు పడుతూ తమ పిల్లలకు కంప్యూటరు విద్యను చెప్పించేందుకు పట్టణాలకు పంపుతున్నారన్న విషయం వాస్తవమేనా;

బి) అయితే, ప్రజల ఆర్థిక పరిస్థితిని మరియు ప్రస్తుత సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలన్నింటిలో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ?

సి) అయితే, ఆ విద్యను ఎప్పటిలోగా ప్రవేశపెట్టడవుతుంది ?

సమాధానం

ఎ) లేదండీ. ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్య ఒక పాఠ్యాంశంగా లేనందున శాఖ వద్ద అట్టి డేటా ఏదీ లభ్యంగా లేదు.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ప్రశ్నసెం. 3360 (119) **శ్రీ చింతల రామచంద్రా రెడ్డి,**
ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) తిరుమలకు వచ్చే శాసనసభ్యులు, వారి కుటుంబ సభ్యులకు దర్శనం, వసతి మున్నగు వంటి సదుపాయాలకు సంబంధించి టిటిడికి ఏవేని మార్గదర్శకాలను జారీచేయడమయిందా ;

బి) ఎంఎల్ఏలు జారీ చేసిన సిఫారసు లేఖలను ప్రక్కన పెట్టడం ద్వారా వారిని అవమానిస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

సి) అయితే, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ;

డి) ఎంఎల్ఏలకు సంబంధించి టిటిడి అధికారులు ప్రోటోకాల్‌ను ఖచ్చితంగా పాటించేలా చూడటానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

సమాధానం

ఎ) అవునండీ.

బి) లేదండీ.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) అమలులో ఉన్న కార్యవిధానం ప్రకారం, గౌరవనీయులైన ఎంఎల్ఏలు తిరుమలను సందర్శించే సమయంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా, మెంబర్స్ సెల్ ద్వారా సహాయాన్ని అందించడమే కాకుండా, ఎంఎల్ఏలకు వసతి, విఐపి బ్రేక్ దర్శనాన్ని ఏర్పాటు చేయడమవుతున్నది.

ప్రశ్ననెం.3527 (120) శ్రీ గొల్లపల్లి సూర్యారావు,
ఎం.ఎల్.ఎ,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్.ఎం.ఎస్.ఏ) క్రింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదులను మంజూరు చేయడమయిందా ;

బి) అయితే, మంజూరు చేసిన అట్టి తరగతి గదుల సంఖ్య ఎంత ; అందులో నిర్మించిన గదుల సంఖ్య ఎంత ;

సి) తూర్పుగోదావరి జిల్లాలో గత ఐదు సంవత్సరాలుగా అట్టి తరగతి గదులు అసంపూర్తిగా ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ;

డి) అయితే, సదరు అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేసేందుకు తీసుకున్న చర్యలేమిటి ?

సమాధానం

ఎ) అవునండీ.

బి) రాష్ట్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 4277 అదనపు తరగతి గదులను మంజూరు చేయడమయింది. వాటిలో 2836 అదనపు తరగతి గదులను నిర్మించడమయింది.

సి) అవునండీ. తూర్పుగోదావరి జిల్లాలో 449 అదనపు తరగతి గదులను మంజూరు చేయడమయింది. వాటిలో 238 అదనపు తరగతి గదులను నిర్మించడమయింది. మిగిలిన 211 అదనపు తరగతి గదుల నిర్మాణం వివిధ దశలలో ఉంది.

డి) ప్రభుత్వం ఈ పనులను త్వరగా పూర్తి చేసేందుకు ఏపిఇడబ్ల్యుఐడిసి, ఎండి మరియు క్రింది స్థాయి అధికారులను సంప్రదించడమవుతున్నది. నిధుల విడుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో నిరంతరంగా సంప్రదిస్తున్నది.

స్వల్పవ్యవధి ప్రశ్ననెం.186 (120-A) శ్రీ రామకృష్ణ బాబు వెలగపూడి ,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల ఆభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని బ్రైం స్కేల్, పాక్షిక నైపుణ్యం, నైపుణ్యం, నైపుణ్యం లేని వర్కర్ల సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ;

బి) అయితే, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న వర్కర్ల వివరాలేమిటి ;

సి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

సమాధానం

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

స్వల్పవ్యవధి ప్రశ్నసెం.205 (1203)

శ్రీ పెన్మత్స విష్ణు కుమార్ రాజు ,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14 విశ్వవిద్యాలయాల్లో కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు ప్రాతిపదికపై పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు వారి సర్వీసులను క్రమబద్ధీకరించని కారణంగా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా ;

బి) వారి సర్వీసులను క్రమబద్ధీకరించడమేకాకుండా వారికి వేతన శ్రేణిని కేటాయిస్తూ సదరు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగ భద్రతను కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి ?

సమాధానం

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

Papers included in the agenda is deemed to have been laid on the Table of the House.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE

"A copy of the Statement on Quarterly Review of the trends in receipts and expenditure in relation to the Budget at the end of the First Quarter of Financial Year 2017-18, as required under section 11 (1) of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005."

MR. SPEAKER: I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House, that the answers pertaining to 22 Starred Questions, 03 Un-starred Questions and 08 Short Notice Questions, 01 notice under Rule-74 which were not included in the Business till 02-12-2017 i.e the last day of the present session are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, for the remaining Starred, Un-starred, Short Notice Questions and notice under Rule-74 which were admitted and communicated to the Departments and for which answers have not been furnished.

Now, Zero hour, Ramakrishnagaru.

12.20 PM

'శూన్య గంట'

శ్రీ కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి)ః ధన్యవాదాలు అధ్యక్షా, ప్యాకెజ్ నెం.12 అని కలువాయి మండలంలో 2009లో 14,000 ఎకరాలకు.. ఆరు గ్రామాలు కేశవనాయినిపల్లె, తోపుగుంట, చవటపల్లి, కండాపురం అక్కడ ఒక రిజర్వాయర్ ఏర్పాటు చేయడానికి 2009లో రూ.24.36 కోట్లకు టెండర్లు

పిలిచారు. టెండర్లు పిలిచిన తరువాత అధికారులు కొన్ని అనుమతులు ఇవ్వకుండా 2013 వరకు తాచ్చారం చేశారు. 2013 తరువాత ప్రారంభించి 20 శాతం పనులు చేసి ఆ కాంట్రాక్టర్ వెళ్లిపోయాడు. 2007లో ఇచ్చిన రేట్లు ఇవి, ప్రస్తుతం రూ.60 కోట్ల నుంచి రూ.70 కోట్లు అవుతుంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత 2014 మంత్రివర్యులతో మాట్లాడి revoke చేయించి పని ప్రారంభించారు. అయితే 50 శాతం పనులు చేసి, నాకు పేమెంట్స్ రాలేదని ఆ కాంట్రాక్టర్ వెళ్లిపోయాడు. ఇదే విషయాన్ని రెండు మూడు తూర్లు మంత్రి గారికి తెలియజేశాను. అయితే ఇప్పటి వరకు కూడా పనులు ప్రారంభం కాలేదు. దానిని అధికారులు చూసి, తిరిగి ప్రభుత్వం ఆ పనులను ప్రారంభించాలని కోరుతున్నాను. ఆ ప్రాంతాలలో వర్షం వస్తేనే పంటలు పండుతాయి, లేకపోతే లేదు. ఈ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తే, అక్కడ ఉన్న ఏడెనిమిది గ్రామాలలో 14,000 ఎకరాలకు నీరిచ్చే అవకాశం ఉంది. సభలో మంత్రివర్యులు కూడా లేరు, ఈ విషయాన్ని మంత్రి గారికి తెలియజేసి త్వరగా ప్రారంభించాలని నేను కోరుతున్నాను.

శ్రీ శిద్ధా రాఘవ రావు (దర్శి) : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రికి తెలియజేపరుస్తాను.

మిస్టర్ స్పీకర్ : జయనాగేశ్వర రెడ్డి గారూ..

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ముస్లీం మైనారిటీ సంక్షేమానికి, అభివృద్ధికి, విద్యోన్నతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం.

(ఈ సమయంలో గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ఈ విధానంలో భాగంగానే మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ పిల్లల చదువు విషయంలో ఉర్దూ జూనియర్ కాలేజీని ముఖ్యమంత్రివర్యుల ఆశీర్వాదంతో మంజూరు చేయడం జరిగింది. రెండు బ్యాచులు మంచి ఉత్తీర్ణత శాతంతో పాస్ కావడం జరిగింది. కానీ ఆ ఉర్దూ కాలేజీకి ప్యాకల్టీ లేకపోవడం చాలా ఇబ్బందిగా ఉంది. ఎమ్మిగనూరులో ఉర్దూ జూనియర్ కాలేజీకి ప్యాకల్టీని ఏర్పాటుచేయవలసిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మంత్రి గారూ..

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రివర్యులకు చెప్పి తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః మీసాల గీత గారూ..

శ్రీమతి మీసాల గీత (విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈ ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు చెప్పినట్లు పేద, ధనిక అని రెండు కులాలు మాత్రమే పరిగణనలోకి తీసుకొని, పేద వారందరికీ అన్ని విధాల న్యాయం చేయడంలో భాగంగా ఈరోజు కాపులను బీసీలలో చేర్చడం గానీ, వాల్మీకి, బోయ కులాలను ఎస్టీలలో చేర్చేవిధంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టడం చాలా సంతోషం. అందులో భాగంగా ఈరోజు ఎవరైతే రాష్ట్రంలో రజకులు పేదరికంలో ఉన్నారో, బీసీలలో ఉన్న వాళ్లను ఎస్టీలలో చేర్చమని కోరుతున్నారు. దానికి సంబంధించి ప్రభుత్వం ఏదైనా ప్రతిపాదన తీసుకుంటే బాగుంటుందని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః మినిష్టర్ గారూ..

శ్రీ యనమల రామకృష్ణుడు ః రజకులకు సంబంధించినంత వరకు ఇది ముఖ్యమైన ఇష్యూ అధ్యక్షా, ప్రభుత్వానికి కూడా వినతి పత్రాలు వచ్చాయి. దీనిని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః రమేశ్ గారూ..

శ్రీ పంచకర్ల రమేశ్ బాబు (ఎలమంచిలి)ః ధన్యవాదాలు అధ్యక్షా, కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటీలలో నిధులు లేక, నిధుల కొరత వల్ల ఇబ్బందులు పడుతున్నాం. ఎలమంచిలి మునిసిపాలిటి 2014కు ముందు ఏర్పడింది. గ్రామీణ ఉపాధీ హామీ పథకం ద్వారా గానీ ఇతరత్రా నిధుల వల్ల మండలాల్లో పనులు బాగా జరుగుతున్నప్పటికి కూడా, మునిసిపాలిటీకి వచ్చేసరికి నిధుల కొరతతో గ్రామాల్లో విలీనం చేయడం వల్ల మౌలిక వసతులు లేక రోడ్లు గానీ, డ్రైయిన్స్ గానీ, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు గానీ మెరుగుపడక ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. మునిసిపాలిటీలకు అత్యధికంగా నిధులు ఇచ్చి మునిసిపాలిటీల అభివృద్ధికి కూడా తోడ్పాటును అందించాలని మీ ద్వారా మునిసిపల్ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ..

శ్రీ పి.నారాయణ (పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి): సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా, పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : రామకృష్ణ బాబు గారూ..

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు) : ధన్యవాదాలు అధ్యక్షా, విశాఖపట్నంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గత 15, 20 సంవత్సరాలుగా 28 days Workers, Timescale Workers, NMRs అని మూడు రకాలైన కేటగిరిల్లో ఎంతమంది విశ్వవిద్యాలయంలో సేవ చేస్తున్నారు. 28 days Workers, Timescale Workers, NMRs ను రెగ్యులరైజ్ చేయాలని మీ ద్వారా విద్యా శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ..

శ్రీ కొల్లు రవీంద్ర : గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : సూర్యనారాయణ గారూ..

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం) : అధ్యక్షా, మా ధర్మవరం పట్టణంలో రోడ్ల రద్దీ ఎక్కువగా ఉంది. రద్దీని తగ్గించడానికి బైపాస్ రోడ్డు కావాలని గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు ధర్మవరంకు వచ్చినపుడు అడిగాం. ఆయన పబ్లిక్ మీటింగ్ ఆగష్టు 6, 2016 న అనౌన్స్ చేశారు. దానికి భూసేకరణ నిమిత్తం వెంటనే టేక్‌అప్ చేస్తున్నారు. కానీ ఇప్పటివరకు మంత్రివర్యులు బైపాస్ రోడ్డు పనులను టేక్‌అప్ చేయలేదు. దయచేసి ఎంత త్వరగా అయితే అంత త్వరగా దానిని టేక్‌అప్ చేసి బైపాస్ రోడ్డును నిర్మించాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ..

శ్రీ పి.నారాయణ: సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా, దానిని పరిశీలిస్తాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : హనుమంతరాయ చౌదరి గారూ..

శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం) : నమస్కారం అధ్యక్షా, మాది కొత్తగా ఏర్పడిన మునిసిపాలిటి. మా మునిసిపాలిటీలో పల్లెలు ఎక్కువగా ఉన్నాయి. నాలుగు పంచాయతీలు కలిపి చేశారు. అందులో ముదిగళ్ గ్రామం ఉంది. అది ప్రత్యేకమైన రెవెన్యూ గ్రామం. ఆ గ్రామంలో మొత్తం బీసీలు, ఎస్సీలు ఎక్కువగా ఉన్నారు. కొన్ని ఓసీ కుటుంబాలు ఉన్నా, వాళ్లు కూలి చేస్తే తప్ప వారి కుటుంబం గడవడం కష్టంగా ఉంది. మాకు ఉపాదీ హామి పథకంలో కూలి దొరకాలి అని అడుగుతున్నారు. నాలుగైదు వార్డులు ఉన్నాయి, వారిలో శ్రీనివాస్ రెడ్డి అనే అతను మునిసిపల్ వైస్ చైర్మన్‌గా కూడా అయ్యాడు. మా పదవులను కూడా వదులకుంటాం, మమ్ములను మునిసిపాలటీ నుండి విడగొట్టి గ్రామ పంచాయితీ పెడితే, అక్కడ కూలీలకు పనిదొరుకుతుందని వాళ్ల అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. కూలి దొరకాలని ఆ గ్రామస్తుల ఉద్దేశం. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఉపాదీ హామీ పథకం క్రింద వారికి కూలి దొరికే అవకాశం ఉంటే చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ..

శ్రీ పి.నారాయణ : సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాం అధ్యక్షా, దానిని పరిశీలిస్తాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : గోవింద సత్యనారాయణ గారూ..

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ : అధ్యక్షా, విశాఖపట్టణంలో జిల్లాలోని అనకాపల్లి గతంలో మునిసిపాలిటీగా ఉండి, జీవిఎంసీలో విలీనం అయ్యింది. మునిసిపాలిటీలో 34 వార్డులు, 7 విలీన గ్రామాలు కలిపి గ్రేటర్ విశాఖాలో మెర్జ్ చేసి మొన్ననే గౌరవ మంత్రి గారు జీవో కూడా రిలీజ్ చేశారు. మీ ద్వారా మునిసిపల్ శాఖ మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు మన తెలుగుదేశం పాలనలో త్రాగునీరుకు టాప్ ప్రయారిటీ ఇస్తున్నాం.

12.30 PM

మా నియోజకవర్గం రూరల్ పరిధిలో ప్రతీ గ్రామానికి filtration అయిన వాటర్ ఇస్తున్నాం. అలాగే మా అర్బన్ పరిధిలో తమ ద్వారా మా మంత్రి, శ్రీ పి. నారాయణ గారిని విన్నవించుకునేది ఏమంటే, మా అనకాపల్లి పట్టణానికి sand filtrations తప్ప filtration water లేదు. గతంలో బ్రిటీషు కాలంలో నిర్మించిన పైపులైన్లు చాలావరకు మరమత్తులు మంత్రిగారి చొరవతో maximum 6 MLD నుంచి 10 MLD కి ఈరోజు వాటర్ ఇస్తున్నాం. అడిషనల్‌గా రెండు పంపులు వేసి 6 MLD నుంచి 9 MLD వాటర్ ఇస్తున్నాం. రెండవ పూట filtration వాటర్ ఇవ్వాలని తమ ద్వారా మా మంత్రివర్యులు రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆల్‌రెడీ ఆ ప్రాజెక్టు 69కోట్ల రూపాయలతో డిపిఆర్‌ని తయారు చేశారు, అది

మంత్రివర్యుల పర్యవేక్షణలో ఉంది. ఆ వాటర్ ప్రాజెక్టు అనకాపల్లి మున్సిపాలిటీ జివిఎంసి పరిధిలో ఉన్న అనకాపల్లి జోన్‌పైన ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని తమరిద్వారా మంత్రివర్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. మా గౌరవ ముఖ్యమంత్రిగారు తాగునీటికి సంబంధించి ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. అలాగే మంత్రివర్యులు అనకాపల్లి నియోజకవర్గానికి ఇప్పటివరకు రోడ్లు గానీ, డ్రైనేజీ గానీ, అర్బన్ హౌసింగ్‌ని గానీ ఆయన చొరవతో maximum అభివృద్ధి చేశారు. తమరి ద్వారా నేను కోరేది మా నియోజకవర్గంలో ఉన్న తాగునీటి సమస్య మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయగలిగితే క్లియర్ అవుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మినిస్టర్ గారూ.

శ్రీ పి. నారాయణ : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలించడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: బ్రహ్మానందరెడ్డి గారూ.

శ్రీ భూమా బ్రహ్మానందరెడ్డి (నంద్యాల): అధ్యక్షా, నంద్యాల ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా చాలా ప్రసిద్ధి చెందినది. ఇతర ప్రాంతాలనుంచి స్టూడెంట్స్ అక్కడికి వచ్చి చదువుకోవడం చాలా సంతోషంగా ఉంది. ముఖ్యంగా స్టూడెంట్స్‌కి బ్యాంకింగ్ కోచింగ్‌కి గానీ, మిగతా కోచింగ్‌లకి గానీ ప్రతివారం ఆన్‌లైన్‌లో ఎగ్జామినేషన్స్ కండెక్టు చేస్తున్నారు. ఆన్‌లైన్ పరీక్షలకు కంప్యూటర్స్ కచ్చితంగా ఉండాల్సింది కాబట్టి, మన దగ్గర infrastructure లేకపోవడం వల్ల స్టూడెంట్స్ అందరూ కూడా బెంగుళూరుకి, హైదరాబాదు వెళ్లడం జరుగుతోంది.

గతంలో బెంగుళూరులో ఒక ఇన్సిడెంట్ జరిగింది. అక్కడ స్టూడెంట్స్‌అందరూ కూడా ఆంధ్రా వారిని అడ్డుకొని, అక్కడ ఎగ్జామ్స్ అప్పియర్ కాకుండా దాడి చేయడం జరిగింది. అలాంటి పరిస్థితులు రాకుండా నంద్యాలల్లోనే ఒక ఎగ్జామినేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేసి అక్కడ రెండువేల కంప్యూటర్స్ ఏర్పాటు చేసినట్లయితే స్టూడెంట్స్‌కి సౌకర్యంగా ఉంటుందని, ఈ విషయాన్ని మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది, వారు కూడా దీనిపైన సానుకూలంగా స్పందించారు. ఎగ్జామినేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేస్తే అదే infrastructure తో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని week days run చేసే అవకాశం ఉంటుందని మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. మీ ద్వారా తొందరగా ఇంప్లిమెంట్ చేసే చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖా వర్యులకు చెప్పి చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ఫిలిప్స్‌గారూ.

శ్రీ ఫిలిప్ సి. టోచర్ (నామినేటెడ్ మెంబర్-ఆంగ్లో ఇండియన్)ః ధన్యవాదాలు అధ్యక్షా, నేను మొదటిసారి తెలుగులో మాట్లాడుతున్నాను. తప్పులు మాట్లాడితే క్షమించాలి.

(సభ్యులు బల్లలు చరిచారు)

మా క్రిస్టియన్ చర్చిల్లో రెండు విధాలైన చర్చిలున్నాయి. మెయిన్ లైన్ చర్చలు, RCM, CSI, Lutheran, Baptist అని ఉన్నాయి. ఇండిపెండెంట్ చర్చిలు చాలా ఉన్నాయి. 30సంవత్సరాల నుంచి ఇండిపెండెంట్ చర్చలు చాలా పెరిగాయి. ఇప్పుడు ప్రభుత్వం హిందు పండిట్స్‌కి పేమెంట్స్ ఇస్తున్నారు. ముస్లీంలకు స్టైఫండ్ ఇస్తున్నారు. ఎందుకంటే, ఇండిపెండెంట్ చర్చిల్లో వాళ్లకు ఫండ్ ఏమి రాదు గనుక వాళ్లు ఏది ఇచ్చినా తీసుకొని దేవుని పనిచేస్తూ ఉంటారు. కాబట్టి ఎక్కడైతే ఇండిపెండెంట్ చర్చిలు ఉన్నాయో వాటిని సర్వే చేసి వాళ్లకు monthly stipend ఇప్పించాలని నా కోరిక. థ్యాంక్యు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సత్యప్రసాద్ గారూ.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె) ః థ్యాంక్యూ అధ్యక్షా, ముఖ్యంగా రెండు సమస్యలు ఉన్నాయి. ఇరిగేషన్‌కి సంబంధించిన సమస్య. గత ప్రభుత్వం 2007-08వ సంవత్సరంలో జలయజ్ఞం అని చెప్పి ధనయజ్ఞం చేసుకుంటూ, ఏదైతే modernisation works ఉన్నాయో వాటిని కనపడని ఎర్త్ వర్క్‌లు చేశామని డబ్బులు అన్నీ దొచుకొని ఈ స్ట్రక్చర్స్‌ని ఏమాత్రం ముట్టుకోలేదు. ముఖ్యంగా మా రేపల్లె ప్రాంతంలో100 స్ట్రక్చర్ వరకు non responsive scheme కింద పెట్టి ఉన్నాయి. ముఖ్యంగా ప్రజ్ఞం దగ్గర ఉన్న చెక్కవారిపాలెం బ్రిడ్జి దానికి ఫౌండేషన్ వేసి అలా వదిలేశారు. దానిమూలంగా రైతులకి చాలా ఇబ్బంది అవుతోంది. 12కిలోమీటర్లు మండల హెడ్‌క్వార్టర్స్‌కి తక్కువ అవుతుంది. దానితోబాటు మిగతా స్ట్రక్చర్స్ అన్ని కూడా త్వరగా కంప్లీట్ చేయాలని ముఖ్యంగా ఇది ప్రభుత్వానికి వెళ్లవలసిన పనిలేదు. సీఈ

గారు టెక్నికల్ శాంక్షన్ చేస్తే అది పూర్తి అవుతుంది. నేను ఆ విషయమై గతంలో సీఈగారి దృష్టికి తీసుకువెళ్లాను. వారు విజిట్ చేసి అది పూర్తి చేయాలని కోరుతున్నాను. ఏదైతే కరకట్ట మీద రోడ్డు ఉందో విజయవాడకి అద్భుతంగా అవనిగడ్డకి రోడ్డు వచ్చింది. ఇటువైపు రెండు ముక్కలుగా 500 మీటర్లు, 500 మీటర్లు రెండు చోట్ల ఆగిపోవడం వలన రాకపోకలకు చాలా ఇబ్బంది అవుతోంది. తీరప్రాంతమైన అవనిగడ్డ నుంచి సచివాలయంకు రావాలంటే రెండు గంటలు పడుతోంది. ఆ రోడ్డు పూర్తి అయితే గంట సమయంలో రావొచ్చు, దాని ద్వారా అభివృద్ధి బాగా జరుగుతుందనే లక్ష్యంతో చేయాలని కోరుకుంటున్నాను.

ఇంకొక విజ్ఞప్తి, ఆరోగ్య శాఖామాత్యుల గారికి విన్నపం. నిన్న నిజాంపట్నం ఆసుపత్రికి వెళ్లాను. అక్కడ డాక్టర్ పోస్టులు ఐదు ఉన్నాయి, కానీ పనిచేసే డాక్టర్ ఒక్కరే ఉన్నారు, మిగతా నలుగురు డెప్యూటేషన్‌లో బయట పనిచేస్తున్నారు. తీర ప్రాంతంలో డాక్టర్లు అవసరమవుతారు, అక్కడి డాక్టర్ పోస్టులు influence చేసుకొని బయట డెప్యూటేషన్ చేయడం చాలా దౌర్భాగ్య పరిస్థితి ఉంది. అందరి డెప్యూటేషన్ పూర్తిగా క్యాన్సిల్ చేసి ఎక్కడైతే వెనుకబడిన ప్రాంతాల్లో డాక్టర్లు అవసరం ఉన్నారో అక్కడ పోస్టులను restore చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని నేను కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ శిద్ధా రాఘవ రావుః అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రికి తెలియపరచడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః జితేంద్ర గౌడ్ గారు.

శ్రీ ఆర్ జితేంద్ర గౌడ్ (గుంతకల్లు)ః ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రాష్ట్ర మంతటా మైనారిటీలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను జయప్రదంగా అందించడం జరిగింది. అందులో భాగంగా గుంతకల్లు పట్టణంలో మల్టీ సెక్టార్ డెవలప్‌మెంట్ స్కీం కింద ఎవరైతే వెనుకబడిన మైనారిటీల బాలబాలికలకు రెసిడెన్షియల్ స్కూల్ 11కోట్ల 20లక్షల రూపాయలతో శాంక్షన్ చేయబడింది, అది నిర్మాణం కూడా పూర్తి చేయబడింది. రాబోయే ఎడ్యుకేషన్ అకడమిక్ సంవత్సరం 2018-19లో ఆ తరగతులు ప్రారంభించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః రామాంజనేయులు గారూ.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) (భీమవరం) ః నా నియోజకవర్గంలో భీమవరం పట్టణం జిల్లాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఆ పట్టణంలో 50 పడకల ఏరియా ఆసుపత్రి ఉంది. రోజుకి 400మంది ఔట్‌పేషంట్లు వస్తుంటారు. అక్కడ నెలకు 400 డెలివరీలు జరుగుతాయి. ముఖ్యమంత్రిగారు మొన్ననే ఏడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక బిల్డింగ్ కట్టించి, infrastructure అంతా ఇవ్వడం జరిగింది. 50 పడకల ఆసుపత్రి నుంచి వంద పడకల ఆసుపత్రి కింద మార్చినట్లైతే ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకుంటే ఈ ఏరియా ఆసుపత్రికి కృష్ణాజిల్లా కృతివెన్ను మండలం నుంచి గానీ, కలిదిండి మండలం నుంచి గానీ ఈస్ట్‌గోదావరిలో రాజోలు నుంచి గానీ భీమవరం ఆసుపత్రికి వస్తుంటారు. 100పడకల ఆసుపత్రి చేసినట్లయితే ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిని 100పడకల ఆసుపత్రి శాంక్షన్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః శ్రీ కాగిత వెంకట్రావు గారూ.

శ్రీ కాగిత వెంకట్రావు (పెడన)ః అధ్యక్షా, మా నియోజకవర్గంలో నేషనల్ హైవే 216 జాతీయ రహదారి ఉంది. అది మీ నియోజకవర్గం అవనిగడ్డ మీద నుంచి ఒంగోలు దాకా వెళుతుంది అధ్యక్షా. అయితే రోడ్డు formation చాలా నిధానంగా జరుగుతోంది. దానివలన ఆర్ అండ్ బి రోడ్డు బైపాస్‌లో వెళ్లడం వలన గ్రామాల్లో ఉన్న రోడ్లన్ని డ్యామెజీ అయ్యాయి. వాటిని ఎవరూ మెయింటెనెన్స్ చేయడం లేదు. దానికి సంబంధించి నేషనల్ హైవే అధికారులను అడిగితే సమాధానం చెప్పరూ. మన స్టేట్ హైవే వాళ్లని అడిగితే మాకు సంబంధం లేదు వాళ్లే hand over చేసుకున్నారు కాబట్టే వాళ్లే మెయింటెనెన్స్ చేయాలని చెబుతారు. కాబట్టి దానిమీద వెంటనే చర్యలు తీసుకొని ఆ పాత రోడ్లని రెక్టిఫై చేసి రోడ్డు

formation చేయవలసిందిగా అక్కడ ఎవరైతే పీడి ఉన్నారో వాళ్లకు డైరెక్షన్ ఇచ్చి ఇమ్మిడియట్‌గా చేయమని చెప్పి ఆ నేషనల్ హైవేస్ వెంటనే పని పూర్తి చేయాలని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మినిస్టర్ గారూ.

శ్రీ శిద్దా రాఘవ రావు: అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పినది నోట్ చేసుకున్నాం. సంబంధిత మంత్రికి తెలియపరచడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ గారూ.

12.40 PM

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ (తణుకు): అధ్యక్షా, ఈరోజు వక్ఫ్‌బోర్డుకు సంబంధించి 157 ఎకరాల భూమి పశ్చిమగోదావరి జిల్లాలో ఉంటే మా తణుకు నియోజకవర్గం ఇరగవరం, అత్తిలి, పాలూరు గ్రామాల్లో దాదాపు 60 ఎకరాల భూమి ఉంది. కానీ, 1960 సంవత్సరం నుంచి 2013 సంవత్సరం వరకూ రిజిస్రేషన్లు అలవ్ చేయడం వల్ల దాదాపు 60 మంది చిన్న, సన్నకారు రైతులు ఆ భూమిని కొనుక్కోవడం జరిగింది. ఈరోజు అక్కడ రిజిస్ట్రేషన్ విలువ రూ. 9 లక్షలుంటే, మార్కెట్ విలువ రూ. 25 లక్షల నుంచి రూ. 40 లక్షల వరకూ ఉంది. ఈమధ్యనే నిషేధిత జాబితాలో ఈ భూములన్నీ కూడా పెట్టి వాటికి వేలాన్ని నిర్వహించడం జరిగింది. ఈరోజు చాలామంది ఆడపిల్లలకు కట్నకానుకలుగా ఇచ్చిన భూమిని వక్ఫ్‌బోర్డు నిషేధిత జాబితాలో ఉంచి వారు హ్యాండోవర్ చేసుకోవడం వల్ల నేడు ఆ ఆడపిల్లలను కూడా పుట్టింటికి పంపించిన పరిస్థితి కూడా వచ్చింది. నేను కోరేది ఏమిటంటే, అక్కడున్న చిన్న, సన్నకారు రైతులకు కూడా న్యాయం చేయవలసిన అవసరముంది. ఎందుకంటే, ఈరోజు ఒక పోరంబోకు భూమిపై ఎవరైనా ఇల్లు కడితే, ఆ ఇంటిని వెకేట్ చేయిస్తే, మనం వారికి ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతంలో ఇల్లు కట్టిస్తున్నాము. కానీ, ఎకరం లేదా అర ఎకరం భూమిని రూ. 25 లక్షల నుంచి రూ. 35 లక్షలతో మార్కెట్ ధర ప్రకారం కొనుక్కున్నటువంటి భూములు ఈరోజు వక్ఫ్‌బోర్డు ల్యాండ్ అని తీసుకుని దానికి వేలాన్ని కూడా నిర్వహించడం జరిగింది. వారందరికీ కూడా మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రిగారు దీనిపై తగిన ఆదేశాలు జారీచేయాలి. ఎందుకంటే వక్ఫ్‌బోర్డు అధికారులు ఆదాయం కోసం చూస్తూ, దీనికి వేలాన్ని కూడా నిర్వహించారు. ఈరోజు వారంతా కూడా రోడ్డునపడే పరిస్థితి ఉంది కాబట్టి వారికి న్యాయం చేసే విధంగా మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని, వారికి ఏదైనా నష్టపరిహారం చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

ఎందుకంటే, వారంతా ఎప్పుడు రిజిస్రేషన్లు చేశారో ప్రతి ఎకరం భూమిపై ఎన్ని లావాదేవీలు జరిగాయో ఈరోజు స్పష్టంగా రికార్డు మన వద్ద ఉంటుంది కాబట్టి వారిపై న్యాయం చేసే విధంగా తగిన నిర్ణయం తీసుకోవాలి. కేవలం తణుకు నియోజకవర్గంలోనే కాకుండా పశ్చిమగోదావరి జిల్లాలో కొవ్వలి, శృంగవృక్షం, వీరవాసరం గ్రామాల పరిధిలో ఉన్నటువంటి 147 ఎకరాలకు సంబంధించి ఈరోజు వేలాన్ని నిర్వహించారు. దీనిపై ప్రభుత్వం రైతులందరికీ, పేద కుటుంబాలకు న్యాయం చేసే విధంగా కూడా తగిన చర్యలు తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ శిద్ధా రాఘవరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి ఈ విషయాలను తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం సమీపంలో కనిగిరి రిజర్వాయరును 1885 సంవత్సరంలో సర్ ఆర్థర్ కాటన్ గారు నిర్మించడం జరిగింది. ఈ కనిగిరి రిజర్వాయరు యొక్క పొడవు దాదాపు 10 కిలోమీటర్లు ఉంటుంది. కనిగిరి రిజర్వాయరులో 3.4 టి.ఎమ్.సి.ల నీటిసామర్థ్యం ఉంటుంది. ఈ నీటిసామర్థ్యం తగ్గిపోయి ఈరోజు సగానికి కూడా నీరు నిలవ ఉండే పరిస్థితి లేదు. ఇది పూర్తిగా పూడికమయం అయిన పరిస్థితిని తమరిద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ కనిగిరి రిజర్వాయరులో పూడిక తీసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేసే అవసరం లేకుండా వాలంటరీగా రైతులు అక్కడున్నటువంటి మట్టిని వారి పొలాలకు తీసుకువెళ్లే వెసులుబాటు ఉంది. దీనివల్ల పూడికతీత కార్యక్రమంతో పాటు రైతులకు కూడా నిస్సారవంతమైన భూములకు ఈ మట్టిని తోలుకునే పరిస్థితిని కల్పించమని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రిజర్వాయరుకు 1885 సంవత్సరం తర్వాత ఎటువంటి మరమ్మత్తులు చేయలేదు. అందువల్ల 10 కిలోమీటర్లు విస్తీర్ణం ఉన్న రిజర్వాయరు కరకట్ట పూర్తిగా దెబ్బతింది. కాబట్టి ప్రభుత్వం దీనిపై శ్రద్ధ తీసుకుని ఎక్కడైతే మరమ్మత్తులు చేయవలసి ఉన్నదో అక్కడ వెంటనే మరమ్మత్తులను చేపట్టాలి. రిజర్వాయరు ఎప్పుడైనా పూర్తిగా నిండినపుడు గానీ లేదా ఏదైనా ఇబ్బంది వచ్చినపుడు డీప్ ట్రాక్ నుంచి పోవడానికి ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. అక్కడ ఉన్నటువంటి షట్టర్లన్నీ కూడా పూర్తిగా అస్తవ్యస్తమైన పరిస్థితిలో ఉన్నాయి. ఎప్పుడో బ్రిటీషు కాలంలో ఆ షట్టర్లను ఏర్పాటుచేయడం జరిగింది. అవన్నీ కూడా ఈరోజు దెబ్బతిని శిథిలావస్థకు వచ్చిన పరిస్థితిని కూడా గమనించాలని నేను ప్రభుత్వాన్ని తమరిద్వారా కోరుతున్నాను. కనిగిరి రిజర్వాయరులో ఆక్రమణకు గురైన పరిస్థితి ఉంది. ఇది భావితరాలకు మనం ఇచ్చే ఒక స్థిరాస్థి. ఇవి వారసత్వంగా వచ్చే ఆస్తులు. నేను అనేక సందర్భాలలో ఈ

విషయాలను జిల్లా కలెక్టరుకు గానీ, రెవెన్యూ అధికారులకు కూడా తెలియజేయడం జరిగింది. నేడు కనిగిరి రిజర్వాయరు వారసత్వ ఆస్తులను పర్యవేక్షించవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉంది. కాబట్టి కనిగిరి రిజర్వాయరులో జరిగిన ఆక్రమణలను తప్పనిసరిగా తొలగించి ఈ చెరువును కాపాడాలి. ఈ చెరువు మధ్యలో ఒక ద్వీపం ఉంది. ఆ ద్వీపాన్ని మనం పర్యాటక కేంద్రంగా మార్చే వెసులుబాటు ఉంది. గతంలో ప్రభుత్వం దీనికి సంబంధించి పర్యాటక శాఖకు సుమారు రూ.60 లక్షలు మంజూరుచేయడం జరిగింది. ఆ పనులు ఎందుకో ఆగిపోయాయి. అది ఒక అద్భుతమైన ద్వీపం. దీనిని పర్యాటక కేంద్రంగా మార్చే వెసులుబాటు ఉంది కాబట్టి తప్పనిసరిగా పర్యాటక శాఖ సమన్వయంతో కనిగిరి రిజర్వాయరులో పూడిక మట్టిని తొలగించే పనులను చేపట్టాలి. అక్కడున్నటువంటి ఆక్రమణలను కూడా తొలగించి ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి ఈ విషయాలను తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ దామచర్ల జనార్థన రావు (ఒంగోలు): అధ్యక్షా, మా ఒంగోలు నియోజకవర్గంలో కార్పోరేషన్ అయిన తర్వాత నేడు శానిటేషన్ కోసం దాదాపు రూ. 1 కోట్లకు పైగా ఖర్చుచేస్తున్నారు. అయినప్పటికీ, శానిటేషన్ కరెక్టుగా లేకపోతే ప్రయివేటుగా టెండర్లు పిలిచి శానిటేషన్‌పై ప్రత్యేకంగా బయట వారికి అప్పగిస్తామని చెప్పడం జరిగింది. ఎప్పుడు టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తున్నారో, ఎప్పటిలోగా ప్రయివేటు కంపెనీ వారికి శానిటేషన్ పనులను అప్పిగించడం జరుగుతుందో తెలియజేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పైడికొండల మాణిక్యాలరావు (తాడేపల్లిగూడెం): అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి ఈ విషయాన్ని తెలియజేస్తాను.

శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి (గిద్దలూరు): అధ్యక్షా, వెలుగొండ ప్రాజెక్టులో భాగంగా కాకర్ల గ్యాప్‌లో ముంపుకు గురైన డాటెడ్ ల్యాండ్స్ రైతులకు ఇప్పటివరకూ ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదు. దాదాపు 40 లేదా 50 సంవత్సరాల నుంచి రైతులు వాటిని సాగుచేసుకుంటున్నారు. వారంతా కూడా సన్నకారు రైతులు. ఈరోజు వారికి ఎటువంటి నష్టపరిహారం అందకపోవడం వల్ల వారు రైతు కూలీలుగా మారిపోయిన పరిస్థితి ఉంది కాబట్టి డాటెడ్ ల్యాండ్స్ కలిగివున్న రైతులందరికీ

నష్టపరిహారాన్ని అందించవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాక, పునరావాస చర్యల్లో భాగంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేసి వారందరికీ పక్కాగృహాలను నిర్మించాలని, ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తోన్న రూ.1.50 లక్షలు కాకుండా, రూ. 2.50 లక్షలను వారికిచ్చి పక్కాగృహాలను నిర్మించవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారి దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లడం జరుగుతుంది.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, మా నియోజకవర్గం విశాఖపట్నం (నార్త్) నియోజకవర్గం. ఆ నియోజకవర్గంలో ఉన్న 38వ వార్డులో పట్టాభిరెడ్డితోట గార్డెన్ ఉంది. అక్కడున్న 5 ఎకరాల భూమిలో 1963 సంవత్సరంలో మంజూరుచేసిన లేఅవుట్‌కు అప్పటినుంచి అన్నీ ఉన్నప్పటికీ నడన్‌గా జి.ఓ. 455 ప్రకారం డబ్బు చెల్లించాలని అడగడం జరిగింది. కానీ, ఆ జి.ఓ. కాలపరిమితి తేది. 31.03.2006 సంవత్సరంతో అయిపోయింది. గజానికి రూ.60 లు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కానీ, వారు చెల్లించలేకపోయారు. ఇప్పుడు జి.ఓ. నెం. 747 ప్రకారం గజానికి రూ.4 వేలు చెల్లించవలసిన అవసరముంది. అది చాలా ఎక్కువ రేటు. ప్రభుత్వం సుమారు 50 వేల మందికి ఉచితంగా స్థలం పట్టాలు ఇవ్వడం జరిగింది. ఒక్కొక్కరు 200 గజాల స్థలంలోనే ఎంతో కాలం నుంచి ఉన్నప్పటికీ కూడా అంత ధరను చెల్లించాలంటే అది వారికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి అని నేను తమరిద్వారా ఈ విషయాన్ని మునిసిపలు శాఖామంత్రి గారికి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే మాదిరిగా సంతోష్‌నగర్ అనే ప్రాంతం 35వ వార్డులో ఉంది. అది సర్వే నెం. 1/7/ఎ లో మొత్తం స్థలం 5.75 ఎకరాల భూమి ఉంది. అది కూడా 1964 వ సంవత్సరం నుంచి ఉన్నప్పటికీ కూడా జాతీయరహదారికి 12 సెంట్ల భూమిని కూడా అదే భూమి నుంచి ఇవ్వడం జరిగింది.

12.50 PM

అధ్యక్షా, వారు, ఒక్కొక్కరు 200గజాల స్థలంలో సుమారు 251 కుటుంబాల వారున్నారు. వారంతా గతంలో విశాఖపోర్టు ట్రస్టులో, ఎల్ఐసిలో అలాగే వివిధ రకాల శాఖలలో పని చేస్తూ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు. వారి దగ్గర అప్పులు తీసుకుని, అప్పులు తీసుకున్న తర్వాత వారికి కడుతున్న సందర్భంలో, ఆకస్మికంగా 2012 సంవత్సరంలో ఆ భూమి అంతా నిషేధిత భూమి అని చెప్పి సెక్షన్22(ఎ)లో పెట్టారు. ఎప్పుడైతే సెక్షన్22(ఎ/ఇ)లో పెట్టారో అప్పటి నుండి వారికి కష్టాలు

మొదలయ్యాయి. సుమారు 5సంవత్సరాల కాలం అయిపోయినప్పటికీ కూడా ఇప్పటివరకూ ప్రభుత్వం చుట్టూ ఎన్ని సార్లు తిరిగినా చూస్తామని, చేస్తామని చెబుతున్నారు. కానీ ఏ నిర్ణయమూ తీసుకోలేదు. దయచేసి వారికి న్యాయం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం ఇది కూడా సెక్షన్22(ఎ)కు సంబంధించినది. చివరకు సెక్షన్ 22(ఎ) అంటే చాలా దారుణమైన పరిస్థితి ఏర్పడింది. చీరాల నియోజకవర్గంలో వేటపాలెం మండలంలో ఎన్నో భూములు ఉన్నాయి. 1938 సంవత్సరం నుండి 1980 సంవత్సరం వరకూ ఈ పొలాలకు ఏ ఇబ్బందులు లేవు. ఆకస్మికంగా జీవో నెం.198, తేదీ.5.5.2016 ద్వారా VANPIC అనే సంస్థకు కట్టబెట్టడానికి 3,000ఎకరాలను సెక్షన్ 22(ఎ)లో పెట్టారు. అప్పటి నుండి ఆ భూమి గల వారు భూములను అమ్ముకోవడానికి వీలు లేకుండా ఉంది. దానితో వారి పిల్లలకు పెళ్లి చేయాలన్నా చేయలేని పరిస్థితి. సెక్షన్ 22(ఎ)లో పెట్టడం వలన ఆ భూములు అమ్మడానికి, కొనడానికి లేదు. చాలా మంది రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 22(ఎ) మీద నేను ఎంతో ప్రయత్నం చేశాను. ఎన్నో Call attentions ఇచ్చాను. కానీ దాని మీద ఏమీ చర్యలు తీసుకోలేదు. ఈ 22(ఎ) అనేది ఎంత దారుణంగా ఉందంటే విశాఖపట్నంలో గంభీరం అనే ఒక ప్రదేశం ఉంది. దానిలో 195/హెచ్ సర్వే నెంబరులో 3000 ఎకరాల భూమి. అలాగే 228/4 సర్వే నెంబరు ఉంది. అది కూడా3000 ఎకరాల భూమి. 2016 సంవత్సరంలో కలెక్టర్‌గారు లెటర్ రాస్తూ ఈ భూములను పొరపాటున 22(ఎ)లో చేర్చామని చెప్పినప్పటికీ కూడా ఇప్పటివరకూ దాని మీద ఏమీ నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నా కూడా ఏమాత్రం స్పందన లేదు. దయచేసి వీటిని పరిష్కరించాలని తమని ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

డా. పి.నారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దానిని పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ జ్యోతుల నెహ్రూ(జగ్గంపేట): అధ్యక్షా, ధన్యవాదములు. మా జగ్గంపేట నియోజకవర్గంలో మల్లవరం, గోవిందపురం, మొల్లేరు లిఫ్ట్ ఇరిగేషన్‌లో డీపీఆర్ పూర్తయ్యి ఎస్.ఈ వద్ద మంజూరుకు సిద్ధంగా ఉన్న పథకం ఒకటి ఉంది. ఇది ట్రైబల్ ఏరియాకు కూడా సంబంధించిన పథకం, దీని వలన 9,000 ఎకరాలు సాగు అయ్యే పరిస్థితి ఉంటుంది. 7 గ్రామాలు లబ్ధిపొందే పరిస్థితి ఉంది. దీనిని త్వరితగతిన ఇరిగేషన్ శాఖా మంత్రిగారు మంజూరు చేయాలని ఈ పిటీషన్‌ను తమరి ద్వారా వారికి అందజేస్తున్నాను.

అధ్యక్షా, రెండవ విషయం. జగ్గంపేట నియోజకవర్గంలో ఏలేరు రిజర్వాయర్ ఉంది. ఈ ఏలేరు రిజర్వాయర్‌ను పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గోదావరి నీటితో 24టీఎంసీల పూర్తి సామర్థంతో ఉండే పరిస్థితిని కల్పిస్తున్నారు. ఆ సందర్భంలో 10గ్రామాలకు సంబంధించి 10వేల ఎకరాలలో ఏలేరు ఆయకట్టు కుడికాలువను ఓపెన్ చేయవలసిన అవసరం ఉంది. దీనిని ఇరిగేషన్ శాఖామాత్యులు స్వయంగా వచ్చి పరిశీలించారు. దీనికి కూడా అంచనాలు పూర్తయి చీఫ్ ఇంజనీర్ దగ్గర ఉన్నాయి. వాటిని కూడా త్వరితగతిన తెప్పించుకుని ఈ రెండు పనులకు త్వరలో మంజూరు ఇప్పించాలని తమరి ద్వారా ఇరిగేషన్ శాఖా మంత్రిని కోరుకుంటున్నాను. ఈరెండు పిటీషన్లను మీకు సమర్పిస్తున్నాను. తమరు వీటిని స్వీకరించి వారికి పంపించవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు జ్యోతుల నెహ్రూగారు అడిగిన దానిని నోట్ చేసుకుని సంబంధిత మంత్రిగారికి పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: పిటీషన్స్ ఇచ్చేవారు ఉంటే ఇవ్వచ్చు..

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): అధ్యక్షా, ధన్యవాదములు 1998వ సంవత్సరంలో డిఎస్‌సీలో క్వాలిఫైడ్ టీచర్స్ ఆవేదన ఇది. 1998వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీచరు పోస్టులను భర్తీ చేయడం కోసం డిఎస్‌సీ పరీక్ష నిర్వహించారు. దానిలో సెలెక్ట్ అయిన డిఎస్‌సీ క్వాలిఫైడ్ టీచర్స్ ఇంటర్వ్యూలో జరిగిన అవకతవకల వలన నియామకానికి నోచుకోలేదు. ఉద్యోగం వచ్చినట్లే వచ్చి చేజారిపోయిందని, నిరుద్యోగులైన క్వాలిఫైడ్ టీచర్స్ ఆవేదనపడుతున్నారు. ఆరోజు డిఎస్‌సీలో 36,000పోస్టులు నోటిఫై చేస్తే అందులో ఓసీలకు 50, బీసీలకు 45, ఎస్సీలకు 40 కటాఫ్ మార్కులు పెట్టారు. దానిలో క్వాలిఫై అయిన మొదటి జాబితాలో అర్హులైన వారిని నియమించకుండా, రెండవ జాబితాను అంటే 50మార్కులు వచ్చిన ఓసీకు ప్లేస్‌లో 45మార్కులు వచ్చినవారిని, 45మార్కులు వచ్చిన బీసీ ప్లేస్‌లో 40మార్కులు, 40మార్కులు వచ్చిన ఎస్సీ ప్లేస్‌లో 35మార్కులు వచ్చిన ఎస్సీలకు ఈవిధంగా హైయ్యస్ట్ మార్కులు వచ్చిన వారిని వదలి వారి కన్నా 5 మార్కులు తక్కువ మార్కులు వచ్చిన వారిని నియమించుకున్నారు. ఎక్కువ మార్కులు వచ్చిన వారు ఇంటి దగ్గర ఉంటున్నారు. జస్టిస్ గోడా రఘురామ్ ఫుల్ బెంచ్ కూడా ఇది కరెక్టు కాదు సరిచేయమని ఆదేశాలు జారీచేసినా గతంలో ప్రభుత్వం దీని మీద స్టే తెచ్చుకుంది. 1994, 1996, 1998 సంవత్సరాలలో ఎప్పుడు డిఎస్‌సి జరిగినా ఒకే పరీక్షా విధానం ఉండేది. కానీ, 1994, 1996 సంవత్సరాలలో ఎన్ని ఖాళీలు ప్రకటించారో ఆ ప్రకటించిన ఖాళీల కంటే అదనంగా పోస్టులను సెలెక్టు చేయడం జరిగింది. 1998వ సంవత్సరంలో మాత్రమే

ప్రకటించిన పోస్టులు ఖాళీగా ఉన్నా కూడా ఎవరైతే క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారో వారిని మిగల్చడం జరిగింది. రాష్ట్రంలో దగ్గరదగ్గరగా 1500మంది నష్టపోయిన క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు. వీరు ఉద్యోగం చేతి వరకూ వచ్చి చేతికందక మనోవేదనకు గురై ఆంధ్రరాష్ట్రంలో కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితిని ఉంది. నేను నా నియోజకవర్గంలో పర్యటిస్తున్నప్పుడు, గ్రామాలకు వెళ్తున్నప్పుడు క్వాలిఫైడ్ టీచర్స్ పిటీషన్‌ను అందజేయడం జరిగింది. దీనిని మీ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు)

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి): అధ్యక్షా, ధన్యవాదములు. కదిరి నియోజకవర్గంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2లో చెర్లోపల్లి రిజర్వాయర్ కడుతున్నారు. ఆ రిజర్వాయర్ క్రింద దాదాపు నూరు మీటర్ల రేడియస్‌లో బి.చెర్లోపల్లి అనే గ్రామం ఉంది. దాదాపు 140 కుటుంబాలు అక్కడ నివాసముంటున్నాయి. వీరంతా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కోసం చాలా సార్లు అధికారులతో, మాతో మాట్లాడడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావుగారితో ఈ విషయంపై మాట్లాడితే చెర్లోపల్లి డ్యామ్ క్రింద దిగువ చెర్లోపల్లి గ్రామస్థులు 140 మంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కోరుకునేవారికి 100మీటర్లు రేడియస్ లేదని గౌరవ మంత్రిగారు చెప్పడం జరిగింది. కానీ ఆ నూరు మీటర్లకు ఆనుకునే వీరున్నారు. డ్యామ్ పని పూర్తిగా అయిపోవస్తుంది. క్రింద నీళ్లు నిలచిపోవడం వలన దోమలు కుట్టడం, పాములు తిరగడంతో చాలా ఇబ్బందిపడుతున్నారు. మొన్ననే పాముకాటుకు గురై ఒకరు చనిపోవడం కూడా జరిగింది. ఇక్కడ నివసించే వారంతా చాలా నిరుపేదలు. కాబట్టి చెర్లోపల్లి రిజర్వాయర్ క్రింద ఉన్న ఈ 140మంది నిర్వాసితులను ఆదుకోవాలని, వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతికి పంపించారు.)

మ.1.00

శ్రీ పాశం సునీల్ కుమార్ (గూడూరు)ః అధ్యక్షా, మా గూడూరు నియోజకవర్గంలోని మండలంలోని దుగరాజపట్నంలో పోర్టు వస్తుందని చెప్పారు కానీ రాలేదు. కానీ దుగరాజపట్నం కెనాల్ పునరుద్ధరణ గురించి పలుమార్పు చెప్పినా ఆ అంచనాలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన దాఖాలాలు లేవు. ఇప్పటికే మంత్రిగారి, జిల్లా కలెక్టర్‌గారికి కూడా చెప్పాను. కానీ ఎవరూ కూడా వినే పరిస్థితిలో లేరు. కనుక దయచేసి దుగరాజపట్నం పోర్టు రాకపోయినా దుగరాజపట్నం కాలవ పునరుద్ధరణకై అక్కడివారు పిటిషన్ ఇచ్చినందున ఆ పిటిషన్‌ను తమరికి పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు)

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (జగ్గయ్యపేట)ః అధ్యక్షా, మా జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల విషయంలో చాలా అవకతవకలు జరిగాయి. ప్రభుత్వ భూములను, పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను కొంతమంది అధికారులు, ప్రజాప్రతినిధులు కబ్జా చేశారు. అవకతవకలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకొని ఆ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. వాటిమీద పిటిషన్ సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు)

శ్రీ జి.శంకర్ (తంబళ్లపల్లె)ః అధ్యక్షా, మా తంబళ్లపల్లె నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. ఎపుడూ తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది ఉండే ప్రాంతం. వర్షం పడితే తప్ప మా ప్రాంతంలో జీవనోపాధి లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారికి మీద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే, మా నియోజకవర్గంలోని రైతులు చాలా మంది అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వలసపోతున్నారు. 1200 అడుగులలోటు బోర్లు వేసినా నీరు పడే పరిస్థితి లేదు. కాబట్టి హంద్రీ-నీవా ద్వారా మేజర్ చెరువులకు నీరివ్వాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని, నీటివనరులశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. మా నియోజకవర్గంలో మల్లయ్యకొండ అని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉంది. ఆ దేవాలయానికి శివరాత్రి సమయంలో భక్తులు ఎక్కువగా వస్తుంటారు. అధ్యక్షా, పిటీషన్‌ను తమరికి పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు)

శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు (గోపాలపురం)ః అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని ముఖ్యమైనది గుండుగొలను నుంచి కొవ్వూరు వెళ్లే రోడ్డు. రాజమండ్రి-కొవ్వూరు మధ్యన నూతనంగా ఒక బ్రిడ్జిని నిర్మించడం జరిగింది. ఆరోడ్డుకు హైదరాబాదు నుంచి వచ్చే వాహనాలు, విజయవాడ నుంచి విశాఖపట్నంకు వెళ్లే వాహనాలు విపరీతంగా రావడంతో రోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. విజయవాడ నుంచి విశాఖపట్నం ఆరు లేన్లలో వెళ్లవలసిన వాహనాలు ఈ రోడ్డుపై రావడంతో ఆ ప్రాంతంలోని ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రతి రోజూ ప్రమాదాలు జరగడంతో చాలామంది చనిపోతున్నారు. కాబట్టి దీనిపై పిటీషన్ సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌరవ ఉపసభాపతి గారికి పంపించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ఃఇపుడు తేనీటి విరామం.

(సభ మ.1.04గంటలకు వాయిదా పడింది)

1.20 AM

(తేనీటి విరామానంతరం సభ తిరిగి మ.1.26 ని.లకు ప్రారంభమైంది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Now calling attention under Rule 74 to a matter of urgent public importance, statement by the Minister for Forest and Environment.

* * *

శ్రీశైలం నియోజక వర్గం, చెలిమ గూడెంలో అటవీ అధికారులు ఎస్‌సి, ఎస్‌టి లను వేధించడం మరియు గృహాలను కూల్చివేయడం గురించి శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు 74వ నియమం క్రింద ఇచ్చిన నోటీను నెం.15కు అటవీ, పర్యావరణ, శాస్త్ర & సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి శ్రీ సిద్ధా రాఘవరావు గారు చేయు వివరణ.

అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న మీటర్ గేజ్ ట్రాక్‌ను బ్రాడ్ గేజ్ స్థాయికి పెంచడంలో భాగంగా, పాత చెలమ రైల్వే స్టేషన్‌ను 1996వ సంవత్సరంలో కొత్త చెలమ రైల్వే స్టేషన్‌కు మార్చడమయింది. ఆ సమయంలో రిజర్వ్ అడవిలో ఉన్న చెలమ గ్రామాన్ని గాజులపల్లి గ్రామం సమీపానికి తరలించి ఆంజనేయకొట్టాల గ్రామంగా పేరు పెట్టడమయింది. చెలమ గ్రామస్తులందరికీ ఇళ్ల స్థలాలను, వారి జీవనోపాధి కోసం వ్యవసాయ భూములను కేటాయించడమయింది. పాత బసవాపురం మరియు చెలమ గ్రామాల చెంచు సామాజిక వర్గాల వారిని గాజులపల్లి రైల్వే స్టేషన్‌కు తరలించడమయింది.

2. పాత చెలమ గ్రామం నుండి ప్రజలందరినీ కొద్ది సంవత్సరాల క్రితమే తరలించి ఆంజనేయకొట్టాల గ్రామంలో గృహాలను సమకూర్చినప్పటికీ కొంత మంది తిరిగి వచ్చి కొత్త చెలమ రైల్వే స్టేషన్ సమీపంలో వెదురు తడకలతో చేసిన తాత్కాలిక గుడిసెలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా అక్రమంగా స్థిరపడ్డారు. వీరు అటవీ, వన్యప్రాణి నేరాలకు పాల్పడుతున్నారు. రైళ్ల ద్వారా వారు అటవీ ఉత్పత్తులను అక్రమంగా రవాణా చేస్తున్నారు. చెలమ రైల్వే స్టేషన్ నుండి రైలు ద్వారా అటవీ ఉత్పత్తులు అక్రమ రవాణా గురించి వార్త మెయిన్ ఎడిషన్‌లో 04.08.2010 తేదీన "ఇది రైలు కాదు దొంగల బండి" అనే శీర్షికతో మరియు 06.06.2012 తేదీన ఈనాడు దినపత్రికలో "చెట్లు రైలు ఎక్కుతున్నాయి" అనే శీర్షికతోనూ అటవీ శాఖకు వ్యతిరేకంగా ప్రతికూల వార్తలను పలుమార్లు ప్రచురించడమయింది.

3. చలమ రైల్వే స్టేషన్ సమీపాన అక్రమ రవాణా మరియు వన్యప్రాణుల వేట కార్యకలాపాలను అరికట్టడానికి నంద్యాల వన్యప్రాణుల విభాగంలోని అటవీ శాఖ సిబ్బంది నిరంతరం చర్యలను

తీసుకుంటున్నారు. చెలమ రైల్వే స్టేషన్ సమీపాన అక్రమంగా నివసిస్తూ, నిరంతరం అటవీ నేరాలకు పాల్పడుతున్నారని వారి జీవనోపాధి మొత్తం అటవీ ఉత్పత్తుల అక్రమ రవాణాపైనే ఆధారపడి ఉన్నట్లు అటవీ శాఖ కనుగొన్నది. 1967, ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం మరియు 1972, వన్యప్రాణుల సంరక్షణ చట్టం క్రింద ఈ తేదీ వరకు చెలమ రైల్వే స్టేషన్ వద్ద నివసిస్తున్న అక్రమ నివాసితులపై 32 కేసులను నమోదు చేయడమయింది.

4. కొత్త చెలమ రైల్వే స్టేషన్ వద్ద అక్రమ నివాసితులను రిజర్వు అటవీ భూమిని ఖాళీ చేయాలని అటవీ శాఖ అనేకసార్లు కోరింది. రిజర్వు అటవీ భూమిని ఖాళీ చేయడానికి 10 రోజుల సమయం ఇవ్వాలని ప్రజలు ప్రతిసారీ అటవీ శాఖను కోరుతున్నారు. రెగ్యులర్‌గా అటవీ మరియు వన్యప్రాణి నేరాలకు పాల్పడుతున్న చెలమ రైల్వే స్టేషన్ అక్రమ నివాసితుల (16 కుటుంబాలు)కు చెలమలోని అటవీ రేంజ్ అధికారి 02.05.2017 మరియు 01.07.2017 తేదీలుగల లేఖల ద్వారా రెండుసార్లు నోటీసులను జారీ చేశారు.

5. చెలమ రైల్వే స్టేషన్ యొక్క రిజర్వు అటవీ ప్రాంతంలో అక్రమంగా స్థిరపడిన వారందరినీ, అంతేగాక, రిజర్వు అటవీ ప్రాంతాన్ని ఖాళీ చేయడానికి సమ్మతిస్తూ, ఖాళీ చేయడం కోసం 15 రోజుల సమయం ఇవ్వాలని ఆయన అటవీ శాఖను కోరారని తెలియజేస్తూ స్థానిక నాయకుడు మరియు పెద్ద మనిషి అయిన గాజులపల్లి నివాసితులు శ్రీ జి.కొండారెడ్డికి 19.07.2017 తేదీన ఒక అఫిడవిట్‌ను ఇవ్వడమే కాకుండా రిజర్వు అటవీ ప్రాంతాన్ని ఖాళీ చేయించే బాధ్యతను తాను తీసుకుంటానని కూడా ఆయన తెలియజేశారు. తదనుసారంగా, అటవీ శాఖ అధికారులు శ్రీ జి.కొండారెడ్డి అభ్యర్థనను పరిశీలించి అంగీకరించారు.

6. అంతేగాక, 28.09.2017 తేదీన చెలమ రేంజ్‌లోని బసవాపురం బీట్‌లో ఒక సాంబర్ జింక కాల్చిచంపబడింది. చెలమ, అటవీ రేంజ్ అధికారి చేసిన దర్యాప్తు క్రమంలో, నాగార్జున సాగర్ టైగర్ రిజర్వాయర్ అంతర్భాగంగా విస్తరింప చేసిన గుండ్ల బ్రహ్మేశ్వరం వన్యప్రాణి సంరక్షణాలయం నుంచి వన్యప్రాణుల వేటకు సంబంధించిన కేసులు మరియు అటవీ ఉత్పత్తుల అక్రమ రవాణాలలో కూడా చెలమ రైల్వే స్టేషన్ అక్రమ నివాసితులు పాల్గొంటున్నారని వెల్లడమయింది. వన్యప్రాణులను సమర్థవంతంగా పరిరక్షించడానికి మరియు వన్యప్రాణుల వేటను మరియు రైలు ద్వారా అటవీ ఉత్పత్తి అక్రమ రవాణాను అరికట్టడానికి నంద్యాల వన్యప్రాణుల విభాగంలోని చెలమ రేంజ్ సిబ్బంది 05.10.2017 తేదీన రిజర్వు అటవీ ప్రాంతంలో అక్రమంగా స్థిరపడిన వారిని ఖాళీ చేయించడానికి ప్రయత్నించారు. వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో సిబ్బంది వెదురు చాపలతో కట్టుకున్న (తాత్కాలిక పెడ్లు) కొన్ని గుడిసెలను తొలగించారు.

7. సంద్యాల రెవెన్యూ డివిజన్ అధికారి 07.10.2017 తేదీన చెలమ రిజర్వు అటవీ ప్రాంతాన్ని తనిఖి చేసి, చెలమ రైల్వే స్టేషన్ సమీపాన రిజర్వు అడవిలో అక్రమంగా స్థిరపడిన వారిని సత్వరమే తరలించడానికి భూమిని గుర్తించాలని తహశీల్దారును ఆదేశించడమయింది.

8. అయితే, ప్రజలు ఇప్పటికీ రిజర్వు అటవీ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. అడవులు, వన్యప్రాణులను సంరక్షించాలనే సదుద్దేశంతోనే అక్రమంగా స్థిరపడిన వారిని ఖాళీ చేయించాలని అటవీ శాఖ ప్రయత్నించింది. ఎస్‌సిలు మరియు ఎస్‌టిలను వేధించడం మరియు వారి ఇళ్లను పడగొట్టడం అటవీ శాఖ ఉద్దేశం కాదు.

9. అంతేగాక, ఖాళీ చేయించే ప్రక్రియకు సంబంధించి పొందుపరచిన కార్యవిధానం ప్రకారంగా తగురీతిగా నోటీసులను ఇచ్చిన తరువాత, రిజర్వు అడవులలో అక్రమంగా నివసిస్తున్న మరియు గుండ్ల బ్రహ్మేశ్వరం వన్యప్రాణుల సంరక్షణాలయం నుండి వన్యప్రాణుల వేట మరియు అక్రమ రవాణా కార్యకలాపాలలో ప్రమేయం ఉన్న వ్యక్తులందరినీ ఖాళీ చేయించడానికి అటవీ శాఖ చర్యలను చేపట్టింది. వారు స్వచ్ఛందంగా అటవీ భూమిని ఖాళీ చేయడానికి వారికి తగినంత సమయాన్ని, అవకాశాన్ని కూడా ఇవ్వడమయింది.

10. ఇటీవల అంటే, 06.11.2017 తేదీన, మరోమారు చెలమ రైల్వే స్టేషన్‌లో అక్రమంగా స్థిరపడిన 8 మంది అటవీ మరియు వన్యప్రాణుల నేరాలతో ప్రమేయం కలిగి ఉన్నారు. 1972, వన్యప్రాణుల సంరక్షణ చట్టం మరియు 1967, ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టాల క్రింద 06.11.2017 తేదీ గల పిఓఆర్ నెం.94/26 మరియు ఎఫ్.ఓ.నెం.36/2017 ద్వారా వారిపై ఒక కేసును నమోదు చేయడమయింది.

1.30 PM

శ్రీ బుడ్డా రాజశేఖర్ రెడ్డి (శ్రీశైలం)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఈ సభలో రెండు చారిత్రాత్మకమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. చాలా సంతోషం. ఒకటి కాపులను బీసీలో చేర్చడం, రెండు వాల్మీకి బోయిలను ఎస్టీల్లో చేర్చాలని ఈ రెండు నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. చాలా సంతోషం. ఏదైతే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, బడుగు బలహీన వర్గాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకురావాలి, వారి జీవన విధానాన్ని మార్చాలని ఎంతో కృషి చేయడం అభినందనీయం. అయితే మానవ జాతిలోనే అత్యంత కడు దయనీయమైన స్థితిలో ఉన్న జాతి ఏదైతే ఉందో అది చెంచు జాతి. మా నియోజకవర్గంలో చాలా చెంచు కుటుంబాలు ఉన్నాయి. వీరంతా పూర్వం నుంచి అడవిలోనే వారి

జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు. అత్యంత దయనీయమైన పరిస్థితిలో వారి జీవనవిధానం ఉంటుంది. అందుకే వారి జీవనవిధానాన్ని మార్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఐటీడీఏని ఏర్పాటు చేసి వారి జీవన విధానాన్ని మెరుగుపరిచే విధానంలో భాగంగా చాలా కార్యక్రమాలను చేపడుతోంది. కానీ మన చట్టాలు పుట్టకముందు నుంచే చెంచులు అడవుల్లో ఉన్నారు. చట్టాలు వచ్చిన తర్వాత వారిని అడవుల నుండి బయటకు తీసురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొన్ని రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే మొన్న అక్టోబర్ నెల 4వ తారీకున మా నియోజకవర్గంలోని మహానంది మండలం, చెలమ గ్రామంలో, బ్రిటీష్ వాళ్లు రాకముందు నుంచి కూడా చెంచులు అడవుల్లో జీవనం సాగించేవారు. వీరిని కొంత మందిని ఆరోజు ఏదైతే బ్రిటీష్ వారి టైమ్‌లో ఏర్పాటైన పాత రైల్వే సిస్టాన్ని బ్రాడ్‌గేజీగా మారుస్తూ కొత్త రైల్వే లైన్‌ను ఏర్పాటు చేసినప్పుడు కొంత మందిని ఆంజనేయ కొట్టాలకు తీసుకొచ్చిన మాట వాస్తవం. కానీ కొంత మంది రాలేదు అక్కడే ఉన్నారు. వాళ్లను బలవంతంగా బయటకు తీసుకురావడానికి మనకు అధికారం లేదు. ఇంకొకటి ఈ రోజు పెచ్చేరువు అని ఆత్మకూరు మండలంలో ఉంది. డీఫారెస్ట్‌లో ఉంది. వాళ్లను కూడా గతంలో కొట్టాలచెరువు అని ఆత్మకూరు మండలంలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేసి అక్కడ పొలము, ఇళ్లను కూడా ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటికి అక్కడ ఇంకా 80 చెంచు కుటుంబాలు ఉన్నాయి. అలాగే ఇక్కడ చెలమ గ్రామంలో కూడా ఇప్పుడు 11 చెంచు కుటుంబాలు ఉన్నాయి. వీళ్లను తప్పకుండా తీసుకురావాలి. ప్రభుత్వం అన్ని రకాలుగా వాళ్లకు జీవన విధానాన్ని మార్చే దాంట్లో భాగంగా, వారిని బయటకు తీసుకురావాలని అందరం ప్రయత్నం చేస్తున్నాం. ఫారెస్ట్ అధికారులు ఇందాక మంత్రి గారు చెప్పినట్లు వారికి నోటీసులు ఇచ్చాము. కొండారెడ్డి గారు మధ్యవర్తిత్వం నడిపినారు, వారిని బయటకు తీసుకొస్తామని హామీనిచ్చారని మాట్లాడారు. వాస్తవమే కానీ దేనికైనా ఒక పద్ధతి ఉంటుంది. ఏదైనా ఒక కార్యక్రమం చేయాలంటే దానికి ప్రభుత్వం యంత్రాంగం ఉంది. ఆ విధంగా మంచి వాతావరణంలో కాకుండా దౌర్జన్యంగా, ఎవరైతే డిఎఫ్ఓ శివప్రసాద్ గారు ఉన్నారో, ఆయన మరియు ఆయన క్రింద స్థాయి అధికారులు కొంత మంది, అందరు కూడా ఒక ప్లాన్ ప్రకారం, రౌడీల మాదిరిగా, ఫొటోలు కూడా ఉన్నాయి. గొడ్డళ్లు, కొడవళ్లు, కత్తులను తీసుకొనిపోయి, వారి పాకలను, మేము కొట్టాలు అంటాము. మొదటి నుంచి వారి జీవనం ఆ చిన్న చిన్న గుడిసెల్లోనే ఉంటారు. మొట్టమొదట మా తండ్రిగారు బుడ్డా వెంగళరెడ్డి గారు శాసనసభ్యుడు అయిన తర్వాత చెంచులను బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతో వాళ్లకి హౌసింగ్ స్కీమ్స్‌ని ఏర్పాటు చేసి, వారికి ఇళ్లను నిర్మించి, వారిని రండయ్యా అంటే ఎవరు కూడా ఆ ఇళ్లల్లో చేరలేదు. అంటే వాళ్లకు ఒక భయం ఉంటుంది. ఆ ఇల్లు ఎక్కడ పడిపోతుందో మేము చనిపోతామేమోననే భయం వారికి ఉంటుంది. వాళ్లు ఆ ఇళ్లల్లోకి వెళ్లకుండా ఆ చిన్న కొట్టాల్లోనే

ఉండేవాళ్లు. అలాంటిది ఈ ముప్పైనలబై సంవత్సరాల్లో, అంటే వాస్తవంగా అత్యంత దయనీయమైన పరిస్థితుల్లో ఉన్న జాతి చెంచుజాతి. ఆ జాతి వారు చాలా తక్కువ మెంబర్స్ ఉంటారు. ఈ రాష్ట్ర జనాభాతో పోల్చిచూసినట్లయితే చాలా తక్కువ సంఖ్య ఉంటారు. వాళ్లకు మనం అన్ని రకాలుగా ప్రభుత్వం పరంగా బరోసానిచ్చి, వాళ్లకు సహాయం చేయాల్సిన పరిస్థితుల్లో, ఈ విధంగా అక్టోబర్ నెల 4వ తారీకున అక్కడికి వెళ్లి వాళ్ల గుడిసెలన్నింటినీ పడగొట్టి వారిని భయభ్రాంతులకు గురిచేసి, వెంటనే బయటికి పోండని వారిని బెదిరించడమనేది చాలా అన్యాయం. ఇంత ప్రభుత్వం యంత్రాంగం అక్కడ ఉంది. కలెక్టర్ గారు ఉన్నారు. శాసనసభ్యుడిగా మేము ఉన్నాము. ప్రజాప్రతినిధులు ఉన్నారు. మహానంది మండలం మేజిస్ట్రేట్ ఎంఆర్ఓ, తహసిల్దార్ ఉన్నారు. ఎవరికీ సమాచారం ఇవ్వకుండా, ఎవరితోనూ మాట్లాడకుండా, మా దృష్టికి గానీ కలెక్టర్‌గారి దృష్టికి గానీ తీసుకొచ్చినట్లయితే వారితో మాట్లాడి బయటకు తీసుకొచ్చి, వారికి ల్యాండ్‌కి సంబంధించిన పట్టాలిప్పించే కార్యక్రమం గానీ, ఎవరైతే ఈరోజు కార్యక్రమం చేశారో 11 కుటుంబాలకు ఇంత వరకు ఒక సెంటు భూమి లేదు. ఒక ఇల్లు లేదు. ఇంటి పట్టాలేదు. ఈరోజు ప్రభుత్వం ఆ చెలమ గ్రామాన్ని గుర్తించి రేషన్‌కార్డులను ఇచ్చింది, ఒక స్కూలు పెట్టింది, అంగన్‌వాడీ స్కూల్ ఉంది, వారికి ఓటర్ కార్డు ఉంది. అంటే ప్రభుత్వమే చెలమ గ్రామాన్ని గుర్తించి వారికి కావాల్సిన అన్నీ సదుపాయాలను ఏర్పాటు చేసినప్పుడు, వాళ్లు అక్కడ ఉండటానికి వీల్లేదన్నప్పుడు వారికి తగిన సదుపాయాలను కల్పించి వారిని బయటకు తీసుకురావాల్సిన బాధ్యత ఉంది. ఈ ఘటన జరిగిన తర్వాత నేను 5వ తారీకు ఉదయం అక్కడికి వెళ్లాను. నాతోబాటు తహసిల్దార్ గారు, పోలీస్ డిపార్ట్‌మెంటు అందరూ వచ్చారు. కానీ మేము ఇన్‌ఫామ్ చేసినా కూడా ఒక్క ఫారెస్ట్ అధికారి కూడా రాలేదు. ఎందుకు మీరు ఈ పని చేశారని అడుగుదామనుకుంటే ఒక అధికారి కూడా అక్కడికి రాలేదు. ఈ సంఘటన జరిగిన తర్వాత నేను మళ్లీ డిఎఫ్ఓ గారిని కలిశాను. మీరెందుకు ఈ పని చేశారు? మేము ఉన్నాము కదా! మాకొక మాట చెప్పొచ్చుకదా అంటే ఆయన ఎంత నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారంటే, నీకు చెప్పాల్సిన అవసరం మాకు లేదండి, మా చట్టాలు మాకు ఉన్నాయి అన్నారు. అరే.. కనీసం మీకు మానవత్వం కూడా లేదా? ఆ విధంగా వాళ్లను ఉన్న ఫలంగా బయటకు పంపించి, భయభ్రాంతులకు గురిచేస్తే వాళ్లు ఎక్కడికి వెళ్లతారు? ఈరోజు మీరు చేస్తున్న పనుల వల్ల, మీ ప్రవర్తన వల్ల, ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తున్న ప్రభుత్వానికి ఎంతో చెడ్డ పేరొస్తుంది అని చెబితే కూడా, మాకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానంగా చెప్పాడు. ఇటువంటి అధికారులు ఉంటే.. అంటే అందరు అధికారులు అలాంటి వారు కాదు. గతంలో చాలా మంది అధికారులు పని చేశారు. ఎవరు కూడా ఇటువంటి దుర్మార్గమైన కార్యక్రమాలకు పాల్పడలేదు. మరి ఈరోజు అటువంటి అధికారి అక్కడే కొనసాగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఈరోజు

అందరికీ అన్ని రకాలుగా ప్రభుత్వం అన్నీ ఇస్తుంది. కానీ, ఆ అధికారులు ఈ విధంగా ప్రవర్తించడం మంచిది కాదు. అలాగే ఆరోజు ఐటీడీఏకి సంబంధించిన అధికారి కూడా రావడం జరిగింది. ఏమి జరిగింది తెలుసుకోవడానికి వాళ్ల ఐటీడీఏ పీఓ గారు చెబితే అక్కడ కొంత మంది అధికారులను పంపిస్తే, ఆ అధికారులు వచ్చి వారికి జరిగిన ఏదైతే బాధాకరమైన విషయం ఉందో, దానిని చూసి పై అధికారులకు రిపోర్టు చేస్తే, కొన్ని పత్రికల్లో ఏదో న్యూస్ కూడా వచ్చింది. ఆ రోజు మేము వెళ్లాము వాళ్లు కూడా వచ్చారు. కాబట్టి మేము కొన్ని స్టేట్‌మెంట్స్‌ని కూడా అక్కడ ఇవ్వడం జరిగింది. దానికి ఆ ఐటీడీఏ అధికారి మీద, ఈయన ఎంత రిపోర్టు రాస్తాడు పీఓ గారికి, మీ అధికారి వచ్చి మా మీద కేసులు పెడతామన్నాడు, ఒక ప్రభుత్వ అధికారి ఈ విధంగా చేయొచ్చా అని బెదిరించే లెవల్లో, ఒక లెటర్‌ను పీఓగారికి రాసి ఐటీడీఏసి సంబంధించిన అధికారులను బెదిరించే విధంగా చూడటం జరిగింది. అంటే ఈ విధంగా అందరినీ బెదిరించే ధోరణిలో ఈ అధికారి ఉంటే అక్కడ అందరికీ న్యాయం జరగదు. నేను వెళ్లి అక్కడ వాళ్లతో మాట్లాడితే - మీరందరూ బయటకు రావడానికి సుముఖంగా ఉన్నారా అని ఎమ్మెల్యేగారూ అంటే, తప్పకుండా వస్తామని అంటున్నారు. కానీ వసతి పరంగా మేము ఎక్కడ ఉండాలి, ఏ విధంగా ఉండాలి? ఈ ఫోటోలను చూస్తే ఎంత ధారుణమంటే ఒక అమ్మాయి అప్పుడే పురుడు పోసుకొని నాలుగు రోజుల క్రితం అక్కడికి వచ్చింది. ఆ అమ్మాయికి సంబంధించిన కొట్టాన్ని కూడా పడగొట్టరు. ఆరోజు రాత్రి వర్షం కూడా పడింది. వాళ్లు ఎక్కడ ఉండాలి? ఎంత బాధేసిందంటే, చిన్న పాపను పట్టుకొని ఆ రోజు రాత్రంతా వర్షంలోనే తడుసుకుంటూ వాళ్లు బయటే ఉన్నారు. కొంత మంది వెళ్లి కాళ్లు పట్టుకొని మాకు న్యాయం చేయండంటే, ఏ విధమైన కనికరం లేకుండా కాళ్లతో తన్నారని వాళ్లు చెప్పారు. రెండోది, అక్కడ లక్ష్మయ్య అని ఒక ఫారెస్ట్ అధికారి ఉన్నాడు. అవసరమైనప్పుడు ఈ చెంచులను బాగానే వాడుకుంటారు. అక్కడ 11 కుటుంబాలు చెంచు కుటుంబాలు ఉన్నాయి, మిగిలినవి ఎస్సీలకు సంబంధించిన వేరే కుటుంబాలు కూడా అక్కడ ఉన్నాయి. వీళ్లను వాళ్లు చేసే అక్రమ కార్యక్రమాలకు గానీ ప్రభుత్వం చేసే కార్యక్రమాలకు గానీ వాడుకుంటారు. కానీ, ఈ విధంగా వాళ్లు ప్రవర్తించడం అనేది చాలా బాధాకరం. ఆ లక్ష్మయ్య అనే అధికారి ఎంత ధారుణంగా ప్రవర్తిస్తాడు అనేది 11 సంవత్సరాల వయస్సు ఉన్న ఒక చిన్న పాప చెప్పింది. అతను తాగివచ్చి ఇక్కడ కూర్చొని మమ్మల్ని రోజు సతాయిస్తాడు, మమ్మల్ని డ్యాన్స్ వేయమంటాడు, మాతో అసభ్యంగా ప్రవర్తిస్తాడు అని ఆ పాప ఏడుస్తుంటే కళ్లనిండా నీళ్లొచ్చి మాకు చాలా బాధేసింది. ఇటువంటి అధికారులు ఉంటే ఈరోజు మన ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరొస్తుంది. మంత్రి గారిని కూడా కలిసి రిప్రజెంట్ చేశాము. ముఖ్యమంత్రి గారు మా జిల్లాకొచ్చినప్పుడు వాళ్లందరు వచ్చి రిప్రజెంట్ చేశారు. కానీ ఇంత వరకు ఆ అధికారిపైన దానికి సంబంధించిన వారిపైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పైగా

ఇంకొక విషయం, ఎవరైతే మాకు ఈ బాధ కలిగింది, వారి మీద కేసు పెట్టిండి యాక్షన్ తీసుకొని మాకు న్యాయం చేయండని కంప్లైంట్ ఇస్తే ఇంత వరకు కేసు ఫైల్ చేయలేదు. పోలీసులు ఇలా ప్రవర్తించడం చాలా బాధాకరం. వాళ్లు వెళ్లి యూనియన్స్‌లో కంప్లైంటు చేసుకుంటే వాళ్ల మీద మళ్లా దౌర్జన్యంగా కేసులు పెట్టారు. ఎవరైతే మాకు న్యాయం చేయండని వాళ్ల బాధను వెలిబుచ్చుకుంటే వాళ్ల మీద అన్యాయంగా కేసులు పెట్టి, వాళ్లను జైలుకు పంపించడం, బెదిరించడం ఈ విధమైన కార్యక్రమాలను చేస్తున్నారు. ఖచ్చితంగా వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి, ఆ సంఘటనకు కారణమైన ఆ అధికారిని సస్పెండ్ చేయాలి, సంబంధిత అధికారులను కూడా సస్పెండ్ చేయాలి. దీని మీద సమాధానం చెప్పాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

1.40 PM

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారూ, మీకేమి సంబంధం ఇది..... Yes, మాట్లాడండి.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, అధికార బలంతో మదమెక్కిపోయిన అధికారులు కొంతమంది ఉంటే, గౌరవ సభ్యుడు చెప్పినప్పటికి కూడా ఒక నిర్లక్ష్య భావంతో కనుక behave చేస్తే కనీసం మానవతాధృక్పథం కూడా లేకుండా ఆ చెంచుల ఫ్యామీలీస్‌ను దౌర్జన్యంగా బయటకు ఈడ్చి, వాళ్ల ఇళ్లను కూలగొట్టిన వాళ్లపైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరముంది. మంత్రివర్యులు ఇక్కడే ఉన్నారు. దయచేసి, చాలా సీరియస్‌గా దీని మీద స్పందించవల్సిన అవసరముంది. స్పందించి, ఎంక్వైరీ చేయించి, immediate గా suspend చేయవల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైన ఉందని చెప్పి మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: జయరాములు గారూ.....

శ్రీ తిరివీధి జయరాములు (బద్వేలు): ధన్యవాదాలు అధ్యక్షా, చెంచులు, యానాదులు మా నియోజకవర్గంలోని నల్లమల్ల అంచుల్లోని గ్రామాల్లో నివసిస్తున్నారు. మా నియోజకవర్గంలోని బి.కోడూరు మండలం, పోరుమామిళ్ల మరియు కాశీనాయన మండలాల్లో ఎక్కువగా చెంచులు, యానాదులు నివాసం ఉంటున్నారు. దాదాపు నేను చిన్న పిల్లవాడిగా ఉన్నప్పటి నుంచి కూడా చూస్తున్నాను. దాదాపు 55 సంవత్సరాలుగా వాళ్లను చూస్తూనే ఉన్నాం. వాళ్లు నిత్యం కొండకు వెళ్లి తేనె, బంక మరియు ఔషధాలకు సంబంధించినటువంటి మొక్కలను తెచ్చి వాటిని అమ్ముకుని జీవనం సాగిస్తుంటారు. వాళ్లల్లో కూడా ఈమధ్య ఉద్యోగాలు పొందినటువంటి వాళ్లున్నారు. ఉద్యోగాలు వచ్చిన కారణంగా ఆ యా కుటుంబాలు scatter అయిపోయాయి. ప్రస్తుతం అక్కడ ఎక్కువ కుటుంబాలు లేవు. ఇప్పుడు ప్రస్తుతం పోరుమామిళ్ల నందు చెంచుల కాలనీ పేరుతో ఒక కాలనీ ఉంది.

కానీ, అక్కడున్నటువంటి తహసిల్దారు గానీ, అంతకు ముందు పనిచేసిన తహసిల్దార్లు గానీ చెంచులకు కులం సర్టిఫికేట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. చెంచుల జీవన భృతికి అవసరమైన సహాయం చేయడమనేది అక్కడ దారుణంగా కరువైందని నేను అనుకుంటున్నాను. అదే విధంగా ఆ చెంచులు అహోబిలం లాంటి జ్యోతి క్షేత్రాల్లో రాత్రిపూట వెలుతురు కోసం దివిటీలు పట్టుకుని, గంటలు కొట్టుకుంటూ అడవుల్లో ప్రభల వెంట కూడా తిరుగుతుంటారు. దాన్నే వృత్తిగా చేసుకుని వాళ్లు బతుకుతున్నారు. వాళ్లకు సరైన జీవనోపాధి కల్పించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.....

శ్రీ శిద్దా రాఘవరావు (దర్శి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి గారు అడిగిన చెంచుల విషయంలో ఇటు డి.ఎఫ్.ఒ. శివప్రసాద్ గానీ, అటు లక్ష్మయ్య తీరుపై అన్ని విషయాల్లో కూడా వారు వివరంగా చెప్పడం జరిగింది. యాక్చువల్‌గా బడుగు, బలహీన వర్గాలు తెలుగుదేశం పార్టీలో మొదటి నుంచి కూడా వాళ్లు అటు వైపే ఉండే పరిస్థితి ఉంది. అంతేకాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా బడుగు, బలహీన వర్గాల వారికి ఈరోజు రాష్ట్రంలో పెద్ద పీట వేయడం జరిగింది. అయితే, నల్లమల్ల అడవుల్లో దగ్గర దగ్గర చెంచులు, ట్రైబల్స్ కూడా నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

అధ్యక్షా, 04.10.2017 వతేదీన మహానంది మండలం చెలమ గ్రామంలో డి.ఎఫ్.ఒ. శివప్రసాద్ మరియు లక్ష్మయ్య కొన్ని ఇండ్ల మీద గొడ్డళ్లు, కత్తులు తీసుకుని వచ్చి చెంచుల ఇండ్లపైన దాడి చేశారని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. అట్లాగే, ఫారెస్ట్ అధికారులు జిల్లా కలెక్టర్ గారితో గానీ, స్థానికంగా ఉన్న ఎమ్మార్వో గారితో గానీ చెప్పకుండా, ఇటు ఎమ్మెల్యే గారిని కూడా సంప్రదించకుండా చెంచుల ఇండ్లపైన దాడి చేయడం జరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అందువల్ల దీని పైన నేను కూడా ఆలోచించి ఏ విధంగా నిర్ణయం తీసుకోవాలో, అందుకు అనుగుణంగా ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకోవడం అవసరమైతే ఒక ఎన్‌క్వైరీ ఆఫీసర్‌ను ఏర్పాటుచేసి తద్వారా మనకు ఏమైనా సమస్యలుంటే తప్పకుండా డి.ఎఫ్.ఒ. శివప్రసాద్ గారి పైన మరియు లక్ష్మయ్య గారి పైన చర్యలు తీసుకుంటామని కూడా సభాముఖంగా నేను తెలియపరుస్తున్నాను.

అదే విధంగా సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు కూడా బాధ్యత కల్గిన ఒక ఆఫీసర్ ఈ విధంగా చేసినప్పుడు తప్పకుండా యాక్షన్ తీసుకోవాలని వారు కోరుతున్నారు. కచ్చితంగా వారు అడిగిన ప్రకారం తప్పు చేసిన అధికారిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను హామీ ఇస్తున్నాను.

అదే విధంగా సభ్యులు శ్రీ తిరివీధి జయరాములు గారు మాట్లాడుతూ చెంచుల గురించి, వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పడం జరిగింది. ఏది ఏమైనప్పటికి చెంచులకు Rehabilitation కార్యక్రమం క్రింద వాళ్లకు జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి ఇండ్లు నిర్మించుకోవడానికి అవసరమైన ఇండ్ల పట్టాలు వగైరావన్నీ ఇచ్చే ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. మా డిపార్ట్‌మెంట్ తరఫున చెంచులకు తప్పకుండా సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేస్తూ, తప్పకుండా జరిగిన సంఘటనకు బాధ్యులైన అటవీ అధికారులపైన, సిబ్బంది పైన విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Short Discussion.....

శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి: అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: అన్నింటికీ మంత్రి గారు సమాధానం చెప్పారు కదా..... Yes.....

శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడేదైతే మంత్రి గారు చెబుతున్నారో ఒక చిన్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడ డి.ఎఫ్.ఒ. గారు మేం వెళ్లినప్పుడు కూడా వారు చెప్పిందేమిటంటే, చెంచులే అక్కడ లేరని చెబుతున్నారు. అక్కడ 11 చెంచు కుటుంబాలున్నాయి. మిగతా కుటుంబాలు కలిసి మొత్తం 25 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. చెంచులే లేరని ఆయన చెబుతున్నాడు. కానీ, చెంచుల మీద బలవంతంగా భయపెట్టాలని ఉద్దేశంతో మళ్లీ ఈ ఇష్యూ జరిగిన తరువాత ఏదైతే వాళ్లు కంప్లైంట్లిచ్చారో, మా మీదే కంప్లైంట్లు ఇస్తారా అని మళ్లీ అన్యాయంగా అధికారులు చెంచుల మీద కొన్ని కేసులు పెట్టినారు. కేసులు పెట్టినప్పుడు, వాళ్లు వ్రాసిన రిపోర్ట్‌లోనే చెంచు అని వాళ్లు ఇంటి పేరును పెట్టారు. వాళ్ల గోత్రాలకు సంబంధించినవన్నీ ఉన్నాయి. ఈ సందర్భంగా నేను రిక్వెస్ట్ చేసేదేమిటంటే, వాళ్లంతా బయటకు వచ్చి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. కాకపోతే, అత్యంత ధీన పరిస్థితిలో వాళ్లున్నారు. చెప్పాలంటే, ఫైనాన్షియల్‌గా వాళ్లు జీరో అని చెప్పవచ్చు. పొద్దున లేస్తే కొండల్లోకి పోయి, కొండల్లో లభ్యమయ్యే ఉత్పత్తులను తెచ్చుకుని తినే పరిస్థితి ఉంటుంది. వెదురు బొంగుల్లో ఉండే గింజలను కూడా తిని బతికే పరిస్థితి చెంచులది. అటువంటి పరిస్థితుల్లో మన అన్న నందమూరి తారక రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి చెంచులు అన్నం తింటున్నారు. కానీ, ఈరోజున వాళ్లకు ఏ విధమైన ఫైనాన్షియల్ అసిస్టెంట్స్ ప్రభుత్వపరంగా లేదు. ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే కూడా వాళ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నేను ఈ సభ ద్వారా గౌరవ మంత్రి గారికి మరియు ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవించుకునేదేమిటంటే, రూ.1.50 లక్షలేదైతే ప్రభుత్వపరంగా మనం హౌసింగ్ స్కీమ్ క్రింద బడుగు, నిరుపేద కుటుంబాలకు ఇస్తున్నామో, మిగతా వాళ్లైతే అంతో, ఇంతో వాళ్ల చేతి నుంచి పెట్టుకుని ఇంటి నిర్మాణం చేసుకుంటారు గానీ, ఈ చెంచులనే వాళ్లు ఏ విధంగా చూసినప్పటికి కూడా ఆర్థికంగా బలహీనంగా ఉన్నారు కాబట్టి వాళ్లకు ప్రభుత్వం కచ్చితంగా రూ.3.00 లక్షలు గానీ,

రూ. 4.00 లక్షలు గానీ ప్రత్యేకంగా వాళ్ల అభ్యున్నతి కోసం ఇవ్వాలని చెప్పి ఈ సభ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి: అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు అన్ని విషయాలపైన చెప్పారు కదా! త్వరగా ముగించండి.

శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, రెండవది ఆఫీసర్ ద్వారా కాకుండా నేను ప్రస్తావించిన అంశంపైన హౌస్ కమిటీని వేస్తే ప్రయోజనం చేకూరుతుంది. ఆఫీసర్ ద్వారా విచారణ జరిగితే మళ్లీ వాళ్లందరూ ఒకటవుతారు. హౌస్ కమిటీని ఏర్పాటుచేయమనండి. మీద్వారా హౌస్ కమిటీని వేస్తే అక్కడకు వెళ్లి జరిగిన వాస్తవాలను తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

MR .SPEAKER: O.K. Please be seated.

Now, Short Discussion on ''Investment, Industries, Employment and Youth Policy'. ఓ.కె. Yes, ఆదిత్య గారూ.....

శ్రీ తలారి ఆదిత్య (సత్యవేడు): ధన్యవాదాలు అధ్యక్షా, అతి కీలకమైన రాష్ట్రంలో పెట్టుబడులు, ఇండస్ట్రీస్ మరియు యూత్ ఎంప్లాయ్‌మెంట్ అనే అంశం మీద ఈరోజున మీరు నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఈరోజున నేను ఒక విషయం చెప్పాలి.

అధ్యక్షా, చిత్తూరు జిల్లా వాసిగా నేను అదృష్టవంతుడను. నా నియోజకవర్గంలో ఇండస్ట్రీస్ రాష్ట్రంలోని నలుమూలల నుంచి వచ్చి ఒక చోట కేంద్రీకృతమైందంటే అది శ్రీ సిటిలోనే. ఇంకొకటి ఇండస్ట్రీస్ మినిస్టర్ శ్రీ ఎన్. అమర్‌నాథ్ రెడ్డి గారు కూడా చిత్తూరు జిల్లా వాస్తవ్యులు కావడం రెండవ అదృష్టమైన విషయం. దాంతో పాటు చిత్తూరు జిల్లాలో రాష్ట్ర విభజన తరువాత ఎక్కడ కూడా రాష్ట్రంలో ఎటువైపు చూసినా గానీ ఇండస్ట్రీస్ గానీ, సర్వీస్ సెక్టార్ గానీ money making ఏ సెక్టార్ అయినా ఆలోచించండి, అది తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. డబ్బు ఖర్చు అయ్యే లేదా మన మీద ఆధారపడి ఏ ఇతర పరిశ్రమ అయినా, ఏదైనా తీసుకుంటే ముఖ్యంగా అగ్రికల్చర్ కానివ్వండి, ఎడ్యుకేషన్ any other Departments are in Andhra Pradesh. ఇటువంటి సమయంలో ఒక సాఫ్ట్‌వేర్ హబ్‌గా తెలంగాణ రాష్ట్రం ఉన్నప్పుడు, హార్డ్‌వేర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కావల్సిన ఆవశ్యకత వచ్చింది. అటువంటి అవసరం వచ్చినప్పుడు చంద్రబాబు నాయుడు గారిని మొత్తం ఆంధ్ర రాష్ట్రం చూసి, ఆయన వైపు నడవాలి, ఆయన దారిలో నడవాలి అని అందరూ ఆయన మీద నమ్మకం పెట్టుకున్నారు. వారు వచ్చే ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన ఏమి వారసత్వంగా తెచ్చుకున్నారో ఒక నిమిషం మాత్రం మనం ఆలోచించాలి. 2004-2014 సంవత్సరాల మధ్య కాలంలో పవర్ లోటు వల్ల విద్యుత్తు చార్జీలను

అత్యధికంగా పెంచడం వల్ల production loss కొన్ని కంపెనీలు రోజుకు రూ. 257.00 ల నష్టాన్ని చూస్తున్నప్పుడు మొత్తం 64 వేల యూనిట్లు 30.64% in the State మూతపడిపోయినాయి. It constituted to 11 lakhs jobs loss in the State of Andhra Pradesh. దానికి ప్రతిఫలంగా ఏమి చేసినారు.

1.50 PM

దానికి ప్రతిఫలంగా ఏమిచేశారంటే అధ్యక్షా.. Volks Wagen, Assok Leyland Companies వస్తుంటే దానిలో డబ్బుకు ఆశపడి, కక్కుర్తిపడి, వాళ్లను ఇబ్బంది పెట్టి, నాలుగు ఉద్యోగాలు.. అవి కూడా రాకుండా.. మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చినప్పుడు Credibility of State is poor అని ఉంది. అధ్యక్షా, పరిశ్రమలు ఎందుకువస్తాయి? ఇంకొకటి మీరు ఆలోచించండి అధ్యక్షా..ఎంతమంది పారిశ్రామిక వేత్తలు, ఇంక్లూడింగ్ ఐ.ఏ.ఎస్ ఆఫీసర్స్ ఆ ప్రభుత్వం పుణ్యమాని జైలుకు వెళ్లారు అధ్యక్షా.. ఇప్పుడు కేసుల్లో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. అటువంటి ఒక కీలకమైన సమయంలో ఒక పెను మార్పు రావల్సిన అవసరం ఉంది.చంద్రబాబు నాయుడు గారు ఎన్నో కీలకమైన పాలసీలు మనకు తీసుకువచ్చారు. అవి డీటైల్డ్‌గా వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. But Single Desk Policy ఒకటి చాలు అధ్యక్షా. ఒక్క సింగల్ డెస్క్ పాలసీ ద్వారా మనం ఎవరైనా కాని నేరుగా ముఖ్యమంత్రి గారి దగ్గరకు ఒక పారిశ్రామికవేత్త వెళితే వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా, ఇతరత్ర శాఖల నుండి ఏ ఇబ్బంది లేకుండా 21రోజుల లోపల వారికి అన్ని పనులను చేయించి ఏపిఐఐసి ద్వారా ల్యాండ్ అక్విజిషన్ చేయించి అది ప్రైవేట్ ల్యాండ్ కావచ్చు, ప్రభుత్వ ల్యాండ్ కావచ్చు వారి చేతికి ఇప్పించి మళ్లీ దానిని Hand Holding చేయించి మరి పరిశ్రమలను ఇప్పించి అభివృద్ధి చేస్తున్నాం. దీనిలో ముఖ్యమంత్రి గారు ఎంత తిరుగుతున్నారు. 2014 లోనే నా నియోజకవర్గంలో గర్వకారణం అయిన హీరో పరిశ్రమను ఎన్నో రాష్ట్రాలు చూస్తున్నా కాని ముఖ్యమంత్రి గారు fare CM in whole country అని నమ్మి వారు సత్యవేడు నియోజకవర్గంలో దాదాపు అయిదు వేల కోట్లతో పెట్టేందుకు ముందుకు వచ్చారంటే అది మనందరం గర్వించవలసిన అంశమే అధ్యక్షా..

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

China, America, Japan, ఎన్నో దేశాలు వారు తిరిగి, తిరగడం అంటే ఊరికినే పర్యటించడం కాదు అధ్యక్షా.. మొన్న చైనా విజిట్ 2015 కు చైనా విజిట్ వెళ్లినందుకు గాను Fox conn Company వారు తీసుకువచ్చారు. Fox conn Company శ్రీ సిటీలో వారు ప్రారంభించిన తరువాత సెకండ్‌కు ఒక ఫోన్ తయారు చేసేటంత పెద్దదిగా ఎదిగారు. ఇప్పుడు దాదాపు 13వేల మంది మహిళలు నా నియోజకవర్గం

అయిన శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట నుండి కూడా వాళ్లు ఉద్యోగాలకు వెళుతున్నారు. వీళ్లందరకు ఇంతకు ముందు ఆ మహిళలు కూలికి వెళితే కనీసం నాలుగు రూపాయలు సంపాదించుకోలేక ఆ సమయంలో వాళ్లకు ఇస్తామన్న డబ్బులు కూడా రైతులు వాళ్లకు ఇచ్చే పరిస్థితి లేకుండా ఉన్న సమయంలో మహిళలకు ఒక దిక్కూచిగా, ఒక వరంగా Fox conn Company వచ్చింది. ఒక కార్పోరేషన్‌లో ఎవరైనా ఏమహిళ అయినా ఒక పేదరాలు నేను పనిచేస్తానని తన కలలోనైనా కలకంటుందా అధ్యక్షా.. అటువంటి మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గారికి నేను నా నియోజకవర్గ ప్రజల తరపున, చుట్టుప్రక్కల నుండి వచ్చి అక్కడ పని చేసుకునే వారందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏం పెట్టుబడులు జరిగాయి, ఎంత వచ్చాయి ఎప్పుడు న్యూస్ చూసినా ఇదొక తంతు అయిపోయింది అధ్యక్షా.. లెక్కల్ని ఇష్టానుసారంగా బెండ్ చేయడం వాస్తవాలను ప్రజలకు తెలియజేయకపోవడం ఒక పేపర్‌ను పెట్టుకుని మనకు ఏదైతే పనికివచ్చే వార్త ఉంటుందో దానికి అనుగుణంగా రాయడం అసలు విషయాలను, లెక్కలను ప్రజలకు అందుబాటులోకి రానీయకుండా చేయడం అది ధౌర్భాగ్యం అధ్యక్షా.. అందుకని మీద్వారా ప్రజలకు తెలియజేసుకునేది ఏమనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.24,901కోట్లు Projects already implement అయ్యి ప్రారంభం అయ్యి పనిచేస్తున్నాయి. ఇంకా రూ.30,915 కోట్ల విలువ కలిగిన ప్రాజెక్ట్స్‌ను Implementations stage లో పెట్టారు. అవి కూడా implement కాబోతున్నాయి. ఎన్నో కీలకమైన పరిశ్రమలు అందులో పనిచేసే వాళ్లే కాదు అధ్యక్షా.. ఇందుకో ఉదాహరణకు Isuzu Company లో 600 మంది పనిచేస్తే, indirect employment 400 మందికి వస్తుంది. Isuzu ఎలా వచ్చింది అధ్యక్షా.. అసలు Isuzu వచ్చిన తరువాత ఒక్క Isuzu Company వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీసిటీ ఉందని SEZs బ్రహ్మాండంగా ఉంటున్నాయని ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పారిశ్రామికవేత్తలకు తెలిసే పరిస్థితి కలిగింది. మొన్న కొరియా దేశానికి వెళ్లిన తరువాత అమరనాథ్ రెడ్డి గారు వచ్చి ఎంతమంది పారిశ్రామిక వేత్తలు మన శ్రీ సిటీ గురించి, మనదగ్గరున్న ఇతరత్ర సెజ్‌ల గురించి తెలుసుకుని మన చంద్రబాబు నాయుడు గారిని పొగుడుతున్నారంటే ఎంతగొప్ప విషయం అధ్యక్షా.. ఒక రాష్ట్రం .. ఒక దేశంలో ఉండే ఒక రాష్ట్రం..

(బెల్)

30 రాష్ట్రాల్లో ఒకరాష్ట్రంగా ఉన్న మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. మనం గర్వించాల్సిన విషయం. దీనిలోనే భాగంగా ఎన్నికల సమయంలో మనం ఒకటి చెప్పాం. బాబు గారు వస్తే జాబు వస్తుంది. జాబు రావాలంటే.. బాబు రావాలి దానిని వక్రీకరించి హేళనగా మాట్లాడటం గొప్ప విషయం కాదు. ఒక

Agriculture Based State లో వ్యాపారాలు తీసుకురావాలన్నా Service Sectors తీసుకురావాలన్నా అది ఎంత కష్టమైన పనో మీరు అర్థం చేసుకోవాలి అధ్యక్షా.. రూ.16.00వేల కోట్లు లోటు బడ్జెట్ ఏది స్థాపించాలన్నా, ఏపని చేయాలన్నా డబ్బుతో కూడిన పని ఎందుకువచ్చి పెడతారు అధ్యక్షా.. కేవలం చంద్రబాబు నాయుడు గారినే చూసి ఆయన నిర్మించబోయే రాజధానిని ఆయన నిర్మించబోయే రాష్ట్రం అద్భుతంగా ఉంటుందని నమ్మకంతో మాత్రమే వచ్చి పెట్టుబడులు పెడుతున్నారు. దానిలో మొన్న వచ్చిన Cadbury Mondelez Cadbury Companies (Cadbury India Limited is now Mondelez India Foods Limited) యే ఒక ఉదాహరణ అధ్యక్షా. Mondelez వెనుకాల ఎంతమంది పడినా పాలు వాళ్లకు అవసరం మంచి పాలు దొరకాలన్నా, అక్కడ నుండి distrubution neet గా జరగాలన్నా వాళ్లు ఆంధ్రప్రదేశ్‌లో అయితేనే కుదురుతుంది, చంద్రబాబు నాయుడు గారు అయితేనే ఒక పద్ధతిగా జరుగుతుందని వచ్చి నాతోటి వాళ్ల హెడ్స్ మాట్లాడిన సందర్భాన్ని కూడా మీ అందరికీ తెలియజేస్తున్నాను. వీటన్నింటితోపాటు Industrial Corridor గురించి కూడా మనం ఒక్కసారి ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది. ఇందాక బాబు వస్తే జాబు వస్తుందనే విషయాన్ని ఒక్కసారి చెబుతూ వచ్చిన తరువాత 24,524 ప్రాజెక్టులు కాను Investment Rs.1,37,336 Crors అధ్యక్షా.. దీనిలో వచ్చిన direct employment 5,35,853 ఉద్యోగాలు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చాయి. ఇంకొకటి మన manufacturing hubs కు 13 percent Increase Last year అధ్యక్షా.. మొత్తం భారతదేశానిది 10 శాతం . We are Increasing More than Country of India అధ్యక్షా. Double Digit Growth సాధించడం ఒక ఎత్తు అయితే భారతదేశం తోటే పోటీపడి వాళ్ల కన్నా మూడు శాతం ఎక్కువ సాధించడం అనేది అత్యంత గమనార్హం అధ్యక్షా.. మీరందరూ దానిని అభినందించాలి, మనందరం కూడా అభినందించాల్సిన అవసరం కూడా ఉంది. ఇందులో Industrial Corridor విషయానికి వస్తే Visakhapatnam –Chennai Industrial Corridor.

2.00 PM

ఇండస్ట్రియల్ కారిడార్ విషయానికొస్తే, విశాఖపట్నం – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, it is a part of coast economic corridor Kolkata to Cuticon. Only section in this corridor is in advanced stage.

MR.SPEAKER: Please conclude..

శ్రీ తలారి ఆదిత్యఃఅది only Andhra Pradesh State లో ఉన్న ప్రాంతమే. అంటే మనం పనులు చేసే విధానానికి ఎంత పరిగెత్తుతున్నామనేదానికి ఇది ఒక చిన్న విషయం. ఇది లాస్ట్ పాయింట్. ఇండస్ట్రియల్ కారిడార్స్ ఎందుకు? What is the target? ఏదైనా గానీ మనం ఒక టార్గెట్ పెట్టుకోవాలి కదా! మనం సాధించబోయేది ఏంటి అని అంటే ప్రజలకు తెలియాల్సింది ఏంటంటే GDP 2 lakh crores in 2015 నుంచి 6 times increase కావడానికి ఒక టార్గెట్ పెట్టుకున్నాము. The target is to increase the GDP to 11.6 lakh crores by 2035. Manufacturing Output 1.1 lack crores 2015 కి ఉంటే దానిని ఏడింతలు చేసి 7.8 lakh crores by 2035 సాధించాలని.

అదేవిధంగా 2015లో ఉంటే ఎంప్లాయిమెంట్ 29 లక్షలు ఉంటే, దానిని 2045 కి 1.1 క్రోర్స్ టైమ్స్ పెంచి 1.4 క్రోర్స్ పెంచాలనేది మన కల. ఏదైనా గానీ ఒక టార్గెట్ లేకుండా, ఒక విజన్ లేకుండా పని చేస్తే మనం ఎంత కష్టపడినా అది బూడిదలో పోసిన పన్నీరే. ఒక డైరక్షన్ ఉండే ప్రభుత్వంగా, investments ను అట్రాక్ట్ చేస్తున్న ప్రభుత్వంగా కియా మోటార్స్ ఒక ఉదాహరణ. ఎంతమంది వెంటబడినా, అసలు ఎన్ని కంపెనీలు అంటే నేను చెప్పలేను. ఇప్పుడు లిస్ట్ చదవాలంటే కూడా మీరు బెల్ కొడుతున్నారు కాబట్టి నాకు టైం కుదరట్లేదు. There is actually a huge list of investments and industries that have come which would of gone to other States and other Countires. కొన్ని ఇండోనేషియాకు వెళ్లవలసిన కంపెనీలు మనకు వచ్చాయి. కొన్ని థాయిలాండ్‌కు వెళ్లవలసిన కంపెనీలు మనకు వచ్చాయి. అది కేవలం ఒక మంచి లీడర్‌షిప్ వల్ల మాత్రమే సాధ్యం. ఇటువంటి ఒక మంచి తరుణంలో కొత్త రాజధానిని మనం తయారుచేసుకుంటున్నాము.

(బెల్)

ఇండస్ట్రీస్‌ను తీసుకొస్తున్నాము. మనం ఎన్నికల్లో ప్రమాణం చేసిన ఎంప్లాయిమెంట్‌ను కూడా తీసుకొస్తున్నందుకు మన మాన్యశ్రీ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన వారందరికీ నమస్కారాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ఃరాధాకృష్ణగారు. Five minutes please.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ (తణుకు)ఃధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధికల్పన, యువతకు సంబంధించిన విధానంపైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, ముఖ్యంగా ఈరోజు రాష్ట్ర విభజన జరగక ముందు

ప్రపంచమంతటా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంటే హైదరాబాదు అనేది మొత్తం అందరికీ కూడా తెలుసు. రాష్ట్ర విభజన జరిగిన పరిస్థితుల్లో కనీసం రాజధాని కూడా లేకుండా ఈ రాష్ట్రానికి ఎటువంటి గుర్తింపూ లేని పరిస్థితిలో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు రావడం, మరలా ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజున చేసిన అవినీతి వల్ల అన్ని రంగాలు కూడా నిర్వీర్యమైపోయిన పరిస్థితుల్లో మరలా ఒక్కొక్క రంగాన్ని గాడిలో పెట్టేవిధంగా ముఖ్యమంత్రిగారు ఒక బస్సు నుంచి ఈరోజు పరిపాలన ప్రారంభించి అన్ని రంగాలలోనూ కూడా సమీక్షలు నిర్వహించి ఆరోజు శ్వేత పత్రాలు కూడా విడుదల చేసి ఏ రంగం ఏవిధంగా బ్రష్టుపట్టిపోయిందనేది కూడా చూశాము. అప్పుడున్న పరిస్థితిలో ముఖ్యంగా పరిశ్రమలకు సంబంధించి రోజుకు 18 గంటలు కరెంటు కోతలు ఉన్న పరిస్థితుల్లో ఎంతోమంది యువత ఉపాధి కోల్పోయిన పరిస్థితిని కుడా మనందరం చూశాము. కొన్ని లక్షల్లో చాలా పరిశ్రమలు మూతపడి, చాలామంది వ్యాపారస్తులందరూ కూడా ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిస్థితిని చూశాము. ఈరోజు అటువంటి పరిస్థితి నుంచి ఒక రోడ్డు మ్యాప్‌ను ఏర్పరచుకుని మరలా రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చేవిధంగా ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు తీసుకుని, ఈ కొత్త రాష్ట్రంలో ఒక నమ్మకాన్ని ఏర్పరచి పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలను ఇక్కడికి తీసుకొచ్చే విధంగా ముఖ్యమంత్రిగారు తీవ్రమైన కృషి చేసి, ఈరోజు సింగపూర్ నుంచి అమెరికా వరకు అనేక దేశాలు అనేక పర్యాయాలు పర్యటించి పెట్టుబడుదారులను ఇక్కడికి ఆహ్వానించడం జరిగింది. దాదాపు 26 దేశాలకు చెందిన పెట్టుబడిదారులు గౌరవ ముఖ్యమంత్రిగారి పిలుపు మేరకు రాష్ట్రంలో పెబ్బుబడులు పెట్టడానికి ముందుకు రావడం జరిగింది. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, ఐటిలోగాని, పరిశ్రమల్లో గాని పెద్ద ఎత్తున ఆరోజు రావడం జరిగింది. మరలా అటువంటి పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి పేరు ఈరోజు ఒక బ్రాండ్‌గా ఉండటం వలన ఆయన మీద నమ్మకంతో మరలా 26 దేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఈ రాష్ట్రంలో పెబ్బుబడులు పెట్టడానికి ముందుకు రావడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో ఉపాధికల్పన ముఖ్యంగా జరగాలని ముఖ్యమంత్రిగారు కూడా చూస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న యువతీయువకులకు అందరికీ కూడా హైదరాబాదులో గతంలో ఏవిధంగా ఐటి గాని, ఇతర రంగాల్లో గాని ఉద్యోగాలు వచ్చాయో, అదేవిధంగా ఈరోజున మన యువతకు మళ్లీ ఆవిధంగా ఉద్యోగాలు రావాలనే విధంగా భారీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈరోజు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈరోజు World Bank norms ప్రకారం 2015 లో "ease of doing business" లో రెండవ స్థానంలో ఉన్న మనం 2016లో "ease of doing business" లో 1వ స్థానానికి వెళ్లడం దాని వెనుక ఉన్న ముఖ్యమంత్రిగారి కృషి. ఈరోజు ప్రపంచ బ్యాంకు కూడా

గుర్తించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ అనుకూలమైన ప్రాంతంగా గుర్తించబడింది అంటే దానికి కారణం మన రాష్ట్ర ముఖ్యమంత్రి, శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి యొక్క సమర్థవంతమైన నాయకత్వం, అనుభవం అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు ముఖ్యంగా పెట్టుబడులు రావడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి, విదేశాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాలంటే వారికి సింగిల్ విండో క్లియరెన్స్ ఉండాల్సిన అవసరం ఉంది. అటువంటి సింగిల్ విండో క్లియరెన్స్‌ని ఇక్కడ పెట్టి ఈరోజు డిజిటలైజేషన్‌లో ముందు ఉండడం వలన గాని, అలాగే e-governance ద్వారా మనమందరం కూడా ఏదైతే ఈరోజు IT ని ఎక్కువగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రమోట్ చేయడం వల్ల గాని, అలాగే ఈరోజు భూ కేటాయింపులు గాని, అదేవిధంగా చదువుకున్న యువత, స్కిల్డ్ ట్రైనింగ్ ఉన్న యువత ఎక్కువగా ఉన్న రాష్ట్రం అవ్వటం గాని, వీటన్నిటినీ కూడా ప్రపంచంలో ఉన్న పారిశ్రామికవేత్తలకు, అన్ని దేశాల్లో కూడా ప్రెజెంటు చేసి చంద్రబాబునాయుడు అనే ఒక బ్రాండు వలన ఈ పెట్టుబడులన్నీ ఆకర్షించడానికి ఈరోజు ఈవిధంగా ప్రవాహం వచ్చిందనేది మనందరం కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అదేవిధంగా ఇండస్ట్రియల్ పాలసి. గతంలో ఉన్న ఇండస్ట్రియల్ పాలసీకి భిన్నంగా ఈరోజు 2016 – 2022 వరకూ కూడ ఇండస్ట్రియల్ పాలసీని కూడా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సెక్టార్ వైజ్ ఇండస్ట్రియల్ పాలసీని ప్రకటించిన రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2022నాటికి పారిశ్రామిక పెట్టుబడిలో ఈ రాష్ట్రం మొదటి స్థానంలో ఉండాలనేది ముఖ్యమంత్రిగారి లక్ష్యం. దానికి అనుగుణంగా ప్రతీ పాలసీని తీసుకుని ఈరోజు ఇండస్ట్రియల్ మినిస్ట్రీస్ గాని, ఇతర అధికారులు కూడా పెట్టుబడులు వచ్చేవిధంగా ఇతర దేశాల్లో, రాష్ట్రాల్లో కూడా రోడ్‌షోలు నిర్వహించి ప్రతీ ఒక్కరినీ కూడా ఇక్కడికి తీసుకొచ్చి వారికి స్పెసిఫిక్‌గా అన్ని అవకాశాలు వచ్చేవిధంగా, ఏవైతే సౌకర్యాలు కావాలో ఆ సౌకర్యాలు అన్నీ కూడా అందిస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఈరోజు ముఖ్యంగా పెట్టుబడులు సాధించుకోడానికి ఈ రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో కలిపి 5 సమ్మిట్‌లు జరిగితే, పరిశ్రమల ఆకర్షణకు సంబంధించి ఏవైతే సమ్మిట్‌లు చేశారో దానిలో ఈరోజు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు నాలుగు సమ్మిట్‌లు చేయడం జరిగింది, గతంలో గాని ఇప్పుడు గాని. ఈరోజు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు రెండు సిఐఐ సమ్మిట్‌లు ఏవైతే నిర్వహించుకున్నామో, విశాఖపట్నంలో మొదట 2016లో నిర్వహించిన సిఐఐ సమ్మిట్‌లో మనకు వచ్చిన పెట్టుబడులను కూడా తీసుకుంటే ఆరోజు ఐదు లక్షల మూడు వేల కోట్ల పెట్టుబడులకు గాను 927 MoU లు చేసుకున్నాము. దానికి సంబంధించి 40 శాతం వరకూ

మరలా అటువంటి పెట్టుబడులకు ఏవైతే MoU లు చేసుకున్నామో అవన్నీ కూడా గ్రౌండ్ అయి వారు కార్యకలాపాలు కూడా మొదలుపెట్టడం జరిగింది. అందులో దాదాపు రెండు లక్షల అరవై వేల కోట్ల పెట్టుబడులు ఈరోజు రాష్ట్రంలో రియలేజేషన్ అయి దాదాపు 3,61,917 ఉద్యోగాల కల్పన కూడా జరిగింది.

(బెల్)

అదేవిధంగా 2017లో జరిగిన సిఐఐ సమ్మిట్‌లో 10 లక్షల పెట్టుబడులకు గాను 625 MoU లు చేసుకున్నాము. 22 లక్షల ఉద్యోగాల కల్పనగా ఈరోజు టార్గెట్‌గా పెట్టుకున్నాము. దాదాపు 50 దేశాల నుంచి వివిధ పారిశ్రామిక ప్రతినిధులు 2500 మంది ఆరోజు 2015లో నిర్వహించిన సిఐఐ సమ్మిట్‌కు రావడం జరిగింది. 8 మంది కేంద్రమంత్రులు, దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి కూడా ప్రతినిధులు హాజరై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇస్తున్న పాలసీలకు అనుగుణంగా ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి వారందరూ కూడ వివిధ రంగాల్లో ఈరోజు ముందుకు రావడం జరిగింది. ఎక్కడైతే సమ్మిట్‌లు జరిగాయో, పెట్టుబడులు పెట్టినప్పుడు MoU లు చేసుకునేదాంట్లో Country average 20 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 45 శాతం ఈరోజు పెట్టుబడుదారులందరూ కూడా పరిశ్రమలు ప్రారంభించడానికి ముందుకు రావడం జరిగింది.

2.10 PM

ఈ రోజు ఈవిధంగా అనేక సదస్సులు జరిగి, అవన్నీ విజయవంతంగా నిర్వహించుకోవడం, అలాగే హైదరాబాదును గతంలో ఐటీ రాజధానిగా ప్రపంచ పటంలో ముఖ్యమంత్రి గారు ఏవిధంగా పెట్టారో మరలా ఈరోజు మన ఐటీ శాఖామాత్యులు శ్రీ నారా లోకేష్ ఆధ్వార్యంలో ఐటీ రంగ పెట్టుబడులు కూడా రూ.25,000 కోట్లు వచ్చేవిధంగా టార్గెట్ చేశారు.

(బెల్)

అనేక ఐటీ పాలసీలను, నూతన పాలసీలను తీసుకొరావడం జరిగింది. ఐటీకి సంబంధించి అనేక ఉద్యోగాల కల్పన చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాగే ప్రభుత్వ రంగంలో కూడా ఉద్యోగాలు ఒకసారి చూస్తే, 'బాబు వస్తే జాబు వస్తుంది' అని ఏవిధంగా చెప్పామో, ఈరోజు బాబు వచ్చారు, జాబులు ఇంకా ఇవ్వబోతున్నారు.

ప్రయివేటు రంగంలో 3,61,000 ఉద్యోగాలు వచ్చాయి, అలాగే ప్రభుత్వ రంగంలో కూడా డీఎస్సీ ద్వారా 8,925 ఉపాధ్యాయ నియామకాలు చేయడం జరిగింది. దీనితోపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో కౌన్సిలర్ ఎవరైతే ఉన్నారో 2,400 ఉద్యోగాలు ప్రభుత్వం క్రియేట్ చేసింది. Anganwadi Link Workers ఉన్నారో 6,432 ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. అలాగే Skilled Development Centre NTR Trust ద్వారా దాదాపు 2,000 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఆర్థిక శాఖ ఆమోదం తెలిపిన ఉద్యోగాల సంఖ్య 20,244 ఉన్నాయి.

ఏపీపీఎస్సీ ద్వారా గానీ, పోలీస్ బోర్డ్ ద్వారా గానీ మరొక ఐదు వేల ఉద్యోగాలు కూడా ఈరోజు ప్రభుత్వ రంగంలో వచ్చాయి. ఈ రకంగా ప్రయివేటు, ప్రభుత్వ రంగాలలో వచ్చిన ఉద్యోగాలు గానీ దాదాపు 5,57,000 ఉద్యోగాలు ఈ ప్రభుత్వం ద్వారా రావడం జరిగింది.

పెట్టుబడులు గానీ, ఉపాధీ కల్పన గానీ చేసుకుంటూ వెళుతూ.. అదేవిధంగా రాష్ట్రంలోనున్న యువతకు ఒక మంచి మార్గాన్ని, దిశానిర్దేశం చేసేవిధంగా ఒక మంచి యూత్ పాలసీని కూడా ప్రభుత్వం తీసుకొరావడం జరిగింది. వివేకనంద స్వామి చెప్పిన మాటలు 'All power is within you; you can do anything and everything' అంటే యువతను సన్మార్గంలో నడిపితే తప్పనిసరిగా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించితీరుతారు. అలాగే ఆంధ్ర రాష్ట్రాన్ని 'Sunrise Andhra Pradesh 2029' ఏవిధంగా ముఖ్యమంత్రి గారు లక్ష్యంగా పెట్టుకున్నారో ఈ యువశక్తిని ఉపయోగించుకొని 2029 కి నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతూ..

MR.SPEAKER : Please conclude.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ : ఒక్క రెండు నిమిషాల్లో ముగిస్తాను అధ్యక్షా . యూత్ పాలసీని తీసుకుంటే ఆస్ట్రియాలో Best Youth Policy ఉంది. వారు 8 specific fields లో ఒక యూత్ పాలసీని తీసుకొచ్చి ప్రపంచంలో ఆస్ట్రియా ఎనిమిదవ ర్యాంకులో ఉండడం జరిగింది. దానికి అనుగుణంగా మనం పది రంగాలలో youth specific programs పెట్టేవిధంగా, దేశంలో, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఈరోజు ఒక యూత్ పాలసీని తీసుకొరావడం జరిగింది.

2019 సంవత్సరానికి గానూ కోటిమంది యువతను ప్రభావితం చేసేవిధంగా, వారందరికీ ట్రైనింగ్ ఇచ్చేవిధంగా యూత్ పాలసీ ద్వారా స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్‌ను కూడా ప్రభుత్వం తీసుకొచ్చేవిధంగా పాలసీని తీసుకొరావడం జరిగింది. ఇందులో ముఖ్యంగా Skilled Development Centre ద్వారా ట్రైనింగ్

ఇచ్చి, పరిశ్రమలు ఏవైతే వస్తున్నాయో ready for job వచ్చేవిధంగా వారందరినీ ప్రిపేర్ చేసేవిధంగా, వారికి రుణాలు, రాయితీలు అందించేవిధంగా entrepreneurship వారిలో పెంచి, వారందరూ కూడా పరిశ్రమలు స్థాపించి, యువ పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే విధంగా, అలాగే ప్రతి గ్రామంలోనూ యూత్ క్లబ్బులు ఏర్పాటుచేసి, యువశక్తిని సన్మార్గంలో నడిపించేవిధంగా, ఈరోజు చాలా చోట్ల చూస్తున్నాం, యూత్‌ను చెడు మార్గాల ద్వారా ప్రభావితం చేసేవిధంగా, తప్పుడు మార్గాలలో నడిపించే విధంగా కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి. దానికి విరుద్ధంగా గ్రామాల్లో యూత్ క్లబ్స్ పెట్టి, వారికి క్రీడా సామాగ్రి ఇవ్వడం, నైపుణ్యాలు పెంచేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

MR.SPEAKER : Please conclude.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ : అలాగే ఇవాళ స్కూల్స్‌లలో స్ట్రెస్‌ను తగ్గించేవిధంగా, విద్యార్థులందరూ స్ట్రెస్ లేకుండా చదువుకునేవిధంగా 'హ్యాపీ సండే' ప్రోగ్రాంను ప్రభుత్వం ముందుకు తీసుకొని వెళుతుంది. గతంలో విశ్వవిద్యాలయాల్లో, కాలేజీల్లో ర్యాగింగ్ ఎక్కువగా ఉండేది. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌ను ర్యాగింగ్‌రహిత ఆంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేవిధంగా ఒక యాక్ట్‌ను కూడా తీసుకొచ్చిన ఘనత ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది.

MR.SPEAKER : Chand Basha garu..

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ : అధ్యక్ష ఒక్క నిమిషం. ఈ రోజు నిరుద్యోగ భృతి కూడా.. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఏదైతే రూ.1,000, రూ.2,000 ఇస్తామని హామీ ఇచ్చారో, 2017-18 బడ్జెట్‌లో రూ.500 కోట్లు 'నిరుద్యోగ భృతి' కోసం కేటాయించారు. భవిష్యత్తులో యువతను మంచి మార్గంలో నడిపేవిధంగా, మంచి పౌరులుగా తీర్చిదిద్దేవిధంగా, ఈరోజు ఎవరైతే అన్‌ఎంప్లాయిమెంట్ యూత్ ఉన్నారో వారికి 'నిరుద్యోగ భృతి' ఇవ్వడానికి ప్రభుత్వం ఒక పాలసీని తీసుకొని దాని ప్రకారం ఇవ్వడానికి ఈరోజు ముందుకొస్తుంది.

ఈరోజు ప్రతిపక్ష పార్టీ 'నిరుద్యోగ భృతి' ఏమైందని విమర్శిస్తోంది. గతంలో రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో డీఎస్సీ నిర్వహించడానికి అవకాశం ఉన్నా డీఎస్సీని నిర్వహించలేదు, పరిశ్రమలు అన్నీ కూడా మూతపడ్డాయి. ఆవిధంగా యువత నిర్వీర్యం అయ్యింది. ఈరోజు ఆవిధంగా కాకుండా, చిన్న రాష్ట్రమైనప్పటికి కూడా, ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి కూడా, ఈ రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు

తీసుకొని వెళ్ళేవిధంగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ యువతను ఒక మంచి మార్గంలో నిల్పేవిధంగా, వారికి మంచి భవిష్యత్తు కల్పించేవిధంగా ముఖ్యమంత్రి గారు ముందుకు తీసుకొవెళుతున్నారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం కల్పించిన సభా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : చాంద్ బాషా గారూ..

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఇలాంటి ఒక మంచి సబ్జెక్ట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ప్రపంచం అంతా అమరావతివైపు చూస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రూ.1,650 కోట్లు లోటు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడిన తరువాత, లోటు బడ్జెట్‌లో ఉంటూ, ఎక్కడా కూడా ప్రభుత్వ కార్యాలయాలు లేని సమయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తన ఆఫీసును ఒక బస్సు నుంచి ప్రారంభం చేసి, ఈ మూడున్నర సంవత్సర కాలంలో ఈ రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారో, డబుల్ డిజిట్ గ్రోత్‌గా తీసుకొచ్చారో, దీనిపైన ప్రపంచ వ్యాప్తంగా అందరూ కూడా చూస్తున్నారు. ఎందుకంటే ఈరోజు పునాదుల నుంచి ఈ రాష్ట్రాన్ని నిర్మించే బాధ్యత తీసుకొని, ఇక్కడ పరిశ్రమలు రావడానికి, పెట్టుబడులు పెట్టడానికి, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర బాధ్యతను తన భుజస్కాంధాలపై వేసుకున్నారు.

అదేవిధంగా ఐటీకి సంబంధించి ఉద్యోగాల కోసం నిరంతరం శ్రమిస్తున్న మన మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు, ఆ బాధ్యతను కూడా తలకెత్తుకొని, రాష్ట్ర ప్రజల బాధ్యతలను కూడా స్వీకరిస్తూ ఎంతో బాధ్యతగా ఈరోజు పనిచేస్తున్నారు. ఈరోజు మనం ఒక్కటే ఆలోచించాలి, గతంలో ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వచ్చినపుడు పరిశ్రమలు వచ్చాయి, ఏవిధంగా అభివృద్ధి చేశారు, ఆయన పాలన తరువాత పదేళ్ల కాలంలో కాంగ్రెస్ పాలకులు పరిపాలించినపుడు ఏవిధంగా ఈ రాష్ట్రం నుండి పరిశ్రమలు వెళ్లిపోయాయి, ఏవిధంగా ఉండేవో రాష్ట్ర ప్రజలను తెలియచేయాల్సిన అవసరం ఉంది.

ఒక చిన్న విషయం, గతంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో 1996 నుండి 2004 వరకు ఎన్ని వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి, ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎంతమందికి ఉద్యోగావకాశాలు కల్పించారో మనం ఒకసారి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఆనాడు హైదరాబాదులో హైటెక్ సిటీని పెట్టారు, లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించి కోట్ల రూపాయలు మన పిల్లల ద్వారా ఆదాయం వస్తుందంటే ఆ ఘనత ఎవరిది, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది అధ్యక్షా.

ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మూడున్నర సంవత్సర కాలంలో ఈ రాష్ట్రవ్యాప్తంగా, దేశ విదేశాలు తిరుగుతూ, రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా ప్రతిపక్షం మోకాలడ్డితే కూడా చంద్రబాబు నాయుడు గారిపై ఉండే నమ్మకంతో దేశ, విదేశాల కంపెనీలను, పరిశ్రమలను ఈ రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టడానికి రప్పించడం ప్రధాన కారణం కేవలం చంద్రబాబు నాయుడు గారిపై నమ్మకంతో వచ్చాయి.

పెట్టుబడుల కోసం, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి చంద్రబాబు నాయుడు గారు దేశ, విదేశాలు తిరిగి తన కుటుంబ సభ్యులతో పండుగ చేసుకోలేని ఆయన అపరభగీరథుడు ఆయన.

2.20 PM

గత కాంగ్రెస్ పాలకుల్లో హైదరాబాదులో ఉండే కంపెనీలన్ని ఏవిధంగా వెనక్కి పోయాయి. ఆంధ్రరాష్ట్రానికి వచ్చే Volkswagen కంపెనీ ఆరోజు ఏవిధంగా వెనక్కి పోయిందో మనం ఒకసారి గుర్తు చేసుకోవాల్సినవసరం ఉంది. గతంలో కాంగ్రెస్ పాలకులందరూ పారిశ్రామికవాడలు, పారిశ్రామికవెత్తల్ని జైలుపాలు చేశారు, ఆవిధంగా వారు దొచుకొతినేవిధంగా చేశారు కాబట్టే, వచ్చే కంపెనీలన్ని కూడా వెనక్కి పోయే సందర్భాల్ని మనం చూశాం. కాబట్టి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌ని ఒక నాలెడ్జ్ హబ్‌గా, పెట్టుబడులను ఆకర్షించే విధంగా, ప్రతిఒక్క పరిశ్రమని ఏవిధంగా స్థాపించాలో తనకి ఉన్న సమర్థతని, అనుభవాన్ని దేశవి దేశాల కంపెనీలన్నింటితో మాట్లాడి మన రాష్ట్రానికి పెట్టుబడులు ఇచ్చేందుకు మనం ఎంతతొందరగా అనుమతులు ఇస్తున్నామంటే 21రోజుల్లో క్లియరెన్సు ఇస్తున్నాం, 24గంటలు విద్యుత్ ఇస్తున్నాం. గతంలో ఏవైతే ఫ్యాక్టరీలు ఉండేవో, ఆ విద్యుత్ కొరతతో దాదాపు 15రోజులపాటు లాకౌట్ చేసి ఇబ్బందులు పడేపరిస్థితుల్లో దాదాపు 15రోజులు పనిలేకుండా నిరుద్యోగులుగా బాధపడే సందర్భాల్ని చూశాం. కేవలం 60రోజుల్లోనే మిగులు విద్యుత్ ఉండే విధంగా చేసి, విద్యుత్‌ని ఎంత వాడుకున్నా సరే

ఈరాష్ట్రాన్ని సర్‌ప్లస్ విద్యుత్ రాష్ట్రంగా చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు గారిదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద నమ్మకంతో, విశ్వాసంతో, ఆయనకి ఉండే అనుభవంతో త్వరితగతిన ఈ పరిశ్ర మలు వస్తున్నాయి. ఇవన్ని చూసిన తరువాత పెద్ద పెద్ద మోటర్ల కంపెనీలన్ని వస్తున్నాయి. ఎన్ని రాష్ట్రాలు వెంటపడి, పోటీపడినా కూడా చంద్రబాబునాయుడు గారి మీద నమ్మకంతో ఆయన చేస్తున్న ప్రతీ ఒక్క పనికి ముఖ్యంగా వెనుకబడిన అనంతపురం జిల్లా, పెనుకొండకి కియా కంపెనీ ఫ్యాక్టరీ రావడం ఒక వరం, దాదాపు 15వేల మందికి ఉద్యోగవకాశాలు కల్పించడం కూడా జరుగుతోందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(బెల్)

మన రాష్ట్రంలో నీళ్ల కొరత లేదు, విద్యుత్ కొరత లేదు, 24గంటల్లో విద్యుత్ ఇస్తున్నాం, ఫ్యాక్ట రీలు పెట్టేందుకు 21రోజుల్లో అనుమతులు ఇస్తున్నాం కాబట్టి విదేశీ కంపెనీలన్ని ఈరోజు క్యూ కట్టిన సందర్భాలు మనం చూస్తున్నాం.

ఏదైతే సోలార్ పవర్ హబ్‌లు, విండ్ పవర్ హబ్‌లు రాయలసీమలోనే దాదాపు 2500మెగావాట్లు సోలార్, విండ్ ప్రాజెక్టులకి అనుమతులు ఇచ్చి, విదేశీ కంపెనీలన్నీ మన రాష్ట్రానికి వస్తు న్నాయి. ఏరాష్ట్రం కూడా విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి ధైర్యంగా ప్రకటించిన ప్రభుత్వం మన గౌరవముఖ్యమంత్రి శ్రీనారాచంద్రబాబునాయుడుగారని తెలియజేస్తున్నాను. కాబట్టి ఇలాంటి సర్‌ప్లస్ విద్యుత్ ఉండే రాష్ట్రానికి పెట్టుబడిదారి కంపెనీలన్నీ ముందుకు వచ్చి క్యూ కడుతున్నాయి. పెట్టుబడుల ఆకర్షణకి ప్రధానంగా దోహదపడేది మౌలిక సదుపాయాలు అభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధిలోనే ఉద్యోగం, ఉపాధి, సంపద పెరుగుతోంది, ప్రభుత్వ ఆదాయం కూడా పెరుగుతోంది, పెరిగిన ప్రభుత్వ ఆదాయంలో పేదరికాన్ని తొలగించడానికి వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి సాధ్యమవుతాయి. అందుకనే గతంలో మన ప్రియతమ నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయ్‌ని ఒప్పించి స్వర్ణ చతుర్భుజి జాతీయ రహదారులను నాలుగు లైన్ల రోడ్డుగా మార్చారు. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి కారణం అయ్యారు.

(బెల్)

అదేవిధంగా సైబరాబాదులో 13లక్షల ఉద్యోగాలను సృష్టించారు.

(బెల్)

ఉమ్మడి రాష్ట్రంలో 10వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజెక్టు నిర్మించి, 30లక్షల ఎకరాలకు నీళ్లు అందించారు. శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు అయితేనేమీ, జిల్లాకొక వైద్యకళాశాలని ఆరోజు ఇచ్చారు కాబట్టి, ఈరోజు ఆ నమ్మకంతోనే మన రాష్ట్రానికి దేశవిదేశాల నుంచి ఆ కంపెనీలు రావడం జరుగు తోంది. 70ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగినంత అభివృద్ధి ఈ మూడున్నర సంవత్సరాల చంద్రబాబునా యుడుగారి పాలనలో జరిగిందనేది వాస్తవం, దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. రాయలసీమ ప్రజల తర పున గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. యూత్ పాలసీ స్కీంని తీసుకువచ్చి నిరుద్యోగులకి ఏవిధంగా ఉద్యోగవకాశాలు కల్పించాలని వారి పట్ల ఏవిధంగా చెయ్యాలనో మన గౌరవమంత్రి శ్రీ నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో వారు విదేశాలు తిరిగి ఐటి కంపెనీల్లో ఉద్యోగవకాశాలు కల్పించాల్సిందిగా వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారూ.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం): అధ్యక్షా, ఈరోజు విభజన విధానం, నిరుద్యోగ భృతి అనే మంచి పాలసీని ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా... ఈరోజు దాని మీద చర్చించే అవ కాశం వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ కొత్త రాష్ట్రంలో ఉన్న యువత జీవి తాల్లో ఒక కొత్తధనాన్ని, ఒక భరోసాని, నమ్మకాన్ని ఏమి లేని ఈ ఆంధ్రప్రదేశ్ రాబోయే అమరావతి నగ రంలో గొప్పగా నిర్మితమయ్యే నగరంలో మా భవిష్యత్తు హైదరాబాదులో ఉండే ఉద్యోగాల కంటే నిండుగా, మిండుగా బాగుంటుందని ఈరోజు ఈరాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజానీకం, 20శాతంపైన యువత ఉన్నారో ఆ యువత భావించే విధంగా అమరావతి నగర నిర్మాణం రాబోవడం, ఈకొత్త రాష్ట్రంలో అమరావతి నగరంలో యువత జీవితాలకు సంబంధించి ఒక మహాకవి శ్రీశ్రీ అన్న వాక్యాలు ఈ సందర్భంగా చెప్పాలనుకుంటున్నాను.

" మరో ప్రపంచం మరోప్రపంచం పిలుస్తోంది,
పదండీ ముందుకు పదండీ తోసుకొని, పోదాం పోదాం పైపైకి"

అని చెప్పిన విధంగానే రాబోయే తరంలో, రాబోయేరోజుల్లో ఈ కొత్త రాష్ట్రంలో అమరావతి వేడుకగా యువత జీవితాల్లో మరో రంగుల ప్రపంచం రాబోతున్నందుకు కారణం మన ప్రియతమ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వం అని కూడా ఈసందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. 2017-18వ సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌లో 500కోట్ల రూపాయల్ని

యువత కోసం కేటాయించారు. ఇప్పుడు నిరుద్యోగ భృతి పెట్టడానికి కొన్ని విషయాల్ని పొందుపరచడం జరిగింది. ఈరాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ఈ ప్రభుత్వం గొప్ప గొప్ప నిర్ణయాలు తీసుకొని, గొప్ప గొప్ప పథకాలను అమలు చేస్తోంది. రైతాంగానికి రుణమాఫీ చేశారు. మహిళలకు రుణ మాఫీ జరిగింది, డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు మరింత బలోపేతం అవుతోంది. యువతకి నిరు ద్యోగ భృతి రాబోతుంది. ఒక్క నిరుద్యోగభృతే కాకుండా యువతకి సంబంధించి నైపుణ్యాలు అభివృద్ధి చేయడం. అందుకనే స్కిల్ డెవలప్‌మెంట్ అనే విధానాన్ని తీసుకొని, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న అనేక డిగ్రీ కాలేజీల్లో, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఉన్న యువతని అన్ని విధాలా ప్రోత్సహి స్తున్నాం. అలాగే ఈ మూడున్నర సంవత్సరాల్లో ఈ జాబ్ మేళాలను నిర్వహించి తద్వారా లక్షలాది మందికి నిరుద్యోగాలు కల్పించడం జరుగుతోంది. అలాగే యువత పెడమార్గంలో పోకుండా మంచి మార్గంలో వెళ్లేందుకు, ప్రతి యువకుడికి ఈరాష్ట్రంలో ఉద్యోగ భరోసా కల్పించే విధంగా పనిచేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఈ తెలుగుదేశ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః గౌరవ సభ్యులందరికీ ఈసభలో మాట్లాడేందుకు మంచి అవకాశం వచ్చింది. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి, యూత్‌కి సంబంధించి సూచనలు ఇవ్వండీ, ఎంతసేపటికి... అవసరమైతే సలహాలు ఇవ్వండీ, సూచనలు చేయండి.

శ్రీ అయితాబత్తుల ఆనందరావు ః అధ్యక్షా, అలాగే సర్.. తప్పనిసరిగా ఇస్తాం సర్.. క్రీడా ప్రోత్సా హకాలకు సంబంధించి ఈరోజు హైస్కూల్ స్థాయిలో, కాలేజీ స్థాయిలో గానీ క్రీడలకు సంబంధించి మరింత సౌకర్యాలు కల్పించాల్సినవసరం ఉంది. ఎందుకంటే, ఈరోజు కొన్ని హైస్కూళ్లకి ప్రహరీ గోడ లేకుండా ఉన్నాయి. హైస్కూల్స్‌లో క్రీడా గ్రౌండ్‌కి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. మొన్ననే ఈ ప్రభుత్వం ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగాలను భర్తీ చేశారు. కొన్ని రకాల క్రీడలకు సంబంధించి సామాగ్రి ఇచ్చేలా బిల్లులో పెట్టాలని కోరుకుంటున్నాను.

వెనుకబడిన వర్గాలు ఎస్సీ, ఎస్టీ బిసీలకు Entrepreneurship development కి సంబంధించి జిల్లా స్థాయిలో పరిశ్రమల స్థాయిలో ఉన్న అనేకమందికి పరిశ్రమలను స్థాపించుకునేందుకు లోన్లు ఇవ్వాలని, నేడు లక్షరూపాయల లోనుకి కూడా బ్యాంకు గ్యారంటీ అవసరం లేకుండా బ్యాంకులు గ్యారంటీని అడగడం.. అలాంటివాటికి ఇంకా వెసులుబాటు కల్పించాలని కోరుతున్నాను.

2.30 PM

ఎస్సీ, ఎస్టీ యువకులను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయాలని నేడు ప్రభుత్వం భావించడం జరుగుతోంది. దానికి సంబంధించి మరింత సరళీకృత విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెడితే బాగుంటుందని ఈ సందర్భంగా నేను సూచిస్తున్నాను. 18-34 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువకులకోసం ప్రవేశపెట్టిన పాలసీ ప్రకారం వారికి కొన్ని అసైన్‌మెంట్లు ఇచ్చి వాటిద్వారా యువత ప్రేరణ పొంది, ఉపాధిని పొందడం కోసం ముందుకు వెళ్లే విధంగా చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, గ్రామీణ ప్రాంతంలో తెలుగు మీడియంలో చదువుకున్న వారికి ఉపాధి కల్పించే విషయంలో ఒకపక్క డిగ్రీ చదువుతున్నప్పుడు మరొకపక్క ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి కోర్సుల్లో శిక్షణ ఇప్పించినట్లయితే వారు డిగ్రీ పూర్తయిన వెంటనే ఉద్యోగాలు పొందేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉన్న యువతకు ఎప్పుడు టీచర్ పోస్టులు, ప్రభుత్వ మరియు ప్రయివేటు ఉద్యోగాలు భర్తీచేసినా అత్యధికమైన ఉద్యోగాలు ఇచ్చేవిధంగా ఈ రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నందుకు తమరిద్వారా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాబోయే రోజుల్లో ప్రయివేటు రంగంలో కూడా అన్ని వర్గాలకు ఉపాధి కల్పించే విధంగా మరిన్ని చర్యలు తీసుకోవాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, రాష్ట్రంలో పెట్టుబడులు కావాలంటే పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఇతర దేశాలనుంచి గానీ, ఇతర రాష్ట్రాలనుంచి గానీ రావలసిన అవసరముంటే, కేవలం భూమిని, సబ్సిడీని వారికి మాత్రం ఇస్తామంటే సరిపోదు. ప్రధానంగా గౌరవ ముఖ్యమంత్రిగారి మీద ఒక నమ్మకంతో రాష్ట్రానికి ఇతరదేశాలనుంచి పారిశ్రామికవేత్తలు వచ్చి ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం జరుగుతుంది. కాబట్టి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు మరింత ప్రోత్సాహకాలిచ్చి మిగిలిన ఇతర దేశాల నుంచి కూడా మనకు పెట్టుబడులు వచ్చే విధంగా ప్రయత్నం చేయవలసిన బాధ్యత మంత్రిగారు శ్రీ అమర్‌నాథ్ రెడ్డిగారిపై ఉంది. ఎప్పుడైనా ఇతర దేశాలకు వెళ్లినపుడు వారితోపాటు కొంతమంది ఇతర శాసనసభ్యులను కూడా తీసుకువెళితే భవిష్యత్తులో వారు ఏదైనా ఉన్నత స్థితికి వచ్చినపుడు ఏవిధంగా పారిశ్రామికవేత్తలతో మాట్లాడాలో, సూచనలు చేయాలో తెలుస్తుంది. ఆ పారిశ్రామికవేత్తలు కూడా ఆ పర్టిక్యులర్ నియోజకవర్గాలకు వచ్చే అవకాశం ఉన్నప్పుడు తప్పనిసరిగా ఆ నియోజకవర్గ శాసనసభ్యులను కూడా విదేశాలకు తీసుకువెళితే పారిశ్రామికవేత్తలకు డెఫినెట్‌గా ఒక భరోసా అనేది

కూడా ఉంటుంది. కాబట్టి ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముందని తమరిద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, గత 3 సంవత్సరాల్లో చేసిన ప్రయత్నం ప్రకారం సుమారు 1808 ప్రాజెక్టుల కోసం ప్రతిపాదనలు రావడం జరిగింది. వీటి ద్వారా రూ. 15 లక్షల కోట్లు పెట్టుబడి పెడతామని వారు చెప్పడం జరిగింది. దీనివల్ల 33,49,871 మందికి గత 3 సంవత్సరాల్లో ఉపాధిని కల్పిస్తామని వారు చెప్పడం జరిగింది. ఇప్పటివరకూ గత 3 సంవత్సరాల్లో ఎంతమందికి ఉపాధి కల్పించడం జరిగిందో మంత్రిగారు తెలియజేయాలని తమరిద్వారా నేను వారిని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈమధ్య కాలంలో ప్రతి పరిశ్రమ కూడా అనంతపురం, రాయలసీమ వైపు డైవర్ట్ చేస్తున్నారు తప్ప ఉత్తర కోస్తాంధ్రవైపు చూడడం లేదు. ఇది వాస్తవం. గత 3 సంవత్సరాల నుంచి ఏయే పరిశ్రమలు ఇటువైపు వచ్చాయని చూస్తే, ఈ ప్రాంతానికి వచ్చిన పరిశ్రమలు చాలా తక్కువగా ఉన్నాయి. అక్కడ అభివృద్ధిచేస్తామని ఆ ప్రాంతానికి పరిశ్రమలను బలవంతంగా తీసుకుని వెళ్లిపోతున్నారు. ఎవరైనా పరిశ్రమలను స్థాపించాలని వచ్చినపుడు తప్పనిసరిగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లోని అనువైన ప్రదేశాల్లో పెట్టడానికి ప్రయత్నించాలి. పరిశ్రమలు వస్తుంటే అటువైపు, మంచి మంచి విద్యాసంస్థలు వస్తుంటే, అమరావతి చుట్టుప్రక్కలకు తీసుకుపోతున్నారు. దీనివల్ల మాకు చాలా ఇబ్బందిగా ఉంది. ఇది మంచిపద్ధతి కాదు. దయచేసి అన్ని ప్రాంతాల వారిని సమానంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది కాబట్టి అన్ని జిల్లాల్లో కొన్ని పరిశ్రమలు వచ్చే విధంగా చూడవలసిన అవసరముందని మంత్రిగారు శ్రీ అమర్‌నాథరెడ్డి గారికి తమరిద్వారా నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

అధ్యక్షా, నిరుద్యోగభృతి గురించి రూ. 500 కోట్లు ప్రభుత్వం కేటాయించడమనేది మంచి పరిణామం. కానీ, నిరుద్యోగభృతి ఇవ్వడం కోసం కనీస విద్యార్హత 10+2 అని పెట్టడం జరిగింది. ఇంటర్ విద్యను అభ్యసించిన తర్వాత లేదా ఐ.టి.ఐ. కోర్సును చదివిన తర్వాత నిరుద్యోగభృతి వస్తుంది. 10+2 చదివిన తర్వాత నిరుద్యోగభృతిని తీసుకుంటూ వారు మరింతగా చదువును కొనసాగించాలంటే వారికి నిరుద్యోగభృతి వర్తించదు. కాబట్టి ఇది చాలా జాగ్రత్తగా మనం డీల్ చేయవలసిన విషయం. నెలనెలా రూ. 1000 లు లేదా రూ. 2000 లు నిరుద్యోగభృతిని ఇచ్చినట్లయితే దానిని తీసుకోవడం కోసం కొంతమంది ఫర్‌దర్‌గా చదువును ఆపివేసే అవకాశముంది. నిరుద్యోగభృతి కంటే ముందుగా మంచి విద్యాసంస్థల్లో వారు బాగా చదువుకునే విధంగా మంత్రిగారు తగిన చర్యలు

తీసుకోవాలి. ఎవరైనా నిరుద్యోగభృతి కోసం ఇంటర్ విద్యను అభ్యసించినవారు దరఖాస్తు చేసుకుంటే, వారిని కౌన్సిలింగ్ చేసి, డిగ్రీలో జాయిన్ చేయించవలసిన అవసరముంది. అలా కాకపోయినట్లయితే ఈ రాష్ట్రంలో కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడడానికి అవకాశముంటుంది.

అధ్యక్షా, కార్పోరేట్ కళాశాలల్లో డబ్బులేని వాడికి చదువుకునే అవకాశం లేదు. సామాన్య ప్రజలకు కార్పోరేట్ కళాశాలల్లో చదువుకోలేని పరిస్థితి ఎందుకు వచ్చిందంటే, కార్పోరేట్ కళాశాలల్లో ఫీజులు చాలా అధికంగా వసూలుచేయడం జరుగుతోంది. గౌరవ మంత్రిగారు తప్పనిసరిగా కార్పోరేట్ కళాశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. కార్పోరేట్ డిగ్రీ కళాశాలలు మరియు ఇంటర్ కళాశాలల ఫీజులను ప్రభుత్వం ఫిక్స్ చేసినట్లయితే నిరుద్యోగుల సంఖ్య ఈ రాష్ట్రంలో తగ్గడానికి అవకాశముంటుంది. నిరుద్యోగులు తగ్గితే తప్పనిసరిగా అది రాష్ట్రాభివృద్ధికి శుభపరిణామంగా మనం చెప్పుకోవచ్చని దానికోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరిద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, నేడు దేశానికి యువత ఒక ప్రధాన సంపదగా, ఒక బలమైన ఆయుధంగా అభివర్ణించవచ్చు. రాష్ట్రవిభజన వల్ల మనం ఈరోజు ఎన్నో కష్టాల్లో ఉన్నాము. రాజధాని నగరం లేకుండా, దాదాపు రూ. 16 వేలకోట్ల అప్పులతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారి కృషి ఫలించింది. యువతను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా వారికి ప్రభుత్వ ఖర్చులతో శిక్షణ మరియు భోజన సదుపాయాన్ని కల్పించి, ప్రభుత్వ మరియు ప్రయివేటు రంగ సంస్థల్లో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు చేసిన కృషి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరు. గత 3 సంవత్సరాల్లో 12 దేశాలను సందర్శించి అనేక ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులతో మాట్లాడి వారిని మన రాష్ట్రానికి గౌరవ ముఖ్యమంతిగారు ఆహ్వానించారు. నేడు నాయకుడే ఒక సేవకుడిగా, కూలీ నెం.1 గా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారు పనిచేస్తున్నారు.

2.40 PM

అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రిగారు గత 3 సంవత్సరాల నుండి 12 దేశాలు తిరిగి అనేక కంపెనీలతో చర్చలు జరిపి మీరు మా రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు పెట్టుకోండి, మీకు కావలసిన సహాయసహకారాలు మేము అందజేస్తామని ప్రోత్సహిస్తే ఆ కృషి ఫలించింది. అనేక కంపెనీలు ఈరోజు మన రాష్ట్రానికి క్యూ కట్టాయి. గత మూడు సంవత్సరాలలో మూడు లక్షల కోట్ల రూపాయలు

పెట్టుబడులు వచ్చాయి. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలలో ఐదు లక్షల ఉద్యోగావకాశాలు రావడం చాలా గర్వకారణం. ఈ విధంగా కృషి చేసిన మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ఈసభ ద్వారా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. అనంతపురంలో కియా మోటార్స్, తిరుపతిలో సెల్‌కాన్ కంపెనీ, విశాఖపట్నంలో ఏషియన్ పెయింట్స్, నెల్లూరులో గమీసా కంపెనీ ఇలా ఎన్నో కంపెనీలను స్థాపిస్తున్నారు. మూడు సంవత్సరాలలో మూడు లక్షల కోట్ల రూపాయలతో ప్రైవేట్ రంగ సంస్థలు గ్రౌండింగ్ అయిన చరిత్ర ఏ రాష్ట్రంలోనూ లేదు. గత 50సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ఎప్పుడైనా లక్ష ఉద్యోగాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందా? యువత మీద ఎప్పుడైనా దృష్టి సారించారా? గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతను పట్టించుకున్న పాపాన పోలేదు. ఈరోజు ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోలిస్తే ఇంత పెద్ద ఎత్తున ఎక్కడా అభివృద్ధి జరగడంలేదు. పరిశ్రమలు గానీ, లక్షలాది ఉద్యోగాలు గానీ రాలేదు. ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ఉన్న పేరు ప్రతిష్ఠలు మన రాష్ట్రానికి పెట్టుబడులుగా నిలిచాయి. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి పేరు ప్రతిష్ఠల వలన మన రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చినందుకు సంతోషిస్తున్నాము. తెలుగుదేశం ప్రభుత్వం మీద విశ్వాసం, నమ్మకంతో ఈరోజు వందలాది కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం వలన, లక్షలాది ఉద్యోగాలు వస్తునందుకు యువత గర్వపడుతుంది. దానికి రాష్ట్ర యువత తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈరోజు Ease of Doing Business 2016 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో నెంబర్ మొదటి స్థానంలో నిలబడింది. దానికి కారణం మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి కృషి. దేశ విదేశాలలో ఉన్న అనేక కంపెనీలకు ఇది ఆకర్షణీయంగా ఉంది. ఎవరైనా పరిశ్రమలు స్థాపిస్తామని దరఖాస్తు పెడితే అతి తక్కువ సమయంలో వారికి అన్ని క్లియరెన్స్‌లు ఇచ్చి వారికి కావాల్సిన సదుపాయాలు, ప్రక్క రాష్ట్రాలతో పోల్చుకుంటే తక్కువ రేటుకు 24 గంటలూ క్వాలిటీ విద్యుత్తును అందించి అనేక సౌకర్యాలు తెలుగుదేశం ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీలకు కల్పించడం వలన ఈరోజు అనేక పరిశ్రమలు వస్తున్నాయి. దాని వలన మన ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి అవకాశాలు రోజురోజుకి గణనీయంగా పెరుగుతున్నాయి. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పారిశ్రామిక అభివృద్ధి, ఉద్యోగావకాశాలు మన రాష్ట్రంలో లభిస్తున్నందుకు గర్వపడుతున్నాము. అలాగే బిల్‌గేట్స్ ఈమధ్య కాలంలో విశాఖపట్నం వచ్చి వ్యవసాయ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి చేయి కలిపారంటే దానికి మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చొరవ అని ఈ సందర్భంగా అందరికీ తెలియజేస్తున్నాను. గతంలో కాంగ్రెస్ పరిపాలనలో ఏమి జరిగింది? Volkswagen Company, Ashok Leyland Company వారు పరిశ్రమలు స్థాపిస్తామని

మన రాష్ట్రానికి వస్తే గతంతో కాంగ్రెస్ ప్రభుత్వం, ఆనాడు ఉన్న ముఖ్యమంత్రులు మరియు బొత్స సత్యనారాయణ లాంటి వారు వారిని ముడుపులు చెల్లించమన్నారు. కోట్లలో లంచాలు అడిగితే భయపడి వారు పారిపోయారు. ఆ కంపెనీలు మన రాష్ట్రానికి రావాల్సింది పోయి వారు ఇతర రాష్ట్రాలలో ఏర్పాటు చేశారంటే దానికి కారణం గత ప్రభుత్వ వైఫల్యం. అవినీతి, ముడుపుల కోసం పాకులాడిన కాంగ్రెస్ నాయకులే దానికి కారణం. గతంలో వారు యువకుల గురించి వారి ఉద్యోగావకాశాల గురించి, ఒక్కరోజు కూడా ఆలోచించక పోవడం చాలా బాధాకరం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ఆర్ పరిపాలనలో Quid Pro Quo ద్వారా అనేకమంది పారిశ్రామికవేత్తలకు బెనిఫిట్‌ను పై చేత్తో ఇచ్చి క్రింద చేత్తో ముడుపులు తీసుకున్నారు. ఈ విధానం వలన పారిశ్రామికవేత్తలు జైలు పాలయ్యారు. దానిని చూసి కాంగ్రెస్ పరిపాలనలో వచ్చే పరిశ్రమలు కూడా వెనక్కి వెళ్లిపోయినాయి. అభివృద్ధి కుంటుపడింది. యువత ఉపాధి అవకాశాలు కోల్పోవడం చాలా దురదృష్టకరం. గతంలో విద్యుత్తు ఛార్జీలు విపరీతంగా పెంచారు. ఇంధన ఛార్జీ సర్దుబాటు పేరుతో ప్రజలు, పరిశ్రమల మీద అదనపు ఛార్జీలు వసూలు చేశారు. రూ.28వేల కోట్ల రూపాయలు విద్యుత్తు చార్జీలు పెంచారు. అందువలన ఇక్కడ పారిశ్రామిక అభివృద్ధి జరగకుండా ఆనాటి వైయస్ఆర్ కాలంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. పరిశ్రమలకు కూడా విపరీతంగా విద్యుత్తు ఛార్జీలు పెంచడం వలన చాలా ఇబ్బందులు పడ్డారు. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో వైయస్ఆర్ కాలంలో మరియు తరువాత వచ్చిన వారి పరిపాలనలో పవర్ హాలిడేస్ ఇచ్చారు, కరెంటు కోతలు విధించారు. నాణ్యమైన కరెంటు ఇవ్వలేకపోయారు. దీని వలన చాలా పరిశ్రమలు మూతపడి 11లక్షల మంది ఉద్యోగావకాశాలు కోల్పోవడం జరిగింది. అది చాలా దురదృష్టకరం. అప్పుడు ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోవడం చాలా బాధాకరం. డీఎస్సీ పరీక్షను ప్రతిసంవత్సరం జరుపుతారు. కానీ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్సీ పరీక్షను ఆరు సార్లు నిర్వహించే బదులు కేవలం రెండు సార్లు మాత్రమే నిర్వహించింది. ఆవిధంగా కాంగ్రెస్ పరిపాలన దెబ్బతిన్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, ధన్యవాదములు. ఈరోజు Investment Industries Employment Youth Policy మీద చర్చ జరుగుతుంది. ప్రధానంగా వేల కోట్ల అధిపతులు, వ్యాపారులు ఎవరైనా రాష్ట్రం వచ్చి పెట్టుబడులు పెట్టాలంటే వారికి కావాల్సింది ఒక నమ్మకం. ఆ నమ్మకాన్ని ఇచ్చే అధినాయకుడు ఆ రాష్ట్రానికి ఉంటే ఆటోమేటిక్‌గా ఇన్‌ఫ్లో వస్తుంది. దీనికి ఉదాహరణ నలుగురు వ్యక్తులు అన్న మాటలు చెబుతాను. ఆ తరువాత మీరు కూర్చోమంటే కూర్చుంటాను. ఎందుకంటే అది ముగింపు అవుతుంది. మన రెండు రాష్ట్రాలకు ఉన్న గవర్నర్‌గారు

సిఐఐ సమ్మిట్ రోజున వచ్చి ఒక మాట అన్నారు. I don't know why this CM call this state is Sunrise city who does'nt know what is sunrise and sunset. Sunset అప్పుడు కూడా Sunrise లాగా పనిచేస్తూ ఉంటే ఈ ముఖ్యమంత్రిగారికి Sunrise City అనవలసిన అవసరం ఉందా అని చమత్కారంగా అన్నారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు అమెరికా ప్రెసిడెంట్ బిల్‌క్లింటన్‌గారు వచ్చినప్పుడు వారు చేసిన పనితీరుగానీ, రాష్ట్రంలో ఉన్న యువజన సాధికారత గానీ, హైదరాబాదులో వేసిన ఐటీ ప్లాట్‌ఫామ్‌ను గానీ ఇవన్నీ చూసి యూత్‌ను, హ్యూమన్ రీసోర్సెస్‌ను ఎలా వాడుకోవాలన్నది ఆ నాయకుడికి తెలుసు కాబట్టి Andhra Pradesh is having inexhaustible pool of talent and Hyderabad is having congenial environment where such environment can reach pinnacle of glory. అని ఆరోజు బిల్‌క్లింటన్‌గారు అన్నారు. బిల్‌క్లింటన్ గారు ఆరకంగా మాట్లాడడం మాకందరికీ ఆనందంగా అనిపించింది. సిఐఐ సమ్మిట్ జరిగేటప్పుడు ఒక వ్యాపారవేత్త అతనికి కూడా అవకాశం వస్తే వేలకోట్ల అధిపతి అవుతారు. దీవార్ అనేది ఒక హిందీ మూవీ ఉంది. దానిని కూలీ నెం.1 చిత్రంగా తెలుగులో కూడా తీశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు ఆ చిత్రంలో నటించారు. దీవార్‌లో అమితాబచ్చన్ హీరోగా ఆయనకు తమ్ముడు పాత్రలో శశికపూర్ నటించారు. ఆ సినిమాలో అమితాబచ్చన్ దొంగగా నటించారు. దొంగగా కార్లు, బంగ్లా, డబ్బులు అన్నీ సంపాదిస్తారు. ఆవిధంగా ఆయన సంపాదించిన తరువాత తమ్ముడిని తనతో వచ్చి కలసిపొమ్మని అడుగుతారు. అమ్మ దగ్గర నువ్వు ఉండిపోయావు. నాతో కలసిపో అని బ్రతిమాలి, తేరా పాస్ క్యా హై? మేరా పాస్ బంగ్లా హై? గాడీ హై? తేరా పాస్ క్యా హై అంటే తమ్ముడుగా నటించిన శశికపూర్ మేరా పాస్ మా హై అని అంటారు. అలా ఈ రాష్ట్రానికి నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ఉన్నారు కాబట్టి మేము పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నామని వేలకోట్ల అధిపతులు సిఐఐ సమ్మిట్‌లో చెప్పడం జరిగింది. మనకు ఇది చాలదా అనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ట్రంప్ కూడా ఒక మాట అన్నారు.

మ.2.50

నష్టాలు వచ్చే ప్రాంతాలలో బిజినెస్ పెట్టకపోవడమే మంచిదని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ పది సంవత్సరాలలో లక్ష కోట్ల కంటె ఎక్కువ పెట్టుబడులు పెట్టే ఇండస్ట్రీస్ వెళ్లిపోయాయి. ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే లాభాలు అటుంచి నష్టాలు రాకుండా ఉంటే చాలని దేవుడా

అనుకుంటూ వారు వెళ్లిపోవడం జరిగింది. కానీ ఇపుడు ఒక్కొక్కరు మన రాష్ట్రానికి రావడం మనం చూస్తున్నాం. మన రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే రోడ్లు, నౌకాశ్రయాలు, విమానాశ్ర యాలు, విద్యుచ్ఛక్తి, నీరు, భూమి కావాలి. కానీ పరిశ్రమలకు కావలసిన భూమి ఇస్తే సరిపోతుందా అని ఇందాక విష్ణుకుమార్ రాజు గారు చాలా వ్యంగ్యంగా అన్నారు. మనం భూమితోబాటు మానవవనరులు కూడా చాలా ఇస్తున్నాం. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో 5 సిఐఐ సమ్మిట్లు జరిగాయి. 2014 నుంచి 2016వరకు రెండు సిఐఐ సమ్మిట్లు జరిగాయి. బిజినెస్ పాలసీలను సరళీకరించడం, శాంతిభద్రతలను కాపాడడం చాలా ముఖ్యం. కాబట్టి శాంతిభద్రతలను కాపాడి ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని ఈ రాష్ట్రంలో ఉంచేందుకు ప్రభుత్వం పనిచేస్తుంటే ప్రతిపక్ష నాయకుడు రైళ్లను తగులబె ట్టడంతోబాటు ఎయిర్‌పోర్టులో బైఠాయించడం, మరుసటి రోజు విశాఖపట్నంలో సిఐఐ సమ్మిట్‌కు 50దేశాల నుంచి ప్రతినిధులు, అధినేతలు, ఎనిమిది మంది కేంద్ర మంత్రులు వస్తుంటే రాష్ట్రంలో శాంతిభ ద్రతలు బాగాలేవని మీరు ఆంధ్రప్రదేశ్‌కు రావద్దని చెప్పడానికి చేసిన కుటిల ప్రయత్నాలన్నీ కూడా చేశారు.

ముఖ్యంగా ఈరోజు ముఖ్యమంత్రిగారు చేసిన ప్రణాళికలను మేధావివర్గం కొంత విశ్లేషణ చేసింది. మనం రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెడితే మనకు 18శాతం నష్టాలు తగ్గు తాయని చెప్పింది. అంటే 18శాతం నష్టాలు తగ్గుతాయంటే లాభం కలిగినట్లే కదా! ఎలా తగ్గుతాయంటే దానికి ఉదాహరణ మనకు మంచి రోడ్లు వస్తున్నాయి. వాణిజ్యవర్గాలు చెప్పిన విషయం మనం వినాలి. లక్ష కోట్ల విలువైన రోడ్లు పనులు మన రాష్ట్రానికి చంద్రబాబు నాయుడుగారు రప్పించారు. శ్రీకాకుళం నుంచి విజయవాడ, విజయవాడ నుంచి నెల్లూరువరకు, తీరప్రాంత అభివృద్ధి కొరకు రూ.20వేల కోట్లు, బకింగ్‌హామ్ జలమార్గం పునరుద్ధరణకు రూ.2వేలకోట్లు, అమరావతి-అనంతపురం రహదారికి, రాయపూర్-విశాఖపట్నం రహదారికి రూ.5వేల కోట్లు, సాగర్‌మాల కింద రాష్ట్రంలోని పోర్టులను కలు పుతూ భాజపా ప్రభుత్వం లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పిందో దానిలో భాగంగా విశాఖపట్నం పోర్టు కూడా కలిపేందుకు రూ.6వేల కోట్లు, ఈ విధంగా రోడ్లు, పోర్టులు అభివృద్ధి చెందితే ఎకనామిక్ కారిడా ర్‌ద్వారా 18శాతం ఏ వ్యాపారంలోనైనా మిగులు వస్తుందని తెలియజేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులేని హైదరాబాదును మనం ఊహించలేం. భోగాపురం విమానాశ్రయం రాబోయే రోజులలో 63లక్షల మంది ప్రయాణీకులకు అందుబాటులోకి రాబోతున్నది. అందుకోసం రూ.2200కోట్లు, నెల్లూరు, కర్నూలు విమానాశ్రయాల అభివృద్ధికి రూ.88కోట్లుఖర్చుచేయడానికి అవకాశముంది.

ముఖ్యంగా నీటి విషయంలో చూస్తే పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి లాంటిది. ప్రతి సోమవారాన్ని పోలవరంగా మార్చుకొని ముఖ్యమంత్రిగారు అనేకరకాలుగా దానిని పూర్తి చేయడానికి పనిచేస్తున్నారు. నేనెపుడూ కూడా అంబేడ్కర్‌గారిని, చంద్రబాబు నాయుడుగారిని పోలుస్తూ చెబు తుంటాను. డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు దామోదర్ వ్యాలీ రివర్ ప్రాజెక్ట్‌ను నిర్ణీత సమయంలో

ముందుగా అంచనా వేసిన మొత్తానికే పూర్తిచేశారు. 2019కు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నాలలో ఉన్నారు.

MR.SPEAKER: Ganesh Kumar, Please be seated.

శ్రీ వాసుపల్లి గణేశ్‌కుమార్‌: అధ్యక్షా, ముఖ్యమైన పాయింట్లు ఉన్నాయి.

MR.SPEAKER: You are not going to important points. Please conclude.

శ్రీ వాసుపల్లి గణేశ్‌కుమార్‌: అధ్యక్షా, ముఖ్యంగా మానవవనరుల విషయంలో మంచి వయసు అంటే 29 సంవత్సరాలు. మన రాష్ట్రంలో 29 సంవత్సరాల వయసున్న యువత సుమారు 64శాతం ఉన్నారని మేధావివర్గం చెబుతోంది. అటువంటి మేధాశక్తి మన రాష్ట్రంలో నిండు కుండలా ఉందంటే, పైన మీగడలాగా చంద్రబాబు నాయుడుగారు ఉన్నందుకు కంపెనీలు చాలా వస్తుంటాయి. ముఖ్యంగా ఐటి పాలసీ తీసుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో మనం ప్రత్యేకమైన స్థానంలో ఉన్నాం. అపుడు దేశంనుంచి జరిగిన ఐటి ఎగుమతులలో 15శాతం మన రాష్ట్రంనుంచి జరిగింది. ఆ విధంగా మన రాష్ట్రం నాల్గవ స్థానంలో ఉంది. దేశ జీడీపీ 3.83 ఉంటే మన రాష్ట్రం నుంచి 0.57 ఉంది. కాబట్టి మరలా ఐటి సెక్టారు అలాంటి ఊపు అందించడానికి కసిగా ఐటి శాఖ మంత్రి లోకేశ్‌గారు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇప్పటికే 72,000 ఉద్యోగాలు రావడడం జరిగింది. అలా వస్తున్న ఉద్యోగాలలో ప్రతి మూడు ఉద్యోగాలకు ఒక ఉద్యోగం విశాఖపట్నంలో వస్తుంది. అందుకు మాకు చాలా ఆనందంగా ఉంది. మరో లక్ష ఉద్యోగాలు 2019కు కల్పిస్తామని చెప్పారు. అందుకు వారికి ధన్యవదాలు తెలియజేస్తున్నాను.

విద్యుత్ రంగం చూసుకుంటే మనకు మరో 20సంవత్సరాల వరకు పవర్ ఛార్జీలు పెంచమని చెప్పమని చెప్పిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడుగారు. ఇప్పుడు కూడా యూనిట్ రూ.4.00కంటె తక్కువకు అందించడానికి ప్రణాళికలు వేశారు. సౌర, పవన విద్యుత్ రావడంవలనే ఇది జరిగింది. ఎనర్జీ స్టోర్ టెక్నాలజీ బ్యాటరీల ద్వారా కూడా జరిగింది. ముఖ్యంగా రాబోయే పది సంవత్సరాలలో జెన్‌కో 11,670 మె.వా. ఉత్పత్తి చేయడానికి రూ.84వేల కోట్లు పెట్టుబడి పెడుతుంది.

యూత్ పాలసీని తయారుచేసేటప్పుడు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దానికి కూడా స్కిల్ డెల వలప్‌మెంట్ అని పేరుపెట్టి వారికి విద్య, వైద్యం, సామాజికం, రాజకీయం, రాజ్యాంగం, క్రీడలలో వారికి నైపుణ్యం పెంపొందించి సరైన స్కిల్డ్ పర్సన్స్‌గా తయారుచేయాలని ప్రణాళికలు తయారుచేస్తున్నారు. ముఖ్యంగా మనకు అవసరమైన స్కిల్డ్ యూత్ మనకు 22,98,000 మంది మనకు 2012-17లో అవ సరముంది కాబట్టి మనకు కేవలం 1,52,000 మంది మాత్రమే ఉన్నారని గమనించి, అన్‌స్కిల్డ్‌లో కూడా మనం పైననే ఉండాలని 2017-19నాటికి 13,65,000 మంది అవసరమైతే కేవలం మనదగ్గర 75,000 మది మాత్రమే ఉన్నారు కాబట్టి దానిని గమనించిన ముఖ్యమంత్రిగారు స్కిల్ డెవలప్‌మెంట్ కోటి మందికి 2019నాటికి అందించాలని ఒక బాధ్యతగా తీసుకొని దానిమీద కృషి చేస్తున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత సిఐఐ సమ్మిట్‌లు ఇప్పటికి రెండుసార్లు నిర్వహించాం. సిఐఐ

సమ్మిట్ అంటే పరిశ్రమలు, టెక్నాలజీ వస్తాయని అనుకుంటారు. నేను కూడా సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్నాను. వ్యవసాయాన్ని కూడా పరిశ్రమలద్వారా, టెక్నాలజీ ద్వారా మెరుగుపరచవచ్చు. కడప, కర్నూలు అనగానే మనం సినిమాలు చూస్తుంటాం కాబట్టి మనకు బాంబులు గుర్తుకొస్తాయి.

3.00 AM

అధ్యక్షా, కర్నూలు మట్టి వరి విత్తనాలు తయారు చేయడానికి చాలా మంచి నేల అని ఆరోజు అక్కడ రూ.500 కోట్లు పెట్టుబడి పెడతామని ఒక అమెరికా శాస్త్రవేత్త రావడం జరిగింది. ప్రపంచంలో ఏవైతే 200 రకాల విత్తనాలు ఉన్నాయో, ఆ 200 రకాలు కూడా భారతదేశం వాడేస్తుంది, దాని వలన ఏ విత్తనం వాడితే సరియైన దిగుబడి వస్తుందో అది తెలియకపోవడం వలన అని చెప్పడం జరిగిందట. అమెరికా లాంటి దేశాల్లో 14 రకాల మేలు రకాల విత్తనాలను వాడటం వలన మనకంటే వాళ్లకు 7 రెట్లు పంట దిగుబడి వస్తుందని ఆరోజు శాస్త్రవేత్తలు చెప్పారు. అటువంటి కర్నూలులో 300 ఎకరాలిస్తే మేము కూడా చక్కగా వ్యవసాయం అభివృద్ధి చెందించే మంచి విత్తనాలు భారతదేశానికి ఇస్తామని వారు చెప్పిన మాటను ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. అధ్యక్షా, పాలసీల గురించి చెప్పాలంటే చాలా సమయం కావాలి. అధ్యక్షా, మేము విశాఖపట్టణంలో ఉండి నేరుగా సిఐఐ సమ్మిట్‌లను చూశాం. ఒక సిఐఐ సమ్మిట్‌లోనే రూ.10,60,000 కోట్లు పెట్టుబడి పెట్టడం ఇవన్నీ చెప్పాలంటే చాలా సమయం పడుతుంది. టైము తక్కువ ఉంది కాబట్టి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు 20 సంవత్సరాలు, 25 సంవత్సరాల వరకు పవర్ టారిఫ్ పెరగదని చెప్పారని గౌరవ సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ గారు ప్రస్తావించడం జరిగింది. 20 సంవత్సరాలు, 25 సంవత్సరాల వరకూ పవర్ పెంచము అని చెప్పినట్లుగా నేనైతే సభలో వినలేదు. అది కరెక్టు చేసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ....

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్(మైకు లేకుండా) ః అధ్యక్షా, మేము సభలో చెప్పిన మాటలే చెప్పము. ఎందుకంటే మా నాయకుడి మీద మాకు నమ్మకం ఉంది.

MR.SPEAKER: Ok. Ganesh garu, Minister will answer. Please sit down.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్(మైకు లేకుండా) ః మా పార్టీ మాటకు కట్టుబడి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ ః గణేష్ గారూ, దయచేసి కూర్చోండి. Minister will answer.

శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డిః అధ్యక్షా....

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (మైకు లేకుండా) ః అధ్యక్షా, కరెంటు కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్ ఒక మాటన్నారు. "We will make Electricity so cheap that only the rich will burn candles" అన్నారు. క్యాండిల్ కొనాలంటే ధనవంతుడే కొనాలి అని ఆరోజు ఆయన అన్నారు. అదే మాటను ఈరోజు నిరూపించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు.

(ఈ సమయంలో శ్రీ పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. మినిస్టర్ విల్ ఆన్సర్....

శ్రీ ఎన్.అమరనాథ్ రెడ్డి (పలమనేరు)ః అధ్యక్షా, ఆర్థికాభివృద్ధికి పారిశ్రామికీకరణ అత్యంత కీలకమైన అంశం. ఎక్కడైతే పరిశ్రమల పరంగా ముందంజలో ఉంటామో, అక్కడ ఆర్థికంగా ముందంజలో ఉంటామనేది వాస్తవం. అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన రాష్ట్రంలో పరిశ్రమల పట్ల అంత ఆశాజనకంగా ఉండే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దీనిపైన ఒక వైట్ పేపర్ కూడా రిలీజ్ చేయడం జరిగింది. 2014కు ముందు మనం ఒకసారి ఆలోచిస్తే ఆనాడు విద్యుచ్ఛక్తి పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. మన ముఖ్యమంత్రి గారు గతంలో తీసుకున్న నిర్ణయాల వలన మనకు విద్యుత్ పరంగా ఎక్కడా అంతరాయం లేకుండా అన్ని పరిశ్రమలు సక్రమంగా నడిచే పరిస్థితి ఉంది. దానివలన ఈరోజు భారతదేశంలో గానీ, బయట నుంచి గానీ ఈ రాష్ట్రంలో విద్యుత్ కోత లేదు కాబట్టి ఎక్కువగా ఇక్కడ పరిశ్రమలు ఆకర్షింపబడటానికి అవకాశాలున్నాయని తెలియచేస్తున్నాను. దాదాపుగా 9 పాలసీలు దీనికి సంబంధించి ఫ్రేమ్ చేయడం జరిగింది. పరిశ్రమలు పెట్టేవాళ్లకు అనుకూలంగా పాలసీలు తీసుకువచ్చాం కాబట్టి ఎక్కువగా పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చేందుకు అవకాశాలున్నాయని మీదృష్టికి తీసుకువస్తున్నాను.

2014లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇన్సెంటివ్స్ ఆనాటికి దాదాపుగా రూ.1200 కోట్లు బ్యాక్‌లాగ్ ఉన్నాయి. ఆ ఇన్సెంటివ్స్ అన్నీ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోపు ఇన్సెంటివ్స్ క్లియర్ చేయడమే కాకుండా కొత్తగా వచ్చే ఇన్సెంటివ్స్ కూడా ఎప్పటికప్పుడు క్లియర్ చేసే పరిస్థితి ఈరోజు జరుగుతున్నది. ఈరోజు మన రాష్ట్రంలో ease of doing business ప్రధానమైన అంశం. 2002లో single desk portal కింద ఏదైతే ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని చేశారో ఆ తరువాత ఇంకా ఆ పద్ధతిని సరళీకృతం చేయాలనే ఆలోచనతో 2015లో కూడా single desk portal లో మార్పులు తీసుకుని వచ్చి దాంట్లో దాదాపుగా 372 సేవలను తీసుకు రావడం జరిగింది. దాంట్లో 21 రోజుల్లోనే అన్ని పరిమితులు ఇవ్వాలనే నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. దాంట్లో భాగంగానే 2016కు

మనం మొదటి స్థానంలో నిలిచామంటే అది ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయమని ఈ సందర్భంగా అందరి దృష్టికి తీసుకు వస్తున్నాను. Single desk portal కింద ఏదైతే మనం చేస్తున్నామో నిన్న అసెంబ్లీలో మనం బిల్లు తీసుకోవడం జరిగింది. ఈరోజు కౌన్సిల్‌లో కూడా Service Delivery Act తీసుకుని రావడం జరిగింది. దానిద్వారా పరిశ్రమలే కాకుండా అన్ని సర్వీసులను దాని కిందకు తీసుకుని వచ్చి ప్రజలకు బాధ్యతగా, పారదర్శకంగా అవన్నీ చేసే విధంగా ఈరోజు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈరోజు మన రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయి. వీటన్నింటికీ ప్రధానమైన కారణం, ఈ రాష్ట్రంలో మనకున్నటువంటి వనరులన్నీ కూడా సక్రమంగా ఉండటం. ఒక సమర్ధవంతమైన నాయకత్వం కింద ఈ రాష్ట్రం పనిచేయడం ప్రధానమైన కారణం. అందుకే ఈరోజు ఎన్నో పరిశ్రమలు మన రాష్ట్రంవైపు చూస్తున్నాయి. ఈరోజు పరిశ్రమలకు సంబంధించి గానీ, ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి గానీ, MSME లకు సంబంధించినవి గానీ ఈరోజు ఎన్నో వస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారు. వ్యవసాయం తరువాత ఎక్కువ ఉద్యోగాలు కల్పించేదేమైనా ఉందంటే అది ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారానే జరుగుతుంది. దానికి కూడా ప్రత్యేకమైన చర్యలు తీసుకుని దానిని కూడా ప్రమోట్ చేయడానికి అన్ని రకాలుగా కూడా, ఎందుకంటే మన రాష్ట్రంలో దాదాపు 970 కిలోమీటర్లు కోస్టల్ కారిడార్ ఉంది. భారతదేశంలో ఈస్ట్‌కోస్ట్‌కు సంబంధించిన కారిడార్ ఏదైతే ఉందో, భారతదేశం మొత్తంలో 5 కోస్టల్ కారిడార్లు ఉంటే రెండు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. ఒకటి వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కోస్టల్ కారిడార్. ఇంకొకటి చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కోస్టల్ కారిడార్. ఇవి రెండూ టేకాఫ్ అయిన రాష్ట్రం దక్షిణ భారతదేశంలో మన రాష్ట్రమే. మొన్ననే చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌కు సంబంధించిన పేర్‌హోల్డర్స్ అగ్రిమెంటు కూడా ముఖ్యమంత్రి గారి సమక్షంలో తీసుకోవడం జరిగింది. వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కింద దాదాపుగా రూ.5400 కోట్లు ఏషియన్ డెవలప్‌మెంటు బ్యాంకు నిధులతో దానిని టేకప్ చేసే అవకాశం వచ్చింది. చెన్నై – బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కూడా కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ 70 : 30 నిష్పత్తిలో టేకప్ చేస్తున్నాం. దానికి సంబంధించి ఏదైతే మన భూమి ఉందో, ఆ భూమి విలువ ఆధారంగా కూడా కేంద్ర ప్రభుత్వం దానికి నిధులిచ్చే అవకాశాలున్నాయి. అవన్నీ అంతర్జాతీయ స్టాండర్డ్స్ కింద దాంట్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి అక్కడ పరిశ్రమలను తీసుకుని రావడానికి అన్ని రకాలుగా అనుకూలంగా చేసే విధంగా తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, ముఖ్యంగా MSME లకు సంబంధించి మన రాష్ట్రంలో ఎక్కువ శ్రద్ధ కనబరచాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సంవత్సరం జూన్, 27వ తేదీన World M.S.M.E. Day కింద ప్రకటన చేయడం జరిగింది. దానికి సంబంధించి విజయవాడలో ఒక కార్యక్రమం తీసుకుని అక్కడ M.S.M.E. Development Corporation ని కూడా ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. త్వరలోనే వాటికి సంబంధించిన గైడ్‌లైన్స్ ఇచ్చే కార్యక్రమాన్ని రూ.100 కోట్లు

కార్పస్ ఫండ్‌తో దానిని తీసుకోవడం జరిగింది. అదేకాకుండా మన రాష్ట్రంలో 175 నియోజక వర్గాల్లో మొత్తం M.S.M.E. Park లు పెట్టాలని ఎందుకంటే అక్కడ స్థానికంగా ఉండే యువతకు అవకాశం కల్పించడమే కాకుండా అక్కడున్న small and medium enterprises అందరికీ కూడా కొత్త వాళ్లను తయారు చేయడానికి ఒక మంచి అవకాశం ఉంటుందనే ఆలోచనతో దానిని తీసుకోవడం జరిగింది. ఇప్పటికే 98 నియోజక వర్గాల్లో దానిని టేకప్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా మీదృష్టికి తెస్తున్నాను. ఈరోజు స్కిల్ డెవలప్‌మెంటు పరంగా కూడా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నాం. ఈరోజు పరిశ్రమలకు సంబంధించి అటు పరిశ్రమలు గానీ, ఫుడ్ ప్రాసెసింగ్ గాని, MSME లకు సంబంధించి వాటన్నింటిని కూడా పరిశ్రమల్లో ఉపాధికి కావలసిన స్కిల్స్ అభివృద్ధి చేయాలనే ఆలోచనతో దానికి ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్ తీసుకోవడం, దానిద్వారా 2016 లో 1,07,350 మందికి శిక్షణ ఇప్పించడం జరిగింది. 29,351 మందికి ప్లేస్‌మెంటు ఇవ్వడం జరిగింది. 2016-17కు సంబంధించి 2,69,363 మందికి శిక్షణ ఇస్తే 65,679 మందికి ప్లేస్‌మెంటు ఇవ్వడం జరిగింది. 2017-18కి 6 లక్షల మందికి ప్లాన్ చేస్తే ఇప్పటి దాకా 2 లక్షల మందికి ప్లేస్ చేయడం జరిగింది. ఈ మూడు సంవత్సరాల్లో 9,76,714 మందికి శిక్షణ ఇప్పించితే దాదాపుగా 1,55,000 మందికి అవకాశాలు దొరికే అవకాశం ఉంది. ఇప్పుడే విష్ణుకుమార్ రాజు గారు ఈ సందర్భంగా కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. ప్రధానంగా ఉపాధికి సంబంధించి ఏమి పెట్టుబడులు తెచ్చారు, ఏరకంగా ఉపాధి అవకాశాలు కల్పించారని అడగటం జరిగింది. దానికి సంబంధించి ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో రెండు సమ్మిట్‌లు వైజాగ్‌లో నిర్వహించడం జరిగింది.

3.10 PM

దానికి సంబంధించి దాదాపు 1808 ప్రాజెక్టులు ఏంఓయులు అయితే రూ.15 లక్షల 112 కోట్ల పెటుబడితో 30,64,475 మందికి ఉపాధిని కల్పించే అవకాశం ఉందని ఆరోజు ఎంఓయుని తీసుకోవడం జరిగింది. ఇండస్ట్రీస్‌కి సంబంధించి 917 ఎంఓయులు చేస్తే 417 యూనిట్లు కమిట్ అయిన పరిస్థితి ఉంది. దానికి సంబంధించి రూ.4,74,444 కోట్ల ఇన్వెస్ట్‌మెంటు వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా 11,10,016 మందికి ఎంప్లాయిమెంటు వచ్చే అవకాశం ఉంది. దాంట్లో 157 ఆల్‌రెడీ ప్రొడక్షన్‌లోకి వెళ్లిపోయాయి. దానికి సంబంధించి రూ.35,256 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దానికి సంబంధించి 87,757 మందికి ఈరోజు ఎంప్లాయిమెంటును తీసుకురావడం జరిగింది. రెండు కలిపితే రూ.4,39,187 కోట్ల పెట్టుబడితో 10,22,262 మందికి ఎంప్లాయిమెంటు లభిస్తుంది. అంటే ఒకేసారి ఇవన్నీ కంప్లీట్ కావు. కొన్ని ట్రైల్ ప్రొడక్షన్‌లో ఉన్నాయి మరి కొన్ని ప్రొడక్షన్‌కి వచ్చాయి. కొన్ని ఇంకా వివిధ దశల్లో ఉన్నాయి. పైపులైన్లో ఉన్న వాటన్నింటినీ తీసుకెళ్లి త్వరితగతిన చేసే కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతోంది. అదేవిధంగా ఎంఎస్ఎంఈలకు సంబంధించి, ఈ మూడు సంవత్సరాల

కాలంలో దాదాపు 24,034 యూనిట్లకు సంబంధించిన ఎంఎస్ఎంఈలు జరుగగా, రూ.10,994 కోట్ల పెట్టుబడిరాగా 2,85,000 మందికి ఉపాధి అవకాశాలను కల్పించడం జరిగింది. అదేవిధంగా భారీ మెగా ప్రాజెక్టులు. దాదాపు 157 ప్రాజెక్టులు ఆల్రెడీ ప్రారంభమయ్యాయి. మరో 151 ప్రాజెక్టులను ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఇవి రెండు కలుపుకుంటే దాదాపు 2,78,607 మందికి ఉపాధి అవకాశాలు వస్తున్నాయి. అవన్నీ కూడా కలుపుకుంటే 5,63,607 మందికి అటు ఎంఎస్ఎంఈలు గానీ ఇటు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్లో గానీ వీటన్నింటిలో ఉపాధి అవకాశాలను కల్పించే అవకాశం కలిగిందని ఈ సందర్భంగా విష్ణుకుమార్రాజుగారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్కి సంబంధించిన summitలలో 201 ప్రాజెక్టులకు ఎంఓయులు జరిగితే, దాంట్లో దాదాపు 69,796 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. దాదాపు 145 ప్రాజెక్టులు ఆల్రెడీ ప్రారంభమయ్యాయి. దాంట్లో 33,265 మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. అదే విధంగా ఐటీకి సంబంధించి, శ్రీ నారా లోకేష్ గారి నాయకత్వంలో ఈరోజు బ్రహ్మాండంగా, ఎందుకంటే గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు అడిగారు, మీరు ఎంతసేపు రాయలసీమకే అన్నీ తీసుకుపోతున్నారు, మా ప్రాంతానికి ఏమి రావడం లేదని అడిగారు. ఐటీ ఇండస్ట్రీ మొత్తం విశాఖపట్నంలోనే లొకేట్ చేయాలనే ఆలోచనతో అటు ముఖ్యమంత్రి గారు ఇటు నారా లోకేష్ గారు ఇద్దరూ కూడా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎక్కువ ఐటీ ఇండస్ట్రీస్ అక్కడే వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ని కూడా ఎక్కువ ఉత్తరాంధ్రాకే తీసుకురావడం జరుగుతుంది. ఇక్కడ ఎవరికీ కూడా రాయలసీమ అని, కోస్తాంధ్ర అని, ఉత్తరాంధ్ర అని లేదు. పెట్టుబడులు పెట్టడమనేది, ఇన్వెస్టర్ ఎక్కడైతే ఇన్వెస్ట్ చేయడానికి ముందుకొస్తాడో ఆ ఇన్వెస్టర్కి అనుకూలమైనచోట పెట్టుబడులు పెడతారు గానీ, మేమేదో చెప్పి ఇక్కడ డబ్బులు పెట్టమంటే ఎవరూ పెట్టరు. ఎందుకంటే ఆయన కూడా (శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) పారిశ్రామిక వేత్తే. ఈ రోజు ఆయన్ను పిలిచి మీరు ఎక్కడైనా, మా ఊర్లో ఇండస్ట్రీని పెట్టు అంటే, ఎక్కడంటే అక్కడ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉండదు. ఎక్కడైతే ఆ ఇండస్ట్రీకి అనుకూలమైన వాతావరణం ఉంటుందో అక్కడ పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉంటుందనే విషయం నాకంటే పారిశ్రామికవేత్తగా ఆయనకే (శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారిని ఉద్దేశించి) బాగా తెలుసని ఈ సందర్భంగా తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ ఐటీ డిపార్ట్మెంటుకు సంబంధించి, ఈరోజు ఎదైతే కమిటెడ్ ప్రాజెక్ట్స్లు 225 వచ్చి ఉంటే రూ.7538 కోట్లు ఇన్వెస్ట్మెంటు వచ్చే అవకాశం ఉంది. అదేవిధంగా 79,345 మందికి ఎంప్లాయిమెంటు వచ్చే అవకాశం ఉంది. ఆల్రెడీ ప్రొడక్షన్లోకి వెళ్లినవి 194 కాగా ఈరోజు రూ.1027 కోట్లు ఇన్వెస్ట్మెంటు వచ్చింది. అలాగే 12,274 మందికి ఎంప్లాయిమెంటు జనరేట్ అయ్యింది.

అదేవిధంగా ఎలక్ట్రానిక్స్‌కి సంబంధించి కమిటెడ్ ప్రాజెక్ట్స్ వచ్చి 60 ఉంటే, రూ.5,823 కోట్లు ఇన్వెస్ట్‌మెంటు అయితే, 33,440 ఎంప్లాయిమెంటు అనుకుంటే, ఆల్‌రెడీ ప్రొడక్షన్‌లోకి వెళ్లినవి 4 వెళ్లాయి. దానికి సంబంధించి రూ.800 కోట్లు ఇవ్వెస్ట్‌మెంటు వచ్చింది. అలాగే 15 వేల మందికి ఎంప్లాయిమెంటు వచ్చింది. ఇవే కాకుండా హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్‌కి సంబంధించిన 30 ప్రాజెక్టులకు ఎంఓయులు కాగా దాదాపు కమిటెడ్ ఇన్‌వెస్ట్‌మెంటు రూ.3,823 కోట్లు అయితే 77,210 మందికి ఎంప్లాయిమెంటు రావాల్సిన అవసరం ఉంది. ఇవి రకరకాలైన పైప్‌లైన్లలో ఉన్నాయి. ఆల్‌రెడీ 9 యూనిట్లు ముందుకొచ్చాయి. రూ.1,282 కోట్లు ఇన్‌వెస్ట్‌మెంటు వచ్చింది. 19,360 మందికి ఆల్‌రెడీ ఉద్యోగావకాశాలు కూడా వచ్చాయి. ఇవన్నీ కూడా, గడచిన పరిస్థితులను ఇప్పటి పరిస్థితులను ఒక్కసారి ఆలోచిస్తే, అప్పుడు కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వ్యత్యాసాన్ని పోల్చి చూసినట్లయితే, ఆ రోజు కంబైన్డ్‌గా ఉన్నప్పుడు, 2004-14 మధ్య, ఆ రోజు లెక్కలను చూసినట్లయితే 9,01,198 మందికి ఎంప్లాయిమెంటు వచ్చింది. దానికి సంబంధించి యావరేజ్ పర్ ఇయర్ చూస్తే 90,120 మందికి ఎంప్లాయిమెంటు వచ్చింది. అయితే 2014 నుంచి 2017 వరకు చూస్తే, 5,35,850 మందికి ఈరోజు ఎంప్లాయిమెంటును మనం ఇవ్వగలిగాము. దానికి సంబంధించిన యావరేజ్ పర్ ఇయర్ చూస్తే, 1,53,101 మందికి ఇవ్వగలిగాము. కాబట్టి ఈ మూడు సంవత్సరాల్లో పరిశ్రమలకు ప్రత్యేకమైన అవకాశాలు వస్తున్నాయి. ఎక్కువగా వారికి కావాల్సిన అన్ని ప్రోత్సాహకాలను ఇస్తున్నాము. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా, ప్రోయాక్టీవ్‌గా ఈరోజున ప్రభుత్వం పని చేస్తోంది. సమర్థవంతమైన నాయకత్వం క్రింద ఈ రాష్ట్రం ఉందనడానికి, అది నేను చెప్పడం కాదు, ఈ మధ్యన మేము కొరియాకు వెళ్లినప్పుడు వాళ్లు చెబుతున్నారు. కొరియా అంటే, ఈరోజు ప్రపంచ దిగ్గజాల్లో అయిదవ దిగ్గజమైన ఆటో మోబైల్ సంస్థ దాదాపు 13,500 కోట్ల పెట్టుబడితో 11 వేల మందికి ఎంప్లాయిమెంటుతో ఈరోజు మన రాష్ట్రానికి వచ్చిందంటే, అది ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో, ఆయనపైన ఉన్న నమ్మకంతో వచ్చింది. ఈరోజు కొరియాకు వెళితే కొరియాలో ఎవరిని అడిగినా కూడా.. ఎందుకంటే అక్కడ కియా గానీ, హుందాయ్ గానీ ఆ రెండు కూడా, రిపబ్లిక్ ఆఫ్ కొరియాలో పెద్ద సంస్థలు. వాళ్లకిచ్చిన మాట ప్రకారం, వాళ్లకు ఏదైతే ఎంఓయుల్లో మేము పొందుపరిచామో, ఆ ఎంఓయుల్లో వాళ్లకిచ్చిన మాట కంటే ముందు గానే అవన్నీ కంప్లీట్ చేశాము. కాబట్టి ఈరోజు ఆ కొరియాకు వెళ్లితే, చంద్రబాబు నాయుడు గారి పేరును బ్రహ్మాండంగా చెబుతున్నారు. ఎవరు వెళ్లినా, చంద్రబాబు నాయుడు గారు మీ ముఖ్యమంత్రిగా ఉన్నారు, ప్రోయాక్టీవ్‌గా ఉన్నారు, హ్యాండ్‌సంమ్‌గా కూడా ఉన్నారని మాట్లాడుతున్నారు. అంటే అంత బాగా పని చేస్తున్నారు కాబట్టి ఈరోజు బ్రహ్మాండంగా వాళ్లు వస్తున్నారు. రేపు మళ్లీ 3వ తారీకున వెళుతున్నాము. కియా కాకుండా ఇంకా చాలా సంస్థలు

వచ్చే అవకాశాలు ఉన్నాయి. మనం భూములను ఇవ్వడం ఒక్కటే కాదు. భూములు ఇస్తున్నాం, ఇన్సెంటీవ్స్ ఇస్తున్నాం, అన్ని రకాలుగా వారికి కావాల్సిన వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాం. కొత్త రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఇంకా చాలా చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి అవన్నీ చేయడానికి, ఈరోజు విమర్శల కంటే మమ్మల్ని ప్రోత్సహించే పరిస్థితిని తీసుకురావాలని కోరుతున్నాను.

3.20 PM

కొత్త రాష్ట్రం. ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. ఇంకా చాలా చేయాల్సినటువంటి అవసరముంది. కాబట్టి అవన్నీ కూడా చేయడానికి ఈరోజు విమర్శల కంటే మమ్మల్ని ప్రోత్సహించే పరిస్థితిని తీసుకురావాలని నేను కోరుకుంటున్నాను. ఎందుకంటే, ఈరోజున ఈ ప్రభుత్వం తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారు బయట దేశాలకు పోయి, విదేశాల్లో కూడా బ్రహ్మాండంగా ఈ రాష్ట్ర పరపతిని గానీ, ఈ రాష్ట్ర పేరును గానీ పైకి తెస్తున్నారు. గతంలో ఒకసారి చూస్తే, కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. వోక్స్‌వ్యాగన్ అనే సంస్థ ఒకటి రాష్ట్రానికి వచ్చింది. ఆ సంస్థ రాష్ట్రానికి వచ్చి మరెక్కడికి పోయిందో మనకైతే తెలియదు గానీ ఆ దెబ్బ దెబ్బకు ఈరోజు ఏ కంపెనీ కూడా రాష్ట్రానికి రావడానికి భయపడేటటువంటి పరిస్థితి ఉందంటే ఆరోజున షూటర్ అనే వారు ఉండేవారు. ఆ షూటర్ అనే పేరు గల్గిన వాడిని స్కాంస్టర్‌గా చేసినటువంటి ఘనత ఆ ప్రభుత్వాలకే దక్కుతుంది గానీ ఈరోజు ఈ ప్రభుత్వం committed గా కూడా ఇన్వెస్ట్‌మెంట్ తీసుకువచ్చి కచ్చితంగా ఎంప్లాయ్‌మెంట్‌ను జనరేట్ చేసి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వాన తప్పనిసరిగా అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నామనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: కొల్లు రవీంద్ర గారూ.....

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): అధ్యక్ష, ఈరోజు చర్చలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా పేరు పేరున అభినందనలు తెలియజేస్తూ, ప్రపంచంలో ఏ దేశానికైనా వెళ్లేటటువంటి అద్భుతమైనటువంటి శక్తి భారతీయ యువశక్తి. ఈరోజు వారిని ఓ చక్కటి మార్గంలో నడిపిస్తే అద్భుతాలు సృష్టిస్తారనడానికి మన ఆంధ్రరాష్ట్రమేనని ఒక నిదర్శనం. గతంలో గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐ.టి.రంగాన్ని ముందుకు తీసుకురావడం ద్వారా ఈరోజు ప్రపంచంలో ఉన్నటువంటి అనేక దేశాల్లో మన తెలుగువాళ్లు చాలా ఉన్నతమైనటువంటి స్థానాల్లో ఉన్నారు. దానికొక ఉదాహరణ మెక్రోసాఫ్ట్ సీఈవోగా ఉన్నటువంటి సత్య నాదెళ్ల గారే. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు చూపినటువంటి స్ఫూర్తి వారేనని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే, మన రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్రంలో అనేక సమస్యలు, ఇబ్బందులున్నాయి. ముఖ్యంగా ఈరోజు యువత చాలా నిర్వీర్యమైన పరిస్థితి కనబడుతోంది. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ

హయాంలో చాలా ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పించడం జరిగింది. ముఖ్యంగా ఆనాడు రాష్ట్రంలో ఎటువంటి వసతులు కూడా కాలేజీల్లో లేనటువంటి పరిస్థితులు ఉండేవి. దానివల్ల కూడా యువత చాలా నిర్వీర్యమైనటువంటి పరిస్థితి ఉండేది. ఈరోజు ఆ యువతకు ప్రభుత్వపరంగా ఒక స్ఫూర్తినివ్వాలి, ఆ శక్తిని తిరిగి మళ్లీ ఒక అద్భుతమైనటువంటి శక్తిగా తయారుచేయాలనే ఉద్దేశంతో ఒక Youth Policy ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీసుకురావాలనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయడం జరిగింది. అందులో భాగంగా ఇవాళ యూత్ పాలసీ కోసం ప్రభుత్వం అడుగులు ముందుకువేయడం జరుగుతోంది. ముఖ్యంగా మన రాష్ట్రంలో 2016 వ సంవత్సరంలో దాదాపు 5.18 కోట్ల జనాభా ఉంటే, అందులో దాదాపు 1.84 కోట్ల మంది యువత ఉంది. అంటే, దాదాపు 35.50% యువత ఉంది. వాళ్లను ఇవాళ చక్కటి మార్గంలో నడిపించాల్సినటువంటి బాధ్యత మనందరి మీద ఉంది. దానికోసం ఈ విధంగా యూత్ పాలసీని తీసుకోవడమే గాకుండా యూత్ పాలసీని కూడా short term, long term క్రింద మనం కొన్ని పథకాలను ప్రవేశపెట్టి వాటిని ముందుకు తీసుకువెళ్లే విధంగా కార్యాచరణను ప్రభుత్వపరంగా రూపొందించడం జరిగింది. ఎందుకంటే, యువతలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే శక్తిని పెంపొందించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా ఈ యూత్ పాలసీ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి మంది యువత లబ్ధిపొందే విధంగా ఒక కార్యాచరణను తయారుచేసుకుని ముందుకు వెళ్లాలని చెప్పి కూడా ఇవాళ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దానికి కావల్సిన విధంగా పది అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. అందులో మొదటిది విద్య. దీంట్లో ముఖ్యంగా ప్రాంతీయ శిక్షణ, అంతర్జాతీయ ఉపాధి ప్రధానమైనవి. ఎందుకంటే, ఇవాళ విద్య అనేది కూడా చాలా మందికి అందుబాటులో లేనటువంటి పరిస్థితి ఉంది. అందుకే, ఇవాళ విద్యను అందరికి అందుబాటులోకి తీసుకువచ్చి, యువతకు కూడా కొంత అవగాహన కల్పించి విద్య ద్వారా ముందుకు తీసుకువచ్చేందుకు కార్యాచరణను సిద్ధం చేయడం జరిగింది. అలాగే, నైపుణ్యాభివృద్ధి మరియు కొత్త విషయాల ఆవిష్కరణ. ముఖ్యంగా ఇవాళ స్కిల్ డెవలప్‌మెంట్ చేయాల్సినటువంటి బాధ్యత కూడా ప్రభుత్వానికి చాలా ఉంది. దానికి తగిన విధంగా ఈరోజు యువతలో ఒక స్ఫూర్తిని తీసుకుని ముందుకు వెళ్లే విధంగా కార్యాచరణ తయారుచేసుకోవడం జరిగింది. అదే విధంగా ఉపాధి మరియు నైపుణ్యం పెంపొందించడానికి అంతర్గత పోటీలు. అలాగే సాంకేతిక పర్యవేక్షణ. ఇలాంటి కార్యక్రమాలను చేసుకుని ఉపాధిలో కూడా యువతకు ఒక నైపుణ్యం, ఉపాధి లభించే విధంగా కార్యాచరణను తీసుకువెళ్లడం. అలాగే, ఈరోజు రాజకీయాల్లోకి కూడా యువత రావాల్సినటువంటి ఆవశ్యకత ఉంది. దాని కోసం కూడా ముఖ్యంగా రాజకీయ ప్రవేశం మరియు ప్రభుత్వ పాలన, నిర్ణయాత్మకమైనటువంటి నాయకత్వం రావాలని చెప్పి ఇవాళ ఒక కార్యాచరణను తీసుకురావాలని కూడా ఈ పాలసీ ద్వారా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అదే విధంగా యువ సమ్మేళనాలు. ఎందుకంటే, ఇవాళ యువత views exchange చేసుకోవడం ద్వారా యువతలో ఒక ఆత్మస్థైర్యాన్ని, వాళ్లల్లో ఒక నమ్మకం కల్గే విధంగా ఈ పాలసీలో తీసుకోవడం జరుగుతుంది. అలాగే, ఆరోగ్యం, ఆరోగ్య జీవన విధానం. అలాగే, ఇవాళ చాలా మంది యువత హెల్త్ మీద చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు. కాబట్టి

వాళ్లల్లో కూడా ఒక చక్కటి ఆరోగ్య నియమాలు, వాళ్లు ఏ రకంగా ముందుకు వెళ్లాలనే ఒక జీవన విధానం వంటి వాటిని తీసుకుని ముందుకు వెళ్లే విధంగా ఆరోగ్యం మీద కూడా అవగాహన కల్పించేదిగా ఈ పాలసీలో చేర్చడం జరిగింది. అలాగే క్రీడలు మరియు మానసిక విశ్రాంతి. ఇవాళ క్రీడలు చాలా అవసరం. రాష్ట్ర విభజన జరిగిన తరువాత మన రాష్ట్రంలో సరైన infrastructure లేనటువంటి పరిస్థితుల్లో ఈరోజు యువత కోసం గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చిన స్ఫూర్తితో రాష్ట్రంలో ఇవాళ infrastructure develop చేసుకున్నాం. ఎందుకంటే, గతంలో గోపిచంద్ అకాడమిని గౌరవ ముఖ్యమంత్రి గారు స్థాపించడం వల్ల ఇవాళ ఒలంపిక్స్‌లో మనకు పి.వి.సింధు మెడల్‌ను తీసుకువచ్చిందంటే, ఆరోజు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు క్రీడల విషయంలో చూపించిన ప్రొత్సాహమేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే యువతకు సామాజిక విలువలను పెంపొందించేట్టుగా చేయడం. ఏ రకంగా సమాజంలో ఉన్నటువంటి పరిస్థితులపైన అవగాహన కల్పించుకోవాలనే కార్యక్రమాలు, అలాగే సామాజిక సేవలు మరియు సామాజిక న్యాయం. ఇలాంటి అంశాలన్నింటిలో కూడా యువతకు ఈ పాలసీలో పొందుపర్చి ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. ఈ పాలసీని త్వరలోనే ఇంకా ఇతర దేశాల్లో ఉన్నటువంటి పరిస్థితులపైన కూడా అవగాహన కల్పించుకుంటున్నాం. ఇతర రాష్ట్రాల్లో ఉన్నటువంటి పరిస్థితులపై కూడా అవగాహన కల్పించుకుని ఒక బెస్ట్ పాలసీని రాష్ట్రంలో తీసుకువచ్చి యువతను ముందుకు తీసుకువచ్చే విధంగా ఒక కార్యాచరణను ప్రభుత్వపరంగా తయారుచేస్తున్నాం.

అలాగే, ఇవాళ స్కిల్ డెవలప్‌మెంట్‌కు కూడా ప్రథమ ప్రాధాన్యతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ఇస్తోంది. ముఖ్యంగా మన రాష్ట్రాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక knowledge State గా తయారుచేయాలని, ఒక knowledge hub క్రిందకు రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని, దాంట్లో యువతను భాగస్వాములను చేయాలని వారు ఆలోచన చేసి దాని కోసం Andhra Pradesh State Skill Development Corporation ను ఏర్పాటుచేయడం జరిగింది. ఇవాళ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను మనం ఎందుకు ఏర్పాటుచేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటే, కాలేజీల్లో సరైన infrastructure అనేది గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఉండేది కాదు. డిగ్రి ఉన్నప్పటికి కూడా యువతలో నైపుణ్యం లేని కారణంగా ఉద్యోగావకాశాలు లేక ఇవాళ చాలా మంది యువత నిరుద్యోగులుగా ఉన్నారు. యువత నిర్వీర్యమైపోతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉండింది. దాని కోసం ఇవాళ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. అది చాలా ఉపయోగపడుతుంది. ఈరోజు మన రాష్ట్రంలో రాబోయే పరిశ్రమల్లో గానీ, ఐ.టి.రంగంలో గానీ ఇవాళ అద్భుతమైన అభివృద్ధి జరుగుతున్నటువంటి పరిస్థితుల్లో యువత కనుక స్కిల్‌ను డెవలప్‌చేసుకోగల్గితే తప్పకుండా రేపొద్దున వచ్చే ఉద్యోగావకాశాల్లో మనకే రావడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. అందుకోసమే ఇవాళ రాష్ట్రంలో డిగ్రి చదివినటువంటి స్టూడెంట్స్‌కు దాదాపు ప్రతి సంవత్సరం ఆరు లక్షల మందికి శిక్షణ కల్పించాలని చెప్పి ప్లాన్ చేస్తున్నాం. అందులో రెండు లక్షల మంది యువతకు

ఎంప్లాయ్‌మెంట్ వచ్చే విధంగా, ప్లేస్‌మెంట్ వచ్చే విధంగా టార్గెట్‌ను పెట్టుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. దాని కోసం academic students కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 672 సెంటర్స్‌లో దాదాపు 2,80,000 మందికి ఇవాళ రాష్ట్రంలో training programmes ను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అదికాకుండా ఎవరైతే non-academic లో ఉన్నారో, దాదాపు 159 సెంటర్స్‌లో 50 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చి వాళ్లు కూడా ఇవాళ skill develop చేసుకునే విధంగా కార్యాచరణను సిద్ధం చేయడం జరుగుతోంది. ఇవే కాకుండా అటు Social Welfare Department గానీ, ఇటు Tribal Welfare Department ద్వారా గానీ రాష్ట్ర వ్యాప్తంగా 316 సెంటర్స్‌లో మొత్తం 1,32,000 మందికి శిక్షణనిచ్చేందుకు కార్యాచరణను తయారుచేసుకోవడం జరుగుతోంది. ఎవరైతే బాగా వెనుకబడిన ఎస్సీ సోదరులకు గానీ, ట్రైబల్ సోదరులకు గానీ ఇవాళ శిక్షణనివ్వడం జరుగుతోంది. అదే రకంగా ఇవాళ ఇంజనీరింగ్ నందు గానీ, non-engineering programmes ను గానీ పెద్దయెత్తున ముందుకు తీసుకువెళ్తున్నాం. ఇవే కాకుండా ఇవాళ Skill Improvement Programme కూడా ఉంది. ఎందుకంటే ముఖ్యంగా ఇవాళ అనేక ఇంటర్నేషనల్ కంపెనీలున్నాయి. దాని కోసం ఇవాళ కొన్ని సంస్థలతో కూడా మనం tie up చేసుకోవడం జరిగింది. గూగుల్ గానీ, అమెజాన్ గానీ, మైక్రోసాఫ్ట్ గానీ, మాకన్‌స్పేస్ గానీ, మాకోస్పేస్ వంటి కంపెనీలతో గానీ, Stanford University వంటి మొదలైన సంస్థలతో మనం కొన్ని MoUలు కూడా అయి, వాళ్ల ద్వారా కూడా మనం కొన్ని కార్యక్రమాలను నిర్వహించుకుని యువతను ముందుకు తీసుకువెళ్తున్నాం. అలాగే, స్కిల్ ఎక్సలెన్స్ సెంటర్స్‌ను కూడా మనం ఏర్పాటుచే యడం జరిగింది. ఈరోజున technology మారుతున్నటువంటి పరిస్థితుల్లో ఇవాళ ఎవరైతే మన విద్యార్థులున్నారో వాళ్లలో కూడా టెక్నాలజీని పెంపొందించే విధంగా చేయాలి. అందులో భాగంగానే ఇవాళ డ్రోన్ టెక్నాలజీ గానీ, రోబొటిక్స్ గానీ, mission rounding నందు గానీ, Cyber Security, Data Analytics అలాగే Cloud Computing, Data Sciences, Progressive Web bags వంటి వాటిల్లో కూడా ట్రైనింగ్స్ ఇవ్వడం జరుగుతుంది. అలాగే సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ కూడా ఉన్నాయి. ఎవరైతే శిక్షణ పొందుతారో వాళ్లందరకి కూడా ఆ యా కంపెనీల నుంచి మనం సర్టిఫికేట్స్‌ను కనుక ఇప్పించినట్లైతే వాళ్లకు రేపొద్దున వచ్చేటటువంటి ఉద్యోగాల్లో మంచి అవకాశాలొస్తాయి. అలాగే ఒక సిమెన్స్ ట్రైనింగ్ సెంటర్‌ను కూడా ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటుచేయడం జరిగింది.

గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చిన స్ఫూర్తితో ఇవాళ ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అలాగే సీమెన్స్ కంపెనీతో ఒక MoU చేసుకోవడం జరిగింది. దాంట్లో పది శాతం రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెట్టుబడి పెడితే, మిగతా తొంభై శాతం పెట్టుబడిని సీమెన్స్ కంపెనీ పెట్టి దాదాపు రూ.3 వేల కోట్లతో 40 సెంటర్లను ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సెంటర్లలో ఇంజనీరింగ్ స్టూడెంట్స్‌కు గానీ, పాలిటెక్నిక్ స్టూడెంట్స్‌కు గానీ శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. అందులో ఆరు సెంటర్లలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సెస్ అని పెట్టి 34 టెక్నికల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌ను ఏర్పాటుచేసి ఇవాళ వాళ్లందరికి కూడా ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. ఎందుకంటే ఇవాళ ఇంజనీరింగ్ చేసి బయటకు వచ్చిన తరువాత

వాళ్లలో స్కిల్స్ లేకపోవడం వల్ల చాలా మంది నిరుద్యోగులుగా ఉంటున్నారు. వాళ్లకు ఈ కార్యక్రమాల ద్వారా ఈ సిమెన్స్ కంపెనీ లాంటి కంపెనీల్లో కూడా చాలా అవకాశాలు రావడానికి వీలుంది. ఇవాళ Best Training Programmes చేయడం వల్ల యువతలో నాలెడ్జ్ పెరగడానికి అవకాశం ఉంటుంది. అలాగే, గెయిల్ సంస్థ కూడా ఇవాళ రాష్ట్రంలో ఒక కార్యక్రమాన్ని చేస్తోంది. ఆ కంపెనీ ద్వారా రాష్ట్రంలో ఒక Multi Skills సెంటర్‌ను ఒకదాన్ని ఏర్పాటుచేసి తద్వారా Hydro carbon sector లో వాళ్లు ట్రైనింగ్ ఇస్తున్నారు. ఇవాళ గ్యాస్, ఆయిల్ నిక్షేపాలు కూడా మన రాష్ట్రంలో పెద్దయెత్తున ఉన్నాయి.

03.30 PM

ఈరోజు ఒక Best Training Programme మనం చేయడం వలన యువతలో కూడా నాలెడ్జ్ పెరిగే అవకాశం వస్తుంది. అలాగే Gail సంస్థతో కూడా ఈరోజు ఒక కార్యక్రమాన్ని చేస్తున్నాం. వాళ్లు కూడా Multy Skills Centre ను ఒక దానిని ఏర్పాటు చేసి Hydro Corbons Sector లో వాళ్లు శిక్షణ ఇస్తున్నారు. ఈరోజు ఆయిల్ కాని గ్యాస్ నిక్షేపాలు కాని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్దఎత్తున ఉన్నాయి. వాటిల్లో కూడా మంచి ఎంప్లాయ్‌మెంట్ రావడానికి అవకాశం ఉంది. దానికోసం Oil and Gasses లో కూడా వాళ్లకు శిక్షణ ఇస్తున్నాం. ఇవి కాకుండా Job Melas కూడా Conduct చేస్తున్నాం. ఈరోజు దాదాపు 175 నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో కూడా నాలుగు Job Melas నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతి నియోజకవర్గం నుండి ఒక 1000మందిని ఉద్యోగాల్లోకి వెళ్లే విధంగా శిక్షణ ఇవ్వడం. వారు ఏ రకంగా స్పోకన్ ఇంగ్లీష్ డెవలప్ చేసుకోవాలి, స్కిల్స్ పెంపొందించుకోవాలనే విధంగా శిక్షణ ఇస్తూ ఇటువంటి Job Melas నిర్వహిస్తున్నాం. 1.75లక్షల మందిని రాబోయే కాలంలో ఈ జాబ్ మేళాస్ ద్వారా రిక్రూట్ చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. ఇప్పటి వరకు 184 క్యాంప్స్ నిర్వహించడం జరిగింది. దాదాపు 38,978 మందిని వివిధ సంస్థల్లో ఉద్యోగాలు వచ్చేవిధంగా కృషి చేయడం జరిగింది. ఇవే కాకుండా ఈ వేళ కేంద్ర ప్రభుత్వం కూడా ఈరోజు దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ఈ కార్యక్రమాన్ని కూడా మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నాం. C DOT ద్వారా దాదాపు 57966 మందిని Trained చేయాలని Target గా పెట్టుకుని ముందుకు పోతున్నాం. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దాదాపు 64వేల మందిని శిక్షణ ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకుని ఆ కార్యక్రమాన్ని కూడా ముందుకు తీసుకువెళుతున్నాం అధ్యక్షా..

ఇవే కాకుండా మన రాష్ట్రం నుండి ఈ రోజు అనేకమంది గల్ఫ్ దేశాలకు ఇతర దేశాలకు వెళుతున్నారు. వాళ్లు అక్కడకు వెళ్లిన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. దానిని గమనించి ఈరోజు విదేశాలకు వెళ్లే వారి కోసం ఒక శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అందులో

వారికి శిక్షణ ఇచ్చి ఏ రకంగా అక్కడకు వెళ్లిన తరువాత వారు అక్కడ ఉండే స్థానిక భాషాపరిజ్ఞానం పెంపొందించడం, అక్కడ ఉండే నియమ నిబంధనలపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలపై వారికి శిక్షణిచ్చే కార్యక్రమం చేపడుతున్నాం. దీనితోపాటు ఒక Enterprenurship ను కూడా డెవలప్ చెయ్యాలి. ఇప్పుడున్నటువంటి పరిస్థితులో యువ పారిశ్రామిక వేత్తలను కూడా తయారు చేయాల్సిన అవసరం ఉంది. దానికోసమే ఇతర దేశాల్లో ఉన్నటువంటి కొన్ని సంస్థలతో కూడా మనం ఒప్పందం అయ్యి ఈ శిక్షాణా కార్యక్రమాన్ని కూడా మనం ఏర్పాటు చేయడం జరిగింది. Trible Peoples కోసం YTC Centres అని ఒక కార్యక్రమం చేస్తున్నాం. Service Trade Workers... అలాగే Massions, కాని, Rod Benders, Mechanics, Corpenters, Agriculture and Its Allied Sectors లో మంచి అవకాశాలు ఉన్నాయి. దానికి సంబంధించి అనేక దేశాలు నుండి మనకు రిక్వైర్‌మెంట్ ఉంది దానిని దృష్టిలో ఉంచుకుని ఆ రంగాల్లో కూడా ముందుకు వెళుతున్నాం. ఈ రకంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక స్కిల్ సెంటర్‌గా యువతను ప్రోత్సహించే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటు చేసుకుని ఇవన్నీ కూడా చేసుకుంటూ ఈరోజు ఎవరైతే గౌరవ ముఖ్యమంత్రి గారు... Unemployed యువత ఉన్నారో వాళ్లకు ఒక చక్కటి మార్గాన్ని చూపించాలని, గత ఎన్నికల ప్రణాళికలో ఉంచిన అన్నీ అంశాలను అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నాం. నిరుద్యోగ యువతకు సహాయం చేయాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఎందుకంటే ఈరోజు అనేకమంది యువత ఉన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లో చేసిన కార్యక్రమాల వలన, ఉద్యోగాలు లేక యువత నిర్వీర్యం అయిపోతున్నటువంటి పరిస్థితి ఉంది. వారందరికీ కొంత స్ఫూర్తిని నింపాలని సహాయం చేయాలనే ఉద్దేశంతో నిరుద్యోగ బృతి అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మొన్నటి 2017-18 బడ్జెట్‌లో సుమారు రూ.500కోట్లు నిధులు కేటాయించడం జరిగింది. నిధులు కేటాయింపు చేయడమే కాకుండా ఈరోజు ఒక Group of Ministers ను ఏర్పాటు చేసి ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని మొత్తం అధ్యయనం చేయమని కూడా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఒక ప్రక్క అధ్యయనం చేస్తూ, ముఖ్యమంత్రి గారితో కూడా 2-3 సమావేశాలు అయినాయి. అలాగే Group of Ministers కూడా ఆరుసార్లు సమావేశం అయ్యారు. ఏరకంగా చెయ్యాలి, అ ఏ విధంగా ఏ అర్హతలతో, ఎంత నిరుద్యోగ బృతి నిర్ధారించి దీనిని అమలు చేయాలి, ఎందుకంటే ఇతర దేశాల్లో రాష్ట్రాల్లో కూడా చూసుకుంటే ఎక్కడా కూడా successful గా జరిగినటువంటి పరిస్థితి లేదు. దీనిని విజయవంతంగా జరిపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్స్, రేషన్ వంది అన్నీ పథకాలు చక్కగా అమలు చేస్తున్నాం. అలాగే నిరుద్యోగ యువతకు కూడా చక్కని ప్రణాళికను ఏర్పాటు చేసుకునేందుకు ఎంత వయస్సు నుండి పెట్టుకోవాలి, ఎంత చదవును అర్హతను ఉంచుకోవాలి, ఎంత బృతి ఇవ్వాలి, ఇటువంటి

అంశాలన్ని చెప్పారు. ఇవన్నీ కూడా తప్పకుండా పరిగణనలోకి తీసుకుని రాబోయో కాలంలో బెస్ట్.. నిరుద్యోగ యువతకు సహాయం చేసే కార్యక్రమాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుంది. తప్పకుండా ముఖ్యమంత్రి గారి యెక్క ఆలోచనతో ఈ పథకాన్ని భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేయడం జరుగుతుంది. అతి త్వరలోనే దీనిని ప్రారంభించుకుందామని కూడా తెలియజేస్తున్నాను. అందరికీ నమస్కారం తెలియజేసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

మిస్టర్ స్పీకర్ ః ముఖ్యమంత్రి గారు..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా.. ఈరోజు దేశానికి అతి ముఖ్యమైనటువంటి అసెట్ యూత్ అధ్యక్షా.. అలాంటి యువతను ఎంత ఉపయోగించుకుంటే దేశం అంత అభివృద్ధి చెందుతుంది. అలాంటి సబ్జెట్ మీద ఈరోజు మనం చర్చ చేసుకుంటున్నాం. మొట్టమొదటి సారిగా మన రాష్ట్ర ప్రభుత్వం యూత్ పాలసీ కూడా తీసుకువస్తున్నాం. ఒక్క ఉపాధి సృష్టించడమే కాకుండా ఓవర్ ఆల్‌గా యూత్ ఎంపవర్‌మెంట్ జరగాలి. దీనిని సక్రమంగా మనం ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు కూడా వస్తాయి. The United Nations Sustainable Development Goals; top 20 & 30 ఒకసారి చూస్తే, ప్రపంచంలో ఉండే 196 కంట్రీస్ ఎవరైతే ఇది ఫాలో అవుతున్నారో అందులో 132 కంట్రీస్ ఇప్పటికే వాళ్ల యెక్క యూత్ పాలసీస్ అన్ని అనౌన్స్ చేశారు. ఇంకొక అసెస్‌మెంట్ చూస్తే, Top ten countries on global youth development index – Germany, Denmark, Australia, Switzerland, United Kingdom, Netherlands, Austria, Luxemburg, Portugal and Japan. Sir, all of them got high rank, especially in Education and employment opportunities. However, all of them have ageing population and thus no demographic dividends. ఇది చూసినప్పుడు ఈరోజు ప్రపంచంలో ఒక విధంగా చెప్పాలంటే మన కంటే ముందుగా వాళ్లు కుటుంబ నియంత్రణకు వెళ్లారు. వాళ్లు ఆలోచించిన విధానంలో డెవలప్‌మెంట్ కూడా వచ్చింది. ఆ రెండింటివల్ల పాపులేషన్ కూడా తగ్గే పరిస్థితి వచ్చింది. ఈరోజు ప్రపంచానికే ఒక ఆదర్శంగా Maximum Youth ఎక్కడన్నా ఉన్నారంటే అది ఒక భారతదేశంలోనే ఉన్నారు ఇది ఒక పెద్ద సంపద మనకు. ఈ యువతను బాగా ట్రైన్ చేసుకుంటే, బాగా ఉపయోగించుకుంటే ప్రపంచాన్ని శాసించే శక్తి ఒక భారతదేశానికే ఉంటుంది దాంట్లో అతిశయోక్తి లేదని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఇంకొకపక్క చైనా చూసినా కూడా అక్కడా కూడా ఏజింగ్ పాపులేషన్ వస్తుంది. యూరోప్‌లో ఉంది కాని మనది మాత్రం రాబోయే రోజుల్లో చాలా వరకు 30-40 సంవత్సరాలు కనీసం 3-4 డికేట్స్ ఈ అడ్వాన్‌టేజ్ మనకు ఉంటుంది. అందుకనే ఈ రోజు ఇవన్నీ

చూసిన తరువాత ఒక విజన్ తయారు చేశాం. The youth of the State is fully enabled, engaged, empowered and motivated to realize their full potential and be adequately equipped with the necessary tools to contribute to the growth of sunrise State of Andhra Pradesh...అని ఒక విజన్ పెట్టుకుని ముందుకు పోయాం. దీనికి కావల్సిన objectives పెట్టుకున్నాం, Stratagies పెట్టుకున్నాం. ఇంకొక ప్రక్క చూస్తే, ఈరోజు Priority areas చూస్తే ఇంతకు మునుపే మంత్రి గారు చెప్పారు. 10 పాలసీస్ పెట్టుకునాం. ఒకటి Education రెండు Enterprenurship and innovation, Employment and Skill Development, Politics and Governance, Youth engagement be the change, Health and also healthy life style, Sports and Recreation, Social Values including one for all and all for one, Community Service, Social Justice-Equal opportunities, Pro-actove. ఈ విధంగా 10 పాలసీలు పెట్టుకుని యూత్ పాలసీ అన్నప్పుడు ఒక డిపార్టుమెంట్ కాకుండా ప్రభుత్వంలో ఉండే అన్నీ డిపార్టుమెంట్స్ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది.

3.40 PM

ఒకసారి స్వామి వివేకానందగారి కొటేషన్ చూస్తే, "Education is the manifestation of the perfection already in man" that is his quotation". దీంట్లో ఏమాత్రం కూడా అనుమానం లేదు. ఇది 100 శాతం కరెక్ట్ అని నేను మీకు తెలియజేస్తున్నాను. మొదటిసారిగా నేను ముఖ్యమంత్రి అయినప్పుడు హైదరాబాదులో "Dare to dream strive to achieve" అని చెప్పి పెద్ద హోర్డింగ్స్ పెట్టి యూత్‌లో ఒక inspiration తేవడానికి ముందుకుపోయాము. అది చాలావరకు ఉపయోగపడింది. అదేమారుగా "We have to dream before your dreams can come true" మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అని ఎప్పుడూ చెప్పేవారు. ఇవన్నీ స్ఫూర్తిదాయకమైన విషయాలన్నీ తీసుకుని, ఇంకొకపక్కన అరిస్టాటిల్ "good habits formed at youth may call the difference" అని అన్నారు. అంటే చిన్నప్పుడే మంచి అలవాట్లకు పునాది వేస్తే ఏదైనా సాధ్యం అని చెప్పడం కూడా జరిగింది. ఇవన్నీ తీసుకున్న తర్వాత యూత్ పాలసీలో ఆంధ్రప్రదేశ్ యూత్ పాలసీ ఒకటి తయారుచేసి Advisory Council Chaired by CM, high powered Committee on Youth policy chaired by CS., ఈ రెండు కమిటీలు వేసుకోవడం, అదేమారుగా కిందివరకు ఈ యూత్ పాలసీని Across all departments perfect గా తీసుకుపోవడానికి పనిచేస్తున్నాము. ఇది గాని perfect గా జరగగలిగితే బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. మనం అనుకున్న లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడ ఈ 10 పాలసీల వల్ల, లేకుంటే మొత్తం ఫోకస్ వల్ల overall empowerment in youth వచ్చే అవకాశం ఉంది.

అదే సమయంలో యూత్‌కి ఉపాధికల్పన మరియు అభివృద్ధిలో భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉంది. అందుకే ఇక్కడ రెండు విషయాలు. ఒకటి, ఇమ్మీడియట్‌గా ఏమి చేయగలిగాము, భవిష్యత్తులో యూత్‌ని ఇంకా చేయాలంటే నిరుద్యోగ భృతితో సమానంగా అది ఇస్తూనే వాళ్లని ఏవిధంగా సమాజంలో ఉపయోగించాలి, వాళ్లు ఏవిధంగా ఆర్థికంగా ఎదగాలి, వాళ్లు ఏవిధంగా అన్ని విధాలా పైకి రావాలో రెండూ ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇక్కడికి వచ్చేటప్పటికి ప్రతీ ఒక్కరికీ ఎకానమీలో somebody will produce, somebody will consume. Production and Demand రెండూ ఉంటాయి. అది ఏ సర్వీసైనా కావచ్చు. ఎంప్లాయిమెంట్ ఎక్కువగా రావాలంటే మన రాష్ట్రంలో మెరుగైన ఆర్థిక వ్యవస్థగా ఉండాలి, గ్రోత్ బాగుండాలి. గ్రోత్ బాగాలేకపోతే వ్యవసాయం కావచ్చు, ఇండస్ట్రీ కావచ్చు లేకపోతే సర్వీసు సెక్టారు కావచ్చు, ఏదైనా సరే, సరైన ప్రగతి లేకపోతే employment diminishing వస్తుంది. ఒకసారి ప్రోగ్రెస్ లేనప్పుడు ఎంప్లాయిమెంట్ ఉండదు, అదేమారుగా ఆదాయం కూడా ఉండదు. ఇది ఒక vicious circle లో పడే అవకాశం వస్తుంది. అందుకనే ఈ ప్రభుత్వం మొట్టమొదటి రోజు నుంచీ అన్ని జాగ్రత్తలూ తీసుకున్నాము.

2014-15లో bifurcation అయింది. మార్చిలో బడ్జెట్ వచ్చింది. ఈ ప్రభుత్వం వచ్చింది జూన్ రెండవ తారీకున. ఆరోజు మన గ్రోత్ రేటు 8.51 శాతంగా ఉంది. First year లోనే All India కంటే better growth సాధించగలిగాము. రెండవ సంవత్సరం 2015-16 లో 10.96 శాతానికి వెళ్లాము, 3వ సంవత్సరం 2016-17 లో 11.61 శాతానికి వచ్చాము. గ్రాడ్యుయల్‌గా పెరుగుతున్నాము. ఈ సంవత్సరం ఫస్ట్ క్వార్టరు మొన్నే అనౌన్స్ చేశారు, 11.72 శాతానికి వచ్చాము. All India 5.6% కు వచ్చారు. ఇటీవల ఆల్ ఇండియా లెవల్‌లో గ్రోత్ పెరిగింది. మనది కూడా నాలుగైదు రోజుల్లో ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. అయితే ఫస్ట్, సెకెండు క్వార్టర్లలో అగ్రికల్చర్‌ను మనం కూడా ఎస్టాబ్లిష్ చేశాము. మనం ఎస్టిమేట్ చేస్తే 26.6 శాతం పెరిగింది. All India level లో 2 శాతం పెరిగింది. దానిని బట్టి చూస్తే ఏవిధంగా మనం ప్రగతిని సాధించగలుగుతున్నామో, మనకుండే ఎన్నో constrains లో ఇది ఒక ఉదాహరణ అని తెలియజేస్తున్నాను.

అదేమారుగా ఈరోజు ఎంప్లాయిమెంట్ గురించి మినిష్టరు అమరనాథ్‌రెడ్డిగారు ఇప్పుడే చెప్పారు. నేను వచ్చినప్పటి నుంచీ ఒకటే ఆలోచించాను. ఇక్కడ యూత్ చాలా యాక్టివ్‌గా ఉన్నారు. అదేమారుగా ఇంకోపక్కన చూస్తే నేను కంబైండ్ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా ఉన్నాను. 20 సంవత్సరాల ముందు నేను ఒకటే ఆలోచించాను. భవిష్యత్‌లో knowledge economy కి ప్రాధాన్యత ఉంటుంది, ఎవరైతే చదువుకుంటారో వాళ్లకి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆరోజే నేను number of

brain storming sessions పెట్టాను. అందర్నీ కూర్చోబెట్టి మాట్లాడాను. మాట్లాడిన తర్వాత ఒక అవగాహనకు వచ్చాము. knowledge economy అన్నప్పుడు IT కు ఎక్కువ ప్రాధాన్యత ఉందని ఫస్ట్ Hitech City పెట్టాను. 30 ఇంజనీరింగ్ కాలేజీలను 300 ఇంజనీరింగ్ కాలేజీలు చేశాము. అదేమారుగా IT Companies మొత్తం తీసుకొచ్చే ప్రయత్నం చేశాము. ఆ eco system వల్ల కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఒకరికి ఉద్యోగం వస్తే సర్వీసు సెక్టారులో రెండు నుంచి నాలుగు ఉద్యోగాలు అదనంగా డిఫరెంట్ సెక్టారులో యాడ్ అయ్యాయి. ఆరోజు నేను రాష్ట్రమంతా తిరిగి పేరెంట్స్‌ను మోటివేట్ చేశాను. మీ పిల్లలకు ఎంత డబ్బులిస్తారనేది ముఖ్యం కాదు, ఎంత బాగా చదివిస్తారో దానివల్ల వారి జీవితాలు మారతాయి అని చెప్పాను, బ్రహ్మాండంగా స్పందించారు. ఈరోజు మీరు చూస్తే సిలికాన్ వ్యాలీ లాంటి ప్రదేశంలో highest per capita income సంపాదించే వ్యక్తులు తెలుగువారు కావడం, మన రాష్ట్రంలో ఉండేవారు కావడం మనకు గర్వకారణం అని నేను మీకు తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఏదైనా ఒకటి అనుకుంటే అది ఫోకస్ పెట్టి ఆ డైరెక్షన్‌లో పనిచేస్తే ఏదైనా సాధ్యం. నేను అందుకనే పదేపదే చెబుతున్నాను. ప్రపంచంలో ఎవ్వరికీ లేని అవకాశం మనకు ఉంది. దానికి కారణం ఒకటి, మనలో ఉండే యూత్, రెండు, మన యూత్‌లో పట్టుదల ఉంది, ఏ దేశంలో లేనటువంటి కొన్ని..ఇప్పుడు అమెరికాకు పోతే complacency ఉంది. అన్నీ ఉన్నాయి అనే ఒక దన్ను, ఒక confidence వాళ్లకు ఉంది. ఇంకా కొన్ని దేశాల్లో అలాంటి complacency ఉంది. మన యూత్‌లో ఆలోచిస్తే ఏదో చేయాలనే తపన, ఎంత చేసినా కష్టపడే మనస్తత్వం ఉంది. మన యూనివర్సిటీలు మీరు ఒకసారి చూసినప్పుడు ప్రాక్టికల్‌గా లేకపోయినప్పటికీ, ప్రపంచంలో బెస్ట్ యూనివర్సిటీలు కాకపోయినప్పటికీ, ఈరోజు బెస్ట్ ఎంప్లాయిస్‌ను తయారుచేసే ఏకైక దేశం భారతదేశం. Microsoft CEO ఇక్కడినుంచే వచ్చాడు, Google CEO ఇక్కడి నుంచే వచ్చాడు, Pepsi Co CEO ఇక్కడి నుంచే వచ్చాడు.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఆ తపన మనవాళ్లను ముందుకు తీసుకుపోయే పరిస్థితి వచ్చింది. నేను ఇవన్నీ ఆలోచించిన తర్వాత ఈసారి ఇండస్ట్రీస్‌కి న్యూ డైరెక్షన్ తీసుకున్నాము. మొదట నేను విశాఖపట్నంలో.. కొత్త రాజధాని అమరావతికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా లేదు. ఒకప్పుడు హైదరాబాదులో కూడా ఫస్ట్ డే నేను ఇన్వెస్టర్స్ మీటింగ్ పెట్టాలంటే అక్కడ కూడా పర్మనెంట్ స్ట్రక్చర్ లేదు, కన్వెన్షన్ సెంటర్ లేదు. అప్పట్లో కృష్ణా

ఒబ్రాయ్ హోటల్ ఉంటే ఆ హోటల్ లాంజ్‌లో పెద్ద కన్వెన్షన్లు కట్టి అక్కడ మూడుసార్లు కన్వెన్షన్ సెంటర్లు పెట్టాము. తర్వాతనే హైదరాబాదులో హైటెక్ కన్వెన్షన్ కట్టాం, one of the best convention centre, ఈరోజు ఒక ఏడువేల మంది కెపాసిటి, పక్కనే మ్యారేజ్ హాల్స్, ఎగ్జిబిషన్ హాల్స్ ఉన్నాయి, ఇంకోపక్కన హోటల్ ఉంది. అలాంటిది నిన్న కూడా హైదరాబాదులో మీటింగ్ జరిగిందంటే ఆరోజు మనం కట్టినటువంటి కన్వెన్షన్‌లోనే జరిగే పరిస్థితి వచ్చింది.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

అంటే ఈరోజు కూడా విశాఖపట్నంలో to start with పెట్టాము. మనకు అక్కడ ఎలాంటి వసతులు లేకపోయినా టెంపరరీ స్ట్రక్చర్స్ వేశాము, రెండు ఇన్వెస్టర్స్ మీటింగులు పెట్టాము. నేను చాలా దేశాలు కూడా తిరిగాను. బిగినింగ్‌లో మార్కెటింగ్ చేయాలి, మనం ఏం చేస్తున్నామో చెప్పాలి.

ఒకప్పుడు మీరు చూస్తే కనీసం పవర్ కూడా ఇవ్వలేని పరిస్థితి. 2014లో నేను ముఖ్యమంత్రి అయిన రోజున 22.5 మిలియన్లు కరెంటు కొరత ఉండేది. కరెంటు లేక కొన్ని వేల small scale industries sick అయిపోయాయి. అదేమారుగా పర్మిషన్లు ఇచ్చేవాళ్లు కాదు. అన్నీ సమస్యలే. అలాంటిది ఫస్ట్ టైం మనం ఇవన్నీ చేయగలిగాము. చేసిన తర్వాత CII, Government of India DIPP and Government of Andhra Pradesh మొత్తం కలిసి రెండుసార్లు partnership summit పెట్టాము. ఈ రెండు సార్లు partnership summit పెట్టిన తర్వాత మీరు రిజల్ట్స్ చూస్తే, మొత్తం అన్ని యూనిట్లు వస్తే, అంటే small scale industries, ఇప్పుడు వచ్చినవీ, రావాల్సినవి అన్నీ కలిపితే 25,845 యూనిట్లు వస్తాయి. పెట్టుబడులు చూస్తే రూ.15,11,106 కోట్లు రావాలి.

3.50 PM

ఇందులో కమిటెడ్ ఎంప్లాయిమెంట్ చూస్తే 33,49,871 వస్తుంది దగ్గర దగ్గర ముప్పై మూడున్నర లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఇప్పుడు ప్రొడక్షన్‌కు వెళ్లినవి, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ గానీ మొత్తం చూస్తే 24,524 యూనిట్లు ప్రొడక్షన్‌కు వెళ్లాయి, రూ.1,37,336 కోట్లు పెట్టుబడి వచ్చింది. 5,35,853 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కొంతమంది ఎక్కడ ఉద్యోగాలు వచ్చాయని అడుగుతున్నారు. ఏ ఇండస్ట్రీలో వచ్చిందో, ఏ ఇండస్ట్రీలో ఎంతమందికి ఇచ్చారో పేర్లతోసహా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని నేను తెలియజేస్తున్నాను.

పైన చెప్పిన ఇండస్ట్రీలలో 487 లార్జ్ ప్రాజెక్ట్స్, 24,037 ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. కొన్ని గ్రౌండ్ అయినాయి, కొన్ని అడ్వాన్స్ స్టేజీలో ఉన్నాయి, ల్యాండ్ అంతా హ్యాండోవర్ చేశాం 586 కంపెనీలకు ఇవన్నీ ఇచ్చాం. ఇవన్నీ వస్తే రూ.2,95,455 కోట్లు పెట్టుపడి వస్తుంది. ఇవి ఆన్‌గోయింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ పూర్తి అవుతాయి. దీనివల్ల 8,89,980 మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. ఈ రెండూ కలుపుకుంటే 25,110 ఇండస్ట్రీస్ వస్తాయి, రూ.4,32,791 కోట్ల పెట్టుబడి వస్తుంది. ఎంప్లాయిమెంట్ 14,25,839 మందికి ఇప్పటికి ప్రారంభమైన ప్రాజెక్టులు గానీ, ఇప్పటికే ఉద్యోగాలు వచ్చిన వారిని చూసుకుంటే దాదాపు 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చే ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.2,880 కోట్లు investment subsidy ఇచ్చాం. ఇంకా రూ.3,591 కోట్లు ఇవ్వాలి. ప్రతి సంవత్సరం రూ.2,750 కోట్లు as on today investment subsidy ఇవ్వాల్సి ఉంటుంది.

ఇంకోపక్క తొమ్మిది పాలసీలు తీసుకొచ్చాం. Single Desk Portal పెట్టాం, ఏ క్లియరెన్స్ అయినా 21 రోజులలో ఇస్తున్నాం. ఇప్పటికి 24 వేల క్లియరెన్సులు ఇచ్చాం. Within SLA 98.6% వచ్చింది. Last 2 months లో 100 శాతం వచ్చింది. We are No.1 in 'ease of doing business' in World Ranking. ఈ సంవత్సరం కూడా 'ease of doing business' లో నెంబర్ వన్ వస్తుందని నాకు నమ్మకం ఉంది. మా వాళ్లకు నేను ఒకటే చెప్పాను, నెంబర్ వన్ రావడం కాదు, భవిష్యత్తులో distant No.1 గా ఉండాలి, top 10 in the World among them ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉండాలని చాల స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను. ఆ డైరెక్షన్‌లో వర్క్ అట్ చేస్తున్నానని నేను మీకు తెలియజేస్తున్నాను.

Industrial Corridors గురించి ఇప్పుడే మంత్రి గారు చెప్పారు. Visakhapatnam-Chennai Corridor ఉంది, దానికి ఏడిబి లోన్ కూడా ఇస్తుంది, నాలుగు నోడ్స్ కూడా వస్తున్నాయి, వైజాగ్, మచిలీపట్నం, దొనకొండ, ఏర్పేడు. రూ.4,170 కోట్లు ఏడిబి లోన్ వస్తుంది, మనం రూ.1,437 కోట్లు పెడుతున్నాం.

Chennai-Bangalore Industrial Corridor వస్తుంది, మూడు నోడ్స్ వస్తున్నాయి. కృష్ణపట్నానికి నిన్ననే ఎంఓయూ చేశాం. పనులు ప్రారంభమయ్యాయి. హిందూపూర్-ఓర్వకల్లు కూడా కన్సిడరేషన్‌లో ఉన్నాయి. ఇవి కాకుండా Coastal Employment Zone కూడా వస్తుంది. దీనికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఫిబ్రవరి 23, 24, 25, 2018 లో విశాఖపట్నంలో మళ్ళీ Investors Meet పెడుతున్నాం. దేశంలో highest conversion అంటే మామూలుగా ఎంఓయూలు చేసి, తరువాత మర్చిపోతారు. అలా కాకుండా మనం చేసిన అన్ని ఎంఓయూలు కూడా 45 శాతం మెచ్యూరిటీ వచ్చాయి. అవి విజయవంతం అయ్యాయి. ఇన్వెస్ట్‌మెంట్ కూడా 23 శాతం వారు కమిట్ అయిన దానికి పెట్టుబడులు వచ్చాయని నేను మీకు తెలియజేస్తున్నాను.

Best companies like Isuzu Motors, Pepsi, Foxconn వచ్చాయి, ఒకే ప్రాంతంలో 13,000 మందికి ఉద్యోగాలు వచ్చాయి. Asakura, Laurus Lab, Suzlon, Colgate, Berger Paints, Kia Motors, Hero Motors వచ్చాయి. కియా మోటార్స్ రూ.13,000 కోట్లు పెట్టుబడి పెట్టి, 13,000 మందికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితి ఉంది. ఒక నిర్ణయం ఒక జిల్లా భవిష్యత్తును మార్చింది.

హంద్రీ-నీవా ద్వారా జీడిపల్లి, గొల్లపల్లికి నీరు తీసుకొచ్చాం. ఆ నీళ్లు రావడం వల్ల ఈరోజు కియా మోటార్స్ వచ్చింది. త్వరలో నేను సౌత్ కొరియా దేశానికి వెళుతున్నాను. ఇంకో వంద యూనిట్లు వచ్చే పరిస్థితి వస్తుంది. అల్టిమేట్‌గా అనంతపూర్‌లో 'South Korea Township' ను ఎస్టాబ్లిష్ చేయబోతున్నారని నేను మీకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఒక నిర్ణయం ఏవిధంగా మనకు పాజిటివ్‌గా వస్తుందో ఇది ఒక ఉదాహరణ. ఇవన్నీ వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వచ్చే పరిస్థితి వస్తుంది. Growth in Industrial Sector లో చూస్తే.. పవర్.. సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు ఇరవై ఏళ్లు చెబుతారా అని ఇప్పుడే డౌట్ వచ్చింది. నేను ఒకటే చెప్పాను. Power Sector Reforms ను మొదటిగా 1997-98 లో నేనే పరిచయం చేశాను. దేశంలో అందరూ భయపడ్డారు, కానీ నేను ధైర్యం చేశాను, అందులో కొంత ఇబ్బంది కూడా వచ్చింది. ఆరోజు Power Sector Reforms తీసుకొచ్చి, ఎక్కడ కూడా కరెంటు కోతలు లేకుండా ఈ సెక్టార్‌లో ఒక

బాధ్యత, అకౌంటబిలిటి తీసుకొచ్చాం. ఈరోజుల్లో disrupt technologies అన్ని రంగాలలో వస్తున్నాయి. ఈ disrupt technologies చూసిన తరవాత నేను మరలా 2nd Power Sector Reforms కు వెళుతున్నాను. అందుకే ఈ సభలో ధైర్యంగా అనౌన్స్ చేశాం. కరెంటు చార్జీలు పెంచమని అనౌన్స్ చేసిన ప్రభుత్వం భారతదేశంలో ఒక తెలుగుదేశం ప్రభుత్వమే అని నేను మీకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మన ప్రభుత్వం మాత్రమే ధైర్యంగా చేసింది. రాబోయే రోజుల్లో భారతదేశంలో పవర్ సెక్టార్‌లో రేట్లు తగ్గుతాయి. అందులో డౌట్ అవసరం లేదు. కార్లు, లారీలు, బస్సులు అన్నీ కూడా ఎలక్ట్రికల్ క్రింద వెళ్లిపోతే పొల్యూషన్ పూర్తిగా కంట్రోల్ అవుతుంది. రవాణాలో పెనుమార్పులు రాబోతున్నాయి. భారతదేశానికి ఒక పెద్ద ఆస్తి సన్. ఎందుకంటే disrupt technologies లో Solar energy and wind energy major roles play చేస్తోంది. ఒకప్పుడు ఒక యూనిట్ రూ.15 ఉండేది. నేను వచ్చాక, నవ్యాంధ్రప్రదేశ్‌లో ఒక యూనిట్ రూ.6.50 అయ్యింది. ప్రస్తుతం ఒక యూనిట్ రూ.2.50 నుంచి రూ.3 వరకు ఉంది. రూ.3 అయితే మన average procurement price Rs.5.50, ఇంకా స్టోరేజ్ రాలేదు. ఒకసారి స్టోరేజ్ వస్తే revolution in power sector. ప్రపంచంలో అతి తక్కువ ఖర్చుకు భవిష్యత్తులో కరెంటు ఇచ్చే ఏకైక దేశం భారదేశం, అందులో అగ్రస్థానంలో మనం ఉంటాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దీనిని చూసి అందురూ నేర్చుకొనే పరిస్థితి వస్తుంది. ఇది ఎందుకు చెబుతున్నానంటే కోల్డ్ కంట్రీస్ ఉన్నాయి, మనకు ఉన్నంత సన్‌లైట్ వారికి ఉండదు. మనకు సన్‌లైట్, వెలాసిటి ఉంది. Biggest Solar Park in the World is in Kurnool now. అనంతపురంలో ఇంకొక ప్రయోగం చేస్తున్నాం, ఆ ప్రయోగం 'Solar Wind Storage'. మూడు ఇంటిగ్రేట్ చేశాం. ఈ మూడు ఇంటిగ్రేట్ చేస్తే, World Bank కూడా ముందుకు వచ్చింది. యావరేజ్‌గా రూ.3 ఒక యూనిట్ పడుతుంది. సోలార్‌లో బ్రేక్‌త్రూ వచ్చింది, ఇంకా తగ్గుతుంది, విండ్‌లో బ్రేక్‌త్రూ వచ్చింది, ఇంకా తగ్గుతుంది. ఒక్క స్టోరేజ్‌లో బ్రేక్‌త్రూ వస్తే in every areas smart power grids తయారు అవుతాయి. ఒక్కసారి ఇది వస్తే ఇంట్లో అన్నీ ఏసీలు పెట్టుకోవచ్చు, బస్సులల్లో ఏసీలు ఉంటాయి, comfortable life వస్తుంది, ఇబ్బందులు ఉండవు. నేను ఈరోజు చెబుతున్నాను మీరు రాసుకోండి.

4.00 PM

రాబోయే రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే అన్ని బస్సులు ఏసీబస్సులే రాబోతున్నాయి. ఇది జరగబోతుంది (నవ్వుతూ) ఇది జరుగుతుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

Disruptive technology తో చాలా లాభాలు వస్తున్నాయి. దీన్ని అడాప్ట్ చేసుకోవడం చాలా ముఖ్యం. మనదగ్గర పవర్ సెక్టార్‌లో గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి 14శాతం గ్రోత్ వచ్చింది. ఇది ఒక శుభపరిణామం. ఇంతకుముందే శ్రీ అమర్‌నాథ్‌గారు చెప్పారు. 2004-05, 2013-14 ... 10 సంవత్సరాల కాంగ్రెస్ హయాంలో కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 90,120ఉద్యోగాలు వస్తే, ఈ మూడు సంవత్సరాల్లో ఫర్ ఈయర్ నవ్యాంధ్రప్రదేశ్‌కి మాత్రం 1,53,101 ఉద్యోగాలు వచ్చాయి, ఇది చాలదు, ఇంకా పెరగాలి. ప్రతీ ఒక్కరికి ఉద్యోగాలు రావాలంటే పరిశ్రమలు రావాలి, సర్వీసు సెక్టారు పెరగాలి, అదే మారిగా అగ్రికల్చర్ ఉండాలి, ఈ మూడు వస్తే తప్ప మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే పరిస్థితిలేదు. ఇంకా పెద్ద ఎత్తున ముందుకు పోవాలి. అందుకనే నేను ఒక మాట చెప్పాను. సంవత్సరానికి ఆర్థిక అభివృద్ధి 15శాతం రావాలి. GSDP గ్రోత్‌తో యావరేజ్‌న 15శాతం రావాలి. అది మనం సాధించగలుగుతున్నాం. Consistent గా దేశంలో డబల్ డిజిట్ గ్రోత్ వచ్చే ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం, నేను దానికి గర్వపడుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అంటే base తక్కువ ఉంది. నేను మొత్తం అభివృద్ధి అయిపోయిందని చెప్పడం లేదు. బేస్ ఎందుకు తక్కువ ఉందంటే, హైదరాబాదుని అభివృద్ధి చేశాం. పెట్టుబడులు అక్కడ పెట్టాం.అక్కడ నుంచి మనం ఇక్కడికి వచ్చాం, ఇక్కడ మళ్లీ కొత్తగా పెట్టుబడులు పెడుతున్నాం. ఈరోజు హైదరాబాదులో, తెలంగాణాలోగానీ, కర్నాటకలోగానీ, కేరళలోగానీ హైబేస్ ఉంది, వాళ్లు తక్కువ గ్రో అయిన ఎక్కువ టర్నోవర్ వస్తుంది. మనది బేస్ తక్కువ ఉంది. మనం ఈ లెవల్‌లో ఇంకా పది సంవత్సరాలు గ్రో అయితే తప్ప ఆ రాష్ట్రాలతో సమానంగా అభివృద్ధి అయ్యే పరిస్థితి రాదు. ఆ తరువాత మనకి ఇంకా ప్రయోజనాలు వస్తాయి.

ఈరోజు మీరు చూస్తే ఎక్కడికక్కడ పరిశ్రమలను ముందుకు తీసుకుపోతున్నాం. ఈ అభివృద్ధి వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగాలు గానీ ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇది చేసుకుంటేనే యూత్‌కి ఒక పాలసీని తీసుకురావాల్సినవసరం ఉంది, నేను అందుకనే ఆరోజు ఎన్నికల్లో చెప్పాం, ఈరోజు మీ అందరితో చర్చ చేస్తున్నాం. ఏదైతే నిరుద్యోగ భృతి, దీనికి సంబంధించి ఇంకా డిబేట్

చేయవలసిన అవసరం ఉంది, ఇండియాలో చాలా రాష్ట్రాలు మొదలుపెట్టారు, కానీ successful model ఎక్కడా కనబడలేదు.ఇప్పటికి మేము కేబినేట్ సబ్‌కమిటీని వేశాం, ఒక ఐదుగురు మంత్రులు కూర్చొన్నారు, ఒక ఐదారు మిటీంగుల్లో కూర్చొని, ఇండియాలో ఉండే ఇన్ఫర్మేషన్‌ని అంతా తెప్పించారు. బయట దేశాల్లో ఉండే ఇన్ఫర్మేషన్‌ని స్టడీ చేస్తున్నారు. వాళ్లు ఏవిధంగా ఇస్తున్నారు? మనం ఏవిధంగా ఇస్తే sustainability వస్తుందో ఒక ఎక్స్‌ట్రేజ్ కూడా చేస్తున్నారు. ఇందులో మీరు చూస్తే ఉదాహరణకి మొత్తం 21-35సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తుల్ని తీసుకుంటే, ఇది ప్రొడక్టివ్ age. ఎందుకంటే ఎప్పుడైనా 35సంవత్సరాల లోపల చేసే శక్తి, ధైర్యం, వినూత్న ఆలోచనలు అప్పుడే వస్తాయి. 35సంవత్సరాలు దాటితే status quo చేస్తారు, 50సంవత్సరాలు దాటితే రాజీపడతారు, 60సంవత్సరాలు అయితే రిటైర్డు లైఫ్‌కి వస్తారు. క్వశ్చన్ ఏమిటంటే, 21-35సంవత్సరాల లోపు ఉన్న వాళ్లందర్ని ఒక potential youth గా ఎట్లా తయారు కావాలి. ఎలాంటి వారికి ఇవ్వాలి? ఏ వయస్సు పెట్టాలి? 35సంవత్సరాలకి పెట్టాలా అనే దానికి మనం నిర్ణయం చేసుకున్నప్పుడు , అన్ని చూసుకుంటే 35సంవత్సరాల వరకే ఇచ్చారు. అదేమారిగా ఏదో ఒక వెయ్యి, పదిహేను వందల రూపాయలు ఇచ్చి శాశ్వతంగా ఈ డబ్బులతోనే బ్రతకమంటే ఈరోజు అది ఉపయోగపడదూ. కానీ, అలాంటి వారికి హ్యాండ్ హోల్డింగ్ ఇవ్వాలి, చేయూతనివ్వాలి, వారికి స్కిల్స్ నేర్పించాలి, ఇంకా వాళ్లకి నాలెడ్జ్‌ని అప్‌గ్రేడ్ చేయాలి, వాళ్లకి మెరుగైన అవకాశాలు రావడానికి మనం ఇచ్చే నిరుద్యోగ భృతి ఒక ఆసరాగా ఉండాలని నా అభిప్రాయం. అందుకే చాలామంది సూచనలు ఇచ్చారు. ఇంకా సూచనలు తీసుకుంటాం. మనం చెప్పిన ఐడియాలన్ని పబ్లిక్‌లో పెట్టుకుంటాం. వాళ్ల దగ్గర సూచనలు తీసుకుంటాం. అల్టీమెట్‌గా మనం ఏ పనిచేసినా అపహాస్యం కాకూడదు. Sustainability ఉండాలి. భవిష్యత్తులో వేరే వాళ్లు చేసిన పనిని అభినందించడమేగాకుండా ఆచరించే పరిస్థితిలో మనం ఉండాలనేది నా ఆలోచన. ఈరోజు వీళ్లు మూడునాల్గెదు ఎక్స్‌ట్రేజ్‌లు చేశారు. రాష్ట్రంలో మొత్తం 21-35సంవత్సరాల వయస్సు ఉండే వాళ్లు ప్రజా సాధికార సర్వేలో రఫ్‌గా తీసుకొని ఎస్టిమేట్ చేశారు. మళ్లీ ఈడేటా అంత అప్‌డేట్ చేసుకోవాల్సినవసరం ఉంది. ఆ డేటాని చూస్తే కొంతమందికి ల్యాండ్ ఎక్కువ ఉండి, రేషన్ కార్డు ఉండి మరికొంతమందికి సొంతంగా కార్లు ఉండి అలాంటి వాళ్లకి ఇవ్వాలా? లేదా అనేది మనం చర్చ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ కార్యక్రమం అయినా మనం వెనులుబాటు ఉండే వారికి కాదు ఇచ్చేది. ఎవరైతే కష్టాల్లో ఉన్నారో మనం ఇచ్చే ఆదరణతో పైకివచ్చే ప్రయత్నం చేసుకునేవాళ్లకి ఇస్తే సద్వినియోగం ఉంటుంది. ప్రభుత్వానికి కూడా లిమిటెడ్ రిసోర్సెస్ ఉన్నాయి. మనం 16వేల కోట్ల రూపాయల లోటు బడ్జెటుతో ప్రారంభమయ్యాం, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి, అక్కడి నుంచి 24వేల కోట్ల రూపాయలు రైతులకు రుణ విముక్తి ఇచ్చాం. అది కూడా పూర్తిగా ఇంకా ఇవ్వలేదు. రెండు installments ఇవ్వాలి. 10శాతం

వడ్డీతో సహా వాళ్లు తీసుకున్న రుణం మనం తీసుకొని వాళ్లకు ఇబ్బంది లేకుండా చేశాం. డ్వాక్రా సంఘాలకు ఒకొక్కరికి 6వేల రూపాయల చొప్పున రుణమాఫీ లేకుంటే వాళ్లకు పెట్టుబడి నిధి ఇచ్చాం. ఇంకొక పక్కన దగ్గర దగ్గర నాలుగు వేల కోట్ల రూపాయలు ఇవ్వాలి. ఇంకొకపక్కన సంక్షేమ కార్యక్రమాలు. దేశంలో ఎక్కడా ఇవ్వని సంక్షేమ కార్యక్రమాలు మనం ఇచ్చాం. ఇంకొకపక్కన అభివృద్ధి కార్యక్రమాలు. ఎక్కడా జరగని అభివృద్ధి కార్యక్రమాలు మనం చేస్తున్నాం. ఇవన్నీ ఎందుకంటే, sustainability కోసం, ఏ ఒక్క వర్గానికో, ఒక పనికో, ఒక ప్రాంతానికో డబ్బులు ఖర్చు పెడితే, అది గ్రోత్ రాదు, గ్రోత్ రాకుంటే ఆదాయం రాదు., ఆదాయం రాకపోతే పెట్టుబడులు పెట్టలేం, తెచ్చిన అప్పుని కూడా తిరిగి చెల్లించలేం, అందుకే బ్యాలెన్స్ చేసుకుంటూ మనం ముందుకు పోతున్నాం.

ఇండివిడ్యుయల్ కౌంట్‌లో మొత్తం ఒక లెక్క చూస్తే, ల్యాండ్, రేషన్, 4వీలర్స్, ఇవన్నీ కూడా పెట్టకుండా చూసుకుంటే 21-35సంవత్సరాల వయస్సు ఉండే యూత్ వచ్చి 15,92,716మంది ఉన్నారు. ఇదంతా రఫ్ ఎస్టీమేషన్. ఇంకా ఈదంతా ప్యూరిఫై చేయాలి. ఫ్యామిలీ కౌంట్‌లో చూసుకుంటే ఇద్దర్ని తీసేసి, ఇంటికి ఒక్కరినే తీసుకుంటే 13,34,999 మంది ఉన్నారు. అదేమారిగా అన్‌ఎంప్లాయిడ్ అండ్ ఆల్సో ఎంప్లాయిడ్‌గా వీళ్లని డివైడ్ చేస్తే ఇండివిడ్యువల్ కౌంట్‌లో 9,42,366మంది ఎంప్లాయ్ అయ్యారు, అన్‌ఎంప్లాయిడ్ చూసుకుంటే 6,50,355మంది వచ్చారు. ఫ్యామిలీ కౌంట్‌లో ఎంప్లాయిడ్‌ని చూసుకుంటే 8,36,616మంది ఉన్నారు, అన్‌ఎంప్లాయిడ్ 5,76,506మంది ఉన్నారు. ఇంకొకపక్కన ల్యాండ్, రేషన్ ఈరోజు ఫిల్టర్స్‌ని రిమూవ్ చేసి మొత్తం చూసుకుంటే ఇండివిడ్యూయల్ కౌంట్‌లో 14,92,984మంది ఉన్నారు. ఫ్యామిలీ కౌంట్‌లో 12,57,935మంది వస్తారు. మళ్లీ వీళ్లలో ఇండివిడ్యూవల్‌ల్లో ఎంప్లాయిడ్ 8,92,533 మంది అన్‌ఎంప్లాయిడ్ వచ్చి 6,00,211మంది ఉన్నారు. ఫ్యామిలీలో ఎంప్లాయిడ్ కౌంట్ సింగిల్‌ని చూసుకుంటే 7,91,647మంది, అన్‌ఎంప్లాయిడ్ చూసుకుంటే 5,33,579మంది వస్తారు. రేషన్ కార్డు మాత్రం చూసుకుంటే 11,69,876మంది వస్తారు. ఫ్యామిలీ కౌంట్‌లో చూసుకుంటే 10,09,936 మంది వస్తారు.

4.10 PM

అదేవిధంగా ఇండివిడ్యుయల్ కౌంట్ ఎంప్లాయిడ్ చూసుకుంటే 7,18,951 అన్‌ఎంప్లాయిడ్ చూసుకుంటే 4,50,925 ఫ్యామిలీ కౌంట్ ద్వారా చూసుకుంటే 6,45,579 అన్‌ఎంప్లాయిడ్ చూసుకుంటే 4,05,415 గా గణాంకాలు ఉన్నాయి. ఈ గణాంకాలన్నీ సాధికారత సర్వే ద్వారా తీసుకుని మొత్తం తయారుచేయడం జరిగింది. ఇంకా అవసరమైతే మనం అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తర్వాత కొంతమంది రావచ్చు. దీనిలో లేనివాళ్లు బయటనుంచి ఎక్కడినుంచైనా రావాలి. దీనిలో మరొక

constraint కూడా ఉంది. కొంతమంది ప్రయివేటు కంపెనీల్లో పనిచేస్తారు. వారికి అక్కౌంట్ రావాలంటే వచ్చే పరిస్థితి లేదు. దానిని కూడా ఒకసారి స్ట్రీమ్‌లైన్ చేసుకోవాలి. ఎక్కడైనా ఎంప్లాయిమెంటులో ఉంటే వారు దీనిని క్లెయిమ్ చేయకపోతే మనం పెట్టింది ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. నేడు మనం వీరిని ఎన్యుమరేట్ చేసిన తర్వాత వీరికి ఎంత మొత్తాన్ని ఇవ్వాలనే విషయాన్ని కూడా మనం చెక్ చేయవలసిన అవసరముంది. ఆనాడు ఎన్నికల ముందు రూ. 1000 ల నుంచి రూ. 2000 ల వరకూ ఇస్తామని మేము చెప్పాము. కేరళ రాష్ట్రంలో రూ. 150 లు, మరొక రాష్ట్రంలో రూ. 500 లు నిరుద్యోగభృతిగా ఇచ్చారు. ఈ వయస్సులో ఉండేవారి కెరీర్‌ను ఏవిధంగా ప్రమోట్ చేయాలో నేను ఆలోచిస్తున్నాను. ఏదో ఒక రూ. 1000 లు నిరుద్యోగభృతిగా ఇచ్చి మూడు లేదా ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ వారు రోడ్డుమీద పడే పరిస్థితి లేకుండా ఏవిధంగా వీరందరిలో నాలెడ్జ్‌ను ప్రమోట్ చేయాలో నేను ఆలోచిస్తున్నాను. మనం ఇచ్చే రూ. 1000 లు లేదా రూ. 1500 లు ఇచ్చి, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాముల ద్వారా ఎప్పటికప్పుడు వారి నాలెడ్జ్‌ను అప్‌గ్రేడ్ చేసి, వారిని సామాజిక కార్యక్రమాలలో కూడా ఇన్‌వాల్వ్ చేసి ఓవరాల్‌గా వారిని ఎలా ఎంపవర్ చేయగలుగుతామనేది చూడాలి. ఉదాహరణకు, యూత్‌ను, స్టూడెంట్స్‌ను కూడా మనం తీసుకున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించే బాధ్యతను అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అప్పజెప్పి సుమారు 22 లక్షలు మరుగుదొడ్లు నిర్మించడానికి అవకాశముంది. వారు ఆ విధంగా ఇవన్నీ కట్టించిన తర్వాత ఒక్కొక్కరికీ 5 శాతం మార్కులను కూడా వారికి ఇవ్వడానికి ఒక కార్యక్రమాన్ని మనం తీసుకున్నాము. ఎందుకంటే, చదువుకునే సమయంలో క్షేత్రస్థాయిలో ఉన్న విద్యార్థులకు అవగాహన పెరగాలి. వీరు కూడా ప్రజలతో అనుసంధానం కావాలి. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలైన హార్వర్డ్ మరియు స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులు సుమారు 4 నెలల నుంచి 6 నెలలపాటు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలతో పనిచేస్తారు. వారు వివిధ దేశాలకు వెళ్లి వివిధ కంపెనీల్లో పనిచేస్తారు. అక్కడ అధ్యయనం చేస్తారు. అంతేగాక, ప్రాజెక్టు వర్కులను కూడా చేస్తారు. అనేక కొత్త విషయాలపై వారు అవగాహన పెంచుకుంటారు. అక్కడ నుంచి వారికి ఒక మంచి నాయకత్వం ఇచ్చే అవకాశాలు వస్తాయి. మనవద్ద విద్యాసంస్థలకు, క్షేత్రస్థాయికి అనుసంధానం లేకుండా పోయింది. ఏమాత్రం ఈ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులు క్షేత్రస్థాయికి వెళ్లి పనిచేసే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే, మొట్టమొదటిసారిగా సోషల్ యాక్టివిటీని కూడా ఎడ్యుకేషనల్ కరిక్యులమ్‌లోకి తీసుకువస్తున్నాము.

అధ్యక్షా, ఇంకా మనవద్ద 25 నుంచి 30 శాతం అక్షరాస్యతను సాధించవలసిన అవసరముంది. ఎవరికైతే ఈ పనులు ఇస్తున్నామో, వారందరినీ కనీసం 100 మందిని చదివించమని చెప్పాము. ఒక్కొక్కరినీ 10 మందిని చదివించమని చెప్పాము. పరీక్షలు పెడతాము. దానివల్ల వీరికి కూడా చదువు వస్తుంది. వారి నాలెడ్జ్ అప్‌గ్రేడ్ అవుతుంది. ఎక్కడుంటే అక్కడ 50 లేదా 60 మందికి చదువు చెప్పగలిగితే వీరికి కూడా ఉపయోగపడుతుంది. నేను నిరంతర అక్షరాస్యత కార్యక్రమం గురించి కూడా ఆలోచిస్తున్నాను. ఏదో ఒక సంతకం పెట్టడం కోసం చదువుకోవడం లేదా 10 వ తరగతి వరకూ చదువుకోవడం మళ్లీ వదలిపెట్టడం కాకుండా నిరంతరం నేర్చుకోవడం, నిరంతరం చదువుకోవడం, దానికి గుర్తింపు లభించడం కోసం పరీక్షలు వ్రాయడం, 10వ తరగతి పరీక్షలు వ్రాయడం, ఇంటర్ పరీక్షలు వ్రాయడం, డిగ్రీ పరీక్షలు వ్రాయడం, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పరీక్షలు వ్రాయడం, పి.హెచ్.డి. చదువుకోవడం ఇలా వారు ఏ పనిచేయడానికి ఇష్టపడతారో దానికి సంబంధించిన విద్యార్హతలను వారు సంపాదించుకోవచ్చు. శాసనసభ్యులు అవసరమైతే న్యాయవిద్యను కూడా చదవవచ్చు. బి.ఏ. పాసైన వారు ఎం.ఏ. పాసవడం, ఎం.ఏ. పాసైన వారు ఎల్.ఎల్.బి. పాసవడం, ఉదాహరణకు గొల్లపల్లి సూర్యారావు గారు ఎల్.ఎల్.బి. డిగ్రీ పాసయ్యారని చెప్పారు, దట్ ఈజ్ గుడ్. తెనాలి శ్రావణ్ కూమార్ గారు కూడా చెయ్యి పైకి ఎత్తుతున్నారు, ఆయన కూడా మరొక డిగ్రీ చేశారు. ఇక్కడ నాయుడు మరియు అక్కడ జయరాములు గారు కూడా ఎల్.ఎల్.బి. కూడా చేశారని చెబుతున్నారు, చాలా సంతోషం. మరొక డిగ్రీని కూడా చేయండి.

అధ్యక్షా, నిరంతరం మనం నేర్చుకుంటే చాలా పైకి ఎదగగలము. ఎక్కడైతే నేర్చుకోవడం ఆగిపోతుందో మన అభివృద్ధి కూడా అక్కడే ఆగిపోతుంది. అందుకే, రైతులు గానీ, డ్వాక్రా సంఘాల సభ్యులు గానీ ఎప్పటికప్పుడు ఓపెన్ స్కూలు లేదా ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఎక్కువగా నేర్చుకోవలసిన అవసరముంది. ఇప్పుడు మనకు ఫైబర్‌గ్రిడ్ వచ్చింది. ఇది కూడా మనకు పెద్దఎత్తున ఉపయోగపడుతుంది. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ మోడ్‌లో వీరి శక్తిని ఏవిధంగా ఉపయోగించుకోవాలో ఒక డిబేట్‌ను పెడుతున్నాము. దానిని కూడా మనం వర్కవుట్ చేయవలసిన అవసరముంది.

అధ్యక్షా, మరొక విషయం, డిజిటల్ లిటరసీ కార్యక్రమం. నేడు స్మార్ట్‌ఫోన్‌లు మరియు ఐ.ఒ.టి. కూడా వచ్చాయి. భవిష్యత్తులో డిజిటల్ లిటరసీకి ఎనలేని ప్రాధాన్యత ఉంటుంది. అయితే, ఈ డిజిటల్ లిటరసీకి అడిక్ట్ అయిపోతే మాత్రం ప్రమాదం కూడా వస్తుంది. నిన్న శాసనసభ్యులందరికీ కూడా real time governance గురించి కూడా చూపించడం జరిగింది. ఐ.ఒ.టి. ఎలా ఉపయోగిస్తామో కూడా చూపించడం జరిగింది. నేను ఒక్కటే ఆలోచిస్తున్నాను. ఈరోజు డిజిటల్

లిటరసి ద్వారా నాలెడ్జ్‌ను కూడా ప్రమోట్‌చేయాలి. అడల్ట్ లిటరసీకి మనవాళ్లందరూ నిరుద్యోగభృతి ఎలా చేస్తే బాగుంటుందో ఒకసారి ఆలోచించవలసిన అవసరముంది. ప్రతి సంవత్సరం కొత్త యువత వస్తూ ఉంటారు. దీనిలో కొంతమంది ఉద్యోగాలు వచ్చి వెళ్లిపోతూ ఉంటారు. ఉద్యోగాలకు నేను సరిహద్దులు కూడా పెట్టుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున పరిశ్రమలను తీసుకువస్తాము. పర్యాటకం మరియు సేవారంగాన్ని కూడా ఆంధ్రప్రదేశ్‌లో ప్రమోట్ చేస్తాము. యువతకు ఉద్యోగావకాశాలను కల్పిస్తాము. బాగా చదువుకున్న వారికి ప్లేస్‌మెంట్ ఏజెన్సీలను తీసుకువచ్చి వాటిద్వారా శిక్షణను ఇప్పించి వేరే రాష్ట్రాల్లో, వేరే దేశాల్లో కూడా ఉద్యోగాలను ఇప్పిస్తాము. ఈరోజు విదేశాల్లో మన పిల్లలు చదువుకుంటున్నారు. అంతేగాక, మన పిల్లలు వేరే రాష్ట్రాలకు కూడా వెళ్లి చదువుకుంటున్నారు. అదేసమయంలో, వారు అక్కడ కూడా పనిచేయడానికి అవకాశముంటుంది. దానికి కూడా ప్రాధాన్యత ఇస్తాము. పరీక్షలు పూర్తవగానే కొత్తగా ఎవరైతే వస్తారో వారిని కూడా దీనిలో ఇన్‌క్లూడ్ చేస్తాము. ఈ సంవత్సరంలో ఉద్యోగాలు వచ్చినవారు కూడా వెళ్లే పరిస్థితి వస్తుంది. వీరందరినీ కూడా ఒక నాలెడ్జ్‌పుల్‌గా పెట్టుకుని ఎప్పటికప్పుడు వీరికోసం స్కిల్ డెవలప్‌మెంట్, కెపాసిటీ బిల్డింగ్ లాంటివన్నీ చేసుకుంటూ నిరంతరం యువతను ఒక డైనమిక్ శక్తిగా, ఒక బ్రహ్మాండమైన శక్తివంతమైన యువతగా తయారుచేయడానికి రాష్ట్రప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని నేను తెలియజేస్తున్నాను. దీనికోసం రాష్ట్రస్థాయిలో నా ఆధ్వర్యంలో ఒక కమిటీని, సంబంధిత మంత్రులను, ఎగ్జిక్యూషన్ కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ఒక కమిటీని కూడా నియమిస్తాము. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను అనుసంధానం చేస్తాము. ఉద్యోగాలను జనరేట్ చేసే పరిశ్రమలు, టూరిజం, అగ్రి ప్రాసెసింగ్, సేవారంగానికి సంబంధించిన శాఖాధికారులను దీనిలో సభ్యులుగా పెట్టుకుంటాము. ఎక్కడికక్కడ వీరియొక్క విద్యార్హతలను బట్టి వీరికి వచ్చే ఉద్యోగావకాశాలను బట్టి మార్పులు, చేర్పులు చేసుకుని ముందుకు వెళ్లాలని అనుకుంటున్నాము. నిరుద్యోగభృతి అంటే, రూ. 1000 లు లేదా రూ. 1500 లు ఇచ్చేసి చేతులు దులుపుకోవడం కాకుండా వారిని ఒక శక్తివంతమైన, తెలివైన సమాజంలో భాగస్వాములను చేయడం కోసం ఈ ప్రభుత్వం ఆలోచిస్తోంది. సభ్యులు కూడా వారి ఆలోచనలు ఇచ్చినట్లయితే ఇంకా నేను చర్చిస్తాను. ఇంకా నెల లేదా రెండు నెలల సమయం తీసుకున్నా ఫర్వాలేదు. మనం చేసే పని పర్‌ఫక్ట్‌గా ఉండాలి. మనం చేసే నిర్ణయాలు యువత భవిష్యత్తుకు దారిచూపే పరిస్థితి రావాలి. దానికి మీరంతా సహకరించాలని మరొక్కసారి కోరుకుంటున్నాను. ఈసారి అసెంబ్లీలో చివరి సబ్జక్టుగా దీనిపై చర్చించాము. ఇది అతి ప్రాముఖ్యత కలిగిన సబ్జక్టు. నామనసుకు దగ్గరగా ఉండే సబ్జక్టు. ఎందుకంటే, నేను నిరంతరం నూతనమైన ఆలోచనలు చేస్తూ ఉంటాను. నేను ఎప్పుడూ తృప్తిపడను. ఈరోజు ఇన్ని గంటలు చర్చించినా కొన్ని

ఆలోచనలు మీరంతా ఇచ్చిన తర్వాత ఇంకా నాలుగైదు గంటలు కష్టపడితే మరొక కొత్త ఆలోచన వస్తుంది. ఈ కొత్త ఆలోచన వల్ల మరికొంత మందికి లాభం వస్తుందనేది నా ఆలోచన. అలాంటి వినూత్నమైన ఆలోచనకు నేడు అసెంబ్లీలో శ్రీకారం చుట్టడం జరిగింది. ఇది రాష్ట్ర భవిష్యత్తు అనే కాకుండా ప్రపంచంలోనే మన యువతకు ప్రధానపాత్ర పోషించే అవకాశం వస్తుంది. దానిలో ఎటువంటి సందేహం లేదు.

4.20 PM

అమెరికాలో సిలికాన్‌లోయ దగ్గర నుండి ఎక్కడ చూసిన మన వారు కనపడుతున్నారు. వారు ఎంతో ఆత్మవిశ్వాసంతో చాలా యాక్టివ్‌గా ఉన్నామని చెబుతూనే, ఒక్కొక్కరు అయితే రూ.2వేల కోట్లు, రూ.5వేల కోట్లు, రూ.6వేల కోట్లు స్టార్ట్‌అప్‌లు పెట్టి అమ్మే పరిస్థితికి కూడా వచ్చారు. మీరు ఒకసారి గుర్తు పెట్టుకోవలింది ఒక ఆలోచన జీవితాన్ని మార్చేస్తుంది. ఒక మంచి ఆలోచన, ఆ ఆలోచనను కనుక అమలు చేస్తే ట్రాన్స్‌పార్మేషన్ ఆటోమేటిక్‌గా అవుతుంది. యువత అంటే ప్రభుత్వ ఉద్యోగం చేయడమో లేక ప్రైవేట్ రంగంలో ఉద్యోగం చేయడమో కాకుండా ప్రతి ఒక్కరూ పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే శక్తివంతమైన పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలనేది నా ఆలోచన. ఇది సాధ్యం. అందుకే అమెరికాలో సిలికాన్ లోయ ఎలా ఉందో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరావతి కూడా అలానే ఉంటుంది. ఇది ఒక ఇన్నోవేషన్ హబ్‌గా తయారవుతుంది.

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, అటువంటి పాలసీకి నాంది పలకాలని దానికి మీ అందరూ వినూత్నమైన ఆలోచనలు ఇవ్వాలని కోరుకుంటున్నాను. ఉద్యోగాల కోసం రాష్ట్రం నుండి వెళ్లి నాకంటే దేశంలో ఎవరూ ఇంత ప్రయత్నం చేయలేదు. ఇంత వరకూ మీరు చెప్పినవన్నీ విని వాటికి క్వశ్చన్స్ చేశాము. రేపు సాయంత్రం మరలా దక్షిణ కొరియా దేశానికి వెళ్తున్నాను. వారు, మీరు రండి 100 ఎంఓయులు చేస్తామని ఒక్కటే చెప్పారు. వారు ఆ మాట చెప్పిన తరువాత South korean township Ananthapur కు వస్తుందంటే దీని కోసం అక్కడక వెళ్లి మూడు రోజులు ఉండి దానిని పూర్తి చేసుకుని వస్తాము. ఎక్కడ నుండి అయినా సరే 10మంది పెట్టుబడిదారులు వస్తానంటే వారి దగ్గరకు వెళ్తున్నాను. నేను కూడా నాకెందుకు అనుకుంటే నేను వెళ్లవలసిన అవసరం లేదు. అమెరికాకు వెళ్లాము. అలాగే దుబాయి అబుదాబి, లండన్‌కు వెళ్లాము. Different zones, different climates, day and nights ఎందుకు బేర్ చెస్తున్నామంటే ఒక Traction, ఒక eco system రావాలని. ఇంకా మనం ఇబ్బందులో ఉన్నాం. నేను మొత్తం చేసేశానని, మొత్తం అయిపోయిందని చెప్పడంలేదు. కానీ సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తున్నాము. ఫలితాలు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. ఒకప్పుడు హైదరాబాదును, ఇప్పటి పరిస్థితిని మీరు

చూశారు. 20 సంవత్సరాల క్రితం ఆ ఆలోచన చేయకపోతే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈరోజు మనం చేసే ప్రయత్నం బావి తరాల భవిష్యత్తు కోసం తరువాత పదిహేను, ఇరవై సంవత్సరాలకు అమరావతి, ఆంధ్రప్రదేశ్ One of the best Industrial Hub అనే కాకుండా యువతకు బ్రహ్మాండమైన భవిష్యత్తును ఇచ్చే కేంద్రంగా తయారు కావాలనేది నా ఉద్దేశం. దానికి అందరూ సహకరించవలసినదిగా మరొకసారి కోరుకుంటూ, సహకరిస్తారని ఆశిస్తూ ధన్యవాదములు తెలియజేస్తున్నాను. Thank you.

(సభ్యుల హర్షధ్వానాలు)

MR.SPEAKER: Andhra Pradesh Legislative Assembly, Statistics for the Tenth Session from 10.11.2017 to 02.12.2017.

1.	Days for which the Assembly sat	:::	12
2.	Hours for which the Assembly worked	:::	67Hrs. 48Mnts.
3.	Starred Questions answered orally	:::	94
4.	Starred Questions Placed on the Table of the House	:::	22
5.	Un Starred Questions Placed on the Table of the House	:::	03
6.	Short Notice Questions Answered orally	:::	13
7.	Short Notice Questions placed on the Table of the House	:::	08
8.	Calling Attention Notices (Rule 74)	:::	07
9.	Notices under Rule 344	:::	06
10.	Statements made by the Ministers	:::	01
11.	Bills Introduced	:::	16
12.	Bills Withdrawn	:::	02
13.	Bills Passed	:::	16
14.	No. of Government Resolutions adopted	:::	05
15.	Speeches made by the Members	:::	382
16.	Reports Presented	:::	01
17.	Short Discussions	:::	10

PARTY POSITION IN THE ASSEMBLY AS ON 01.12.2017

1.	Telugu Desam Party	:::	103
2.	YSR Congress Party	:::	66
3.	Bharatiya Janata Party	:::	4
4.	Navodayam Party	:::	1
5.	Independent	:::	1
6.	Nominated	:::	1
	Total	:::	**176**

With the consent of the House, I will adjourn the House Sine Die.

(The House then adjourned Sine Die at 4.24pm)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati”.